౧౦౫ పేజి సన్నిపాతభైరవరసయోగమున-మాత్రానిర్ణయమునందు ముద్రితప్రతులలో "శాణార్ధార్ధం సన్నిపాతస్యనూనం" అనియున్నది. ఇచ్చట "గుంజార్ధార్ధం" అని యుండ వలెను. శాణము అనగా 1/4 తులము అందు నాల్గవ వంతు 6 గురిగింజలయెత్తు అగును. 6 గురిగింజలలో అర్థభాగము వత్సనాభి చూర్ణముగలను మూడు గురిగింజల పరిమితి వత్సనాభిని ఒక మోతాదులో నొసంగుట అపాయకరము-ఈ యౌషధము ఆచరణము నందు వైద్యులందరును 1/8 గురిగింజ యెత్తు మొదలు 1/2 గురిగింజ యెత్తువరకు మాత్రమే పాలలోచాది ఒసంగుచున్నారు. ఈ గ్రంథమునందుండిన పాఠమును మాదియే చింతామణి లోను ఇట్లే ముద్రించిరి. ఇయ్యది సంప్రదాయానుభవ విరుద్ధముగనున్నందువలను ప్రాచ్య లిఖితగ్రంథమున దీనికి సరియైనపాఠము దొరకినందువలను పాఠము సవరింపబడినది. పూర్వము ఉండిన అశుద్ధపాఠము పాఠాంతరముగ నచ్చటనే వ్రాయబడినది.

౧౨౭ పేజి అతిసారచికిత్సలో:- ప్రాణాలిక ముద్రితగ్రంథములో నిదానానుసారముగ లేక సంకీర్ణ ముగ నుండినది. అయ్యది నిదానానుసారముగ సరిచేయబడినది.

౨౧౩ పేజి భస్మకచికిత్స "కఫేపూర్వం జితే పిత్తేమారుతే చానలస్సమః" అని ముద్రితప్రతులలో పాఠము తప్పుపడియున్నది. ఇచ్చట 'కఫేవృద్ధే జితేపిత్తేమారుతే చానలస్సమః' అని యుండ వలెను, "యత్కించి న్మధురం మేధ్యం శ్లేష్మలంగురుభోజనం సర్వంతదత్యగ్నిహితం భుక్త్వాప్ర స్వపనందివా" మధురరసముగలిగిన కఫవర్ధకములగుఆహారములు, భోజనానంతరము పగటినిద్ర ఇవిఅత్యగ్నిగలవారికి హితమైనవనియు. "కఫేవృద్ధే" జితేపిత్తే మారుతేచానలస్సమః, 'సమధాతోః పచత్యన్నం పుష్ట్యాయుర్బలవర్ధనః'. అనగా వీనిచేత కఫమువృద్ధిపొంది ప్రకో పించిన పిత్తము వాతము శమించినపుడుసమాగ్నికలుగుననియు అట్టి సమాగ్నిగలవారికి ఆహార ము బాగుగజీర్ణమగుననియు ఆహారరసమువలన కలుగవలసిన ఆయువు, పుష్టి, బలము ఇవి వృద్ధి యగుననియు అర్థము కాని "కఫేపూర్వం జితే' అను పాఠమునే గ్రహించినయెడల పై అర్థమునకు విరుద్ధమును వ్యాధి వర్ధకమునునగును.

౩౩౧ పేజి రాజయక్ష్మ ప్రకరణము లక్ష్మీవిలాసరసయోగము ముద్రితగ్రంథమున—"తక్కాల్క యాపోదరమధ్యగామి" అనుపాఠముకలదు. ఈ తప్పు పాఠమునే చింతామణి మొదలగు గ్రంథములందును ముద్రించిరి— ఈ తప్పు వారిదికాదు ప్రసిద్ధమైన యోగరత్నాకరమునందే యున్నది. ఈయర్ధశ్లోకమునకు కొందరు అర్థమునేవ్రాయక జారవిడచిరి. కా। అనేకగ్రంథము లను వెదుకగా నొక వ్రాతప్రతియందుమాత్రము-"తత్కాచకుంభోదర మధ్యగామి" అనుపాఠ ము దొరకినది అట్లు సవరించడమైనది.

౩౮౭ పేజీ—శ్వదంష్ట్రాదిఘృతయోగమున "ధను స్తంబాద్య భారాధ్వక్షీణానాంబలమాంసదః" అని తప్పుపాఠము అచ్చుపడిన యోగరత్నాకర గ్రంథములోనున్నది ఇచట "ధనుస్త్రీ మద్యభారాధ్వక్షీణానాంబః మాంసదః" అనియుండవలెను.

# యోగరత్నాకరము

# YOGARATNAKARAM

అపూర్వ వైద్య గ్రన్థము.

శ్రీమాన్ ఆయుర్వేదభూషణ పండిత
యేటూరు శ్రీనివాసాచార్యులు గారిచే
వ్రాయబడిన.

BY

Sreeman Ayurvedabhushana Pandit

**YETUR SREENIVASACHARYULU**

"అమృతకర" అను ఆంధ్ర వ్యాఖ్యానసహితము

With Telugu Commentary, "**Amritakara**"

ద్వితీయ సంపుటము

VOLUME II.

1940

నెల్లూరు

NELLORE

సర్వస్వామ్యసంకలితము]



శ్రీమాన్ ఆయుర్వేదభూషణ పండిత

మేటూరు శ్రీనివాసాచార్యులు

# యోగరత్నాకరము.

ఆంధ్రతాత్పర్యసహితము.

## మధ్యమఖండము.

శూలనిదానం యదుక్తం హారీతే.

మూ. అనఙ్గనాశాయ హరస్త్రిశూలం ముమోచ కోపాన్మకరధ్వజశ్చ
తమాపతన్తం సహసానిరీక్ష్య భయార్దితో విష్ణుతనుం ప్రవిష్టః. ౧

సవిష్ణుహుఙ్కార విమోహితాత్మా పపాతభూమౌ ప్రథితస్సశూలః
సపఞ్చభూతానుగతం శరీరం ప్రదూషయత్యస్యహి పూర్వసృష్టిః. ౨

శూలరోపణవత్పీడా యస్యాకస్మాత్ప్రజాయతే
త్రిశూలసమ్భవం చైనం శూలమాహుః పురా విదః. ౩

శఙ్కుస్ఫోటనవత్తస్య యస్మాత్తీవ్రాచవేదనా
శూలాసక్తస్య భవతి తస్మాచ్ఛూలమిహోచ్యతే. ౪

తా:—ఈశ్వరుడు మన్మథునిపై కోపముచే త్రిశూలమును ప్రయోగించగా మన్మథుడా శూలమునుజూచి భయపడి విష్ణుశరీరమును ప్రవేశించెను. అంతట శూలము విష్ణుహుంకారముచే భూమిపైబడి పంచభూతాత్మకమైన శరీరమునందు ప్రవేశించి పీడింపనారంభించెను. అని శూలరోగోత్పత్తి వివరింపబడెను. శూలముతో గ్రుచ్చినటుల నాకస్మికముగ నొప్పికలుగుటవలనను, త్రిశూలముచే జనించి

మూ. పృథగ్దోషైః సమస్తామద్వన్ద్వైః శూలోఽష్టధా భవేత్
సర్వేష్వేతేషు శూలేషు ప్రాయేణ పవనఃప్రభుః. ౫

తా:—వాతముచేతను, పిత్తముచేతను, కఫముచేతను, సన్నిపాతముచేతను, ఆమముచేతను, వాతపిత్తములచేతను, వాతశ్లేష్మములచేతను, పిత్తశ్లేష్మములచేతను, జనించుటంజేసి ఈ శూలవ్యాధి యెనిమిదివిధములుగ నేర్పడుచున్నది. శూలలన్నిటియందును వాతము ప్రధానముగనుండును.

## వాతికశూలస్య కారణం లక్షణంచాహ

మూ. వ్యాయామయానాదతిమైథునాచ్చ ప్రజాగరాచ్ఛీతజలాతిపానాత్
కలాయముద్గాఢకికోరదూషా దత్యర్థరూక్షాధ్యశనాభిఘాతాత్. ౬

కషాయతిక్తాతివిరూఢజాన్న విరుద్ధవల్లూరకశుష్కశాకాత్
విట్ఛుక్రమూత్రానిలవేగరోధా చ్ఛోకోపవాసా దతిహాస్యభాష్యాత్.

వాయుఃప్రవృద్ధో జనయేద్ధి శూలం హృత్పార్శ్వపృష్ఠత్రికవస్తిదేశే
జీర్ణే ప్రదోషేచ ఘనాగమేచ శీతేచ కోపం సముపైతిగాఢమ్. ౭

ముహుర్ముహుశ్చోపశమప్రకోపౌ విడ్వాతసంస్తమ్భన తోదభేదైః
సంస్వేదనాభ్యఞ్జన మర్దనాద్యైః స్నిగ్ధోష్ణభోజ్యైశ్చ శమంప్రయాతి. ౮

తా:—అధికముగ దేహపరిశ్రమచేయుట, దారివడచుట, అతిమైథునము, నిదురమేల్కొనుట, చల్లనినీటిని యెక్కువగ త్రాగుట, బటానాలు, పెసలు, కందులు, ఆరుకలు, మిక్కిలిరూక్షములగు పదార్థములు వీనిని అధికముగ భుజించుట, భుజించిన ఆహారము జీర్ణముకాకమును పే మరల భుజించుట, దేహమునకు అభిఘాతముగలుగుట, వగరు చేదుగలపదార్థములను, మొలకలెత్తిన ధాన్యములచే సిద్ధముచేయబడిన అటుకులు పేలుడు పెంజలు మొదలగుఆహారములను భుజించుట, పరస్పరవిరుద్ధములైన పదార్థములను, ఎండినమాంసమును, ఎండినకూరగాయలను భుజించుట, మలమును, శుక్రము, మూత్రము, అపానవాతము వీనివేగములను నిరోధించుట, దుఃఖము, ఉపవాసము, అధికముగనవ్వుట, అధికముగమాటలాడుట, ఈ కారణములచే వాతము వృద్ధిబొంది హృదయము, పార్శ్వములు, వీపు, వెన్నెముకకుక్రిందిభాగము, వస్తి ఈ ప్రదేశములయందు శూలమునుకలిగించును. ఈ రోగము ఆహారము జీర్ణముగునపుడును, సాయంకాలమునందును, వర్షాకాలమునందును, చలికాలమునందును ప్రకోపించును. ఈ వాతశూలమలమును, వాతమును స్తంభింపజేయును

## పైత్తికశూలస్య కారణం లక్షణంచాహ

మూ. క్షారాతితీక్ష్ణోష్ణ విదాహితైల నిష్పావ పిణ్యాక కులత్థయూషైః
కట్వమ్లసౌవీర సురావికారైః క్రోధానలాయాస రవిప్రతాపైః. ౧౦
గ్రామ్యాతియోగాదశనైర్విదగ్ధైః
పిత్తంప్రకుప్యాశు కరోతిశూలమ్
తృణ్మోహదాహార్తి కరంహినాభ్యాం
సంస్వేద మూర్ఛా భ్రమశోషయుక్తమ్. ౧౧

మధ్యందినే కుప్యతి చార్ధరాత్రే నిదాఘకాలే జలదాత్యయేచ
శీతేచ శీతైస్సముపైతి శాన్తిం సుస్వాదుశీతైరపిభోజనైశ్చ. ౧౨

తా:—క్షారయుక్తములును, అతితీక్ష్ణములును, ఉష్ణములును, విదాహకరములును, నూనెతో జేయబడినవియునగు పదార్థములను, అనుములను, గానుగపిండు, ఉలవకట్టును, కారము, పులుసుఇవిఅధికముగగలపదార్థములను, సౌవీరమును, (పుల్లనిగంజిని) వివిధమద్యములను సేవించుట, కోపము, నిప్పుసెగ, శ్రమ, ఎండ, అతిమైథునము, విదాహమును కలిగించు ఆహారములను భుజించుట అనునీకారణములవలన పిత్తము ప్రకోపించి పైత్తికశూలను కలిగించును. ఈ వ్యాధియందు దప్పి, ఇంద్రియజ్ఞానము నశించుట. తాపము, నాభిస్థానమునందు నొప్పి, చెమటపట్టుట, మూర్ఛ, భ్రమము, శోష ఈలక్షణములుకలుగును. మరియు నీ వ్యాధి మధ్యాహ్నమునందును, అర్ధరాత్రియునందును, ఎండాకాలమునందును, శరదృతువునందును, ప్రకోపమునొందును. శీతకాలమునందును, మధురములును, శీతలములునగు పదార్థసేవనము చేతను, శీతలోపచారములచేతను శాంతినొందును.

## శ్లైష్మికశూలస్య కారణంలక్షణంచాహ

మూ. ఆనూపవారిజ కిలాటపయోవికారై
ర్మాంసేక్షుపిష్ట కృశరాతిల శష్కులీభిః
అన్యైర్బలాసజనకై రపిహేతుభిశ్చ
శ్లేష్మాప్రకోప ముపగమ్య కరోతిశూలమ్. ౧౩

హృల్లాసకాససదనారుచి సంప్రసేకై
రామాశయే స్తిమితకోష్ఠ శిరోగురుత్వైః

తా:—అనూపజంతు మాంసము, ... పుగము, నువ్వులు, చక్కిలాలు మొదలగు పదార్థములు, మాంసము, చెఱుకు, పిండిపదార్థములు, పుగము, నువ్వులు, చక్కిలాలు మొదలగు పదార్థముల వలనను, కఫవర్ధకములగు ఇతరాహార విహారములవలనను శ్లేష్మము ప్రకోపించి కఫశూలను కలిగించును. ఈవ్యాధియందు ఓకరింత, దగ్గు, అగ్నిమాంద్యము, అరుచి, నోట నీరువెడలుట, ఆమాశయమునందునొప్పి, మలబంధము, తలబరువుగనుండుట, ఈలక్షణములు కలుగును. మిక్కిలి కఫశూల ఆహారమును భుజించినప్పుడును, సూర్యోదయ కాలమునందును, శిశిర ఋతువునందును, వసంత ఋతువందును మిక్కిలి ప్రకోపించును.

## సాన్నిపాతిక శూలమాహ.

మూ. సర్వేషు దోషేషుచ సర్వలిఙ్గం విద్యాద్భిషక్సర్వ భవంహి శూలమ్
సుకష్టమేనం విషవజ్రతుల్యం వివర్జనీయం ప్రవదన్తి తజ్ఞాః. ౧౫

తా:—వాతాదిదోషములు మూడును ప్రకోపించుటవలన ఆయాదోషములకు వేర్వేరుగ జెప్పబడిన లక్షణములన్నిటితోకూడిన శూలరోగము జనించును దీనిని సాన్నిపాతిక శూలమని యెఱుంగునది. ఇయ్యది విషమును వజ్రాయుధమునుబోలి క్రూరముగ నుండును. కాబట్టి చికిత్సచేయక విడువవలయునని వృద్ధవైద్యులు వచించెదరు.

## ఆమజ శూలమాహ.

మూ. ఆటోప హృల్లాస వమీ గురుత్వ స్తైమిత్యకానాహ కఫప్రసేకైః
కఫస్యలిఙ్గేన సమానలిఙ్గ మామోద్భవం శూలముదాహరన్తి. ౧౬

తా:—పొట్టలో గుడగుడమని శబ్దముగలుగుట, ఓకరింత, వమనము, శరీరముబరువుగనుండుట, జడత్వము, కడుపుబ్బరము; నోట కఫము వెడలుట అను లక్షణములును, కఫజశూలయందుండు లక్షణములను కలిగియుండునది ఆమశూలమని వచించెదరు.

## ద్విదోషజ శూలమాహ.

మూ. ద్విదోషలక్షణైరేతై ర్విద్యాచ్ఛూలం ద్విదోషజమ్
వస్తౌ హృత్కణ్ఠ పార్శ్వేషు స శూలః కఫవాతికః. ౧౭
కుక్షౌ హృన్నాభిమధ్యే యస్సశూలః కఫపైత్తికః
దాహజ్వరకరో ఘోరో విజ్ఞేయో వాతపైత్తికః. ౧౮

జనించెడి శూల కఫవాతములవలన కలిగినదనియు, కుక్షియందును, హృదయమునకు నాభికి మధ్యప్రదేశమునందును జనించు శూల కఫ పిత్తములవలన కలిగినదనియు, తాపము, జ్వరము ఈలక్షణములుగలది వాతపిత్తములవలన కలిగినదనియు నెఱుంగవలయును.

మూ. వాతాత్మకం వస్తిగతంవదన్తి పిత్తాత్మకం చాపి వదన్తినాభ్యామ్
హృత్పార్శ్వకుక్షౌ కఫసన్నివిష్టం సర్వేషుదేశేషుచ సన్నిపాతాత్. ౧౯

తా:—వాతజశూలవస్తియందును, పిత్తజశూల నాభియందును, కఫజశూల హృత్పార్శ్వములు కుక్షి వీనియందును, సన్నిపాతజశూలపై జెప్పబడిన అన్నిప్రదేశములయందును జనించును. అని తంత్రాంతరమున చెప్పబడియున్నది.

శూలసాధ్యాసాధ్యత్వమాహ

మూ. ఏకదోషోత్థితస్సాధ్యః కృచ్ఛ్రసాధ్యో ద్విదోషజః
సర్వదోషోత్థితోఘోర స్త్వసాధ్యోభూర్యుపద్రవః. ౨౦

తా:—ఒకదోషముచే జనించిన శూల సాధ్యమనియు, ద్విదోషజశూల కష్టసాధ్యమనియు, త్రిదోషములచే జనించి అనేకోపద్రవములతో కూడిన శూల అసాధ్యమనియు నెఱుంగునది.

శూలోపద్రవానాహ.

మూ. వేదనాతితృషామూర్ఛా హ్యానాహో గౌరవారుచీ
భ్రమోజ్వరః కృశత్వఞ్చ బలహానిస్తథైవచ
కాసశ్శ్వాసశ్చ హిక్కాచ శూలస్యోపద్రవాస్స్మృతాః. ౨౧

తా:—వేదన, మిక్కిలిదప్పి, మూర్ఛ, కడుపు ఉబ్బరము, శరీరము బరువుగనుండుట, అరుచి, భ్రమ, జ్వరము, కృశత్వము, బలహాని, కాస, శ్వాస ఎక్కిళ్ళు ఇవి శూలరోగమునందు ఉపద్రవములుగా నుండును.

శూలరోగ సామాన్యచికిత్సా.

మూ. వమనం లఙ్ఘనం స్వేదః పాచనం ఫలవర్తయః
[illegible] శూలశాన్తయే ౨౨

మూ. జ్ఞాత్వాతు వాతజం శూలం స్నేహస్వేదైరుపాచరేత్
పాయసైః కృశరాపిణ్డైః స్నిగ్ధైర్వా పిశితోత్కరైః. ౧౩

తా:—వాతజశూలయందు మొదట స్నేహపానమును, స్వేదకర్మను చేయించి పాయసము, మినుములు, నువ్వులు, బియ్యము వీనిని కలిపి సిద్ధముచేయబడిన అన్నము, స్నిగ్ధములగు మాంసరసములు వీనిని ఆహారముగ నొసంగవలయును.

మూ. ఆశుకారీహి పవన స్తస్మాత్తం త్వరయా జయేత్
తస్యశూలాభిపన్నస్య స్వేద ఏవ సుఖావహః. ౧౪

తా:—వాతము శీఘ్రముగ అపాయమును కలిగించునది గావున వెంటనే దానిని చికిత్సించవలయును. వాత శూలగల రోగికి స్వేదకర్మయే సుఖకరమైన చికిత్సగానుండును.

వాతశూలే తిలకల్కస్వేదః.

మూ. తుషవారి వినిష్పిష్ట తిలకల్కోష్ణ పోటలీ
భ్రామితా జఠరస్యోర్ధ్వం ముహుశ్శూలం వినాశయేత్. ౧౫

తా:—తుషోదకముచే నూరబడిన నువ్వుల కల్కమును ఉడికించి గుడ్డలోనైచి పొట్లమును కట్టి సుఖోష్ణముగ పొట్టపై కాచిన యెడల వాతశూల నశించును.

వాతశూలే లేపస్వేదౌ.

మూ. నాభిలేపా జ్జయేచ్ఛూలం మదనం కాఞ్జికాన్వితమ్
బిల్వైరణ్డతిలైర్వాఽపి పిష్టైరమ్లేన పోటలీ. ౧౬

తా:—మంగకాయలను పుల్లగంజితోనూరి నాభిపై పట్టువేచినను, మారేడుగుజ్జు, ఆముదపు పప్పు, నువ్వులు వీనిని అమ్లరసముతోనూరి ఉడికించి గుడ్డలో పొట్లమునుకట్టి పొట్టపై కాచినను వాతశూల నశించును.

వాతశూలే కులత్థాది యూషః.

తా:—లావకపిట్టమాంసము, ఉలవలు వీనినికలిపి కషాయముకాచి వడియగట్టి సైంధవలవణము, త్రికటుకచూర్ణము, పొంగించిన ఇంగువ, సౌవర్చలవణము, దానిమ్మపండ్లరసము, నెయ్యి వీనిచే సంస్కరించి పానముచేసినయెడల వాతశూల నశించును.

వాతశూలే బలాదిక్వాథః.

మూ. బలా పునర్న వైరణ్డ బృహతీద్వయ గోక్షురైః
క్వాథ స్స హిఙ్గులవణః పీతో వాతరుజం జయేత్. ౨౮

తా:—బలామూలము, గలిజేరు, ఆముదపువేళ్ళు, వాకుడు, ములక. పల్లేరు వీనిని సమభాగములుగగ్రహించి కషాయముకాచి వడియగట్టి అందు పొంగించిన ఇంగువ, సైంధవలవణము వీనిచేర్చి త్రాగినయెడల వాతశూల నశించును.

వాతశూలే నాగరాదిక్వాథః శార్ఙ్గధరాత్

మూ. నాగరైరణ్డయోః క్వాథః క్వాథ ఇన్ద్రియవస్యవా
హిఙ్గుసౌవర్చలోపేతో వాతశూలనివారణః. ౨౯

తా:—శుంఠి, ఆముదపువేళ్ళు వీని కషాయమునందు గాని, కొడిశపాలగింజల కషాయమునందు గాని, పొంగించిన ఇంగువ, సౌవర్చలవణము, వీనిని చేర్చి పానముచేసినయెడల వాతశూల నశించును.

వాతశూలే కరఞ్జాదిచూర్ణమ్.

మూ. కరఞ్జ సౌవర్చల నాగరాణాం సరామఠానాం సమభాగికానామ్
చూర్ణం కదుష్ణేన జలేన పీతం సమీరశూలం వినిహన్తి సద్యః. 30

తా:—కానుగపప్పు, సౌవర్చలవణము, శుంఠి, ఇంగువ వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఉష్ణోదకానుపానముతో సేవించినయెడల వాతశూల నశించును.

వాతశూలే రాజికాది ప్రలేపః

మూ. రాజికా శిగ్రుకల్కఞ్చ గోతక్రేణచ పేషితమ్

వాతశూలే హిఙ్గ్వాదిలేపః.

మూ. హిఙ్గు తైలం సలవణం గోమూత్రేణ విపాచితమ్
నాభిస్థానే ప్రదాతవ్యం యస్యశూలం సవేదనమ్. 3౨

తా:—ఇంగువ, నువ్వులనూనె, సైంధవలవణము, వీనిని గోమూత్రమునందుచేర్చి ఉడికించి నాభిస్థానమున దూదితోతడిపి పైచినయెడల వేదనతోగూడిన వాతశూల నశించును.

శూలే సాటోపే ఏరండ తైలయోగ.

మూ. తైలమేరణ్డజం వాఽపి దశమూలస్య వారిణా
పీతం నిహన్తిసాటోపం హిఙ్గు సౌవర్చలాన్వితమ్. 33

తా:—దశమూల కషాయమునందు ఆముదము, పొంగించిన ఇంగువ, సౌవర్చలవణము వీనిని కలిపి పానముచేసిన యెడల పొట్టలో గుడగుడమను శబ్దముతోకూడిన వాతశూల నశించును.

పిత్తశూల చికిత్సామాహ.

మూ. వామయే త్పిత్తశూలార్తం పటోలేక్షురసాదిభిః
పశ్చా ద్విరేచయే త్సమ్య క్పిత్త గుల్మ విరేచనైః. 3౪

తా:—పైత్తికశూలగల రోగికి చేదుపొట్ల, చెఱకురసము మొదలగు వానిచే వమనము చేయించి పిమ్మట పిత్తగుల్మమునందు జెప్పబడిన విరేచనౌషధములచే విరేచనము చేయించవలయును.

శతావర్యాది క్వాథః.

మూ. శతావరీసయష్ట్యాహ్వ వాట్యాల కుశగోక్షురైః
శృతశీతం పిబే త్తోయం స గుడ క్షౌద్ర శర్కరమ్
పిత్తశూలాసృగ్దాహఘ్నం హిక్కాజ్వర వమిచ్ఛిదమ్. 3౫

తా:—పిల్లిగడ్డలు, అతిమధురము, బలామూలము, దర్భవేళ్ళు, పల్లేరుకాయలు, వీనిని సమభాగములుగ గ్రహించి కషాయముకాచి వడియగట్టి చల్లారినపిమ్మట అందు బెల్లము, తేనె, చక్కెర వీనిని కలిపి పానముచేసినయెడల పిత్తశూల, రక్తపిత్తము, తాపము, ఎక్కిళ్ళు, జ్వరము, వాంతి ఇవి నశించును.

బృహత్యాదిక్వాథః.

తా:—మూలక, పల్లేరు, ఆముదపువేళ్ళు, దర్భవేళ్ళు, రెల్లువేళ్ళు, చెఱకువేళ్ళు, కురువేరు వీని కషాయము తీవ్రమైన పిత్తశూలలను హరించును.

### త్రిఫలారగ్వధాదిక్వాథః

మూ. త్రిఫలారగ్వధ క్వాథశ్శర్కరాక్షౌద్రసంయుతః
రక్తపిత్తహరో దాహ పిత్తశూల నివారణః ౩౭

తా:—త్రిఫలములు, రేలగిజరు వీని కషాయమునందు చక్కెరను, తేనెను చేర్చి పానము చేసినయెడల రక్తపిత్తము, తాపము, పిత్తశూల ఇవి నశించును.

### త్రిఫలాదిక్వాథః

మూ. త్రిఫలారిష్ట యష్ట్యాహ్వకటుకారగ్వధై శ్శృతమ్
పాయయేన్మధు సమ్మిశ్రం దాహశూలోపశాన్తయే: ౩౮

తా:—త్రిఫలములు, వేపపట్ట, అతిమధురము, కటుకరోహిణి, రేలగిజరు వీని కషాయమునందు తేనెనుకలిపి త్రాగించినయెడల తాపము, పిత్తశూల ఇవి నశించును.

### శతావరీస్వరసః వృన్దాత్

మూ. శతావరీరసంక్షౌద్రయుక్తం ప్రాతః పిబేన్నరః
దాహశూలోపశాన్త్యర్థం సర్వపిత్తామయాపహమ్. ౩౯

తా:—పిల్లిగడ్డల స్వరసమునందు తేనెనుచేర్చి త్రాగినయెడల తాపము, శూల, సమస్త పిత్తరోగములు ఇవి నశించును

### ధాత్ర్యాదియోగః

మూ. ధాత్ర్యారసం విదార్యావా త్రాయన్తీ గోస్తనామ్బునా
పిబేత్సశర్కరం సద్యః పిత్తశూల నివారణమ్. ౪౦

తా:—కలుకాగ్రిగ, ద్రాక్ష వీని కషాయమునందు చక్కెరనుగాని, ఉశిరికపండ్ల రసముగాని కలిపి పానముచేసినయెడల తత్క్షణమునందే పిత్తశూల నశించును.

### ధాత్రీచూర్ణాదియోగః

తా:—ఉశిరికపరుగు చూర్ణమును తేనెతో కలిపి సేవించినను కరకపలుపుచూర్ణమునందు బెల్లమును నేతినికలిపి సేవించినను పిత్తశూల నశించును.

## పిత్తశూలే గుడాదియోగాః

మూ. గుడశాలియవక్షారం సర్పిర్దుగ్ధం విరేచనమ్
జాఙ్గలానిచ మాంసాని భేషజం పిత్తశూలినః. ౪౨

తా:—బెల్లము, శాలిధాన్యము, యవలు, క్షారములు, నెయ్యి, పాలు, విరేచనౌషధము, జాంగలమాంసము అను ఔషధాన్నాదులు పిత్తశూలగలవారికి హితకరములు.

## కఫశూలచికిత్సా.

మూ. శాల్యన్నం జాఙ్గలం మాంస మరిష్టం కటుకంరసమ్
మద్యాని జీర్ణగోధూమం కఫశూలే ప్రయోజయేత్. ౪౩

తా:—శాల్యన్నము, జాంగలమాంసము, కఫహరములగు ఆసవారిష్టములు, కటురసముగల పదార్థములు, మద్యములు, పాతగోధుమలు, వీనిని కఫశూలయందు దుపయోగించవలయును.

## త్రిలవణాదిచూర్ణమ్.

మూ. లవణత్రియసంయుక్తం పఞ్చకోలం సరామఠమ్
సుఖోష్ణేనామ్బునాపీతం కఫశూలహరం పరమ్. ౪౪

తా:—సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, పంచకోలములు, పొంగించిన ఇంగువ వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఉష్ణోదకానుపానముచే సేవించినయెడల కఫశూల నశించును.

## త్రిదోషశూలచికిత్సా శఙ్ఖచూర్ణయోగః

మూ. శఙ్ఖచూర్ణం సలవణం సహిఙ్గుం వ్యోషసంయుతమ్
ఉష్ణోదకేనతత్పీతం హన్తి శూలం త్రిదోషజమ్. ౪౫

తా:—శంఖభస్మము, సైంధవలవణము, పొంగించిన ఇంగువ, త్రికటుకములు వీనిని సమభాగ

## మణ్డూరావలేహః

మూ. గోమూత్రశుద్ధ (సిద్ధ) మణ్డూరం త్రిఫలాచూర్ణసంయుతమ్
విలిహ న్మధుసర్పిర్భ్యాం శూలం హన్తి త్రిదోషజమ్. ౪౬

తా:—గోమూత్రమునందు శుద్ధిచేయబడిన మండూరము ఒకభాగము, త్రిఫలచూర్ణము ఒక భాగము, వీనినికలిపి తేనె, నెయ్యి, వీని అనుపానములతో సేవించినయెడల త్రిదోషశూల నశించును.

కొందఱు వైద్యులు "గోమూత్రసిద్ధమణ్డూరం" అను పాఠము ననుసరించి శుద్ధ మండూరమును గోమూత్రమునందువైచి పక్వము చేయును చిక్కబడినపిమ్మట త్రిఫలచూర్ణమునువైచి కలియునటులచేసి అందు తేనెను నేతినికలిపి లేహ్యరూపముగ నుపయోగించుచున్నారు.

## ఆమశూల చికిత్సా.

మూ. ఆమశూలే క్రియాకార్యా కఫశూల వినాశినీ
శేషమామహరంసర్వం యదగ్నివివర్ధనమ్. ౪౭

తా:—ఆమశూలయందు కఫశూల చికిత్సలగు, ఆమదోషహరములు, అగ్నిదీప్తికరములునునగు చికిత్సలను చేయవలయును.

## చిత్రకాదిక్వాథః

మూ. చిత్రక గ్రన్థి కైరణ్డ శుణ్ఠీ ధాన్యజలైః శృతమ్
సహిఙ్గుసైన్ధవబిడ మామశూలహరం పరమ్. ౪౮

తా:—చిత్రమూలము, మోడి, ఆముదపువేళ్ళు, శుంఠి, ధనియాలు, కురువేరు వీని కషాయము నందు పొంగించినఇంగువ, సైంధవలవణము, బిడాలవణము వీనినికలిపి సేవించినయెడల ఆమశూల నశించును.

## ఏరణ్డాదిక్వాథః

మూ. ఏరణ్డబిల్వ బృహతీద్వయ మాతులుఙ్గ
పాషాణభి త్త్రికటమూలకృతః కషాయః.
సక్షారహిఙ్గులవణోరుబుతైలమిశ్రః
[illegible] పేయః. ౪౯

ము, పల్లేరువేళ్ళు వీని కషాయమునందు యవక్షారము, పొంగించిన ఇంగువ, సైంధవలవణము, ఆముదము, వీనిని యథోచితముగ కలిపి పానముచేసినయెడల పిఱుదులు, భుజములు, వీపు, హృదయము, స్తనములు ఈప్రదేశములయందు జనించు శూలనశించును.

### ఏరణ్డతైలాదియోగః

మూ. ఏరణ్డతైలం షడ్భాగం లశునస్య తథాఽష్టకమ్
ఏకంహిఙ్గుత్రిసిన్ధూత్థం సర్వమేకత్ర మర్దయేత్
త్రినిష్కం భక్షయేచ్చానుహ్యామశూలప్రశాన్తయే. ౫౦

తా:—ఆముదము ఆరుభాగములు, తెల్లగడ్డలరసము యెనిమిదిభాగములు, పొంగించినఇంగువ ఒకభాగము, సైంధవలవణము మూడుభాగములు వీనిన్నింటిని నొకటిగజేర్చి మర్దించి మూడునిష్కముల ఔషధమును సేవించినయెడల ఆమశూలనశించును.

### హిఙ్గుత్రిగుణతైలమ్.

మూ. హిఙ్గుత్రిగుణంసైన్ధవమేతస్మాత్త్రిగుణతైలమైరణ్డమ్
తత్త్రిగుణరసోనరసం గుల్మోదావర్తశూలఘ్నమ్. ౫౧

తా:—ఇంగువ ఒకభాగము, సైంధవలవణము మూడుభాగములు, ఆముదము తొమ్మిదిభాగములు, తెల్లగడ్డలరసము ఇరువదియేడు భాగములు, వీని నన్నిటి నొకటిగకలిపి తైలపక్వముగకాచి వడియకట్టి బలానుసారముగ సేవించినయెడల గుల్మము, ఉదావర్తము, అండవృద్ధి, శూలము ఇవి నశించును.

ఇయ్యది బాలురకు జనించు యకృద్వృద్ధియందు అద్భుతమైన గుణము నిచ్చును.

### ద్వన్ద్వజశూల చికిత్సా కణ్టకార్యాదిక్వాథః

మూ. నిదిగ్ధికాబృహత్యౌచ కుశకాశేక్షు వాలకాః
శ్వదంష్ట్రైరణ్డమూలఞ్చ వారిణాసహ పాచయేత్
పిబేత్తచ్ఛర్కరఘృతైర్ద్రం శూలే పిత్తానిలాత్మకే. ౫౨

తా:—వాకుడువేరు, ములకవేరు, దర్భవేరు, రెల్లువేరు, చెఱుకువేరు, కురువేరు, పల్లేరు,

### పటోలాదిక్వాథ.

మూ. పటోలత్రిఫలారిష్టామృతం క్షౌద్రయుతం పిబేత్
పిత్తశ్లేష్మజ్వరచ్ఛర్ది దాహశూలోపశాన్తయే. ౫౩

తా:—చేదుపొట్ల, త్రిఫలములు, వేపపట్ట, తిప్పతీగ వీని కషాయమునందు తేనెను కలిపి పానముచేసినయెడల పిత్తశ్లేష్మములవలన జనించిన శూల, జ్వరము, వాంతి, తాపము ఇవి నశించును.

### ద్రాక్షాదిక్వాథ.

మూ. ద్రాక్షాటరూషయోః క్వాథః శ్లేష్మ పిత్తరుజం జయేత్
పిత్తశ్లేష్మోద్భవంశూలం విరేక వమనైర్జయేత్. ౫౪

తా:—ద్రాక్ష, అడ్డసరము వీని కషాయము శ్లేష్మ పిత్తములవలన గలిగిన శూలనుపోగొట్టును. పిత్తశ్లేష్మములవలన గలిగిన శూలను మొదట విరేచనము, పిమ్మట వమనము వీనిని చేయించి చికిత్సచేయవలయును.

### క్షారామ్బుయోగః

మూ. క్షారోదం పిబేదుష్ణం పిప్పలీలవణాన్వితమ్
వాతశ్లేష్మోద్భవంశూలం కుక్షిశూలఞ్చ నాశయేత్. ౫౫

తా:—ఉత్తరేణు మొదలగువానియొక్క క్షారోదకమును కాచి అందు పిప్పలిచూర్ణమును సైంధవలవణమును కలిపి పానముచేసినయెడల వాతశ్లేష్మములవలన గలిగినశూల, కుక్షిశూల ఇవినశించును.

### శూలేసాధారణవిధిః త్రిఫలాదివిరేచనమ్

మూ. త్రిఫలాక్వాథగోమూత్ర క్షౌద్రక్షీరరసైః పృథక్
ఏరణ్డతైలద్విగుణైర్హితం శూలే విరేచనమ్. ౫౬

తా:—త్రిఫలాకషాయము, గోమూత్రము, తేనె, పాలు, మాంసరసము, వీనిలో దేనినేని రెండుభాగములుగను ఆముదమును ఒకభాగముగను కలిపి శూలరోగికి విరేచనము చేయించినయెడల హితకరముగనుండును.

### బీజపూరాదిస్వరసః

తా:—మాదీఫలరసమునందు తేనెను, యవక్షారమును కలిపి త్రాగినయెడల పార్శ్వములు, హృదయము, వస్తి వీనియందలి శూల, కోష్ఠగతివాతము ఇవి నశించును.

పథ్యాదిక్వాథః

మూ. పథ్యాం సశక్రయవ పుష్కరమూలయుక్తామ్
నిష్క్వాథ్య హిఙ్గు జటిలాతివిషా సమేతాం
పీత్వా సుఖోష్ణమథవాతకృతం సశూల
మామోద్భవం కఫకృతఞ్చ నిహన్తి తూర్ణమ్. ౫౮

తా:—కరకపలుపు, కొడిశపాలగింజలు, పుష్కరమూలము, పిప్పళ్ళు, అతివస వీని కషాయమునందు పొంగించిన ఇంగువను చేర్చి సుఖోష్ణముగ పానముచేసినయెడల వాతశూల, ఆమశూల, కఫశూల ఇవి నశించును

మాతులుఙ్గాదిః

మూ. మాతులుఙ్గరసోవాఽపి శిగ్రుక్వాథ స్తథాపరః
సక్షారోమధునాపీతః పార్శ్వహృద్వస్తిశూలహా. ౫౯

తా:—మాదీఫలరసమునందుగాని, మునగపట్టకషాయమునందుగాని యవక్షారమును తేనెను కలిపి త్రాగినయెడల పార్శ్వములు, హృదయము, వస్తివీనియందలి శూల నశించును.

మూ. మాతులుఙ్గరసేసర్పి స్సహిఙ్గులవణాన్వితమ్
సుఖోష్ణం పాయయేత్తద్ధి విడ్విబన్ధానులోమనమ్
కుక్షిహృత్పార్శ్వశూలేషు వేదనాచోపశామ్యతి. ౬౦

తా:—మాదీఫలరసమునందు నెయ్యి, పొంగించిన ఇంగువ, సైంధవలవణము వీనిని కలిపి వెచ్చజేసి సుఖోష్ణముగ పానముచేసినయెడల మలబంధము, కుక్షి, హృదయము, పార్శ్వములు వీనియందలి శూల, ఇతరబాధలు నశించును. వాతమునకు అనులోమగతిని గలగించును.

బిల్వమూలాదిక్వాథః.

మూ. బిల్వమూల...

తా:—మారేడు వేరు, ఆ ముదపు వేరు, చిత్రమూలము, శుంఠి వీనికషాయమునందు పొంగించిన యింగువను, సైంధవలవణమును జేర్చి పానము చేసినయెడల శూలరోగము వెంటనే నశించును.

హరీతకీయోగః

మూ. మూత్రాన్తఃపాచితాం శుష్కాం లోహచూర్ణసమన్వితామ్
సగుడామభయాం దద్యా త్సర్వశూలోపశాన్తయే. ౬౨

తా:—గోమూత్రమునందు కరకకాయలను ఉడికించి ఎండించి చూర్ణించి ఆ చూర్ణమునందు లోహభస్మమును బెల్లముతో కలిపి సేవించినయెడల సర్వశూలలు నశించును.

లోహత్రిఫలాయోగః

మూ. తీక్ష్ణాయశ్చూర్ణసంయుక్తం త్రిఫలాచూర్ణముత్తమమ్
ప్రయోజ్యం మధుసర్పిర్భ్యాం సర్వశూలనివారణమ్. ౬౩

తా:—లోహభస్మము, త్రిఫలాచూర్ణము వీనినికలిపి తేనె, నెయ్యి వీని అనుపానముతో సేవించినయెడల సర్వశూలలు నశించును.

తుమ్బుర్వాద్యంచూర్ణమ్

మూ. చూర్ణం తుమ్బురురామఠ త్రిలవణ క్షారాజమోదాభయా
వేల్లత్ర్యూషణపుష్కరాహ్వయకృతం కుమ్భత్రిభాగాన్వితమ్
మన్దోష్ణేనజలేనపీతమఖిలం శూలంసగుల్మోదరా
ధ్మానాజీర్ణవిబన్ధమామపవనానాహాంచ శీఘ్రం జయేత్. ౬౪

తా:—తుంబురులు, నోరుకనియెడల ధనియాలు, పొంగించిన ఇంగువ, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, యవక్షారము, ఓమము, కరకవలుపు, వాయువిడంగములు, త్రికటుకములు, పుష్కరమూలము ఇవి ఒక్కొక్క భాగము, తెగడవలుపు మూడుభాగములు వీని సూక్ష్మచూర్ణమును నులివెచ్చని నీటి అనుపానముతో సేవించినయెడల సమస్త శూలలు, గుల్మము, ఉదరము, ఆధ్మానము, అజీర్ణము, మలబంధము, ఆమవాతము, ఆనాహము ఈవ్యాధులు నశించును.

ద్విక్షారాద్యంచూర్ణమ్.

మూ. విశ్వోర్వరుబూక దశమూల యవామ్బుపాతు
ద్విక్షారహిఙ్గు లవణత్రయ పుష్కరాణామ్

యవక్షారము, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, పుష్కరమూలము వీని చూర్ణమును కలిపి హృదయము, వీపు, నడుము, ఆమాశయము, పక్వాశయము ఈప్రదేశములందలి నొప్పి, జ్వరము గుల్మము, శూలరోగము ఇవి గలవారు పానముచేయవలయును.

వాతవ్యాధి చికిత్సయందు చెప్పబడిన హింగ్వాది చూర్ణమును కూడ శూలరోగమునందు వయోగించవలయును.

## నారాచ చూర్ణం.

మూ. కర్షమాత్రా భవే త్కృష్ణా త్రివృతంస్యా త్పలోన్మితమ్
ఖణ్డాత్పలఞ్చవిజ్ఞేయం చూర్ణమేకత్ర కారయేత్. ౬౬
కర్షోన్మితం లిహే దేతత్క్షౌద్రేణాఽఽధ్మాననాశనమ్
గాఢవిట్కోదర కఫ పిత్తశూలాని నాశయేత్. ౬౭

తా:—పిప్పళ్ళు ఒకకర్షము, తెగడవలుపు నాలుగు కర్షములు, కలకండ నాలుగు కర్షములు వీనిని చూర్ణించి తేనె అనుపానముతో కర్షప్రమాణ చూర్ణమును సేవించినయెడల పొట్ట ఉబ్బరము, మలము ఉండలుకట్టుట, ఉదరవ్యాధి, కఫపిత్తములవలనగలిగిన శూల ఇవి నశించును.

## శఙ్ఖవటీ

మూ. చిఞ్చాక్షారంపఞ్చపలం లవణాని పలంపలమ్
సఞ్చూర్ణ్య నిక్షిపే త్తప్తద్వయే ర్జమ్బీరవారిభిః. ౬౮
శఙ్ఖందశపలంతప్త్వా నిక్షిపే త్సప్తవారతః
తత్సమస్తం విశోష్యాథ హిఙ్గువ్యోషం చతుష్పలమ్. ౬౯
బలిసూతవిషాద్భాగా న్పలార్ధఞ్చ పృథక్పృథక్
ఏతత్సమస్తం సమ్మర్ద్య జమ్బీరామ్లైర్దినత్రయమ్. ౭౦
బదరాస్థిప్రమాణేన వటికాం కారయే ద్బుధః
ఏకైకాం భక్షయే త్ప్రాతః కోష్ణతోయం పిబేదను. ౭౧
సర్వశూలం హరే ద్గుల్మ మజీర్ణం పరిణామజమ్
అతిసారగదంహన్యా ద్వహ్నిహానీఞ్చ విశేషతః. ౭౨

కాల్చుచు పై రసమునందు ముంచుచుండవలయును. ఇటుల యేడు పర్యాయములు చేయవలయును- ఇట్లు చేయగా శంఖము విరిసిరసమునందు కలియును. పిమ్మట ఆరసము ఇగురువరకు పొయిమీదపెట్టి ఉడికించి చల్లారినపిమ్మట పొంగించినఇంగువ, త్రికటుకములు వీనిని నాలుగేసిపలముల చొప్పునను శుద్ధగంధకము, శుద్ధరసము, శుద్ధనాభి వీనినిప్రత్యేకము అర్ధపలముపంతునను గ్రహించి ముందుగ రసగంధకములను కజ్జలిజేసి మిగిలినవానినిచూర్ణించి అన్నిటినొకటిగకలిపి నిమ్మపండ్లరసముచే మూడుదినములు మర్దించి రేగుగింజలంతమాత్రలుచేసి ప్రాతఃకాలముననే నులివెచ్చని నీటియనుపానముతో ఒక్కొకమాత్ర ను సేవించినయెడల సమస్తశూలలు, గుల్మము, అజీర్ణము, పరిణామశూల, అతిసారము, గ్రహణీ రోగము ఇవి నశించును-

## సూర్యప్రభావటి

మూ. వ్యోషం గ్రంథి వచాగ్నిహింగు జరణద్వన్ద్వం విషం నిమ్బక

ద్రావైరార్ద్రకజైరసై ర్విమృదితం తుల్యం మరీచోపమా

కర్తవ్యా వటికాऽథ సా దినముఖే భుక్తా కవోష్ణామ్బునా

శూలంత్వష్టవిధం నిహన్తి సహసా సూర్యప్రభా నామతః. ౭౩

తా:—త్రికటుకములు, మోడి. వస, చిత్రమూలము, పొంగించినఇంగువ, జిలకర, నల్లజిలకర, శుద్ధిజేసిననాభి వీనిని సమభాగములుగ గ్రహించిచూర్ణించి నిమ్మపండ్లరసము, అల్లపురసము వీనిచే మూడేసి దినములు మర్దించి మిరియములంత మాత్రలుజేసి ప్రాతఃకాలముననే నులివెచ్చని నీటియనుపానముతో బలానుసారముగ సేవించినయెడల అష్టవిధశూలలు నశించును- దీనిని సూర్యప్రభావటియనియెదరు.

## ఖణ్డపిప్పలీ

మూ. కణాచూర్ణన్తు కుడవం షట్పలం హవిష స్తథా

పలషోడశకం ఖణ్డం శతావర్యాః పలాష్టకమ్. ౭౪

క్షీరప్రస్థద్వయే సార్థం లేహీభూతే తదుద్ధరేత్

త్రిజాత ముస్త ధాన్యాకం శుణ్ఠీ మాంసీ ద్విజీరకమ్, ౭౫

అభయాऽమలకఞ్చైవ చూర్ణం ద్వాదశకార్షికమ్

తదర్ధం మరిచంభాగం సారం ఖాదిరమేవచ. ౭౬

మధుత్రిపలసంయుక్తం ఖాదే త్సిద్ధం యథాబలమ్

తా:—ఆవుపాలు రెండుప్రస్థములు, శతావరీరసము యెనిమిదిపలములు, కలకండ పదునారు పలములు, వీనినన్నిటి నొకటిగచేర్చి మృద్వగ్నిచే పక్వముచేయుచు పాకమువచ్చుటకు కొంచెము ముందు గ నాలుగుపలముల పిప్పలి చూర్ణమును, ఆరుపలముల నేతిని వైచి కలియబెట్టి లేహ్యపక్వముగజేసి దించబోవునపుడు లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి, తుంగగడ్డలు, ధనియాలు, శుంఠి, జటామాంసి, నల్లజిలకర, జిలకర, కరకవలుపు, ఉశీరికవరుగు వీనిఅన్నింటి మృదుచూర్ణము పండ్రెండుకర్షములు, మిరియాలచూర్ణము, కాచుచూర్ణము ఆరేసికర్షములును పై లేహ్యమునందువైచి బాగుగకలియునటుల చేసి చల్లారినపిమ్మట అందు మూడుపలముల తేనెనువైచి బలానుసారముగ సేవించినయెడల శూల, అరుచి, ఓకరింత, వాంతి, అమ్లపిత్తము ఈ రోగములను పోగొట్టి అగ్నిదీప్తిని, హృదయమునకు బలమును కలిగించును. దీనిని ఖండపిప్పలి లేహ్యమనియెదరు.

## మాతులుఙ్గాదిఘృతమ్

మూ. ఘృతా చ్చతుర్గుణో దేయో మాతులుఙ్గరసో దధి
శుష్కమూలక కోలామ్ల కషాయో దాడిమామ్భసా. ౨౮

విడఙ్గ లవణ క్షారం పఞ్చకోలయవానిభిః
పాఠా మూలక కల్కేన సిద్ధం శూలే ఘృతంమతమ్. ౨౯

హృత్పార్శ్వశూలంవై శ్వాసం కాసం హిక్కాం తథైవచ
వర్ధ్మగుల్మప్రమేహార్శో వాతవ్యాధీంశ్చ నాశయేత్. ౩౦

తా:—నెయ్యి ఒకభాగము, మాజీఫలరసము నాలుగుభాగములు, పెరుగు నాలుగుభాగములు, ఎండుముల్లంగిదుంపలు, పుల్లరేగుపండ్లు వీనికషాయము నాలుగుభాగములు, పుల్లదానిమ్మపండ్లరసము నాలుగుభాగములు, వాయువిడంగములు, సైంధవలవణము, యవక్షారము. పంచకోలములు, ఓమము, విషబొద్ది, ఎండుముల్లంగి వీనికల్కము ఘృతమునకు నాలుగవభాగము, ఇటుల వీనినన్నిటినొకటిగచేర్చి ఘృతపక్వముగకాచి వడియకట్టి బలానుసారముగ సేవించినయెడల హృచ్ఛూల, పార్శ్వశూల, శ్వాస, కాస, ఎక్కిళ్ళు, అండవృద్ధి, గుల్మము, ప్రమేహము, అర్శస్సు, వాతవ్యాధి ఇవి నశించును.

## శూలగజకేసరీరసః

మూ. రస విష గన్ధ కపర్ద క్షారేణ సిన్ధు పిప్పలీ విశ్వైః
అహివల్ల్యమ్బువిఘృష్ట శ్శూలేభహరిర్ద్విగుఞ్జోఽయమ్. ౩౧

తా:—శుద్ధరసము, శుద్ధిచేసినవనాభి, శుద్ధగంధకము, వరాటభస్మము, సైంధవలవణము, పిప్పళ్ళు, శుంఠి వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి తమలపాకు రసముచే మూడుదినములు మర్దించి

మూ. క్షారం కపర్దా ద్విషసైంధవాచ వ్యోషఞ్చ సమ్మర్ద్య భుజఙ్గవల్ల్యాః
రసేనగుఞ్జాపరిమితః ప్రదిష్ట స్సమీరశూలేభహరిః ప్రచణ్డః

తా:—వరాటభస్మము, శుద్ధిచేసిననాభి, సైంధవలవణము, త్రికటుకములు వీనిని సమభాగము లుగగ్రహించి చూర్ణించి తమలపాకులరసముచే మర్దించి గురిగింజప్రమాణము మాత్రలుచేసి యుక్తానుపానముతో సేవించినయెడల వాతముచేజనించిన శూలనశించును.

## శూలరోగే పథ్యాపథ్యమ్

మూ. పటోలం కారవేల్లఞ్చ వాస్తుకం శిగ్రుజం తథా
సాముద్రం లశునం వాऽథ శాలిస్సంవత్సరోషితః ౮౩
ఏరణ్డతైలం సురభీజలంచ తప్తామ్బుజమ్బీర రసోऽపికుష్ఠమ్
లఘూనిచ క్షారరజాంసి చేతి వర్గో హిత శ్శూలగదార్దితేభ్యః. ౮౪
విరుద్ధాన్యన్నపానాని జాగరం విషమాశనమ్
రూక్షతిక్తకషాయాణి శీతలాని గురూణిచ. ౮౫
వ్యాయామం మైథునం మద్యం వైదలం కటుకానిచ
వేగరోధం శుచం క్రోధం వర్జయే చ్ఛూలవాన్నరః. ౮౬

తా:—పొట్లకాయలు, కాకరకాయలు, చక్రవర్తికూర, మునగకాయలు, మునగకూర, ఉప్పు, తెల్లగడ్డలు, సంవత్సరముదాటిన పాతబియ్యము, ఆముదము, గోమూత్రము, ఉష్ణోదకము, నిమ్మపండ్లరసము, చెంగల్వకోష్టు, లఘుపదార్థములు, క్షారచూర్ణములు ఆమనివి శూలరోగులకు హితకరములు గనుండును. పరస్పరవిరుద్ధాన్నపానములు, రాత్రియందు నిదురమేల్కొనుట, విషమాశనము, రూక్షములును, తిక్తరసముగలవియు, శీతలములును, గురుగుణముగలవియునగు పదార్థములు, వ్యాయామము, మైథునము, మద్యపానము, పప్పులు, కారముగలపదార్థములు, వేగరోధము, దుఃఖము, క్రోధము, వీనిని శూలరోగి వర్జించవలయును.

---

# పరిణామశూల నిదానం

మూ. స్వైర్నిదానైః ప్రకుపితో వాయుస్సన్నిహితస్తథా
కఫపిత్తే సమావృత్య శూలకారీ భవేద్బలీ

బలాసః ప్రచ్యుత స్థానాత్పిత్తేన సహ మూర్ఛితః
వాయు మాదాయ కురుతే శూలం జీర్యతి భోజనే. ౨

కుక్షౌ జఠరపార్శ్వేషు నాభ్యాం వస్తౌ స్తనాన్తరే
పృష్ఠమూలప్రదేశేషు సర్వేష్వేతేషు వా పునః. ౩

భుక్తమాత్రేఽథవా వాన్తే జీర్ణే చాన్నే ప్రశామ్యతి
షష్టిక వ్రీహి శాలీనామోదనేనచవర్ధతే. ౪

తత్పరీణామజం శూలం దుర్విజ్ఞేయం మహాగదమ్
ఆహారరసవాహానాం స్రోతసాం దుష్టిహేతుకమ్. ౫

కేచిదన్నద్రవం ప్రాహురన్యేతత్పక్తిదోషజమ్
పక్తిశూలం వదన్త్యేకే కేచిదన్న విదాహజమ్
తస్య లక్షణ మేతద్ధిసమాసేన ప్రకీర్త్యతే. ౬

తా:—స్వకారణములచే ప్రకోపించినవాతము పిత్తశ్లేష్మములతోగూడి బలముగలదియై భుజించినయన్నము జీర్ణమగుసమయమున శూలనుగలిగించును. దీనిని పరిణామశూలమని వచించెదరు. స్వస్థానమునుండి జారినకఫము పిత్తముతోగూడి వృద్ధిపొంది వాతముతోకలసి ఆహారము జీర్ణమగు సమయమునందు కుక్షి, జఠరము, ప్రక్కలు, నాభి, వస్తి, స్తన మధ్యప్రదేశము, త్రికము వీనిలో నొక్కొకచోటగాని అన్నిటియందునుగాని శూలనుకలిగించును. ఈ పరిణామశూల భుజించిన ఉత్తరక్షణమునను, వాంతిచేసికొనినపుడును, ఆహారమంతయు జీర్ణమైనపుడును శమించును. షష్టికధాన్యము, శాలిధాన్యము వీనియన్నమును భుజించినపుడు మిక్కిలి వృద్ధిపొందును. దీనిని పరిణామశూలయను మహావ్యాధియని వైద్యులు వచించెదరు. ఇయ్యది ఆహారరసమును వహించు స్రోతస్సులు దుష్టములగుటచే జనించునని కొందరును, భుజించినయన్నము జీర్ణముకాక చెడుటచే జనించునని కొందఱును, అన్నము జీర్ణముకాకపోవుటచే జనించునని మరికొందరును, భుజించిన ఆహారము విదగ్ధమగుటచే జనించునని మఱికొందఱును వచించుచున్నారు. ఈ వ్యాధినికొందఱు అన్నద్రవశూలయనియు వచించెదరు. ఈ వ్యాధియొక్క లక్షణములను సంగ్రహముగ వివరించెదను.

వాతికపరిణామశూలమాహ

మూ. ఆధ్మానాటోప విణ్మూత్రవిబన్ధారతి వేపనైః
స్నిగ్ధోష్ణోపశమం ప్రాయో వాతికం తద్వదేద్భిషక్. ౭

తా:—కడుపుబ్బరము, గుడగుడమనుశబ్దముగలుగుట, మలమూత్రబంధము, పనులయందిచ్ఛ లేకుండుట, వణకు, ప్రాయికముగ ...

పైత్తికపరిణామశూలమాహ

మూ. తృష్ణా దాహారుచిస్వేద కట్వమ్లలవణోత్తరమ్
శూలం శీతశమం ప్రాయః పైత్తికం తద్వదేద్భిషక్. ౮

తా:—దప్పి, తాపము, అరుచి, అధికముగ చెమటపట్టుట, కట్వమ్లలవణరసములుగల పదార్థములను భుజించుటవలన వృద్ధినొందుట, ప్రాయికముగ శీతపదార్థములను సేవించుటచే ఉపశమించుట అను లక్షణములుగలది పిత్తజపరిణామశూలయని యెఱుంగవలయును.

శ్లైష్మికపరిణామశూలమాహ

మూ. ఛర్దిహృల్లాస సమ్మోహ స్వల్పరుగ్దీర్ఘసన్తతి
కటుతిక్తోపశాన్తం హి తచ్చ జ్ఞేయం కఫాత్మకమ్. ౯

తా:—వాంతి, ఓకరింత, మూర్ఛ, నొప్పితక్కువగనుండుట, చిరకాలమనుసరించియుండుట, కటుతిక్తరసములుగల పదార్థములచే నుపశమించుట ఈ లక్షణములుగలది కఫజపరిణామశూలయని యెఱుంగునది.

ద్విదోషజ సాన్నిపాతికపరిణామశూలమాహ

మూ. సంసృష్టలక్షణం బుద్ధ్వా ద్విదోషం పరికల్పయేత్
త్రిదోషజమసాధ్యంస్యాత్ క్షీణమాంసబలానలమ్, ౧౦

తా:—రెండేసిదోషలక్షణములుగలది ద్విదోషజ పరిణామశూలయనియు, దోషత్రియ లక్షణములతోగూడినది సాన్నిపాతిక పరిణామశూలయనియు ఎఱుంగునది. అందు త్రిదోషజపరిణామశూలయు, బలము మాంసము జఠరాగ్ని ఇవి నశించినవానికి జనించిన పరిణామశూలలన్నియును అసాధ్యములుగనుండును.

అన్నద్రవశూలమ్

మూ. జీర్ణే జీర్యత్యజీర్ణేచ యచ్ఛూల ముపజాయతే
తదప్యసాధ్యం నిత్యత్వా దుక్తం వైద్యవిశారదైః. ౧౧

తా:—ఆహారము జీర్ణమైనప్పుడును, జీర్ణమగుచుండినప్పుడును ... నను కలుగునదియు, పథ్యములగు ద్రవ్యముల నుపయోగించినను, అపథ్యద్రవ్యముల నుపయోగించినను హారమును భుజించినను భుజించకున్నను శాంతినొందక యెల్లప్పుడును బాధించు శూల అన్నద్రవ శూలయని చెప్పబడును- ఇయ్యది త్రిదోషములవలన కలిగి ఎల్లప్పుడును బాధించుచుండుటచే అసాధ్యమని వచించెదరు-

## పరిణామశూలే ఉపద్రవాః.

మూ. ఆనాహో గౌరవం ఛర్ది ర్భ్రమ స్తృష్ణా జ్వరోఽరుచిః
కృశత్వం బలహానిశ్చ వేదనాఽతిప్రవర్తతే. ౧౩
ఉపద్రవా దశైవైతే శూలేచ పరిణామజే
సోపద్రవోఽప్యసాధ్యస్యా త్కృచ్ఛ్రేణనిరుపద్రవః. ౧౪

తా.—కడుపుబ్బరము, శరీరము బరువుగనుండుట, వాంతి, భ్రమ, దప్పి, జ్వరము, అరుచి శరీరము కృశించుట, బలమునశించుట, బాధయెక్కువగుట అను నీపదియును పరిణామశూలయందుపద్రవములుగ నుండును, ఉపద్రవసహితమైన పరిణామశూల అసాధ్యమనియు, నిరుపద్రవమైన శూల కృచ్ఛ్రసాధ్యమనియు యెఱుంగవలయును-

## పరిణామశూల చికిత్సా.

మూ. లఙ్ఘనం ప్రథమంకుర్యా ద్వమనఞ్చ విరేచనమ్
వస్తికర్మ పరంచాత్ర పక్తిశూలోపశాన్తయే. ౧౫

తా:—పరిణామశూలయందు మొదట లఙ్ఘనముచేయించి పిమ్మట వమనము, విరేచనము,వస్తి అనునీచికిత్సలను క్రమముగా చేయవలయును.

మూ. వాతజం స్నేహయోగేన పిత్తజం రేచనాదినా
కఫజం వమనాద్యైశ్చ పక్తిశూల ముపాచరేత్
ద్వన్ద్వజం స్నేహయోగేన త్రిత్రియోగేణ సర్వజమ్. ౧౬

తా:—వాతజ పరిణామశూలను స్నేహప్రయోగముచేతను, పిత్తజ పరిణామశూలను పిత్తహరములైన విరేచనాదులచేతను, కఫజ పరిణామశూలను వమనాది కఫహరచికిత్సలచేతను, ద్విదోషజ పరిణామశూలను స్నేహప్రయోగములచేతను, త్రిదోషజ పరిణామశూలను ...

## విష్ణుక్రాంతా కల్కః.

మూ. విష్ణుక్రాన్తాజటాకల్క స్సితాక్షౌద్రఘృతైర్యుతః
పరిణామభవం శూలం నాశయేత్సప్తభిర్దినైః. ౧౭

తా:—విష్ణుక్రాంతవేళ్ళ కల్కమునందు చక్కెర తేనె నెయ్యి వీనినికలిపి యేడుదినములు సేవించినయెడల పరిణామశూల నశించును.

మూ. శుణ్ఠీతిలగుడైః కల్కం దుగ్ధేన సహ యోజయేత్
పరిణామభవం శూల మామవాతశ్చ నశ్యతి. ౧౮

తా:—శుంఠి, నువ్వులు, బెల్లము వీనిని సమభాగములుగ కల్కముచేసి వెచ్చనిపాలలోకలిపి త్రాగినయెడల పరిణామశూల ఆమవాతము ఇవి నశించును.

మూ. నాగరతిలగుడకల్కం పయసా సంసాధ్యయఃపుమానద్యాత్
ఉగ్రం పరిణతిశూలం సప్తాహాజ్జయతిచావశ్యమ్. ౧౯

తా:—శుంఠి, నువ్వులు, బెల్లము వీనిని సమభాగములుగ గ్రహించి పాలలోవైచి ఉడికించి యేడుదినములు సేవించినయెడల భయంకరమైన పరిణామశూల తప్పకనశించును,

## శమ్బూకభస్మయోగః.

మూ. శమ్బూకజం భస్మ పీతం జలేనోష్ణేన తత్క్షణాత్
పక్తిజం వినిహన్త్యాశు శూలం విష్ణురివాసురాన్. ౨౦

తా:—నత్తగుల్లల భస్మమును వేడినీటితోకలిపి పానముచేసినయెడల పరిణామశూల నశించును. శంబూకభస్మమును సేవించుటకుముందు నోటికి నేతినిపూసికొనవలయును- లేనిచో నోరుపొక్కును- లేక శంబూకభస్మమును నేతితోకలిపి సేవించి ఉష్ణోదకమును పానముచేసినను చేయవచ్చును.

## శమ్బూకాదివటికా.

మూ. శమ్బూకం త్ర్యూషణంచైవ పఞ్చైవలవణానిచ
సమాంశా గుటికాం కృత్వాకలమ్బుకరసేనచ. ౨౧

తా:—నత్తగుల్లల భస్మము, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, సంచలవణములు వీనిని సమభాగము లుగ గ్రహించి కలంబుక ( తీగబచ్చలిఆకు ) రసముచే మర్దించి మాత్రిలుచేసి బలానుసారముగ ప్రాతః కాలమునగాని భోజనకాలమునగాని సేవించినయెడల పరిణామశూల నశించును-

## క్షీరమణ్డూరకః

మూ- లోహకిట్టం పలాన్యష్టౌ గోమూత్రార్ధాఢకే పచేత్
పరిణామభవం శూలం సద్యో హన్తి నసంశయః- ౧౩

తా:—ఎనిమిది పలముల మండూరభస్మమును రెండుప్రస్థముల గోమూత్రమునందువైచి పక్వముచేసి పిప్పలిచూర్ణము తేనె వీని అనుపానముతో బలానుసారముగ సేవించినయెడల వెంటనే పరిణామశూల నశించును-

## తారామణ్డూరకః

మూ. విడఙ్గం చిత్రకం చవ్యం త్రిఫలా త్ర్యూషణానిచ
నవభాగాని చైతాని లోహకిట్టసమానిచ ౧౪
గోమూత్రం ద్విగుణం దత్వా మూత్రాద్ద్విగుణకోగుడః
శనైర్మృద్వగ్నినా పక్వా సుసిద్ధం పిణ్డతాంగతమ్- ౧౫
స్నిగ్ధభాణ్డే వినిక్షిప్య భక్షయేత్కోలమాత్రయా
ప్రాఙ్మధ్యాన్తక్రమేణైవ భోజనస్య ప్రయోజితః- ౧౬
యోగోయం శమయత్యాశు పక్తిశూలం సుదారుణమ్
కామలాం పాణ్డురోగఞ్చ శోథమేదోనిలార్శసామ్
శూలార్తానాం కృపాహేతో స్తారయాప్రకటీకృతః. ౧౭

తా:—వాయువిడంగములు, చిత్రమూలము, చవ్యము, త్రిఫలములు, త్రికటుకములు వీని చూర్ణములు ప్రత్యేక మొక్కొకభాగము. తొమ్మిదిభాగములు మండూరభస్మము, గోమూత్రము పదునెనిమిదిభాగములు, బెల్లము ముప్పదియారుభాగములు, ఇటుల వీనినన్నిటిని గ్రహించి మొదటగోమూత్రమందు మండూరమును బెల్లమును వైచి పాకముపట్టి పాకసమయమున పైచూర్ణములను వైచి ముద్దయగునటుల సిద్ధముచేసి నేతితో మాగినకుండయందుంచనలయును, ఈ యౌషధమును అర్ధకర్షప్రమాణము ను భోజనమునకు ముందును భోజనమధ్యమునను భోజనాంతమునను సేవించుచుండినయెడల భయంకరమైన పరిణామశూల, కామల, పాండు, శోథ, మేదోవృద్ధి, వాతనాడి, అర్శము, ఈ రోగములు

మూ. యవక్షార కణా శుణ్ఠీ కోల గ్రన్థిక చిత్రకాత్
ప్రత్యేకం పలమాదాయ ప్రస్థం లోహస్యకిట్టతః. ౨౮
శనైః పచే దయఃపాత్రేయావద్దర్వీప్రలేపనమ్
దత్త్వాఽష్టగుణ గోమూత్రం కిట్టాచ్ఛుద్ధాద్విచక్షణః. ౨౯
తతోఽక్షమాత్రాన్వటకాన్యోజయేత్సప్తరాత్రితః
ఆదిమధ్యావసానేషు భోజనస్యోచితస్యవై
సభీమవటకోహ్యేషః పరిణామ రుగన్తకః. ౩౦

తా:—యవక్షారము, పిప్పళ్ళు, శుంఠి, రేగుపండ్లు, మోడి, చిత్రమూలను, వీనిచూర్ణములు ప్రత్యేక మొక్కొకపలము, మండూరభస్మము ఒకప్రస్థము, గోమూత్రము యెనిమిదిప్రస్థములు ఇటుల గ్రహించి ముందుగ లోహపాత్రమునందు మండూరమునువైచి అందు గోమూత్రమునుపోసి పాకము చేయుచు చిక్కబడువరకు కాచి పై చూర్ణములనువైచి కలియబెట్టి మర్దించి కర్షప్రమాణ వటికలను చేసి భోజనమునకుముందును భోజనమధ్యమునను, భోజనాంతమునను యేడుదినములు సేవించినయెడల పరిణామశూల నశించును. ఈ యౌషధమును సేవించునపుడు శూలయందు చెప్పబడిన హితాహారమునే భుజించుచుండవలెను.

శతావరీమణ్డూరగ్ని

మూ. సంశోధ్య చూర్ణితం కృత్వా మణ్డూరస్యపలాష్టకమ్
శతావరీరసస్యాష్టౌ దధ్నశ్చ పయసస్తథా॥ ౩౧
పలాన్యాదాయ చత్వారి తథా గవ్యస్య సర్పిషః
విపచే త్సర్వమేకస్థం యావత్పిణ్డత్వ మాప్నుయాత్. ౩౨
సిద్ధన్తు భక్షయేన్మధ్యే ప్రాన్తే భుక్తస్యచాగ్రతః
వాతాత్మకం పిత్తభవం శూలంచ పరిణామజమ్. ౩౩
నిహన్త్యేవ హి యోగోఽయం మణ్డూరస్య నసంశయః
దుగ్ధే నిర్వాపణం కార్యం యద్వా బహుసుతారసే. ౩౪
అథవా చోభయోరేవ లోహకిట్టస్య సప్తధా

తా:—శుద్ధమండూరచూర్ణము యెనిమిదిపలములు, పిల్లిగడ్డలరసము, పెరుగు, పాలు, ఇవి ప్రత్యేకము యెనిమిదేసిపలములు, ఆవు నెయ్యి నాలుగుపలములు వీనినన్నిటి నొకటిగకలిపి ముద్దయగు నటుల పక్వముచేసి బలానుసారముగ భోజనమునకుముందును భోజనమధ్యమునను భోజనాంతమునను సేవించినయెడల వాతజశూల, పిత్తజశూల, పరిణామశూల ఇవి నశించును. ఇందుపయోగించు మండూర మును కొలిమిలో కాల్చుచు ఆవుపాలలోగాని, పిల్లిగడ్డలరసములోగాని ఈ రెంటియందుగాని యేడేసి సార్లుకాల్చి చల్లార్చిచూర్ణించి గ్రహించవలయును. మండూరమును పాకముచేయునపుడు మంచివాసన యు రుచియు కలిగి వ్రేళ్ళతో మర్దించినపుడు వత్తివలె నేర్పడెనేని బాగుగపక్వమైనదని గ్రహించ వలయును.

## లోహగుగ్గులుః

మూ. త్రిఫలా ముస్తకం వ్యోషం విడఙ్గం పౌష్కరం వచా
చిత్రకం మధుకఞ్చైవ పలాంశం శ్లక్ష్ణచూర్ణితమ్. ౩౬

అయోభస్మ పలాన్యష్టౌ గుగ్గులుస్తావదేవతు
సర్పిషా మేలయిత్వాఽథ కర్షమాత్రవటీకృతమ్. ౩౭

అద్యాదనుపిబేత్కోష్ణం వారి శూలాద్విముచ్యతే
జీర్ణాన్నసమ్భవాత్పార్ణ్వోః కామలాయా హలీమకాత్. ౩౮

తా:—త్రిఫలములు, తుంగగడ్డలు, త్రికటుకములు, వాయువిడంగములు, పుష్కరమూలము, వస, చిత్రమూలము, అతిమధురము వీని చూర్ణములు ప్రత్యేకమొక్కొక పలము, లోహభస్మము యెని మిది పలములు, శుద్ధగుగ్గులు యెనిమిదిపలములు వీనినన్నిటి నొకటిగచేర్చి నేతితోమర్దించి కర్షప్రమాణ వటికలను చేసి బలానుసారముగ నులివెచ్చనినీటి అనుపానములో సేవించినయెడల పరిణామశూల పాండు, కామల, హలీమకము ఈవ్యాధులు నశించును.

## విడఙ్గాద్యోమోదకః

మూ. విడఙ్గతణ్డులంవ్యోషం త్రివృద్దన్తీ సచిత్రకమ్
సర్వాణ్యేతాని సంహృత్య సూక్ష్మచూర్ణాని కారయేత్. ౩౯

గుడేన మోదకా న్కృత్వా భక్షయే త్ప్రాతరుత్థితః
ఉష్ణోదకానుపానేన దద్యాదగ్నివివర్ధనమ్
జయేత్త్రిదోషజం శూలం పరిణామసముద్భవమ్. ౪౦

బట్టి అందు పై చూర్ణమును వైచి మోదకములు చేసి బలానుసారముగ ఉష్ణోదకానుపానముతో సేవించిన యెడల త్రిదోషజశూల, పరిణామశూల ఇవి నశించి అగ్నిదీప్తి కలుగును.

### ఏరణ్డాదిభస్మయోగః

మూ. ఏరణ్డ వహ్ని శమ్యాక వర్షాభూ గోక్షురం సమమ్
అన్తర్దగ్ధ్వా పిబేదద్భిరుష్ణాభిశ్శూలశాన్తయే. ౪౧

తా:—ఆముదపువేళ్లు, చిత్రమూలము, నత్తగుల్లలు, గలిజేరువేళ్ళు, పల్లేరువేళ్ళు వీనిని మృత్పాత్రమునందు వైచి పైన మూకుడుబోర్లించి సంధి బంధనముగావించి ఆరినపిమ్మట పాయిమీదబెట్టి క్రింద మంటవైచినయెడల వస్తువులన్నియు భస్మమగును. స్వాంగశీతలమున ఆభస్మముగ్రహించి వేడినీటిలో కలిపి వడియకట్టి త్రాగినయెడల పరిణామశూలవశించును.

### పథ్యాద్యంలోహమ్

మూ. పథ్యా లోహరజ శ్శుణ్ఠీ తచ్చూర్ణం మధుసర్పిషా
పరిణామభవం హన్తి వాతపిత్తకఫాత్మకమ్. ౪౨

తా:—కరకవలుపుచూర్ణము, లోహభస్మము, శుంఠీచూర్ణము వీనిని సమభాగములుగ గ్రహించి కలిపి తేనె, నెయ్యి వీని అనుపానముతో సేవించినయెడల వాత పిత్త కఫములవలన గలిగిన పరిణామ శూలలు నశించును.

### కృష్ణాద్యంలోహమ్

మూ. కృష్ణాభయా లోహచూర్ణం విలిహన్మధుసర్పిషా
పరిణామభవం శూలం సద్యో హన్తి సుదారుణమ్. ౪౩

తా:—పిప్పలిచూర్ణము, కరకవలుపుచూర్ణము, లోహభస్మము వీనిని సమభాగములుగ కలిపి తేనె, నెయ్యి వీని అనుపానముతో సేవించినయెడల తీవ్రమైన పరిణామశూల వెంటనే నశించును.

### చతుస్సమలోహమ్

మూ. గన్ధం తామ్రం రసం లోహం ప్రత్యేకం మారితం పలమ్
సర్వమేతత్సమాహృత్య విపచేత్కుశలోభిషక్. ౪౪

విడఙ్గ త్రిఫలా వహ్ని త్రికటూనాం [illegible]
క్షిప్త్వా పలోన్మితానేతా న్యథానమ్మిశ్రితాం నయేత్. ౪౬

తతః పిష్ట్వా శుభేభాణ్డే స్థాపయేచ్చవిచక్షణః
ఆత్మన శ్శోభనే ఘుస్రే పూజయిత్వా రవిం గురుమ్. ౪౭

ఘృతేన మధునా మర్ద్యం భక్షయేన్మాషసమ్మితమ్
అష్టమాషాః క్రిమాద్యావన్మాత్రాం సంస్త్యజేత్తతః. ౪౮

అన్నపానఞ్చ దుగ్ధేన నారికేళోదకేనవా
జీర్ణశాల్యన్నముద్గాశ్చ సితా మాంసరసాదయః. ౪౯

రసానామవిరుద్ధానిపానాన్నాన్యపిభక్షయేత్
హృచ్ఛూలం పార్శ్వశూలఞ్చ సామవాతం కటిగ్రహమ్. ౫౦

గుల్మశూలఞ్చ సర్వంచ యకృత్ప్లీహావిశేషతః
అగ్నిమాన్ద్యం క్షయః కుష్ఠం శ్వాసకాసవిచర్చికాః
అశ్మరీ మూత్రకృచ్ఛ్రఞ్చ యోగేనానేన శామ్యతి. ౫౧

తా:—శుద్ధగంధకము, తామ్రభస్మము, శుద్ధరసము, లోహభస్మము వీనిని ఒక్కొక్కపలము చొప్పున గ్రహించి ముందుగ రసగంధకములను కజ్జలిచేసి భస్మములనుకలిపి ఒకపాత్రయందుంచి అందు పండ్రెండు పలముల నేతిని నూరుపలముల పాలను చేర్చి చిక్కనగువరకు పక్వముచేసి పిమ్మట వాయు విడంగములు, త్రిఫలములు, చిత్రమూలము, త్రికటుకములు వీనిని ఒక్కొక్కపలమువంతున గ్రహించి చూర్ణించి పై ఔషధమునందుకలిపి మర్దించి కాచకూపియందుంచి శుభదినమున రవిగురువులను బూజించి మాషపరిమాణముగల ఔషధమును తేనె, నెయ్యి వీనిఅనుపానముతో సేవించవలయును. ఈఔషధమును ఒక మాషము మొదలు యెనిమిది మాషములవరకు క్రమముగ మోతాదును వృద్ధిచేయవలయును. ఎనిమిది మాషములకు పైగా ఎంతమాత్రము మోతాదును వృద్ధిచేయరాదు. ఈ యౌషధసేవనకాలమునందు పాలు, నారికేళోదకము, పాతబియ్యపు అన్నము, పెసలు, చక్కెర, మాంసరసము, రసౌషధములకు విరుద్ధములుకాని అన్నపానములు, వీనిని భుజించుచుండవలయును. ఈ యౌషధము హృచ్ఛూల, పార్శ్వశూల, ఆమవాతము, కటిగ్రహము, గుల్మము, శూల, యకృత్ప్లీహవ్యాధులు, అగ్నిమాంద్యము, క్షయ, కుష్ఠము, శ్వాస, కాస, విచర్చికా అశ్మరి, మూత్రకృచ్ఛ్రము వీనిని పోగొట్టును.

## సాముద్రాద్యంచూర్ణమ్

మూ. సాముద్రం సైన్ధవం క్షారా రుచకం రౌమకం బిడమ్

దధి గోమూత్రి పయసా మన్దపావకపాచితమ్
తద్యథాగ్నిబలం చూర్ణం పిబే దుష్ణేన వారిణా. ౫౩

జీర్ణేఽజీర్ణేచ భుఞ్జీత మాంసాదిఘృతసాధితమ్
నాభిశూలఞ్చ హృచ్ఛూలం గుల్మప్లీహాకృతఞ్చయత్. ౫౪

విద్రిధ్యష్ఠీలజం హన్తి కఫవాతోద్భవం తథా
అన్నద్రవం జరయితు మజీర్ణం గ్రిహణీమపి. ౫౫

శూలానామపిసర్వేషా మౌషధం నాస్త్యతఃపరమ్
పరిణామసముత్థస్య విశేషేణాన్తకం మతమ్. ౫౬

తా:—సముద్రిలవణము, సైంధవలవణము, సర్జక్షారము, యవక్షారము, సౌవర్చలవణము, రోమకలవణము, బిడాలవణము, దంతీమూలము, లోహభస్మము, మండూరభస్మము, తెగడవలుపు, అడవికంద వీనిని సమభాగములుగగ్రిహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ ఆవుపెరుగు, ఆవుపంచితము, ఆవుపాలు వీనిని గ్రిహించి అందు చేర్చి మందాగ్ని చే ద్రివములు ఇగురునటుల పక్వముచేసి మరలచూర్ణించి బలానుసారముగ ఉష్ణోదకానుపానముతో సేవించవలయును, ఈ యౌషధమును సేవించినవెంటనే ఔషధముజీర్ణమైనను జీర్ణముకాకపోయినను ఘృతసాధితములగు మాంసరసములు, యూషములు మొదలగు వానిని ఆహారముగ సేవించవలయును. ఈ యౌషధము నాభిశూల, హృచ్ఛూల గుల్మప్లీహములవలన గలిగినశూల, విద్రిధి, అష్ఠీల, కఫవాతజన్యమగుశూల, అన్నద్రివశూల, అజీర్ణము, గ్రిహణి, ముఖ్యముగపరిణామశూల వీనిని పోగొట్టును. శూలఘ్నమైన ఔషధములలో దీనికి మించినదిలేరొండులేదు.

పిప్పల్యాదియోగః

మూ. సమాగధీగుడం సర్పిః పచేత్క్షీరే చతుర్గుణే
ఏతత్పీతం జయత్యాశు పక్తిశూలం సముద్ధతమ్. ౫౭

తా:—పిప్పలిచూర్ణము, బెల్లము, నెయ్యి వీనిని సమభాగములుగ గ్రిహించి నాలుగురెట్లు పాలలోవైచి కాచి పానముచేసినయెడల పరిణామశూల నశించును,

త్రిపురభైరవరసః

మూ. భాగాగసస్య భాగశ్చహేమ్నః పిష్టంవిధాయచ
తథా ద్వాదశభాగాని తామ్రి పత్రాణి లేపయేత్. ౫౮

పచే చ్ఛాలహార సూ్నతో భవేత్త్రిపుర భైరవః. ౬౦

మాషోమధ్వాజ్యసంయుక్తో దేయోఽస్యపరిణామజే
అన్యేష్వేరణ్డ తైలేన కటుత్రియయుతో హితః. ౬౧

తా,—శుద్ధరసము రెండుభాగములు, స్వర్ణపత్రము ఒకభాగము ఈరెంటిని ఖల్వమునందు నైచి మర్దించి పండ్రెండుభాగముల వలుచనిరాగిరేకులకు పైన లేపనము చేసి ఒకశరావమునందు అర్ధపలము గంధకచూర్ణమును పరచి దానిపై పైతామ్రపత్రముల నునిచి దానిపై అర్ధపలము గంధకమును, యవక్షారమును, దుప్పికొమ్ము చూర్ణమును పరచి దానిపై పొన్నగంటిఆకురసమును పోసి పైన మూకుడు బోర్లించి సంధిబంధనముచేసి నాలుగుయామములు పక్వము చేయవలయును. స్వాంగశీతలమున గ్రహించి మాష ప్రమాణము ఔషధమును తేనె నెయ్యి వీని అనుపానముతో పరిణామశూలయందును, ఆముదము, త్రికటుకచూర్ణము వీని యనుపానముతో ఇతరశూలలయందును ఒసంగవలయును.

## శూలదావానలః (సారసఙ్గ్రహాత్)

మూ. శుద్ధసూతం విషం గన్ధం పలాంశం మర్దయేద్దృఢమ్
మరీచం పిప్పలీ శుణ్ఠీ హిఙ్గు సౌవర్చలం ద్వయమ్. ౬౨

పలాష్టకం పటూనాఞ్చ చిఞ్చాక్షారంపలాష్టకమ్
సప్తవారం శఙ్ఖభస్మ జమ్బీరామ్లే నిషేచయేత్. ౬౩

పలాష్టకఞ్చ సంయోజ్య తత్సర్వం నిమ్బుకద్రవైః
దినం మర్ద్యం కోలమాత్రం భక్షయేత్సర్వశూలనుత్. ౬౪

అజీర్ణోదరమన్దాగ్ని మసాధ్య మపిసాధయేత్
శూలదావానలాఖ్యోఽయంరసోఽజీర్ణాదిరోగహా. ౬౫

తా:—శుద్ధరసము, శుద్ధిజేసిన నాభిచూర్ణము, శుద్ధగంధకము వీనిని ప్రత్యేక మొక్కొక పలమువంతున గ్రహించి మొదట రసగంధకములను కజ్జలిజేసి అందు నాభిచూర్ణమునుకలిపి పిమ్మట మిరియాలు, పిప్పళ్ళు, శుంఠి, పొంగించిన ఇంగువ, పంచలవణములు వీనిచూర్ణములు రెండేసిపలములు, చింతాక్షారము ఎనిమిదిపలములు, యేడుపర్యాయములు కొలిమిలో కాల్చి ఒకప్రస్థము నిమ్మకాయరసమునందుముంచి చల్లార్చుచు నిమ్మపండ్లరసము ఇగురువరకుకాచి చేయబడిన శంఖభస్మము యెనిమిదిపలములు, వీనినన్నింటి నొకటిగకలిపి నిమ్మపండురసముచే నొకదినము

పరిణామశూలే అపథ్యమ్.

మూ. మాషాదిశిమ్బీధాన్యాని మద్యాని వనితాహిమమ్
అతపం జాగరం క్రోధం శుచం సన్ధానమమ్లకమ్
వర్జయే త్పక్తి శూలార్త స్థాఽజీర్ణంతిలానపి. ౭౩

తా:—మినుములు మొదలగు కాయధాన్యములు, మద్యములు, స్త్రీసంభోగము, శీతలపదార్థములు, ఎండలో సంచరించుట, నిదుర మేల్కొని యుండుట, కోపము, దుఃఖము, శుక్తము, అమ్లపదార్థములు, అజీర్ణకరపదార్థములు, నువ్వులు ఇవి పరిణామశూలయందు అపథ్యములుగ నుండును. శూలయందు చెప్పబడిన పథ్యాహారములనే పరిణామశూలయందును ఉపయోగించవలెను.

---

# ఉదావర్తనిదానం

మూ. వాతవిణ్మూత్రజృమ్భాశ్రుక్షవోద్గారవమీన్ద్రియః
క్షుత్తృష్ణోచ్ఛ్వాసనిద్రాణాంధృత్యోదావర్త సమ్భవః. ౧

తా:—అపానవాతము, మలము, మూత్రము, ఆవలింత, కన్నీరు, తుమ్ము, త్రేనుపులు, వాంతి, శుక్రము, ఆకలి, దప్పి, నిట్టూర్పు, నిద్ర వీనివేగములను నిరోధించుటచే ఉదావర్తవ్యాధి జనించుచున్నది.

ఉదావర్తలక్షణాని

మూ. వాత మూత్ర పురీషాణాం సఙ్గోఽధ్మానం క్లమోజ్వరః
జఠరే వాతజాశ్చాన్యే రోగాస్యుర్వాతనిగ్రహాత్. ౨

తా:—అపానవాతనిరోధమువలన జనించిన ఉదావర్తవ్యాధియందు వాత, మూత్ర, పురీషములబంధము, కడుపుబ్బరము, క్లమము, జ్వరము, జఠరమునందుకలుగు ఇతరములైన వాతవ్యాధులు జనించుట, ఈ లక్షణములు గలుగును.

పురీషావరోధజోదావర్తమాహ

తా:—పురీష వేగనిరోధమువలన జనించిన ఉదావర్త వ్యాధియందు ... శబ్దము, శూల, గుదమునందు కత్తిరించినటులబాధ, మలబంధము, వాతమునకు ఊర్ధ్వగమనముగలుగుట, ఒకప్పుడు మలమునోటినుండి వెడలుట అనునివి గలుగును.

మూత్రనిగ్రహజోదావర్తమాహ

మూ. వస్తిమేహనయోశ్శూలం మూత్రకృచ్ఛ్రం శిరోరుజా
వినామోవజ్ఞణానాహః స్యాల్లిఙ్గం మూత్రనిగ్రహే. ౪

తా:—మూత్రనిగ్రహమువలన జనించిన ఉదావర్తవ్యాధియందు వస్తి మేఢ్రము వీనియందు శూల, మూత్ర కృచ్ఛ్రము, తలనొప్పి, బాధచే శరీరమువంగిపోవుట, గుజ్జలయందు నొప్పితోకూడిన వాపుకలుగుట ఈ లక్షణములు కలుగును.

జృమ్భావిఘాతజోదావర్తమాహ

మూ. మన్యాగలస్తమ్భశిరోవికారా జృమ్భోపఘాతాత్పవనాత్మకాస్స్యుః
తథాఽక్షినాసావదనామయాశ్చ భవన్తి తీవ్రా స్సహకర్ణరోగైః. ౫

ఆవులింతలను నిరోధించుటచే కలిగిన ఉదావర్తమునందు మన్య, కంఠము ఇవి స్తంభించి యుండును. మరియు వాతాత్మకములైన శిరోరోగములు, అక్షిరోగములు, నాసారోగములు. ముఖరోగములు, తీవ్రమైన కర్ణరోగములు ఇవి జనించును.

అశ్రువిఘాతజోదావర్తమాహ

మూ. ఆనన్దజంవా ఽప్యథశోకజంవానేత్రోదకంప్రాప్తమముఞ్చతోహి
శిరోగురుత్వం నయనామయాశ్చ భవన్తితీవ్రాస్సహపీనసేన. ౬

తా:—ఆనందబాష్పములను గాని దుఃఖాశ్రువులనుగాని నిరోధించుటచేజనించిన ఉదావర్తమునందు శిరోభారము, నేత్రరోగములు, పీనస ఇవి జనించును.

క్షవథునిరోధజోదావర్తమాహ.

మూ. మన్యాస్తమ్భశ్శిరశ్శూల మర్దితార్ధావభేదకా
ఇన్ద్రియాణాఞ్చదౌర్బల్యం క్షవథో స్స్యాద్విధారణాత్. ౭

## ఉద్గారవిధారణజోదావర్తమాహ

మూ. కణ్ఠాస్యపూర్ణత్వ మతీవ తోదః కూజశ్చవాయో రథవాప్రివృత్తిః
ఉద్గారవేగేఽభిహతే భవన్తి ఘోరావికారాః పవనప్రసూతాః. ౮

తా:—త్రేనుపులను నిరోధించుటవలన జనించిన ఉదావర్తమునందు కంఠము నోరు ఇవి నిండినటులనుండుట, కడుపుపోనొప్పి, పేగులరచుట, నిశ్శ్వాసవాతము వెడలకుండుట, ఇతరములగు వాతవికారములు కలుగుట అను లక్షణములు జనించును.

## ఛర్దినిగ్రహజోదావర్తమాహ

మూ. కణ్డూ కోఠారుచి వ్యఙ్గ శోథ పాణ్డ్వామయజ్వరాః
కుష్ఠహృల్లాసవీసర్పా శ్ఛర్దినిగ్రహజాగదాః. ౯

తా:—వాంతిని నిరోధించుటచే జనించిన ఉదావర్తమునందు దురద, దద్దులేచుట, అరుచి, ముఖముమీద మంగుపుట్టుట, వాపు, పాండువు, జ్వరము, కుష్ఠము, ఓకరింతలు, విసర్పము అను నివి కలుగును.

## శుక్రవిధారణజోదావర్తమాహ

మూ. మూత్రాశయే వైగుదముష్కయోశ్చ శోఫోరుజా మూత్రవినిగ్రహశ్చ
శుక్రాశ్మరీ తత్స్రవణంభవేచ్చ తే తే వికారాభిహతేచ శుక్రే. ౧౦

తా:—శుక్రనిరోధమువలనకలిగిన ఉదావర్తమునందు మూత్రాశయము, గుదము, వృషణములు ఈస్థలములయందు వాపు నొప్పిజనించుట, మూత్రము బాగుగ వెడలకుండుట, శుక్రాశ్మరియను వ్యాధి కలుగుట, కారణములేకయే శుక్రము స్రవించుట అను లక్షణములు కలుగును.

## క్షుత్తృష్ణానిరోధజోదావర్తావాహ

మూ. తన్ద్రాఙ్గమర్దావరుచి శ్శ్రమశ్చ క్షుధోఽభిఘాతాత్కృశతాచదృష్టేః
కణ్ఠాస్యశోష శ్శ్రవణావరోధ స్తృష్ణాభిఘాతా ధృదయవ్యథాచ, ౧౧

తా:—ఆకలిని నిరోధించుటచేగలిగిన ఉదావర్తమునందు కునికిపాటు, ఒడలు విరుపులు, అరుచి, శ్రమ, చూపుతగ్గుట ఈ లక్షణములు కలుగును. దప్పిని నిరోధించుటచే జనించిన ఉదావర్తము

మూ. శ్రాన్తస్యనిశ్వాసవినిగ్రహేణ హృద్రోగమోహా వథవాఽపిగుల్మాః
జృమ్భాఙ్గమర్దోఽక్షిశిరోతిజాడ్యం నిద్రావిఘాతాదథవాఽపితన్ద్రా. ౧౨

తా:—బడలిక చేగలుగు నిట్టూర్పును నిరోధించుటచేగలిగిన ఉదావర్తమునందు హృద్రోగము, మోహము, గుల్మము ఇవిజనించును. నిద్రానిరోధమువలనజనించిన ఉదావర్తమునందు ఆవులింతలు, ఒడలు విరుపులు, నేత్రములు శిరస్సు ఇవి మొద్దుబారియుండుట, కునికిపాటు ఈ లక్షణములు కలుగును.

రూక్షభోజనజనితోదావర్తమాహ

మూ. వాయుఃకోష్ఠానుగోరూక్షకషాయకటుతిక్తకైః
భోజనైః కుపితస్సద్య ఉదావర్తం కరోతిచ. ౧౩
వాతమూత్రపురీషాసృక్కఫమేదోవహానివై
స్రోతాం స్యుదావర్తయతి పురీషఞ్చాతివర్తయేత్. ౧౪
తతోహృద్వస్తిశూలార్తో హృల్లాసారతిపీడితః
వాతమూత్రపురీషాణి కృచ్ఛ్రేణ లభతేనరః. ౧౫
శ్వాసకాసప్రతిశ్యాయ దాహమోహతృషాజ్వరాన్
వమిహిక్కాశిరోరోగ మనశ్శ్రవణవిభ్రమాన్
బహూనన్యాంశ్చ లభతే వికారా న్వాతకోపజాన్. ౧౬

తా:—రూక్షములును, కషాయరసముగలవియును, కటురసముగలవియును, తిక్తరసముగలవియునునగు పదార్థములను సేవించుటవలన కోష్ఠగతవాతము ప్రకోపించి వాతము, మూత్రము, పురీషము, రక్తము, కఫము, మేదస్సు, వీనిని వహించు స్రోతస్సులనడ్డగించి మలమును శుష్కింపజేసి ఉదావర్తవ్యాధిని కలిగించుచున్నది. అందువలన హృదయము వస్తి వీనియందుశూల, ఓకరింత, పనులయందుత్సాహము లేకుండుట, వాతమూత్రపురీషములు కష్టముగ వెడలుట, కాస, శ్వాస, ప్రతిశ్యాయము, తాపము, మూర్ఛ, దప్పి, జ్వరము, వాంతి, ఎక్కిళ్ళు, శిరోరోగము, మనోవైకల్యము, చెవులు వినబడకుండుట, వాతజనితములైన ఇతరవికారములు అనుగుణకలుగును

ఉదావర్తాసాధ్యలక్షణమాహ

మూ. తృష్ణార్దితం పరిక్లిష్టం క్షీణం శూలైః ...

తా:—ఉదావర్తమునందు మిక్కిలి దప్పి, క్లేశము, కృశత్వము, శూల, మలము వాంతియగుట, ఈ లక్షణములు జనించెనేని అసాధ్యమని యెఱింగి చికిత్సచేయక వదలిపెట్టవలయును.

ఉదావర్తచికిత్సా

మూ. సర్వేష్వేతేషు భిషజాచోదావర్తేషు కృత్స్నశః
వాయోఃక్రియా విధాతవ్యా స్వమార్గప్రతిపత్తయే. ౧౮

తా:—ఉదావర్తవ్యాధులన్నిటియందును వాతమునకు అనులోమగతిని గలిగించు చికిత్సలను చేయవలయును.

మూ. ఆస్థాపనంమారుతజే స్నిగ్ధస్విన్నే విశేషతః
పురీషజేతు కర్తవ్యో విధిరానాహకోదితః. ౧౯

తా:—అపానవాత నిరోధజోదావర్తరోగికి మొదట స్నేహస్వేదములను ఆస్థాపనవస్తిని చేయవలయును. పురీష వేగనిరోధజోదావర్తమునందు ఆనాహరోగమునందు చెప్పబడు చికిత్సలను చేయవలయును,

సౌవర్చలాదిః

మూ. సౌవర్చలాఢ్యాం మదిరాం మూత్రేత్వభిహతేపిబేత్
ఏలాంవాఽప్యథ మద్యేన క్షీరవారి పిబేద్బుధః. ౨౦

తా:—మూత్రజోదావర్తమునందు సౌవర్చలవణమునుగాని, ఏలకులపొడినిగాని మద్యమునందు కలిపి పానము చేయించవలయును. నీరమును క్షీరమును సమముగకలిపి ఆహారముగ నొసంగవలయును.

ఉర్వారుబీజాదియోగః

మూ. ఉర్వారుబీజం తోయేనపిబేద్వాలవణాన్వితమ్
పఞ్చమూలీశృతం క్షీరం దాడిమారస మథాపివా, ౨౧

తా:—దోసగింజలు, సైంధవలవణము వీని చూర్ణమును ఉష్ణోదకమునందుకలిపి పానముచేసినను, తృణపంచమూలములనువైచి కాచిన క్షీరమును త్రాగినను, దాడిమారసమునుగాని, దాడిమాకషాయమునుగాని త్రాగినను మూత్రజోదావర్తవ్యాధి నశించును.

యవక్షారాదియోగః

తా:—దాడిమాకషాయమునందు యవక్షారము చక్కెరను కలిపి పానము చేసినను, పల్లిగడ్డల రసము, బూడిదగుమ్మడికాయల రసము వీనియందు చక్కెరను కలిపి పానము చేసినను మూత్రజోదావర్త వ్యాధి నశించును.

మూషకమలాదిలేపాః

మూ. మూషకస్య విశాలేపం వస్తేరుపరివాచరేత్
కింశుకానాం ప్రలేపోవా కవోష్ణో మూత్రరోధహా. ౧౩

తా:—ఎలుకపెంటికలను నీటితో నూరి పొత్తికడుపుపై పట్టు వేసినను, మోదుగ పుష్పముల కల్కమును ఉడికించి వెచ్చగ పట్టు వేసినను మూత్రజోదావర్త వ్యాధియందు కలిగిన మూత్రరోధము నశించును.

మూ. పిష్ట్వాశ్వదంష్ట్రాఫల మూషికావిడుర్వారుబీజాని సకాఞ్జికాని
ఆలిప్యమానాని సమానివస్తౌ మూత్రస్య నిష్యన్దకరాణి సద్యః
అత్రిసర్వం ప్రయుఞ్జీతమూత్ర కృచ్ఛ్రాశ్మరీవిధిమ్. ౧౪

తా:—పల్లేరుకాయలు, ఎలుకపెంటికలు, దోసగింజలు వీనిని సమభాగములుగ గ్రహించి కాంజికములో నూరి పొత్తికడుపుపై పట్టు వేసినయెడల మూత్రబంధము నశించి వెంటనే మూత్రము వెడలును. ఈ మూత్రజోదావర్తవ్యాధియందు మూత్రకృచ్ఛ్ర, అశ్మరీచికిత్సలనుకూడ చేయవలయును.

అవశేషాణాం ఉదావర్తానాం చికిత్సా

మూ. స్నేహస్వేదైరుదావర్తం జృమ్భాజం సముపాచరేత్
అశ్రుమోక్షోఽశ్రుజేకార్యం స్నిగ్ధస్విన్నస్య దేహినః. ౧౫
మరీచాద్యఞ్జనైర్ధూమైరాదిత్యాద్యవలోకనైః
క్షవజేక్షవయన్తేన ఘ్రాణస్థేనానయేత్తవమ్. ౧౬

తా:—ఆవలింతను నిరోధించుటవలనగలిగిన ఉదావర్తవ్యాధియందు స్నేహస్వేదములను చేయించవలయును. అశ్రునిరోధజోవర్తమునందు స్నేహస్వేదములను చేయించి తీక్ష్ణద్రవ్యములచే అంజనము చేయుట, పొగలోనుంచుట, తీక్ష్ణకిరణములు కలిగియుండు సూర్యుని చూచుట మొదలగు ఉపాయములచే కన్నీరు వెడలునట్లుల చేయవలయును. క్షవజోదావర్తమునందు తుమ్మునువచ్చునట్లుల చేయు సాధనములచే తుమ్మించవలయును.

తా:—ఉద్గారజోదావర్తమునందు స్నేహయుక్తమైన ధూమపానమును చేయించవలయును. సౌవర్చలవణమును అల్లపుముక్కలను మజ్జిగలో కలిపి త్రాగించవలయును.

మూ. వమ్యా వాన్తం యథాదోషం నస్యస్నేహాది భిర్జయేత్
వస్తిశుద్ధికరైస్సిద్ధం చతుర్గుణజలంపయః. ౨౮

ఆవారినాశాత్క్వథితం పీతవంతం ప్రికామతః
రమయేయుః ప్రియానార్యశ్శుక్రోదావర్తినం నరమ్. ౨౯

తస్యాభ్యఙ్గోఽవగాహశ్చ మదిరాశ్చరణాయుధాః
శాలిఃపయో నిరూహశ్చ హితం మైథునమేవచ. ౩౦

తా:—వాంతినిరోధజోదావర్తమునందు దోషానుసారముగ వాంతిని, నస్యకర్మను, స్నేహపానమును చేయించవలయును. శుక్రనిరోధజోదావర్తమునందు వస్తిశోధన ద్రవ్యములను, పాలను, పాలకు నాలుగింతలు నీరును ఒకటిగ చేర్చి నీరు యుడుకునట్లు కాచి పానము చేయించి ప్రియురాండ్రతో రమించునట్లు చేయవలయును. మరియు నీవ్యాధియందు అభ్యంగము, అవగాహస్నానము మద్యపానము, కోడి మాంసము, శాల్యన్నము, క్షీరపానము, నిరూహవస్తి, మైథునము ఇవి హితకరములుగనుండును.

మూ. క్షుద్విఘాతేహితంస్నిగ్ధం రుచ్యమల్పఞ్చభోజనమ్
తృషాఘాతే పిబేన్మన్థం యవాగూం స్వాదుశీతలామ్. ౩౧

తా:—క్షున్నిరోధజోదావర్తమునందు హితముగను, స్నిగ్ధముగను, రుచికరముగను ఉండు భోజనమును అల్పముగ భుజించవలయును.

తృష్ణానిరోధజోదావర్తమునందు మద్యమును, మధురముగను శీతలముగను ఉండు యవాగువును పానము చేయవలయును.

మూ. రసేనాద్యాత్తువిశ్రాన్తః శ్రమశ్వాసార్దితోనరః
నిద్రాఘాతే పిబేద్దుగ్ధం మాహిషం రజనీముఖే. ౩౨

తా:—శ్రమశ్వాసనిరోధజోదావర్తమునందు మాంసరస మిశ్రితాహారమును భుజించి విశ్రాంతిని గైకొనవలయును. నిద్రానిరోధజోదావర్తమునందు సాయంకాలమునందు బఱ్ఱెపాలను కాచి త్రాగవలయును.

మూ. తిలతైలేన సంమృజ్య భూతలే శయనంచరేత్

ఫలవర్తులు, ఆస్థాపనవస్తి, స్వేదకర్మ, అనువాసనవస్తి, విరేచనౌషధసేవ మున్నగు చికిత్సలను చేయవలయును. ఉదావర్తరోగిని భూమిపై పరుండునటుల జేయవలయును.

## ఉదావర్తే సామాన్యవిధిః

మూ. శ్యామాదన్తీద్రవన్తీస్నుజ్మహా శ్యామాఽమృతాత్రివృత్
సప్తలాశజినీ శ్వేతారాజవృక్షస్సబిల్వకమ్. 33
కంపిల్లకం కరఞ్జశ్చ హేమక్షీరీత్యయంగణః
సర్పిస్తైల రజః క్వాథ కల్కేష్వన్యతమేషుచ
ఉదావర్తోదరానాహ విష గుల్మవినాశనః. 34

తా:—నల్లతెగడవేరు, దంతీమూలము, చిన్నదంతి, బొంతజెముడు, నృద్ధదారు, తిప్పతీగ, తెల్లతెగడ, నీరుసాంబ్రాణిఆకు, తెల్లగంటెన, తెల్లగరిక, రేల, మారేడువేరు, కంపిల్లకము(కమేలాపొడి) కానుగపట్ట, కుసుమవేళ్ళు అను నీద్రవ్యములచే సిద్ధముచేయబడిన ఘృతమునుగాని, తైలమునుగాని, చూర్ణమునుగాని, కషాయమునుగాని, కల్కమునుగాని సేవించినయెడల ఉదావర్తము, ఉదరము, ఆనాహము, విషదోషము, గుల్మము ఇవి నశించును.

## బృన్దాద్వాట్యాదియూషః

మూ. వాట్యాయూషేణ పిప్పల్యా మూలకానాం రసేనవా
భుక్త్వాస్నిగ్ధముదావర్తే వాతగుల్మాద్విముచ్యతే. 36

తా:—బలామూలకషాయము, పిప్పలికషాయము, ముల్లంగిగడ్డరసము, వీనిలో దేనితోనైన ను స్నిగ్ధముగు ఆహారమును భుజించినయెడల ఉదావర్తము, వాతగుల్మము ఇవి నశించును.

మూ. వాట్యక్షీరరసైస్సేవ్యం యచ్చవాతానులోమనమ్
వాతఘ్నైర్లవణాద్యైశ్చ రసాద్యైశ్చాన్న మాచరేత్. 37

తా:—మఱియు ఉదావర్తరోగమునందు బలామూలమునుచేర్చి కాచబడినపాలు మాంసరసము వీనితోడ వాతమునకు అనులోమగతిని గలిగించునట్టియు వాతహరములునగు ఆహారములను భుజించునటుల చేయవలయును.

## హారీతక్యాదిచూర్ణమ్

మూ. హారీతకీ యవక్షారః పీలూని త్రివృతా తథా

తా:—కరకనలుపు యవక్షారము, వరగోగు, తెగడ వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి ఘృతానుపానములో సేవించినయెడల ఉదావర్తము నశించును.

## హింగ్వాది ద్వీరుత్తరంచూర్ణం

మూ. హిఙ్గుకుష్ఠవచాస్వర్జిబిడఞ్చేతిద్విరుత్తరమ్
పీతం మద్యేనతచ్చూర్ణముదావర్తహరంపరమ్. ౩౯

తా:—పొంగించినఇంగువ ఒక భాగము, చెంగల్వకోష్టు రెండుభాగములు, వసనాలుగుభాగములు, సర్జక్షారము ఎనిమిదిభాగములు, బిడాలవణము పదహారుభాగములు వీనినన్నిటిని చూర్ణించి మద్యములోకలిపి త్రాగినయెడల ఉదావర్తము నశించును. శూలపరికరణమునందు చెప్పబడిన నారాచచూర్ణమును భోజనముచేయుటకుముందు కర్షప్రమాణమును తేనెతో నొసంగవలయును. మఱియు శూలపరికరణమున జెప్పబడిన హింగుత్రిగుణ తైలమునుకూడ ఈ ఉదావర్తమునందుపయోగించవలయును.

## ఉదావర్తేప్రలేపః

మూ. వల్మీకమృత్కరఞ్జస్యత్వఙ్మూల ఫల పల్లవమ్
సిద్ధార్థశ్చేతి పిష్టానాం మూత్రేణాలేపనంహితమ్
ఉదావర్తేషు సర్వేషు సమ్యగ్వాతానులోమనమ్. ౪౦

తా:—పుట్టమట్టి, కానుగపట్ట, కానుగవేరు, కానుగకాయలు, కానుగచిగుళ్ళు, తెల్లావాలు వీనిని గోమూత్రముతోనూరి ఉదరముపై పట్టువేయవలయును. మఱియు సమస్తోదావర్తములయందును వాతమునకు అనులోమగతిని గలిగించు చికిత్సలను చేయవలయును.

## ఫలవర్త్యః—తత్రమదనాదిః

మూ. మదనం పిప్పలీ కుష్ఠం వచా గౌరాశ్చసర్షపాః
గుడ క్షీర సమాయుక్తా ఫలవర్తిః ప్రశస్యతే. ౪౧

తా:—మంగకాయ, పిప్పళ్లు, చెంగల్వకోష్టు, వస, తెల్లావాలు, బెల్లము వీనిని సమభాగములుగ గ్రహించి పాలతోనూరి వర్తివలెచేసి గుదమునందు ప్రయోగించినయెడల ఉదావర్తము నశించును. దీనినే ఫలవర్తి అనియెదరు.

## అగారధూమాదిః

గ్రహించి గోమూత్రముతో నూరి పై ప్రకారమే వర్తి చేసి ఉపయోగించవలయును.

హిఙ్గ్వాదిః

మూ. హిఙ్గుమాక్షికసిన్ధూత్థైః పక్త్వా వర్తిం సువర్తితామ్
ఘృతాభ్యక్తే గుదే దద్యాదుదావర్తవినాశినీమ్. ౪౩

తా:—ఇంగువ, తేనె, సైంధవలవణము వీనిని చేర్చి ఫలవర్తి నిఉడికించి ఘృతాభ్యక్త గుదమునందు ప్రయోగించినయెడల ఉదావర్తవ్యాధి నశించును.

ఉదయమార్తాణ్డరసః

మూ. హిఙ్గూలంజయపాలటఙ్కణ విషాణ్యష్టాబ్ధిభాగోత్తరమ్
సర్వం ఖల్వతలే విమర్ద్యమతిమాన్గుఞ్జాద్వయం వైదదేత్
మార్తాణ్డోదయకో జ్వరాది సహితే యస్సోదరాధ్మానకే
పాణ్డ్వాజీర్ణగదేఽనుపానవశతః పథ్యఞ్చ తక్రౌదనమ్. ౪౪
వ్యోషేణార్ద్రరసేన తత్రసితయాయుక్తో జ్వరే దారుణే
మాన్ద్యే గుల్మకఫానిలేచ పవనేశూలేచ శోఫోదరే
వాతాస్రే స్వరభఙ్గకుష్ఠగుదజాన్రోగాన శేషాఞ్జయేత్. ౪౫

తా:—శుద్ధిచేసిన ఇంగిలీకము నాలుగుభాగములు, శుద్ధిజేసిన నేపాళములు మూడుభాగములు, పొంగించిన వెలిగారము రెండుభాగములు, శుద్ధిజేసిననాభి ఒక భాగము వీనినన్నిటిని ఖల్వమునందు వైచి నిమ్మకాయల రసముతో మర్దించి గుంజాప్రమాణము వటికలనుజేసి యుక్తానుపానముతో నొసంగినయెడల జ్వరాదులతో కూడిన ఉదరము, ఆధ్మానము, పాండువు, అజీర్ణము మొదలగు సమస్తవ్యాధులను పోగొట్టును. ఈ యౌషధమును సేవించినపుడు మజ్జిగ అన్నమును భుజించవలయును. మఱియు నీ యౌషధము నుత్రికటుకచూర్ణము, అల్లపురసము, చక్కెర వీని యనుపానముతో నొసంగినయెడల తీవ్రమైన జ్వరము, అగ్నిమాంద్యము, గుల్మము, కఫవాతవ్యాధులు, వాతశూల, శోఫ, ఉదరము, వాతరక్తము, స్వరభంగము, కుష్ఠము, అర్శస్సు మొదలగు వ్యాధులన్నియు నశించును.

నారాచరసః

మూ. జేపాలేనసమై స్సూతవ్యోషటఙ్కణగన్ధకైః

తా:—శుద్ధిజేసిన నేపాళములు ఆరుభాగములు, శుద్ధరసము, త్రికటుకములు, హింగించిన వెలిగారము, శుద్ధగంధకము ఇవి ఒక్కొకభాగము అనగా అన్నియుచేరి ఆరుభాగములు గ్రహించి వీనిని సంప్రదాయానుసారముగ చూర్ణించి నిమ్మకాయ రసముతో మర్దించి మిరియపుగింజలంత మాత్రలుజేసి చక్కెర నెయ్యి అనుపానముతో బలానుసారముగ నొసంగినయెడల ఉదావర్తము, అనాహము, ఉదరము, గుల్మము ఇవి నశించును.

---

# అనాహనిదానం

మూ. ఆమంశకృద్వా నిచితం క్రమేణ భూయో విబద్ధం విగుణానిలేన
ప్రవర్తమానం నయథాస్వమేనం వికారమానాహ ముదాహరన్తి. ౧

తా:—ఆమముగాని మలముగాని బైలువెడలక లోపలనే నిలిచియుండి దుష్టమైన వాతముచే శుష్కించి ఉండలుగట్టి మలమార్గమునుండి క్రమప్రకారము బైలు వెడలకున్నయెడల ఆనాహవ్యాధియని పలించెదరు.

## ఆమజానాహమాహ

మూ. తస్మిన్భవత్యామసముద్భవేతు తృష్ణాప్రతిశ్యాయ శిరోవిదాహాః
ఆమాశయే శూలమథోగురుత్వం హృత్స్తమ్భనోద్గారవిఘాతనంచ. ౨

తా:—ఆమము వృద్ధిబొందుటచేజనించిన ఆనాహవ్యాధియందు దప్పి, పీనస, శిరస్సునందు తాపము, ఆమాశయమునందు శూల, గురుత్వము, రొమ్మునందు పట్టినటులుండుట, త్రేనుపులు పైకి వెడలక హృదయముననే నిలిచిపోవుట ఈ లక్షణములు కలుగును.

## శకృత్సంచయానాహమాహ

మూ. స్తమ్భఃకటీపృష్ఠపురీషమూత్రే శూలోథమూర్ఛాశకృతోవమిశ్చ
శ్వాసశ్చ పక్వాశయజే భవన్తి తథాలసోక్తానిచలక్షణాని. 3

తా:—మలమువృద్ధిబొందుటచే జనించిన ఆనాహవ్యాధియందు నడుము, వీపు వీనియందు వంగకుండ పట్టుకొనియుండుట, మలమూత్రములు వెడలకుండుట, పక్వాశయమునందు శూల, మూర్ఛ, మలముతో గూడిన వాంతిజరుగుట, శ్వాసము అనులక్షణములును, అలసక రోగలక్షణములును గలుగును.

తా:—ఉదావర్తరోగికిగాని. ఆనాహరోగికిగాని తీవ్రమైనదప్పి జనించెనేని అసాధ్యమగు ను కాబట్టి చికిత్సించక విడువవలయును.

## ఆనాహచికిత్సా

మూ. ఆనాహేపి ప్రయుఞ్జీత ఉదావర్తహరీం క్రియామ్
త్రివృద్ధరీతకీశ్యామా స్నుహీక్షీరేణ భావయేత్
వటికా మూత్రపీతాస్తా శ్రేష్ఠాస్త్వానాహభేదికాః. ౫

తా:—ఆనాహరోగికి ఉదావర్తరోగమునందు చెప్పబడిన చికిత్సలనన్నిటిని చేయవలయును. మరియు తెగడవేరు, కరకచలుపు, నల్లతెగడవేరు, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి బొంత జెముడుపాలతో భావనలుచేసి మర్దించి వటికలుచేసి గోమూత్రానుపానముతో తగినటుల నొసంగిన ఆనాహరోగము నశించును.

మూ. హిఙ్గూగ్రగన్ధా బిడశుణ్ఠ్యాజాజీ హరీతకీ పుష్కరమూలకుష్ఠమ్
భాగోత్తరం చూర్ణితమేతదిష్టం గుల్మోదరానాహ విషూచికాసు. ౬

తా:—ఇంగువ ఒకభాగము, వస రెండుభాగములు, బిడాలవణము మూడుభాగములు, శుంఠి నాలుగుభాగములు, జిలకర అయిదుభాగములు, కరకచలుపు ఆరుభాగములు, పుష్కరమూలము యేడు భాగములు, చెంగల్వకోష్టు యెనిమిదిభాగములు గ్రహించి చూర్ణించి యుక్తానుపానముతో సేవించిన యెడల గుల్మము, ఉదరము, ఆనాహము, విషూచి ఇవి నశించును.

మూ. వచాభయాచిత్రకయావశూకాన్సపిప్పలీకాతివిషాన్సకుష్ఠాన్
ఉష్ణామ్బునానాహ విమూఢవాతాన్పీత్వాజయేదాశురసాదనాశీ. ౭

తా:—వస, కరకచలుపు, చిత్రమూలము. యవక్షారము, పిప్పళ్ళు, అతివస, చెంగల్వకోష్టు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి బలానుసారముగ ఉష్ణోదకానుపానముతో సేవించినయెడల ఆనాహము, మూఢవాతము ఇవినశించును. ఈమార్గమును సేవించునపుడు మాంసరసయుక్తముగు ఆహార మును భుజించుచుండవలయును.

## రాఠధూమాదివర్తిః

మూ. రాఠ ధూమ బిడ వ్యోష గుడ మూత్రవిపాచితా
గుదేఽఙ్గుష్ఠసమావర్తి ర్విధేయాఽఽనాహశూలనుత్. ౮

తా:—మంగకాయ, కరిదుప్ప, బిడాలవణము,

మూ. విపాచ్యమూత్రామ్లరసేన దన్తీ పిణ్డీత కృష్ణా బిడ కృష్ణధూమైః
వర్తిం కరాఙ్గుష్ఠనిభాంఘృతాక్తాంగుదేరుజానాహహరీంవిదధ్యాత్. ౯

తా:—దంతీమూలము, నల్లమంగకాయ, పిప్పళ్ళు, బిడాలవణము, నల్లఆవాలు, కఱివెప్ప వీనిని సమభాగములుగ గ్రహించి గోమూత్రమునందును ఆమ్లరసమునందును ఉడికించి బొట్టనవ్రేలిలావు వర్తినిచేసి దానికి నేతిరిపూసి ఫలవర్తివలె గుదస్థానమునందుపయోగించినయెడల నొప్పి, ఆనాహము వీనిని పోగొట్టును.

### ఆనాహరోగే పథ్యాపథ్యమ్

మూ. విష్టమ్భీని విరుద్ధాని కషాయాణి గురూణిచ
ఉదావర్తే ప్రయత్నేన వర్జయేత్సతతంనరః. ౧౦

ఉదావర్తే హితం సర్వం పాచనం లఙ్ఘనం తథా
ఆనాహేతు యథాయోగ్యం సేవయేన్మతిమాన్నరః. ౧౧

తా:—మలమును బంధించునట్టివియు, పరస్పర విరుద్ధములును, కషాయరసముగలవియు, గురుగుణముగలవియునగు పదార్థములను ఉదావర్తరోగి విడువవలయును. మఱియు పాచనౌషధములు, లంఘనము ఇవి ఉదావర్తరోగికి హితకరముగనుండును. ఆనాహరోగమునందు దోషములననుసరించి హితాహారముల నిర్ణయించవలయును.

---

# గుల్మనిదానం వ్యాఖ్యాస్యామః

## గుల్మసమ్ప్రాప్తిః

మూ. దుష్టావాతాదయోఽత్యర్థం మిథ్యాహారవిహారతః
కుర్వన్తి పఞ్చధా గుల్మం కోష్ఠాంతర్గ్రన్థిరూపిణమ్
తస్య పఞ్చవిధం స్థానం పార్శ్వహృన్నాభిబస్తయః. ౧

తా:—అహితాహారవిహారములవలన వాతాదిదోషములు, రక్తము దుష్టములై కోష్ఠమునందు

## గుల్మలక్షణమ్

మూ. హృన్నాభ్యోరన్తరే గ్రన్థిస్సఞ్చారీ యది వాఽచలః
వృత్తశ్చయాపచయవాన్స గుల్మ ఇతి కీర్తితః. ౨

తా:—హృదయమునకును నాభికిని మధ్యభాగమున వర్తులాకారమైన గ్రంధిజనించి ఒకప్పుడు కదలుచును ఒకప్పుడు కదలకను వృద్ధిక్షయములు నొందుచుండెనేని దానిని గుల్మరోగమని వచించెదరు.

మూ. స్త్రీణామార్తవజో గుల్మో న పుంసాముపజాయతే
అన్యస్త్వసృగ్భవో గుల్మస్స్త్రీణాం పుంసాంచ జాయతే. ౩

"భట్టారక హరిశ్చంద్రః"

తా:—ఋతురక్తము వెడలకుండుటచే గర్భాశయమున జనించు రక్తగుల్మము స్త్రీలకుమాత్రమే కలుగుననియు, ధాతురూపమైన రక్తముచే జనించు గుల్మము స్త్రీలకును పురుషులకునుకూడ జనించుననియు భట్టారక హరిశ్చంద్రుడు వచించెను.

మూ. నిరూఢమూలపరిభవో హి కోష్ఠే స్థితస్స్వతన్త్రః పరసంశ్రయో వా
స్పర్శోపలబ్ధః పరిపిణ్డితత్వాద్గుల్మో యథాదోషముపైతి నామ. ౪

తా:—కోష్ఠాంగములలో నేభాగమునైన నాశ్రయించిగాని స్వతంత్రముగగాని గుల్మము జనించి గంభీరముగ నాటుకొనియుండునదిగను పిండాకారముగనుండుటవలన స్పృశించినపుడు బాగుగ తెలియునదిగనునుండును. ఇట్టి రోగలక్షణములనుబట్టి వాతగుల్మాది నామములచే వ్యవహరింపబడుచున్నది.

మూ. స వ్యస్తైర్జాయతే దోషైః సమస్తైరపి చోచ్ఛ్రితైః
పురుషాణాం తథా స్త్రీణాం జ్ఞేయో రక్తేన చాపరః. ౫

తా:—గుల్మవ్యాధి వాతపిత్తకఫములచే ప్రత్యేకముగను, సన్నిపాతముచేతను స్త్రీపురుషులుభయులకును జనించుచున్నది. రక్తగుల్మము స్త్రీలకుమాత్రమే జనించుచున్నది.

## గుల్మ పూర్వరూపమ్

మూ. ఉద్గారబాహుల్య పురీషబన్ధ తృప్త్యక్షమత్వాన్త్ర వికూజనాని
ఆటోపమాధ్మానమపక్తిశక్తి రాసన్నగుల్మస్య వదన్తి చిహ్నమ్. ౬

కడుపుబ్బరము, జీర్ణశక్తి నశించుట ఈలక్షణములు గుల్మవ్యాధికి పూర్వరూపములని యెఱుంగవలయును.

## సర్వగుల్మేషు సామాన్యలక్షణమ్

మూ. అరుచిః కృచ్ఛ్రవిణ్మూత్రవాతానాం ప్రతికూజనమ్
ఆనాహం చోర్ధ్వవాతత్వం సర్వగుల్మేషు లక్షయేత్. ౭

అరుచి, మల మూత్ర వాతములు కష్టముగ వెడలుట, పేగులరచుట, కడుపుబ్బరము, వాతమున కూర్ధ్వగమనము గలుగుట అనునివి గుల్మవ్యాధు లన్నిటియందును సామాన్యముగ నుండును.

## వాతగుల్మమాహ

మూ. రూక్షాన్నపానం విషమాతిమాత్రం విచేష్టనం వేగవినిగ్రహశ్చ
శోకోభిఘాతోతిమలక్షయశ్చ నిరన్నతా చానిలగుల్మహేతుః. ౮
యస్థానసంస్థానరుజావికల్పం విడ్వాతసఙ్గం గలవక్త్రశోషమ్
శ్యావారుణత్వం శిశిరజ్వరంచ హృత్కుక్షిపార్శ్వాంసశిరోరుజశ్చ. ౯
కరోతిజీర్ణేఽభ్యధికం ప్రకోపం భుక్తే మృదుత్వం సముపైతియశ్చ
వాతాత్సగుల్మో నచ తత్రరూక్షం కషాయతిక్తం కటుచోపశేతే. ౧౦

తా:—రూక్షములగు అన్నపానములను సేవించుట. విషమాశనము, అతిభోజనము, తనకంటె బలవంతులగువారితో కుస్తీపట్టుట మొదలగు విరుద్ధచేష్టలు చేయుట, మలమూత్ర వాతములయొక్క వేగమును నిరోధించుట, దుఃఖము, అభిఘాతము, మలముక్షీణించుట, ఉపవాసములు చే ఈకారణములవలన వాతగుల్మము జనించును. ఈవాతగుల్మము స్థాననిర్ణయములేక ఒకప్పుడొకచోటను ఒకప్పుడు మఱియొకచోటను సంచరించుట, ఒకప్పుడుచిన్నదిగను ఒకప్పుడు పెద్దదిగను ఉండుట, ఒకప్పుడుపొడవుగను, ఒకప్పుడు గుండ్రముగను ఉండుట, ఒకప్పుడు అధికమైన వేదనయు, ఒకప్పుడు అల్పవేదనయు కలిగియుండుట. మలము అపానవాతము ఇవి బంధింపబడియుండుట, కంఠమును నోరును ఎండిపోవుట, శరీరవర్ణము నల్లగనైనను, ఎఱ్ఱగనైనను ఉండుట, చలిజ్వరము కలుగుట, హృదయము, కుక్షి, పార్శ్వములు, శిరస్సు, ఈస్థలములయందు నొప్పికలుగుట, అన్నము జీర్ణమైనపుడు ప్రకోపమునొందుట, భుజించినపుడు మృదువగుట ఈలక్షణములను కలిగియుండును. ఈవ్యాధియందు కషాయతిక్త కటురసములుగల పదార్థములను సేవింపజనదు.

## పైత్తికగుల్మమాహ

మూ. కట్వమ్లతీక్ష్ణోష్ణవిదాహిరూక్ష క్రోధాతిమద్యార్కహుతాశసేవా

జ్వరఃపిపాసావదనాఙ్గరాగః శూలంమహజ్జీర్యతి భోజనేచ
స్వేదోవిదాహోవ్రణవచ్చగుల్మ స్స్పర్శాసహః పైత్తికగుల్మరూపమ్.

తా:—కట్వమ్ల రసములుగలవియు, తీక్ష్ణగుణము గలవియు, ఉష్ణవీర్యము గలవియు, విదాహ కరములును, రూక్షగుణము గలవియునగు పదార్థములను భుజించుట, అధికముగ మద్యమును సేవించుట, మిక్కుటముగ యెండయందు సంచరించుట. నిప్పుసెగనుండుట, విదగ్ధాజీర్ణమునవల జనించిన ఆమదోష ముచే నావరింపబడుట, రక్తముచెడుట, ఈకారణములచే పిత్తగుల్మము జనించును. ఈపిత్తగుల్మమునందు జ్వరము, దప్పి, ముఖము, శరీరావయవములు ఎఱ్ఱగనుండుట, ఆహారము జీర్ణమగునపుడు తీవ్రమైన శూల జనించుట, అధికముగ చెమటపట్టుట, తాపము కలుగుట, స్పృశించినపుడు వ్రణమును తాకినటుల బాధ కలుగుట అనునివి కలుగును.

## శ్లైష్మికగుల్మమాహ

మూ. శీతం గురుస్నిగ్ధ మచేష్టనంచ సమ్పూరణం ప్రస్వపనం దివాచ
గుల్మస్య హేతుః కఫసమ్భవస్య సర్వస్తు దృష్టో నిచయాత్మకస్య. ౧౩
స్తైమిత్య శీతజ్వర గాత్రసాద హృల్లాసకాసారుచిగౌరవాణి
శైత్యం రుగల్పా కఠినోన్నతత్వం గుల్మస్యరూపాణి కఫాత్మకస్య. ౧౪

తా:—శీతలములును గురుత్వముగలవియు, స్నిగ్ధములునగుపదార్థములను భుజించుట. ఏపని యుచేయక నూరకకూర్చుండుట, తృప్తిగభుజించుట, పగటినిద్ర ఈకారణములచేత కఫగుల్మముజనించు ను. పూర్వోక్త గుల్మకారణములన్నిటిచేతను సన్నిపాతగుల్మముజనించును. ఈకఫగుల్మమునందు స్తైమిత్య ము, శీతజ్వరము, అవయవశైథిల్యము. ఓకరింత, కాస, అరుచి, శరీరము బరువుగనుండుట, శైత్యము, ఒత్తినపుడు బాధస్వల్పముగనుండుట, గుల్మము కఠినముగను ఎత్తుగనుఉండుట అనునివి కలుగును.

## ద్వన్ద్వజగుల్మలక్షణమ్

మూ. నిమిత్తలిఙ్గాన్యుపలభ్యగుల్మే ద్విదోషజే దోషబలాబలంచ
వ్యామిశ్రలిఙ్గానపరాంస్తు గుల్మాంస్త్రీన్నాదిశేదౌషధకల్పనార్థమ్. ౧౫

తా:—వాతాదిదోషములను ప్రత్యేకముగ జెప్పబడిన నిదానలక్షణములలో రెండేసిదోషముల నిదానలక్షణములు కలిగియుండినయెడల ఆయాదోషలక్షణములను అనుసరించి వాతపిత్తజ గుల్మమనియు, వాతశ్లేష్మజ గుల్మమనియు, పిత్తశ్లేష్మజగుల్మమనియు ...

### త్రిదోషగుల్మస్యాసాధ్యత్వమాహ

మూ. మహారుజం దాహపరీతమశ్మవద్ఘనోన్నతం శీఘ్రవిపాకిదారుణమ్
మనశ్శరీరాగ్నిబలాపహారిణం త్రిదోషజం గుల్మమసాధ్యమాదిశేత్.

తా:—మిక్కిలిబాధ, తాపము, గుల్మము రాతివలెకఠినముగను ఉన్నతముగనునుండుట, శీఘ్రముగ పక్వమగుట, భయంకరలక్షణములుగలుగుట, మనస్సు, శరీరము, జఠరాగ్ని వీనిబలము నశించుట, ఈలక్షణములుగలది సన్నిపాతగుల్మమనియు నియ్యది అసాధ్యమనియు నెఱుంగునది.

### స్త్రీణాం రక్తగుల్మస్యసమ్ప్రాప్తిమాహ

మూ. నవప్రసూతాఽహితభోజనాయా యాచామగర్భంవిసృజేదృతౌవా
వాయుర్హితస్యాః పరిగృహ్యరక్తం కరోతిగుల్మంసరుజం సదాహమ్. ౧౭

తా:—ప్రథమగర్భ ప్రసవకాలమునందును, గర్భస్రావపాతములయందును, ఋతుమతియైన సమయమునందును అపథ్యములగు ఆహారవిహారముల నాచరించినయెడల వాతముప్రకోపించి రక్తమును వెడలనీయక నిరోధించి నొప్పి మంట వీనితోగూడిన గుల్మమును కలిగించును.

మూ. ఋతావనాహారభయాతపేన విరూక్షణైర్వేగవిధారణైశ్చ
సంస్తమ్భనోల్లేఖనయోనిదోషైర్గుల్మః స్త్రియారక్తభవోభ్యుపైతి.

తా:—ఋతుకాలమునందు భుజించకుండుట, భయపడుట, ఎండలోతిరుగుట, అతిరూక్షములగు పదార్థములను భుజించుట, మలమూత్రాదివేగములను నిరోధించుట, స్తంభనద్రవ్యములను, లేఖనద్రవ్యములను సేవించుట, యోనిదోషము అను కారణములవలన స్త్రీలకు రక్తగుల్మము జనించునని చరకాచార్యుడు వచించెను.

### రక్తగుల్మస్యలిఙ్గమాహ

మూ. పిత్తస్యగుల్మేనసమానలిఙ్గం విశేషణఞ్చాప్యపరంనిబోధ
యస్స్పన్దతే పిణ్డితపవనాఙ్గైశ్చిరాత్సశూల స్సమగర్భలిఙ్గః
సరౌధిరః స్త్రీభవఏవగుల్మో మాసే వ్యతీతే దశమేచికిత్స్యః ౧౮

తా:—రక్తగుల్మమునందు పిత్తగుల్మలక్షణములన్నియు నుండుటయేగాక గర్భలక్షణములు కలిగియుండుట, గుల్మము చలించినపుడు కరచరణాద్యవయవములుగల శిశువువలెగాక పిండాకారముగ శూలతోగూడి తిరుగుచుండుట అనునీలక్షణములుకూడకలుగును. ఈ రక్తగుల్మము స్త్రీలకుమాత్రమే జనించును ఈ వ్యాధిజనించి పదినెలలు గడచినపిమ్మట చికిత్స చేయవలయును:

## గుల్మస్యాసాధ్యలక్షణమ్

మూ. సఞ్చితః క్రమశో గుల్మో మహావాస్తుపరిగ్రహః
కృతమూలశ్శిరానద్ధో యదాకూర్మ ఇవోన్నతః. ౨౦
దౌర్బల్యారుచిహృల్లాసకాసవమ్యరతిజ్వరైః
తృష్ణాతన్ద్రాప్రతిశ్యాయై ర్యుజ్యతే న ససిధ్యతి. ౨౧
గృహీత్వా సజ్వరం శ్వాసచ్ఛర్ద్యతీసారపీడితమ్
హృన్నాభిహస్తపాదేషు శోథః కర్షతి గుల్మినమ్. ౨౨
శ్వాస శ్శూలం పిపాసాఽన్నవిద్వేషో గ్రన్థిమూఢతా
జాయతే దుర్బలత్వఞ్చ గుల్మినోమరణాయవై. ౨౩

తా:—గుల్మముక్రమముగ వృద్ధినొంది ఉదరమునందంతటు వ్యాపించుట, శూలగలుగుట, సిరలచేవ్యాప్తమైతాబేటివీపువలె ఉన్నతముగనుండుట, బలహాని, అరుచి, ఓకరింత, దగ్గు, వాంతి, పనులయందుత్సాహములేకుండుట, జ్వరము, దప్పి, కునికిపాటు, ప్రతిశ్యాయము, ఈ లక్షణములతో కూడియుండినను, జ్వరము, శ్వాస, వాంతి, అతిసారము, హృదయము నాభి హస్తములు పాదములు వీనియందు వాపుకలుగుట అనునీలక్షణములు గలిగియుండినను, శ్వాస, శూల, దప్పి, అన్నద్వేషము, గుల్మరూపమైనగ్రంథి అగుపడకుండుట, దుర్బలను ఈ లక్షణములుకలిగియుండినను అసాధ్యముని యెఱుంగవలయును.

## గుల్మ చికిత్సా

మూ. లఙ్ఘనం దీపనం స్నిగ్ధముష్ణం వాతానులోమనమ్
బృంహణంచ భవేదన్నం తద్ధితం సర్వగుల్మినామ్. ౨౪

తా:—గుల్మరోగము లన్నిటియందును లంఘనముచేయించుట, అగ్నిదీప్తికరములును, స్నిగ్ధములును ఉష్ణములును, వాతమునకు అనులోమగతిని గలిగించునవియు, బృంహణములును నగు అన్న పానముల నొసంగుట ఇవి హితకరములుగ నుండును.

మూ. గుల్మినామనిల శాన్తిరుపాయై స్సర్వశోవిధివదాచరితవ్యా

తా:—గుల్మరోగులకు దప్పి, జ్వరము, తాపము, శూల, చెమటపట్టుట, అగ్నిమాంద్యము, అరుచి ఈలక్షణములు కలిగినయెడల రక్తమోక్షణమును చేయవలయును. అట్లు చేయునెడ గుల్మస్థానమునందును బాహుమధ్యమునందును సిరావ్యధనము చేసి రక్తమును వెడలింపజేయవలయును: మతియు స్వేదనము చేయుట వాతమునకు అనులోమగతిని గలిగించుటలు అనునివి సమస్త గుల్మములయందును ప్రశస్తముగానుండును.

## వాతగుల్మచికిత్సా

మూ. ప్రాగేవ వాతజే గుల్మే సుస్నిగ్ధం స్వేదితం నరమ్
రేచితం స్నేహరేకైశ్చ నిరూహైస్సానువాసనైః
ఉపాచరేద్భిషక్ప్రాజ్ఞో మాత్రాకాలవిశేషతః. ౨౯

తా:—వాతగుల్మమునందు మొదట స్నేహస్వేదములను చేయించి పిమ్మట స్నేహద్రవ్యములచే విరేచనమును, నిరూహవస్తిని, అనువాసనవస్తిని ప్రాజ్ఞుడగు వైద్యుడు మాత్రాకాలాదుల నెఱింగి చేయించవలెను.

## మాతులుఙ్గాదియోగః

మూ. మాతులుఙ్గరసో హిఙ్గు దాడిమం బిడసైన్ధవమ్
సురామణ్డేన పాతవ్యం వాతగుల్మరుజాపహమ్. ౩౦

తా:—పొంగించిన ఇంగువ, దానిమ్మకాయబెరడు, బిడాలవణము, సైంధవలవణము, వీని చూర్ణమును మాదీఫలరసము సురామండము వీనియందు కలిపి త్రాగినయెడల వాతగుల్మము నశించును,

## నాగరాదిపిష్టం వృన్దాత్

మూ. నాగరార్ధపలం పిష్టం ద్వేపలే లుఞ్చితస్యచ
తిలస్యైకం గుడపలం క్షీరేణోష్ణేన పాయయేత్
వాతగుల్మముదావర్తం యోనిశూలఞ్చ నాశయేత్. ౩౧

తా:—శుంఠి అరపలము, పొట్టుతీసిన నువ్వులు రెండుపలములు, బెల్లము ఒకపలము, వీనిని

మూ. హిఙ్గు సైన్ధవ వృక్షామ్ల రాజికానాగరై స్సమైః
చూర్ణం గుల్మప్రశమనం స్యాదేత ద్ధిఙ్గుపఞ్చకమ్. ౩౨

తా:—ఇంగువ, సైంధవలవణము, చింతపండు, ఆవాలు, శుంఠి వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి యుక్తానుపానముతో నొసంగినయెడల వాతగుల్మము నశించును.

కేతకీక్షారయోగః

మూ. స్వర్జికాకుష్ఠసహితః క్షారః కేతకిసమ్భవః
పీత స్తైలేన శమయే ద్వాతగుల్మం సుదారుణమ్. ౩౩

తా:—సజ్జక్షారము, చెంగల్వకోష్టు, మొగలి ఊడలక్షారము వీనిని తైలమునందు కలిపి పానముచేసినయెడల భయంకరమైన వాతగుల్మము నశించును.

ఏరణ్డతైలాదియోగః

మూ. పిబేదేరణ్డతైలం వా వారుణీమణ్డమిశ్రితమ్
తదేవ తైలం పయసా వాతగుల్మీ పిబేన్నరః. ౩౪

తా:—ఆముదమును వారుణీమండమునందుగాని, పాలయందుగానికలిపి వాతగుల్మరోగికి ఒసంగవలయును.

హపుషాద్యంఘృతమ్ వృన్దాత్

మూ. హపుషాజాజి పృథ్వీకా పిప్పలీమూల చిత్రకైః
క్షీర మూలక కోలానాం రసైశ్చ విపచే ద్ఘృతమ్
వాతగుల్మారుచిశ్వాస శూలానాహజ్వరార్శసామ్
గ్రహణీ మోనిదోషాణాం ఘృతమేతన్నివారణమ్. ౩౫

తా:—బోడతరము, జిలకర, పెద్దయాలకులు, మోడి, చిత్రమూలము వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి ఘృతము, క్షీరము, ముల్లంగిగడ్డలరసము, రేగుపండ్లకషాయము వీనిని ప్రత్యేకముగ కల్కమునకు నాలుగింతలుండునటుల గ్రహించి పైకల్కమును వీనియందుచేర్చి నేయిమాత్రము మిగులు

చిత్రకాద్యం ఘృతం

మూ. చిత్రక వ్యోష సిన్ధూత్థ పృథ్వీకా చవ్య దాడిమైః
దీప్యక గ్రన్థికాజాజీ హపుషా ధాన్యకైః సమైః
దధ్యారనాల బదర మూలకస్వరసైః ఘృతమ్
పక్త్వా పిబే ద్వాతగుల్మ దౌర్బల్యాటోప శూలనుత్. ౩౮

తా:—చిత్రమూలము, త్రికటుకములు, సైంధవలవణము, పెద్దయాలకులు, చవ్యము, దానిమ్మ బెరడు, ఓమము, మోడి, జిలకర, బోడతరము, ధనియాలు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కము చేసి ఆవుపెరుగు, ఆరనాళము, రేగుపండ్లకషాయము, ముల్లంగిగడ్డరసము, ఘృతము వీనిని ప్రత్యేకముగ కల్కమునకు నాలుగింతలు ఉండునటుల గ్రహించి పైకల్కము వీనియందుకలిపి ఘృతపక్వముగ కాచి బలానుసారముగ పానముచేసినయెడల వాతగుల్మము, దౌర్బల్యము, పొట్టగుడగుడ మనుశబ్దము, శూల ఇవి నశించును:

వాతగుల్మేహితాని

మూ. తిత్తిరాంశ్చ మయూరాంశ్చ కుక్కుటాన్ క్రౌంచవర్తికాః
సర్పిశ్శాలి ప్రసన్నాంశ్చ వాతగుల్మేచ యోజయేత్. ౩౯
వాతగుల్మప్రతీకారే ప్రకుప్యతి యదా కఫః
శస్తముల్లేఖనం తత్ర చూర్ణాద్యాశ్చ కఫాపహాః. ౪౦
యదికుప్యతివా పిత్తం విరేకస్తత్ర భేషజమ్
దోషైర్నిరప్యశాన్తేచ గుల్మే శోణితమోక్షణమ్. ౪౧

తా:—తిత్తిరిపక్షులు, నెమళ్ళు, కోళ్ళు, క్రౌంచపక్షులు, వర్తికపక్షి, ఘృతము, శాలిధాన్యము, ప్రసన్నముగనుండు సుర ఇవి వాతగుల్మమునందు పథ్యకరములుగనుండును. వాతగుల్మమునుచికిత్స చేయునపుడు కఫము ప్రకోపించెనేని లేఖనౌషధములను కఫహరములగు చూర్ణములను ఒసంగవలయును పిత్తము ప్రకోపించెనేని విరేచనౌషధము నొసంగవలయును. ఆయాదోషములను హరించు చికిత్సలను చేసినను గుల్మవ్యాధి నివర్తించనియెడల రక్తమోక్షణమును చేయవలయును-

పిత్తగుల్మచికిత్సా

తా:—పిత్తగుల్మరోగికి త్రివృచ్చూర్ణమును త్రిఫలాకషాయమునందు కలిపిగాని, కంపిల్ల చూర్ణమును చక్కెర తేనె వీని యనుపానముతో గాని విరేచనముకొరకు ఒసంగవలయును.

## ద్రాక్షాదియోగః

మూ, ద్రాక్షాభయారసః గుల్మే పైత్తికే సగుడం పిబేత్
సశర్కరం వా విలిహేత్త్రిఫలాచూర్ణ ముత్తమమ్, ౪౩

తా:—పిత్తగుల్మము నశించుటకు ద్రాక్ష, కరకవలుపు వీనికషాయమునందు బెల్లమునుకలిపి గాని త్రిఫలాచూర్ణమునందు చక్కెరనుకలిపిగాని సేవించవలయును.

## పథ్యాద్యంఘృతమ్

మూ, రసేనాఽఽమలకేక్షూణాం ఘృతపాదం విపాచయేత్
పథ్యాయాశ్చ పిబేత్సర్పి స్తత్సిద్ధం పిత్తగుల్మనుత్, ౪౪

తా:—ఉశిరికపండ్లరసము, చెఱకురసము, కరకవలుపు కషాయము ఇవి నాలుగేసిభాగములు, ఘృతము ఒకభాగము వీనినన్నిటినొకటిగకలిపి ఘృతపక్వముగ కాచి బలానుసారముగ పానముచేసిన యెడల పిత్తగుల్మము నశించును.

## ద్రాక్షాద్యంఘృతమ్

మూ, ద్రాక్షా మధుక ఖర్జూరం విదారీం సశతావరీమ్
పరూషకాణి త్రిఫలాం సాధయే త్పలసమ్మితామ్, ౪౫
జలాఢకే పాదశేషే రస మామలకస్యచ
ఘృత మిక్షురసం క్షీర మభయాకల్కపాదికమ్, ౪౬
సాధయేత్తద్ఘృతం శర్కరాక్షౌద్రపాదికమ్
ప్రయోగః పిత్తగుల్మఘ్న స్సర్వగుల్మవికారనుత్. ౪౭

తా:—ద్రాక్ష, అతిమధురము, ఖర్జూరపుపండ్లు, నేలగుమ్మడుగడ్డలు, పిల్లిగడ్డలు, చిట్టీత పండ్లు, త్రిఫలములు వీనిని ఒక్కొక పలమువంతున గ్రహించి ఒక ఆఢకము జలమునందువైచి నాలవ పాలు మిగులునటుల కాచినకషాయము, ఉశిరికపండ్లరసము, నెయ్యి, చెఱకురసము, పాలు ఇవి ప్రత్యే

## పిత్తగుల్మేహితాని

మూ. శాలి గోఛాగదుగ్ధాశ్చ పటోలం ఘృతమిశ్రితమ్
దాక్షాం పరూషకం ధాత్రీం ఖర్జూరం దాడిమం సితామ్
పథ్యార్థం పైత్తికే గుల్మే బలాతోయఞ్చ యోజయేత్. ౪౮

తా:—శాలిధాన్యము, ఆవుపాలు, మేకపాలు, నేతితో పక్వముచేయబడినపొట్లకాయకూర, ద్రాక్షపండ్లు, చిట్టీతపండ్లు ఉశిరికపండ్లు, ఖర్జూరపుపండ్లు, తియ్యదానిమ్మపండ్లు, చక్కెర, బలాకషాయము ఇవి పిత్తగుల్మమునందు హితకరములుగనుండును.

## శ్లేష్మగుల్మచికిత్సా

మూ. స్నేహోపనాహనస్వేదై స్తీక్ష్ణస్రంసనవస్తిభిః
యోగైశ్చ వాతగుల్మోక్తైః శ్లేష్మగుల్మ ముపాచరేత్. ౪౯

తా:—శ్లేష్మగుల్మమునందు స్నేహప్రయోగము, ఉపనాహస్వేదము, తీక్ష్ణౌషధములు, స్రంసనౌషధములు, వస్తి, వాతగుల్మమునందు చెప్పబడిన ఔషధములు వీనిచే చికిత్సచేయవలయును.

## తిలాదిస్వేదః

మూ. తిలై రణ్డాతసీబీజసర్షపైః పరిలిప్యచ
శ్లేష్మగుల్మ మయస్పాత్రైః సుఖోష్ణైః స్వేదయే ద్భిషక్. ౫౦

తా:—నువ్వులు, ఆముదపుగింజలలోనిపప్పు, అవిసెగింజలు, ఆవాలు వీనిని నీటితో నూరి గుల్మముపై పట్టువేచి వెచ్చచేసిన ఇనుపపాత్రలతో సుఖోష్ణముగ కాచవలయును.

## యవాన్యాదిచూర్ణం

మూ. యవానీం చూర్ణితాం తక్రే బిడేన లవణీకృతామ్
శ్లేష్మగుల్మే పిబే ద్వాతమూత్రవర్చోనులోమనీమ్. ౫౧

తా:—శ్లేష్మగుల్మమునందు ఓమము చూర్ణమును, బిడాలవణమును, మజ్జిగలో కలిపి పానము చేసినయెడల అపానవాతము, మూత్రము, మలము వీనికి అనులోమగతినిగలిగించును.

## క్షీరషట్పలంఘృతమ్

క్షీరప్రస్థేన తత్సర్పిర్హన్తి గుల్మం కఫాత్మకమ్
గ్రహణీపాణ్డురోగఘ్నం ప్లీహ కాసజ్వరాపహమ్. ౫౩

తా:—పిప్పళ్ళు, మోషి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, యవక్షారము వీనిని ఒక్కొక ఫలమువంతున గ్రహించి కల్కముచేసి ఆవునెయ్యి ఒకప్రస్థము, ఆవుపాలు ఒకప్రస్థము వీనినన్నిటి నొకటిగకలిపి ఘృతపక్వముగ కాచి సేవించినయెడల కఫగుల్మము, గ్రహణి, పాండు, ప్లీహము, కాస, జ్వరము ఇవి నశించును.

మిశ్రకస్నేహః

మూ. త్రివృతా త్రిఫలా దన్తీ దశమూలం పలోన్మితమ్
జలే చతుర్గుణే పక్త్వా చతుర్భాగావశేషితే. ౫౪
సర్పిరేరణ్డతైలఞ్చ క్షీరం చైకత్ర సాధయేత్
సంసిద్ధో మిశ్రకస్నేహ స్సక్షౌద్రః కఫగుల్మనుత్. ౫౫

తా:—తెగడవేరు, త్రిఫలములు, దంతీమూలము, దశమూలములు, వీనిని సమభాగములుగ గ్రహించి నాలుగింతల నీటియందునైచి నాలవపాలు మిగులునటుల కాచబడిన కషాయము, నెయ్యి, ఆముదము, పాలు వీనిని సమభాగములుగ గ్రహించి ఒకటిగకలిపి ఘృతపక్వముగ కాచి వడియగట్టి అందు తేనెను కలిపి బలానుసారముగ పానముచేసినయెడల కఫగుల్మము నశించును.

కఫగుల్మేహితాని

మూ. కులత్థా జీర్ణశాలీంశ్చ షష్టికా న్యవ జాఙ్గలాన్
మద్యం తైలం ఘృతం తక్రం కఫగుల్మే ప్రయోజయేత్. ౫౬

తా:—ఉలవలు, పాతవడ్లు, షష్టికధాన్యము, యవలు, జాంగల జంతుమాంసరసములు, మద్యము, తైలము, ఘృతము, తక్రము ఇవన్నియు కఫగుల్మమునందు పథ్యకరములుగనుండును.

త్రిదోషగుల్మచికిత్సా

మూ. వరుణాదికషాయస్తు గుల్మం దోషత్రయోత్థితమ్
హన్తి హృత్పార్శ్వశూలాఢ్యం సోపద్రవ మసంశయమ్. ౫౭

తా:—క్రింద వివరింపబడు వరుణాది కషాయము హృత్పార్శ్వ శూలలతో గూడినదియు, ఉపద్రవములతో గూడినదియునగు త్రిదోషగుల్మమును హరించును.

వరుణాదిక్వాథః శార్ఙ్గధరాత్

అజశృంగీచ బిమ్బీచ కరఞ్జశ్చ శతావరీ. ౫౯

వరుణాదిగణ క్వాథః కఫమేదోహరః స్మృతః
హన్తి గుల్మం శిరశ్శూలం తథాఽభ్యన్తరవిద్రధీన్. ౬౦

తా:—ఉలిమిరిపట్ట, అవిశపట్ట, మారేడువేరు, ఉత్తరేణువేరు, చిత్రమూలము, చిన్నకూరనెల్లి, పెద్దకూరనెల్లి, మునగ, ఎఱ్ఱమునగ, వాకుడు, ములక, తెల్లగోరింట, పచ్చగోరింట, నల్లగోరింట, చాగ, వద్దిపట్ట, నేలవేము, దుష్టపుతీగ, దొండ, కానుగపట్ట, పిల్లిగడ్డలు, వీనిని సమభాగములుగ గ్రహించి పొడిచేసి కషాయముకాచి పానముచేసినయెడల కఫకోపము, మేదస్సు, గుల్మము, శిరశ్శూల, అభ్యంతరవిద్రధి వీనిని పోగొట్టును. దీనిని వరుణాదిగణక్వాథమని యెదరు.

## రక్తగుల్మప్రతీకారః

మూ. పిత్తవ ద్రక్తగుల్మిన్యా నార్యాః కార్యో యథావిధి
పరిస్నిగ్ధస్విన్నకోష్ఠాయా యోజ్యం స్నేహవిరేచనమ్. ౬౦

తా:—రక్తగుల్మముచే పీడింపబడు స్త్రీకి మొదట స్నేహస్వేదములను, స్నేహయుక్తమగు విరేచనమును చేయించి పిత్తగుల్మమునందు జెప్పబడిన చికిత్సలనుగూడ చేయించవలయును.

## శతాహ్వాదికల్కః

మూ. శతాహ్వ చిరిబిల్వత్వ గ్దారు భార్గి కణోద్భవః
కల్కః పీతో జయే ద్గుల్మం తిలక్వాథేన రక్తజమ్. ౬౧

తా:—సదాపాకు, కలుగోనుగచట్ట, దేవదారు, గంటుభారంగి, పిప్పళ్ళు వీనికల్కమును నువ్వులకషాయమునందుకలిపి పానముచేసినయెడల రక్తగుల్మము నశించును.

## తిలక్వాథః

మూ. తిలక్వాథో గుడఘృతవ్యోషభార్గీరజోన్వితః
పానం రక్తభవే గుల్మే నష్టే పుష్పే చ యోషితః. ౬౨

తా:—నువ్వులకషాయమునందు బెల్లము, నెయ్యి, త్రికటుకములు, భారంగి, వీని చూర్ణము

తిలమూలాదిచూర్ణమ్ సుశ్రుతాత్.

మూ. తిలమూలఞ్చ శిగ్రుఞ్చ బ్రహ్మదణ్డీయమూలకమ్
మధుయష్టిత్రికటుకై ర్యుతం చూర్ణ ముపాసయేత్
పుష్పరోధే వాతగుల్మే స్త్రీణాం సద్యస్సుఖావహమ్. ౬౩

తా:—నువ్వు చెట్టువేళ్ళు, మునగవేళ్లు, బ్రహ్మదండివేళ్ళు, అతిమధురము, త్రికటుకములు వీనిచూర్ణమును స్త్రీలు సేవించినయెడల ఋతుబంధము, వాతగుల్మము ఇవి నశించును. ఔషధమును సేవించినవెంటనే సుఖముకలుగును.

భార్గ్యాదిచూర్ణమ్

మూ. భార్గీ కృష్ణా కరఞ్జత్వ గ్గ్రన్థికామరదారుజమ్
చూర్ణం తిలానాం క్వాథేన రక్తగుల్మరుజాపహమ్. ౬౪

తా:—భారంగి, పిప్పళ్ళు, కానుగపట్ట, మోడి, దేవదారు వీని చూర్ణమును నువ్వులకషాయమునందుకలిపి స్త్రీలకు త్రాగించినయెడల రక్తగుల్మము నశించును.

దన్త్యాదిగుటికా

మూ. దన్తీ హిఙ్గు యవక్షారాలాబుబీజ కణా గుడాః
స్నుహిక్షీరేణ గుటికా సర్వేషాం కర్షమాత్రికా
భక్షితా రక్తగుల్మఘ్నీ రుధిరస్రావకారిణీ. ౬౫

తా:—దంతీమూలము, పొంగించిన ఇంగువ, యవక్షారము, సొరగింజలలోనిపప్పు, పిప్పళ్ళు, బెల్లము వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి బొంతజెముడు పాలతో నూరి గుటికలు చేసి కర్షప్రమాణము ఔషధమును సేవించినయెడల రక్తగుల్మము నశించును. ఋతురక్తముబాగుగనెడలును. మూలమునందుచెప్పబడిన మోతాదు హెచ్చుగానున్నందున దేశకాలాదులనెఱింగి వైద్యులు మితముగ నుపయోగించనగును. లేక శుద్ధనేపాళములు, ఇంగువ, యవక్షారము, సొరగింజలలోనిపప్పు, పిప్పళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి బొంతజెముడుపాలతో భావనచేసి ఎండించి చూర్ణించి రెండు గురిగింజలయెత్తు చూర్ణమును బెల్లములో పొదిగి మింగించుటచే సంప్రాప్తి గుణముకలదు. దీనివలన చక్కగ శోధనమగును. రెండుమూడుదినములు మాత్రమే ఈయదగును.

అర్కపుష్పయోగః

మూ. పక్వం తైలేఽర్కజం పుష్పం రుధిరస్రావకారిచ

సఏవ తస్య పాకస్య కాలో నేతరలక్షణః. ౬౬

తా:—జిల్లేడుపూలను నువ్వులనూనెలోవైచి కాచి రక్తగుల్మముగల స్త్రీలు పానముచేసిన యెడల ఋతురక్తము బాగుగ వెడలును. పలాశక్షారోదకము నాలుగుభాగములు, నెయ్యి ఒకభాగము వీనిని కలిపి ఘృతపక్వముగకాచి స్త్రీలుపానముచేసినయెడల రక్తగుల్మము నశించును. క్షారోదకముచే ఘృతాదులను సిద్ధముచేయునపుడు నురుగుఏర్పడి పాలుపొంగిపోయినపిమ్మట పాలమీదనగుపడు నురుగు వలెనుండునపుడు పొయిమీదనుంచి దించవలయును. ఇదియేపాకసమయమని గ్రహించవలయును.

## ముండ్యాదిచూర్ణం వృన్దాత్

మూ- ముణ్డీ రోచనికాచూర్ణం శర్కరామాక్షికాన్వితమ్
విదధీతాసృగ్గుల్మిన్యాం మలసంరేచనాయ చ. ౬౭

తా:—బోడతరము, కంపిల్లము (కమేలాపొడరు) వీనిచూర్ణమునందు చక్కెరను, తేనెను కలిపి రక్తగుల్మముగల స్త్రీలకు విరేచనముకొరకు ఇప్పించవలయును.

మూ. ఉష్ణైర్వా భేదయే ద్భిన్నే విధిర్వా ఒసృగ్దరోహితః
అతిప్రవృత్తమస్రింతు భిన్నే గుల్మే నివారయేత్. ౬౮

తా:—మఱియు ఉష్ణవీర్యములగు ఔషధములచే గడ్డకట్టిన రక్తమును భేదింపజేయుటవలన రక్తము అధికముగ స్రవించుచుండెనేని అసృగ్దర చికిత్సలను చేసి వెంటనే రక్తమును ఆపవలయును.

## చిత్రకాదిక్వాథః

మూ. చిత్రకగ్రన్థికైరణ్డశుణ్ఠీక్వాథః పరం హితః
శూలానాహవిబన్ధేషు సహిఙ్గుబిడసైన్ధవః. ౬౯

తా:—చిత్రమూలము, మోడి, ఆముదపువేళ్ళు, శుంఠి వీనికషాయమునందు పొంగించిన ఇంగువ, బిడాలవణము, సైంధవలవణము వీని చూర్ణమునుచేర్చి శూల, ఆనాహము, మలబంధము ఈరోగములయందొసంగవలయును.

## హిఙ్గ్వాదిచూర్ణమ్

పథ్యాపుష్కరవేతసామ్లహపుషాజాజ్య స్తదేభిః కృతమ్
చూర్ణంభావిత మేతదార్ద్రకరసైర్గ స్యాద్ద్విజపూరస్యచ. ౨౦
ఆధ్మాన గ్రహణీవికార గుదజా న్గుల్మా నుదావర్తకాన్
ప్రత్యాధ్మానగదం తథాఽశ్మరియుతం తూనిద్వయారోచకాన్
ఊరుస్తమ్భ మతిభ్రమంచ మనసో బాధిర్య మష్ఠీలికామ్
ప్రత్యష్ఠీలికికా మథాపహరతే ప్రాక్షిప్త ముష్ణామ్బునా. ౨౧
హృత్కుక్షి వఙ్క్షణ కటీ జఠరాన్తరేషు
వస్తి స్తనాంసఫలకేషుచ పార్శ్వయోశ్చ
శూలాని నాశయతి వాతబలాసజాని
హిఙ్గ్వాది మాన్ద్యమిద మాశ్వినసంహితాయామ్. ౨౨

తా:—పొంగించిన ఇంగువ, వోడి, ధనియాలు, జిలకర, వస, చవ్యము, చిత్రమూలము, విషబొద్ది, కచోరాలు, చింతపండు, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, సజ్జక్షారము, యవక్షారము, దానిమ్మబెరడు, కరకవలుపు, పుష్కరమూలము, పుల్లప్రబ్బలి, బోడతరము, జిలకర వీనినిసమభాగములుగ గ్రహించి చూర్ణించి అల్లపురసము, మాదీఫలరసము వీనితో భావనలుచేసి చూర్ణించి ఉష్ణోదకముతో సేవించినయెడల ఆధ్మానము, గ్రహణి, అర్శస్సు, గుల్మము, ఉదావర్తము, ప్రత్యాధ్మానము, అశ్మరి, తూని, ప్రతితూని, అరుచి. ఊరుస్తంభము, చిత్తచాంచల్యము, ఇతరమానసికరోగములు, బాధిర్యము, అష్ఠీల, ప్రత్యష్ఠీల, హృనయము కుక్షి గజ్జలు నడుము ఉదరము పొత్తిపొట్ట స్తనములు భుజసిరస్సులు ప్రక్కలు ఈప్రదేశములయందలి వాతకఫములచే జనించిన శూలలు అగ్నిమాంద్యము ఈరోగములు నశించును. ఇయ్యది ఆశ్విన సంహితయందు చెప్పబడిన హిఙ్గ్వాది చూర్ణము.

## హిఙ్గునవకమ్ వృన్దాత్

మూ, హిఙ్గుపుష్కరమూలాని తుమ్బురూణి హరీతకీ
శ్యామా బిడం సైన్ధవఞ్చ యవక్షారం మహౌషధమ్. ౨౩
యవక్వాథోదకేనైత ద్ఘృతభృష్టేన పాయయేత్
తేనాస్య భిద్యతేగుల్మ స్సశూల స్సపరిగ్రహః. ౨౪

తా:—పొంగించిన ఇంగువ, పుష్కరమూలము, తుంబురులు, కరకవలుపు, తెగడవలుపు, బిడాలవణము, సైంధవలవణము, యవక్షారము, శుంఠి, వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి నేతితో సంస్కరింపబడిన యవల కషాయమునందుకలిపి ఒసంగినయెడల శూలాద్యుపద్రవములతోగూడిన

మూ. క్షారద్వయానలవ్యోషనీలీలవణపఞ్చకమ్
చూర్ణితం సర్పిషా పేయం సర్వగుల్మోదరాపహమ్. ౨౫

తా:—యవక్షారము, సర్జక్షారము, చిత్రమూలము, శుంఠి, మిరియాలు, పిప్పళ్ళు, నీలివేళ్ళు పంచలవణములు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఘృతానుపానముతో సేవించినయెడల సమస్తగుల్మములు, ఉదరవ్యాధులు నశించును.

కాఙ్కాయనగుటికా

మూ. యవానీ జీరకం ధాన్యం మరిచం గిరికర్ణికా
అజమోదోపకుఞ్చీచ చతుశ్శాణాః పృథక్ పృథక్. ౨౬
హిఙ్గు షట్శాణికం కార్యం క్షారా లవణపఞ్చకమ్
త్రివృచ్చాష్టమితైశ్శాణైః ప్రత్యేకం కల్పయేత్సుధీః. ౨౭
దన్తీ శఠీ పౌష్కరఞ్చ విడఙ్గం దాడిమం శివా
చిత్రో౽మ్లవేతస శ్శుణ్ఠీ శాణైష్షోడశభిః పృథక్. ౨౮
బీజపూరరసేనైషాం గుటికాం కారయేద్బుధః
ఘృతేన పయసా చామ్లై రసై రుష్ణోదకేన వా. ౨౯
పిబే త్కాఙ్కాయనప్రోక్తా గుటికా గుల్మనాశినీ
మద్యేన వాతికంగుల్మం గోక్షీరేణచ పైత్తికమ్. ౩౦
మూత్రేణ కఫగుల్మఞ్చ దశమూలై స్త్రిదోషజమ్
ఉష్ట్రీదుగ్ధేన నారీణాంరక్తగుల్మం నివారయేత్
హృద్రోగం గ్రహణీశూలం కృమీనర్శాంసి నాశయేత్. ౩౧

తా:—కురాసానిఓమము, జీలకర, ధనియాలు, మిరియాలు, వెట్టిపుచ్చకాయలలోనిగుజ్జు ఓమము, నల్లజిలకర ఇవి ఒక్కొకటి నాలుగేసిశాణములు, పొంగించినఇంగువ ఆరుశాణములు, సజ్జక్షారము, యవక్షారము, పంచలవణములు, తెగడ ఇవి ఒక్కొకటి యెనిమిదేసి శాణములు, దంతిమూలము, కచ్చోరాలు, పుష్కరమూలము, వాయువిడంగములు, దానిమ్మబెరడు, కరకపలుపు, చిత్రమూలము, పుల్లప్రబ్బలి, శుంఠి ఇవి ఒక్కొకటి పదునారుశాణములు, ఇటులవీనినన్నిటిని చూర్ణించి మాతులుంగరసముచే మర్దించి గుటికలుచేసి

ల్మమును, గోక్షీరానుపానముతో పిత్తగుల్మమును, గోమూత్రానుపానముతో కఫగుల్మమును, జలమూలకషాయానుపానముతో సన్నిపాతగుల్మమును, ఒంటెపాల అనుపానముతో స్త్రీలకుజనించు రక్తగుల్మమును పోగొట్టును. మఱియు అనుపాన విశేషములచే హృద్రోగము, గ్రహణి, శూల, క్రిములు, అర్శస్సు వీనినిపోగొట్టును.

## చిఞ్చాక్షారాదిశఙ్ఖవటీ

మూ. చిఞ్చాక్షారం స్నుహీక్షార మర్కక్షారం పలంపలమ్.
ద్విపలం శఙ్ఖజంభస్మ రామఠఞ్చ పలార్థకమ్. ౮౨
లవణానిచ సర్వాణి పలమాత్రాణి యోజయేత్
క్షారద్వయం పలార్థఞ్చ సర్వమేకత్ర యోజయేత్. ౮౩
జమ్బీరకరసై ర్మర్ద్య మనలస్య దినత్రయమ్
భృఙ్గరాజస్య నిర్గుణ్ద్యాముణ్డ్యాశ్చైవ పృథగ్ద్రవైః. ౮౪
ఆర్ద్రకస్య రసేనైవ ప్రత్యేకం దినమర్దితమ్
బదరీబీజమాత్రాంస్తు వటకా న్కారయే ద్భిషక్. ౮౫
ఏకైకం భక్షయేత్ప్రాతః పఞ్చగుల్మాన్వ్యపోహతి
సర్వం శూలం నిహన్త్యాశు అజీర్ణఞ్చ విషూచికామ్. ౮౬
మన్దాగ్నిం నాశయేచ్ఛీఘ్రం పథ్యం తైలామ్లవర్జితమ్
చిఞ్చాశఙ్ఖవటీనామ గ్రహణీరోగహృత్పరా. ౮౭

తా:—చించాక్షారము, జెముడుక్షారము, అర్కక్షారము, ఇవి ఒక్కొకపలము, శంఖభస్మము రెండుపలములు, ఇంగువఅరపలము, పంచలవణములు అన్నియుచేరిన సముదాయచూర్ణము ఒకపలము, సర్జక్షారము, యవక్షారము ఇవి ఒక్కొకటి అరపలము, ఇటుల వీనినిల్లనొకటిగ ఖల్వమునందుచేర్చి నిమ్మపండ్లరసముచే మూడుదినములు, చిత్రమూల కషాయముతో మూడుదినములు, గుంటగలగర, వావిలి, బోడతరము, అల్లము వీనిరసములచే ప్రత్యేక మొక్కొకదినము మర్దించి రేగుగింజలంతమాత్రలుచేసి యుక్తానుపానముతో ఒక్కొకమాత్రను ప్రాతఃకాలమునందే సేవించుచుండినయెడల పంచగుల్మములు అష్టవిధశూలలు, అజీర్ణము, విషూచి, అగ్నిమాంద్యము, గ్రహణి, ఈ రోగములు నశించును. దీనిని చించాక్షారశంఖవటియనియెదరు. ఈ యౌషధమును సేవించునపుడు నూనె, ఆమ్లరసముగల పదార్థములు వీనిని వర్జించవలయును.

## వజ్రక్షారః

... క్షారం యవక్షారం సువర్చలమ్

[illegible]

అర్కపత్రైం లిపేత్తేన రుద్ధ్వా భాణ్డే పుటే పచేత్. ౫౯

తం క్షారం చూర్ణయిత్వాఽథ త్ర్యూషణం త్రిఫలారజః

జీరకం రజనీ వహ్ని ర్నవకస్య సమం తతః.

క్షారార్థం యోజయే త్సమ్య గేకీకృత్య విచూర్ణయేత్. ౬౦

వజ్రక్షారమిమం శుద్ధం స్వయంప్రోక్తం పినాకినా

సర్వోదరేషు గుల్మేషు శూలే శోథేచ యోజయేత్

అగ్నిమాన్ద్యే త్వజీర్ణేచ భక్షేన్నిష్కద్వయం తథా. ౬౧

వాతాధికే జలైః కోష్ణై ర్ఘృతైః పిత్తాధికే హితః

కఫే గోమూత్రిసంయుక్తం ఆరనాలై స్త్రిదోషనుత్. ౬౨

తా:—సముద్రలవణము, సైంధవలవణము, కాచలవణము, యవక్షారము, సౌవర్చలవణము, టంకణక్షారము, సర్జక్షారము, వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి అందు మూడుదినములు జిల్లేడు పాలు ప్రతిదినమును పోయుచు ఎండలో పెట్టుచుండవలయును. అటులనే బొంతజెముడుపాలను పోయుచు మూడుదినములు యెండలో పెట్టవలయును. పిమ్మట బాగుగనూరి జిల్లేడు ఆకులమపూసి ఆ యాకులను శరావసంపుటమునందుంచి సంధిబంధనము గావించి పొయిమీదబెట్టి మూడు గంటలకాలము మంటవేయవలయును. లేక పుటము వేయవలయును. స్వాంగశీతలముగనందలి క్షారముగ్రహించి చూర్ణించి క్షారమునకు సగభాగము ఉండునటుల త్రికటుకములు, త్రిఫలములు, జిలకర, పసుపు చిత్రమూలము వీని సముదాయచూర్ణమునుకలిపి రెండునిష్కముల ఔషధమును ఉదరవ్యాధులు, గుల్మము, శూల, వాపు, అగ్నిమాంద్యము, అజీర్ణము ఈ వ్యాధులయందుపయోగింపవలయును. ఈ యౌషధమును వాతప్రధానవ్యాధులయందు ఉష్ణోదకముతోడను, పిత్తప్రధాన వ్యాధులయందు ఘృతముతోడను. కఫాధిక వ్యాధులయందు గోమూత్రముతోడను, త్రిదోషవ్యాధులయందు ఆరనాళముతోడను ఉపయోగవలయును. ఇయ్యది ఈశ్వరునిచే చెప్పబడిన వజ్రక్షారము.

## శఙ్ఖద్రావకి యోగసారాత్

మూ. ప్రస్థం జమ్బీరనీరం బదరపరిమితం కాకతుణ్డస్యమూలమ్

కర్షార్థం స్వర్జికాయా స్త్రిపటుపలయుతం నవ్యసారం పలార్థమ్:

తత్సర్వం సూర్యతాపే మునిదినయుగలం కాచకూప్యాం నిధాయ

హన్యా ద్గుల్మం సుతీవ్రం జఠరమలరుజం శఙ్ఖకద్రావసంజ్ఞః. ౬౩

సైంధవలవణము సౌవర్చలవణము బిడాలవణము ఈ మూడుముకలసి ఒక పలము, నవాసాగరము అరపలము, వీనినన్నిటిని ఒక సీసాలోపోసి మూతినిమూసి పదునాలుగుదినములు ఎండలోనుంచవలయును. పిమ్మట వడియబోసికొని బలానుసారముగ ఈ శంఖద్రావకమును నీటియందుకలిపి ఒసంగినయెడల తీవ్రమైనగుల్మము, ఉదరము, మలబంధము అను రోగములు నశించును.

శఙ్ఖద్రావగిఅన్యః

మూ. ఘటకీపలమేకఞ్చ సైన్ధవం పలమేవచ
ద్విపలఞ్చ యవక్షారం ద్విపలం నవసాగరమ్. ౯౪
చతుష్పలం సురాక్షారం పలార్ధం కాసిసంతథా
డమరూయన్త్రయోగేన చుల్యాం వై బదరీన్ధనైః. ౯౫
సాధయేల్లాఘువాత్తూర్ణం శఙ్ఖద్రావరసం పరమ్
గుల్మాదిసర్వరోగేషు దేయ స్సర్వసుఖప్రదః. ౯౬

తా:—పటికి ఒకపలము, సైంధవలవణము ఒకపలము, యవక్షారము నవాసాగరము ఇవిరెండేసిపలములు. సురాకారము నాలుగుపలములు, కాసీసము అరపలము వీనిని చూర్ణించి డమరుకయంత్రము నందువైచి సంధిబంధము గావించి పొయ్యిమీదబెట్టి రేగుకట్టెలతో మంటవేయుము శంఖద్రావకము గ్రహించవలయును. దీనిని రెండుబిందువులు మొదలు ఆరుబిందువులవరకును నీటియందుకలిపి ఒసంగవలయును. అనగా ఒక ఔన్సు నీటియందు ఐదుమలేక ఆరుబిందువుల శంఖద్రవముకలిపి ఉపయోగించవలయును. ఈ శంఖద్రవము గుల్మము మొదలగు సమస్తవ్యాధులను పోగొట్టును.

శంఖద్రావగి అన్యః

మూ. సైన్ధవఞ్చ యవక్షారం నవ్యసారం తథైవచ
ప్రత్యేకం ద్విపలంగ్రాహ్యం సురాక్షారం చతుష్పలమ్. ౯౭
పటకీపలమేకఞ్చ పలార్ధంకాసిసం తథా
సర్వమేకత్రసంయోజ్య డమరూయన్త్రమధ్యగే. ౯౮
చుల్యాం ప్రరోహయేత్తత్తు జ్వాలయేత్ఖాదిరేన్ధనైః
ద్రావితం తత్సమాదాయ తేజోరూపం జలప్రభమ్. ౯౯
ద్రావయే దఖిలాన్ధాతూ న్సరాటాంశ్చ నసంశయః ౧౦౦

దున్నైచి సంధిబంధము చేసి పాయినిూంచబెట్టి చండ్రికట్టెలతో మంటవేయుచు శంఖద్రావకమును గ్రహిం చవలయును. ఇయ్యది సమస్తలోహములను, గవ్వలను, శంఖములనుకూడ కరగించునంతటి తీక్ష్ణగుణముగల దియై యుండును. గుల్మములను, ఉదరములను పోగొట్టును.

## క్రవ్యాదరసానుపానమ్

మూ. విశ్వహింగుబిడైస్సార్ధం క్రవ్యాదో భక్షితో రసః
గుల్మానశేషాన్ప్లీహానం విద్రధీనపి నాశయేత్. ౧౦౧

తా:—అజీర్ణప్రకరణమున జెప్పబడిన బృహత్క్రవ్యాదరసమును శుంఠి, పొంగించిన ఇంగువ, బిడాలవణము వీనిచూర్ణమునందు కలిపి సేవించినయెడల సర్వగుల్మములు, ప్లీహము, విద్రధులు ఇవి నశించును.

## గదనిగ్రహోచ్ఛవికాసవః

మూ. చవికాయాస్తులార్ధన్తు తదర్ధం చిత్రకస్యచ
బాష్పికాపౌష్కరంమూలం షడ్గ్రంథా హపుషా శటీ. ౧౦౨
పటోలమూల త్రిఫలా యవానీ కుటజత్వచః
విశాలా ధాన్యకం రాస్నా దన్తీ దశపలోన్మితా. ౧౦౩
కృమిఘ్నం ముస్తం మఞ్జిష్ఠా దేవదారు కటుత్రికమ్
భాగాన్పఞ్చపలాన్ నేత్వా నప్తద్రోణేఽమ్భసః పచేత్. ౧౦౪
ద్రోణశేషే రసే పూతే దేయం గుడశతత్రయమ్
ధాతక్యావింశతిపలం చాతుర్జాతం పలాష్టకమ్. ౧౦౫
లవఙ్గవ్యోషకఙ్కోలం పలికాని ప్రకల్పయేత్
నిదధ్యాన్మాసమేకన్తు ఘృతభాణ్డే సుసంస్కృతే. ౧౦౬
చతుష్పలాం పిబేన్మాత్రాం ప్రాతః పీతం నియచ్ఛతి
సర్వగుల్మవికారాంశ్చ ప్రమేహాంశ్చైవ వింశతిమ్. ౧౦౭
ప్రతిశ్యాయం క్షయం కాసమష్ఠీలాం వాతశోణితమ్
ఉదరాణ్యన్త్రవృద్ధీంశ్చ చవికాఖ్యో మహాసవః. ౧౦౮

రమూలము, మోడి, వస, బోడతరము, కచోరాలు, చేసుపాట్లవేళ్ళు, త్రిఫలములు, కురాసానివాము, కొడిశపాలపట్ట, వెట్టిపుచ్చవేళ్ళు, ధనియాలు, రాస్న, దంతీమూలము ఇవి పదేసిపలములు, వాయువిడంగములు, తుంగగడ్డలు, మంజిష్ఠ, దేవదారు, త్రికటుకములు ఇవి అయిదేసిపలములు వీనినన్నిటిని నలగగొట్టి ఒక భాండమునందు వైచి యెనిమిదద్రోణములు నీళ్ళుపోసి ఒకద్రోణము మిగులునటుల కషాయము కాచి నేతిలోమాగిన కుండలోనికి వడియగట్టి చల్లారినపిమ్మట అందు మున్నూరుపలముల బెల్లమును, ఇరువదిపలములు ధాతకీపుష్పమును, లవంగపట్ట, గూలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు ఇవి ప్రత్యేకము రెండేసిపలములును, లవంగాలు, త్రికటుకములు, తక్కోలాలు ఇవి ప్రత్యేక మొక్కొకపలమును వైచి సంధిబంధనముగావించి ఒక నెలదినములు గాలిలేనిచోటనుంచి పిమ్మట వడియగట్టి బలానుసారముగ ప్రాతఃకాలముననే సేవించినయెడల గుల్మములు, ప్రమేహములు, ప్రతిశ్యాయము, క్షయ, కాస, అర్శస్సు, వాతరక్తము, ఉదరము, అంత్రవృద్ధి ఈరోగములు నశించును. దీనిని చవికాసవమనియెదరు.

## కుమార్యాసవః

మూ. కుమార్యాశ్చ రసద్రోణే గుడం పలశతం తథా
తులార్ధ్ధంనిక్షిప్య విజయాం క్వాథయేత్తజ్జలార్మణే. ౧౦౯
చతుర్థాంశావశేషేతు పూతే తస్మిన్నిధాపయేత్
మధునశ్చాఢకం దత్త్వా ధాతక్యా ద్విపలాష్టకమ్. ౧౧౦
స్నిగ్ధభాణ్డేవినిక్షిప్య కల్కాంశ్చైవ ప్రదాపయేత్
జాతీఫలం లవఙ్గఞ్చ కఙ్కోలఞ్చ కబాబకమ్. ౧౧౧
జటిలా చవ్యచిత్రఞ్చ జాతిపత్రీ సకర్కటమ్
అక్షం పుష్కరమూలఞ్చ ప్రత్యేకఞ్చ పలంపలమ్. ౧౧౨
మృతం శుల్బం తథాలోహం శుక్తిమాత్రం ప్రదాపయేత్
భూమ్యాంవా ధాన్యరాశౌవా స్థాపయేద్దినవింశతిమ్. ౧౧౩
తముద్ధృత్య పిబేన్మాత్రాం తథాచాగ్నిబలాబలమ్
పఞ్చకాసం తథాశ్వాసం క్షయరోగఞ్చ దారుణమ్. ౧౧౪
ఉదరాణి తథాష్టౌచ వడర్శాంసిచ నాశయేత్
వాతవ్యాధి మపస్మార మన్యాన్రోగా న్సుదారుణాన్. ౧౧౫
జాఠరం కురుతే దీప్తం కోష్ఠశూలఞ్చ నాశయేత్
[illegible] నష్టపుష్పం నాశయేదేకపక్షతః

తా:—ఒకద్రోణము కలబందరసమును నేతితో మాగినకుండయందు పోసియుంచి ఇరువదియైదు పలముల కరకవలుపు వేరొకపాత్రయందునైచి అందొక ద్రోణముజలమునుపోసి నాలవపాలు మిగులునటుల కాచి వడియగట్టిన కషాయమును, నాలుగుప్రస్థములతేనెను పై కలబందరసముగల బాండమునందుపోసి అందుధాతకీపుష్పమును పదునారుపలములు, జాజికాయ, లవంగాలు, తక్కోలాలు, కబాబు చీని (చలవమిరియాలు,) పిప్పళ్ళు, చవ్యము, చిత్రమూలము, జాపత్రి, కర్కాటకశృంగి, తానికాయవలుపు, పుష్కరమూలము వీనిని ప్రత్యేకమొక్కొక పలమువంతునను, తామ్రభస్మము, లోహభస్మము వీనినిఒక్కొకటి అర్ధపలమువంతుననునైచి సంధిబంధము గావించి భూమిలోగాని ధాన్యరాశిలోగాని పాతిబెట్టి ఇరువదిదినములు గడచినపిమ్మట వడియగట్టి బలానుసారముగ ఒక పక్షము దినములు సేవించినయెడల పంచకాసలు, పంచశ్వాసలు, క్షయ అష్టోదరములు, అర్శస్సు, వాతవ్యాధులు, అపస్మారము, మన్యాస్తంభము ఇవి నశించును. మఱియు నీయౌషధము అగ్నిదీప్తిని కలిగించును. కోష్ఠశూల, సర్వగుల్మములు, ఋతునాశము వీనిని పోగొట్టును. ఇయ్యది బృహస్పతిచే నిర్మింపబడినకుమార్యాసవము.

## హిఙ్గ్వాదిఘృతమ్

మూ. హిఙ్గుపుష్కరమూలాని తుమ్బురూణి హరీతకీ
శ్యామా బిడం సైన్ధవఞ్చ యవక్షారం మహౌషధమ్. ౧౧౮
యవక్వాథోదకేనైత ఘృతప్రస్థం విపాచయేత్
తేనాస్య భిద్యతే గుల్మస్సశూలస్సపరిగ్రహః. ౧౧౯

తా:—ఇంగువ, పుష్కరమూలము, తుంబురులు, కరకవలుపు, తెగడవలుపు, బిడాలవణము, సైంధవలవణము, యవక్షారము, శుంఠి వీనిని సమభాగములుగ గ్రహించిచేసినకల్కము నాలుగుపలములు, ఘృతము ఒకప్రస్థము, యవలకషాయము నాలుగుప్రస్థములు వీనినన్నింటి నొకటిగజేర్చి ఘృతపక్వముగకాచి బలానుసారముగ యుక్తానుపానముతో సేవించినయెడల శూలాద్యుపద్రవములతో కూడిన గుల్మముభిన్నమై నశించును.

## దాధికఘృతమ్

మూ. బిడ దాడిమ సిద్ధార్థ హుతభు గ్వ్యోష జీరకైః
హిఙ్గు సౌవర్చల క్షార చుక్ర వృక్షామ్ల వేతసైః. ౧౨౦
బీజపూరరసోపేతై స్సర్పి ర్దధి చతుర్గుణమ్
సాధితం దాధికం నామ్నా గుల్మహృచ్ఛ్లీహానుత్తరమ్. ౧౨౧

తా:—బిడాలవణము, దానిమ్మబెరడు, సైంధవలవణము, ...

భాగములుగ గ్రహించి కల్కముచేసి మాదీఫలరసము, ఘృతము, పెరుగు వీనిని ప్రత్యేకముగ పైకల్క భాగములుగ గ్రహించి కల్కముచేసి అన్నిటి నొకటిగకలిపి ఘృతపక్వముగకాచి వడియకట్టి బలానుసారముగ మునకు నాలుగింతలుజేర్చి అన్నిటి నొకటిగకలిపి ఘృతపక్వముగకాచి వడియకట్టి బలానుసారముగ నొసంగినయెడల గుల్మము, ప్లీహము వీనిని బోగొట్టును.

## త్రాయమాణాది ఘృతం (వృన్దాత్)

మూ. జలే దశగుణే సాధ్యం త్రాయమాణం చతుష్పలమ్
పఞ్చభాగాన్వితం పూతం కల్కైస్సంయోజ్య కార్షికైః. ౧౨౨
రోహిణీ కటుకా ముస్తా త్రాయమాణా దురాలభా
ద్రాక్షా తామలకీ వీరా జీవన్తీ చన్దనోత్పలమ్. ౧౨౩
రసస్యామలకానాఞ్చ క్షీరస్యచ ఘృతస్యచ
పలాని పృథగష్టాష్టౌ సమ్యగ్దత్త్వా విపాచయేత్. ౧౨౪
పిత్తగుల్మం రక్తగుల్మం విసర్పం పిత్తజం జ్వరమ్
హృద్రోగం కామలాం కుష్ఠం హన్యాదేతద్ఘృతోత్తమమ్. ౧౨౫

తా:—నాలుగుపలముల కలుకొరినుగపట్టనుదంచి, పదిరెట్ల నీటియందువైచి అయిదవభాగము మిగులునటుల కషాయముకాచి వడియగట్టి రోహిణి (వెలిచండ్రి), కటుకరోహిణి, తుంగముస్తలు, కలుకొరినుగపట్ట, దురదగొండివేరు, ద్రాక్ష, నేల ఉశిరిక, నేలగుమ్మడు, మనుబాల, చందనము, నల్లకలువ వీనిని ప్రత్యేకము కర్షప్రమాణముగ గ్రహించి కల్కము చేసి, ఉశిరికపండ్లరసము, పాలు, నెయ్యి ఇవి యెనిమిదేసిపలములు వీని నన్నిటినొకటిగకలిపి ఘృతపక్వముగకాచి వడియకట్టి బలానుసారముగ నొసంగినయెడల పిత్తగుల్మము, రక్తగుల్మము, విసర్పము, పిత్తజ్వరము, హృద్రోగము, కామల, కుష్ఠము ఈ రోగములు నశించును.

## సాముద్రాదివర్తి

మూ. వాతవర్చోనిరోధేషు సాముద్రార్ద్రికసర్షపైః ౧౨౬
కృత్వా పాయౌ విధాతవ్యా వర్తయో మరిచాన్వితైః.

తా:—గుల్మవ్యాధియందు అపానవాతము, మలముబంధింపబడినయెడల సముద్రలవణము, అల్లము, ఆవాలు, మిరియాలు వీనినినూరి అంగుష్ఠప్రమాణమువర్తినిచేసి నేతినిపూసి గుదస్థానమున వర్తిగనుపయోగించినయెడల మలమూత్రవాతములు బాగుగనెడలును.

## నారాచోరసః

మూ. శుద్ధసూతం సమంగన్ధం జేపాలం త్రిఫలాసమమ్
త్రికటుం చేషయే త్క్షౌద్రమిశ్రం గుల్మం లిహన్హరేత్

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, ... త్రికటుకములు
వీనిని సమభాగములుగగ్రహించి ముందుగ రసగంధకములను కజ్జలిచేసి క్రమముగ చూర్ణించి అన్నిటినొకటిగ జేర్చి బలానుసారముగ తేనెతో కలిపి సేవించి వెంటనే ఉష్ణోదకమును పానముచేసినయెడల బాగుగ విరేచనమగును. గుల్మము నశించును.

బడబానలరసః

మూ. శుద్ధసూతం సమంగన్ధం మృతం తామ్రాభ్రటఙ్కణమ్
సాముద్రఞ్చ యవక్షారం స్వర్జిస్సైన్ధవనాగరమ్. ౧౨౭
అపామార్గస్య చ క్షారం పాలాశం వత్సనాభకమ్
ప్రత్యేకం సూతతుల్యంస్యా చ్చణకామ్లేః మర్దయేత్. ౧౨౮
హస్తికన్యాద్రవై శ్చాపి అర్ద్రియుక్తం పుటేల్లఘు
మాషైకం భక్షయేన్నిత్యం రసోఽయం బడవానలః
సర్వగుల్మం నిహన్త్యాశు గ్రహణీఞ్చ విశేషతః. ౧౨౯

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, తామ్రభస్మము, అభ్రకభస్మము, పొంగించినవెలిగారము, సముద్రలవణము, యవక్షారము, సర్జక్షారము, సైంధవలవణము, శుంఠి, అపామార్గక్షారము, శుద్ధనాభి ఇవి ఒక్కొకపలము ఇటుల వీనినన్నిటినిగ్రహించి సంప్రదాయానుసారముగ నొకటిగకలిపి శనగపులుసు, ఏనుగకలబందరసము, అల్లపురసము వీనితో ఒక్కొకదినము నూరి యెండించిలఘుపుటమిడి మాషప్రమాణము ఔషధమును యుక్తానుపానముతో సేవించవలయును. ఈబడబానలరసము సమస్తగుల్మములను గ్రహణీరోగములను పోగొట్టును.

గుల్మకుఠారోరసః

మూ. నాగ వఙ్గా భ్రికం కాన్తం సమం తామ్రిం సమాంశకమ్
జమ్బీరరసైస్సై ర్ఘృష్ట్వా వటీ గుఞ్జాప్రిమాణికా. ౧౩౦
మధునా ఽర్ద్రికనీరేణ క్షారయుగ్మేన సేవితా
అజీర్ణమామం గుల్మఞ్చ హృత్పార్శ్వోదరశూలకే
నామ్నా గుల్మకుఠారోఽయం సర్వగుల్మా న్వ్యపోహతి. ౧౩౧

తా:—నాగభస్మము, వంగభస్మము, కాంతభస్మము, తామ్రభస్మము, వీనిని సమభాగములుగ గ్రహించి నిమ్మపండరసముతో ...

హృదయము పార్శ్వములు ఉదరము వీనియందలి శూల, వీనిని పోగొట్టును. ఇయ్యది గుల్మకుఠారస మనబడును. మఱియు పాండురోగప్రకరణమున జెప్పబడిన 'మదేభసింహనూత' మను ఔషధమును గుల్మవ్యాధియందును యుక్తానుపానములతో నొసంగవలయును.

ప్రవాలపఞ్చామృత రసః

మూ. ప్రవాల ముక్తాఫల శజ్ఖ శుక్తి కపర్దికానాశ్చ సమాంశభాగమ్
ప్రవాలమాత్రం ద్విగుణం ప్రయోజ్యం సర్వైస్సమాంశం రవిదుగ్ధమేవ.
ఏకీకృతం తత్ఖలు భాణ్డమధ్యే క్షిప్త్వా ముఖే బన్ధనమత్ర యోజ్యమ్
పుటంవిదధ్యా దలిశీతలేచ ఉద్ధృత్య తద్భస్మ క్షిపేత్కరణ్డే. ౧౩౩
నిత్యం ద్వివారం ప్రతిపాకయుక్తం వల్లప్రమాణంహి నరేణ సేవ్యమ్
ఆనాహగుల్మోదర ప్లీహ కాసశ్వాసాగ్నిమాన్ద్యా న్కఫమారుతోత్థాన్
అజీర్ణ ముద్గారహృదామయఘ్నం గ్రహణ్యతిసారవికారనాశనమ్. ౧౩౪
మేహామయం మూత్రరోగం మూత్రకృచ్ఛ్రం తథాఽశ్మరీమ్
నాశయే న్నాత్రసన్దేహ స్సత్యం గురువచోయథా. ౧౩౫
పథ్యాశ్రితం భోజనమాదరేణ సమాచరే న్నిర్మలచిత్తవృత్త్యా
ప్రవాలపఞ్చామృతనామధేయో యోగోత్తమ స్సర్వగదాపహారీ. ౧౩౬

తా:—శుద్ధిచేసిన పగడములు రెండుభాగములు, శుద్ధిచేసిన మంచిముత్యములు, శుద్ధిచేసిన శంఖమును, శుద్ధిజేసిన ముత్యపుచిప్పలు, శుద్ధిచేసినగవ్వలు ఇవి ప్రత్యేకము ఒక్కొకభాగము వీనినన్నిటిని శరావమునందువైచి అన్నిటికి సమముగ జిల్లేడుపాలనుపోసి యెండించి పైన మూసను బోర్లించి సంధిబంధనముగావించి గజపుటమిడి స్వాంగశీతలమునగ్రహించి ఖల్వమునందువైచి మారి సీసాలో భద్రపరచవలయును. ఈ యౌషధమును వల్లప్రమాణము ప్రతిదినమును రెండుపర్యాయములు యుక్తానుపానముతో నొసంగినయెడల ఆనాహము, గుల్మము, ఉదరము, ప్లీహము, కాసశ్వాసలు, అగ్నిమాంద్యము, కఫవాతవ్యాధులు, అజీర్ణము, త్రేనుపులధికముగవచ్చుట, హృద్రోగము, గ్రహణి, అతిసారము, మేహము, మూత్రాశయవ్యాధులు, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి ఈ రోగములు నిస్సంశయముగ నశించును, ఈ యౌషధమును సేవించుమనుజుడు నిర్మలచిత్తముగలవాడై హితాహారములనుభుజించుచుండవలయును, ఈ ప్రవాళపంచామృతమను యోగరాజము సమస్తరోగములను హరించును. ఈ యౌషధమును పైప్రకారమేగాక ప్రవాళము మొదలగువాని భస్మములను యోగోక్తప్రకారము గ్రహించి జిల్లేడుపాలతోనూరి యెండించి పిటమిడు సంప్రదాయముకూడకలదు.

## గుల్మేషు పథ్యమ్.

గవా మజాయాశ్చ పయో మృద్వీకాచ పరూషకమ్
తక్ర మేరణ్డతైలఞ్చ లశునం బాలమూలకమ్. ౧౩౮

పత్తూరో వాస్తుకం శిగ్రు ర్మాతులుఙ్గం హరీతకీ
వాతానులోమనఞ్చైవ పథ్యం గుల్మే నృణాం భవేత్. ౧౩౯

తా:—సంవత్సమునాటి రాజనాలు, ఎఱ్ఱవరిబియ్యము, కలకండ, ఉలవకట్టు, జాంగలమాంసరసము, మద్యము, ఆవుపాలు, మేకపాలు, ద్రాక్ష, చిట్టీతపండ్లు, మజ్జిగ, ఆముదము, వెల్లుల్లి, లేతముల్లంగి, పొన్నగంటిఆకు, చక్రవర్తికూర, మునగకాయలు, మునగఆకు, మాదీఫలము, కరకకాయ, వాతమునకు అను లోమగతిని గలిగించు పదార్థములన్నియును గుల్మరోగమునందు హితకరములుగనుండును.

## గుల్మేషు అపథ్యమ్

మూ. మాషాదయ శ్శిమ్బిధాన్యే శూకధాన్యే యవాదయః
వల్లూరం మూలకం మత్స్యం మధురాణి ఫలానిచ. ౧౪౦

అధోవాయుశకృన్మూత్రశ్రమశ్వాసాశ్రుధారణమ్
వమనం జలపానఞ్చ గుల్మరోగీ పరిత్యజేత్. ౧౪౧

తా:—మినుములు మొదలగు ద్విదళధాన్యములు, యవలు మొదలగు శూకధాన్యములు, ఎండుమాంసము, ముదురుముల్లంగి, మత్స్యములు, మధురములగు ఫలములు, అపానవాతము మలము మూత్రము నిట్టూర్పు కన్నీరు వీనిని నిరోధించుట, వమనౌషధమును సేవించుట, అధికముగ నీరుత్రాగుట అను వీనిని గుల్మరోగులు వర్జించవలయును.

---

# హృద్రోగనిదానం.

మూ. అత్యుష్ణగుర్వమ్లకషాయతిక్తైశ్శ్రమాభిఘాతాధ్యశనప్రసఙ్గైః
సంచిన్తనై ర్వేగవిధారణైశ్చ హృదామయః పంచవిధః ప్రదిష్టః. ౧

తా:—ఉష్ణములును, గురుగుణములగలవియును అమ్లకషాయతిక్తరసములుగలవియునగు పదార్థములను సేవించుట, అధికముగ దేహపరిశ్రమచేయుట, దెబ్బతగులుట, భుజించిన అహారము జీర్ణముకాక

## హృద్రోగస్యసమ్ప్రాప్తిః

మూ. దూషయిత్వా రసం దోషా విగుణా హృదయంగతాః
హృది బాధాం ప్రకుర్వన్తి హృద్రోగం తం ప్రచక్షతే. ౨

తా:—పూర్వోక్తకారణములవలన వాతాదిదోషములు ప్రకోపించి అన్నరసమును దుష్టముగ జేసి హృదయస్థానమునచేరి నానావిధములగు బాధలనుకలిగించుచున్నవి. దీనిని హృద్రోగమని వైద్యులు వచించెదరు.

## వాతికహృద్రోగమాహ

మూ. ఆయమ్యతే మారుతజే హృదయం తుద్యతే తథా
నిర్మథ్యతే దీర్యతేచ స్ఫోట్యతే పాట్యతేఽపిచ. ౩

తా:—వాతజహృద్రోగమునందు ఈడ్చిపట్టినటులుండుట, సూదులతో పొడిచినటులుండుట కవ్వముతో చిలికినటులుండుట, రంపముతో కోసినటులనుండుట, గొడ్డలితో పగులగొట్టినట్లుండుట అనునీలక్షణములు జనించును.

## పైత్తికహృద్రోగమాహ

మూ. తృష్ణోష్ణదాహచోషాస్స్యుః పైత్తికేహృదయేక్లమః
ధూమాయనంచ మూర్ఛాచ స్వేద శోషోముఖస్యచ. ౪

తా:—పిత్తజహృద్రోగమునందు దప్పి, శరీరము వేడిగనుండుట, గుండెలోమంట, హృదయమందు పీల్చినటులుండుట, క్లమము నాసారంధ్రములు మొదలగు స్రోతస్సులనుండి పొగవెడలినట్లుండుట, మూర్ఛ, చెమటపట్టుట, నోరెండుట ఈలక్షణములు కలుగును.

## శ్లైష్మికహృద్రోగమాహ

మూ. గౌరవం కఫసంస్రావో ఽరుచిః స్తమ్భో ఽగ్నిమార్దవమ్
మాధుర్యమపిచాస్యస్య బలాసావతతే హృది. ౫

... కఫముపెడలుట, అరుచి, శరీరము స్తంభించియుండు

త్రిదోషకృమిజ హృద్రోగయోర్లక్షణమాహ.

మూ. విద్యాత్త్రిదోషమప్యేవం సర్వలిఙ్గం హృదామయమ్
త్రిదోషజేతు హృద్రోగే యోదురాత్మా నిషేవతే. ౬
తిల క్షీర గుడాదీంశ్చ గ్రన్థి స్తస్యోపజాయతే
మర్మైకదేశే సంక్లేదం రసస్యాప్యుపగచ్ఛతి. ౭
తత్క్లేదా త్కృమయశ్చాస్య భవన్త్యుపహతాత్మనః
తీవ్రార్తితోదం కృమిజం తద్దోషత్రయసమ్భవమ్. ౮
ఉత్క్లేదః ష్ఠీవనం తోద శ్శూలం హృల్లాసక స్తమః
అరుచిశ్శ్యావనేత్రత్వం శోథశ్చ కృమిజే భవేత్. ౯

తా:—వాతజాదిహృద్రోగము లన్నిటియందు జెప్పబడినలక్షణములన్నియు నుండెనేని దానిని త్రిదోషహృద్రోగమందురు. త్రిదోషజహృద్రోగ పీడితుడగు మనుష్యుడు నిగ్రహములేనివాడై నువ్వులు పాలు, బెల్లము, మొదలగుపదార్థములను సేవించెనేని హృదయమర్మమునందేదేని యొక ప్రదేశమునందు గ్రంథిజనించును. అంతట నాగ్రంథియందు చెడ్డనీరు చేరి క్రిములుజనించి, తీవ్రమైననొప్పి సూదులతో పొడిచినటులపోటు, వాంతివచ్చునటులుండుట, నోట ఉమ్మినెడలుచుండుట, శూల, ఓకరింత, చీకటిలో ప్రవేశించినటులుండుట, అరుచి, కన్నులు నల్లగనుండుట, వాపు, ఈలక్షణములుగల హృద్రోగమును గలిగించును. దీనిని క్రిమిజహృద్రోగమందురు.

హృద్రోగస్యోపద్రవాః

మూ. క్లమ స్సాదో భ్రమ శ్శోషో జ్ఞేయాస్తేషాముపద్రవాః
క్రిమిజే కృమిజాతీనాం శ్లైష్మికాణాశ్చ తే మతాః. ౧౦

తా:—హృద్రోగమునందు బడలిక, కృశత్వము, భ్రమ, శోష, అను నివి ఉపద్రవములని యెఱుంగవలెను.

కృమిజహృద్రోగమునందు పైలక్షణములేగాక కఫజక్రిమి రోగలక్షణములుకూడ కలుగును.

వాతజ హృద్రోగ చికిత్సా.

తా:—వాతజ హృద్రోగమునందు మొదట స్నేహపానమును చేయించి పిమ్మట దశమూల కషాయమునందు స్నేహయుక్తమగు సైంధవలవణమును కలిపి వమనము చేయించవలయును.

## పిప్పల్యాదిచూర్ణమ్.

మూ. పిప్పల్యేలా వచా హింగు యవక్షారోఽథ సైంధవమ్
సౌవర్చల మథో శుంఠీ దీప్యశ్చేతి విచూర్ణితమ్. ౧౨
ఫల ధాన్యామ్ల కౌలత్థ దధి మద్యాసవాదిభిః
పాయయేచ్ఛుద్ధదేహస్య వాతహృద్రోగశాన్తయే. ౧౩

తా:—పిప్పళ్ళు, ఏలకులు, వస, ఇంగువ, యవక్షారము, సైంధవలవణము, సౌవర్చలవణము, శుంఠి, ఓమము వీనిని సమభాగములుగ గ్రహించి మాదీఫలము మొదలగు ఫలరసములు, కాంజికము, ఉలవ కట్టు, పెరుగు, మద్యము, ఆసవము వీనిలో దేని యనుపానముతోనైనను ఒసంగినయెడల వాతజహృద్రోగము నశించును. ఈయౌషధమును సేవించుటకుముందు వమన విరేచనములచే కోష్ఠమును శోధనము చేయవలయును.

## పుష్కరమూలాద్యంచూర్ణమ్.

మూ. సపుష్కరాఖ్యంఫలపూరమూలంమహౌషధంశట్యభయాచకల్కాః
క్షారామ్ల సర్పి ర్లవణై ర్విమిశ్రస్స్యా ద్వాతహృద్రోగహారోనరాణామ్.

తా:—పుష్కరమూలము, మాదీఫలపుచెట్టువేళ్ళు, శుంఠి, కచోరాలు, కరకవలుపు, యవక్షారము, సైంధవలవణము వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి లేక చూర్ణించి యేదేని అమ్లరసానుపానముతోగాని ఘృతానుపానముతోగాని సేవించినయెడల వాతజ హృద్రోగము నశించును.

## పిత్తజ హృద్రోగచికిత్సా.

మూ. శ్రీపర్ణీ మధుక క్షౌద్రం సితా గుడ జలై ర్వమేత్
పిత్తోపసృష్టే హృదయే సిఞ్చేత మధురై శ్శృతైః. ౧౪
శీతాః ప్రదేహాః పరిషేచనఞ్చ తథా విరేకో హృది పిత్తదుష్టే
ద్రాక్షా సితా క్షౌద్ర పరూషకైస్స్యాచ్ఛుద్ధేచ పిత్తాపహ మన్నపానమ్.

తా:—పిత్తజహృద్రోగమునందు పెద్దనుమ్మడు, అతిమధురము, తేనె, చక్కెర, బెల్లము వీని ... చేయించవలయును. మధురరసముగల పదార్థముల

విరేచనౌషధమొసంగుట అను నీచికిత్సలను చేసి కోష్ఠము శుద్ధమైనపిమ్మట ద్రాక్ష, చక్కెర, తేనె, చిట్టీతపండ్లు మొదలగు పిత్త హరద్రవ్యయుక్తములగు నన్నపానముల నొసంగవలయును.

### ద్రాక్షాదిచూర్ణమ్.

మూ. హరహూరా హరీతక్యౌ స్తుల్యాం శర్కరయా రజః
పీతం హిమామ్బునా హన్తి పిత్తహృద్రోగమఞ్జసా. ౧౭

తా:—ద్రాక్ష, కరకవలుపు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఈచూర్ణమునకు సమముగ చక్కెరను గలిపి శీతోదకానుపానముతో నొసంగినయెడల పిత్తజహృద్రోగము వెంటనే నశించును.

### అర్జునాదిచూర్ణమ్.

మూ. అర్జునస్యత్వచా సిద్ధం క్షీరం పిత్తహృదార్తి జిత్
సితయా పఞ్చమూల్యావా బలయా మధుకేనవా. ౧౮

తా:—మద్దిపట్ట, లఘుపంచమూలములు, బలామూలము, అతిమధురము వీనిలో దేనినైనను పాలలోవైచి క్షీరపాకవిధి ననుసరించి కాచి వడియగట్టి అందుచక్కెరనుకలిపి పానముచేసినయెడల పిత్తజ హృద్రోగము నశించును.

### కసేరుకాదిసర్పిః వృన్దాత్.

మూ. కసేరుకా శైవల శృఙ్గబేరప్రపౌణ్డరీకం మధుకం బిసఞ్చ
గ్రన్థిశ్చసర్పిఃపయసాపచేత్తైఃక్షౌద్రాన్వితం పిత్తహృదామయఘ్నమ్.

తా:—గిట్టెగడ్డలు, నీటిపైనుండుపాచి, అల్లము, ప్రపౌండరీకము, అతిమధురము, తామరతూండ్లు, తుంగగడ్డలు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి అందు కల్కమునకు నాలుగింతలు ఘృతమును, ఘృతమునకు నాలుగింతలుపాలును చేర్చి ఘృతపక్వముగ కాచి వడియగట్టి చల్లారినపిమ్మట తేనె యనుపానముతో సేవించినయెడల పిత్తజ హృద్రోగమునశించును.

### కఫజహృద్రోగచికిత్సా

మూ. హృద్రోగే కఫజే స్విన్నం సువాన్తం లఙ్ఘితం నరమ్
కఫమ్మె …

తా:—కఫజ హృద్రోగమునందు మొదట స్వేదనము, వమనకర్మ, లంఘనము అను చికిత్సలను చేసి పిమ్మట దోష బలాబలముల నెఱింగి కఫహరములగు ఔషధముల నొసంగవలయును.

## త్రివృతాదిచూర్ణక్వాథా.

మూ. త్రివృత్సటీ బలా రాస్నా శుంఠీ పథ్యా స్సపౌష్కరాః
చూర్ణితావా శృతా మూత్రే పాతవ్యాః కఫహృద్గదే. ౨౧

తా:—తెల్లతెగడ, కచ్చోరాలు, బలామూలము, రాస్న, శుంఠి, కరకవలుపు, పుష్కరమూలము వీని చూర్ణమును గాని, కషాయమును గాని గోమూత్రమునందు గలిపి కఫజ హృద్రోగమునందు పానము చేయించవలయును.

## ఏలాదిచూర్ణమ్.

మూ. సూక్ష్మైలా మాగధీమూలం పటోలం సర్పిషాసహ
నాశయే దాశు హృద్రోగం కఫజం సపరిగ్రహమ్. ౨౨

తా:—చిన్నయేలకులు, మోడి, చేదుపొట్ల వీనిచూర్ణమును ఘృతానుపానముతో సేవించిన యెడల ఉపద్రవములతో కూడిన కఫజ హృద్రోగము నశించును.

## త్రిదోషజ హృద్రోగచికిత్సా

మూ. త్రిదోషజే లఙ్ఘనమాదితస్స్యాదన్నంతు సర్వేషు హితం విధేయమ్
చూర్ణాని సర్పీంషిచవక్ష్యమాణాన్యత్రప్రయోజ్యానిభిషగ్భి రాశు ౨౩

తా:—త్రిదోషజహృద్రోగమునందు మొదట రోగికి లంఘనముచేయించి పిమ్మట హితకరమైన ఆహారము నొసంగవలయును. మఱియు ఇకమీద జెప్పబోవు చూర్ణములను ఘృతములను యథోచితముగ నొసంగవలయును.

## క్రిమిజహృద్రోగచికిత్సా

మూ. హృద్రోగే క్రిమిజే కార్యం లఙ్ఘనఞ్చాపతర్పణమ్
పశ్చాత్క్రిమిహరం కర్మ క్రిమిరోగోక్తమాచరేత్. ౨౪

మూ. క్రిమిజేషు విడఙ్గమయసంయుతేన

హృదిస్థితాః పతన్త్యేవ హ్యసాధ్యాః క్రిమయో నృణామ్. ౧౫

తా:—క్రిమిరోగమునందు వాయువిడంగములు, చెంగల్వకోష్టు వీని చూర్ణమును గోమూత్రమునందు కలిపి పానము చేసినయెడల హృదయమునందు అసాధ్యములగు క్రిములన్నియు పడిపోవును.

## హృదామయ సామాన్యప్రతీకారః

మూ. పవనారిజటా ద్విపలాష్టగుణే సలిలే పచితా యవజేన యుతమ్

క్వథనం హృదయోద్భవపార్శ్వతటీ కటిశూలవిదారణసింహనఖమ్. ౧౬

తా.—రెండుపలముల ఆముదవేళ్ళను పదునారుపలముల నీటియందువైచి యెనిమిదవపాలు మిగులునటుల కషాయముగాచి అందు యవక్షారమునుగలిపి పానముచేసినయెడల హృదయశూల, పార్శ్వశూల, కటిశూల ఇవి నశించును.

## దశమూలాదిక్వాథః

మూ. దశమూలకషాయస్తు లవణక్షారసంయుతః

పీతో నిహన్తి సహసా హృదామయ మసంశయమ్. ౧౭

తా:—దశమూలకషాయమునందు, సైంధవలవణము, యవక్షారము వీనిని కలిపి పానముచేసినయెడల వెంటనే హృద్రోగము నశించును.

## పుష్కరాదిక్వాథః

మూ. క్వాథః కృతః పుష్కరమాతులుఙ్గ పలాశ పూతీక శటీ సురాహ్వైః

సనాగరాజాజి వచా యవాహ్వ సక్షార ఉష్ణో లవణేన పేయః. ౧౮

తా:—పుష్కరమూలము, మాదీఫలపుచెట్టువేళ్ళు. మోదుగచెట్టువేరు, కానుగపట్ట, కచోరాలు, దేవదారు, శుంఠి. జిలకర, వస వీనికషాయమునందు యవక్షారమును సైంధవలవణమును కలిపి సుఖోష్ణముగనుండునపుడు పానముచేసినయెడల హృద్రోగము నశించును.

## హిఙ్గ్వాదిచూర్ణమ్

మూ. హిఙ్గూగ్రగన్ధా బిడ విశ్వ కృష్ణా కుష్ఠాభయా చిత్రక యావశూకమ్

తా:—సాంగించినఇంగువ, బిడాలవణము, శుంఠి, పిప్పళ్ళు, చెంగల్వకోష్టు, కరకపలుపు, చిత్రమూలము, యవక్షారము, సౌవర్చలవణము, పుష్కరమూలము వీనిచూర్ణమును యవలకషాయాను పానముతో సేవించినయెడల శూల, హృద్రోగము ఇవి నశించును.

## పుష్కరచూర్ణమ్

మూ. చూర్ణం పుష్కరమూలస్య మధునాసహ లేహయేత్
హృల్లాసశ్వాసకాసఘ్నం హృదామయహరం పరమ్. ౩౦

తా:—పుష్కరమూలచూర్ణమును తేనెతోకలిపి సేవించినయెడల ఓకరింతలు, శ్వాసకాసలు, హృద్రోగము ఇవి నశించును.

## కకుభాద్యంచూర్ణమ్

మూ. ఘృతేన దుగ్ధేన గుడామ్బుసావా పిబేత్సచూర్ణం కకుభత్వచోత్థమ్
హృద్రోగ జీర్ణజ్వర రక్తపిత్తం జిత్వా భవేయుశ్చిరజీవినస్తే. ౩౧

తా:—మద్దిపట్టచూర్ణమును నెయ్యి, పాలు, బెల్లపుపానకము వీనిలో దేనియనుపానముతో సేవించినను హృద్రోగము, జీర్ణజ్వరము, రక్తపిత్తము ఇవి నశించును. మఱియు ఈయౌషధసేవచేయు వారు చిరంజీవులగుదురు.

## ఏణశృఙ్గభస్మయోగః

మూ. శరావసమ్పుటే దగ్ధ్వా శృఙ్గం హారిణజం పిబేత్
గవ్యేన సర్పిషా పిష్టం హృచ్ఛూలం నశ్యతి ధ్రువమ్. ౩౨

తా:—దుప్పికొమ్మును ముక్కలుముక్కలుగకొట్టి శరావసంపుటమునందుంచి సంధిబంధనము చేసి గజపుటమిడి స్వాంగశీతలమున గ్రహించి చూర్ణించి ఆవునెయ్యి అనుపానముతో సేవించినయెడల హృదయశూల తప్పక నశించును.

## కటుకాదిచూర్ణం వృన్దాత్.

మూ. పిష్ట్వావా కటుకా పేయా సయష్టికా సుఖామ్బునా
జీర్ణజ్వరం రక్తపిత్తం హృద్రోగఞ్చ వ్యపోహతి. ౩౪

తా:—కటుకరోహిణి, అతిమధురము వీని చూర్ణమును సుఖోష్ణోదకానుపానముచే సేవించిన

## వల్లభఘృతమ్.

మూ. శతార్థమభయానాన్తు సౌవర్చలపలద్వయమ్
పచేత్కల్కైర్ఘృతప్రస్థం దత్త్వా క్షీరం చతుర్గుణమ్
ఘృతం వల్లభకం నామ్నా శ్రేష్ఠం హృద్రోగనాశనమ్. ౩౪

తా:—ఏబది కరక్కాయలవలుపును, రెండుపలముల సౌవర్చలవణమును గ్రహించికల్కముచేసి అందు ఆవునెయ్యి ఒకప్రస్థము, ఆవుపాలు నాలుగుప్రస్థములును చేర్చి ఘృతపక్వముగ కాచి వడియకట్టి సేవించినయెడల హృద్రోగమునశించును.

## యష్ట్యాదిఘృతమ్

మూ. యష్టీ నాగబలోదీచ్యార్జునైస్సర్పిస్సుసాధితమ్
హృద్రోగ క్షయ పిత్తాస్రి శ్వాసకాసజ్వరార్తిజిత్. ౩౫

తా:—అతిమధురము, నాగబల, కురువేరు, మద్దిపట్ట వీనిని సమభాగములుగగ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవునెయ్యి, నేతికినాలుగింతలు జలము చేర్చి ఘృతపక్వముగకాచి వడియకట్టి సేవించినయెడల హృద్రోగము, క్షయ, రక్తపిత్తము, శ్వాస, కాస, జ్వరము ఇవి నశించును.

## పునర్నవాదితైలమ్ వృన్దాత్

మూ. పునర్నవా దారు సపఞ్చమూలరాస్నాయవాజ్కోలకపిత్థబిల్వమ్
పక్త్వాజలేతేన పచేచ్చ తైల మభ్యఙ్గపానే ఽనిలహృద్గదఘ్నమ్. ౩౬

తా:—తెల్లగలిజేరు, దేవదారు, లఘుపంచమూలములు, రాస్న, యవలు, ఊడుగవేర్లు, వెలగవేర్లు, మారేడువేర్లు వీనిని సమభాగములుగ గ్రహించి యెనిమిదింతల నీటియందుఁవైచి నాల్గవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి కషాయమునకు నాల్గవవంతు నువ్వులనూనెను చేర్చి తైలపక్వముగ కాచి పానాభ్యంగములందుపయోగించినయెడల వాతజ హృద్రోగమునశించును.

## త్రినేత్రారసః.

మూ. రసగన్ధాభ్రభస్మాని పార్థవృక్షత్వగమ్బునా
ఏకవింశతిధా ఘర్మే భావితాని విధానతః ౩౭
మాషమాత్రమిదం చూర్ణం మధునాసహ లేహయేత్

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, అభ్రకభస్మము వీనిని సమభాగములుగ గ్రహించి మొదట రసగంధకములను కజ్జలిచేసికొని పిమ్మట అభ్రకభస్మమును అందుకలిపి వీనినన్నింటిని మద్దిపట్టకషాయముతో ఇరువదియొక్క పర్యాయములు భావనలుచేయుచు ఎండలో బెట్టుచు మర్దించి మినపగింజలంత మాత్రలుచేసి తేనెతో నొసంగినయెడల వాత, పిత్త, శ్లేష్మ, సన్నిపాత, క్రిమిజములను హృద్రోగముల న్నియు నశించును.

## హృదయార్ణవరసః

మూ. సూతార్కగన్ధం క్వాథేన వరాయా మర్దయే ద్దినమ్
కాకమాచ్యా వటీంకృత్వా చణమాత్రాన్తుభక్షయేత్
హృదయార్ణవనామాఽయం హృద్రోగదలనో రసః, ౩౯

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, తామ్రభస్మము వీనిని సమభాగములుగ ఖల్వమునందుంచి త్రిఫలకషాయములో నొకదినమును, కాచిఆకురసముతో నొకదినమును మర్దించి శనగగింజలంత మాత్రలుచేసి యుక్తానుపానముతో నొసంగినయెడల హృద్రోగములు నశించును.

ఈ హృదయార్ణవరసమును మూలమునందు శనగగింజ ప్రమాణము నొసంగవలయునని చెప్పియుండినను త్రిసేత్రరసమువలె మినపగింజలంతమాత్రలు చేసి ఉపయోగించుట యుక్తము.

## హృద్రోగే పథ్యాపథ్యం

మూ. శాలిముద్గాయవా మాంసం జాఙ్గలం మరిచాన్వితమ్
పటోలం కారవేల్లఞ్చ పథ్యం ప్రోక్తం హృదామయే. ౪౦

తైలామ్లతక్రగుర్వన్నకషాయశ్రమ మాతపమ్
రోషం స్త్రీనర్మచిన్తాంవా భాష్యం హృద్రోగవాంస్త్యజేత్. ౪౧

తా:—శాలిధాన్యము, పెసలు, యవలు, మిరియాలపొడితోగలసిన జాంగలమాంసరసము, పొట్లకాయలు, కాకరకాయలు ఇవి హృద్రోగముగలవారికి పథ్యములుగనుండును.

మఱియు, ఉలవకట్టు, అరటిపండ్లు, గుమ్మడిపండు, తియ్యమామిడిపండు, దానిమ్మపండు, శెలఆకుకూర, లేతముల్లంగి, ఆముదము, వర్షోదకము, సైంధవలవణము, ద్రాక్ష, మజ్జిగ, పాతబెల్లము, శుంఠి, ఓమము, వెల్లుల్లి, కరక, చెంగల్వకోష్టు, ధనియాలు, అల్లము, సౌవీరమనుకాంజికము, శుక్తము, మద్యము, తేనె, కస్తూరి, చందనము, పానకము, తాంబూలము ఇవియును హృద్రోగముగలవారికి పథ్యకరములని గ్రంథాంతరములందు చెప్పబడియున్నవి.

నువ్వులనూనె, ఆమరసము, పులవిమజ్జిగ, గురుతరముచేయుపదార్థములు, ...

వారికి అపథ్యములుగ నుండును, మఱియు మలమూత్రాది వేగరోధము, గొఱ్ఱెపాలు, దుష్టజలము, పరస్పరవిరుద్ధములగు పదార్థములు, ఉష్ణపదార్థములు, తిక్తరసముగలపదార్థములు, పత్రిశాకములు, క్షారములు, ఇప్పపూలు, పుల్లతోపండ్లుతో ముక్కొనుట, రక్తమోక్షణము ఇవియును హృద్రోగముగలవారికి అపథ్యములని గ్రంథాంతరములందు చెప్పబడియున్నది-

---

# ఉరోగ్రహనిదానం.

మూ. అత్యభిష్యన్ది గుర్వన్న శుష్క పూత్యామిషాశనాత్
సాస్రం మాంసం యకృత్ప్లీహ్నో స్సద్యోవృద్ధిం యదాగతమ్. ౧
ఉరోగ్రహం తథా కుక్షౌ కురుతః కఫమారుతౌ
సస్తమ్భం సజ్వరం ఘోరం రూక్షం స్పర్శాసహం గురుమ్. ౨
ఆధ్మానం కుక్షిహృత్కణ్ఠే వాతవిణ్మూత్రరోధతః
తన్ద్రారోచకశూలాని తస్య లిఙ్గాని నిర్దిశేత్. ౩

తా:—అభిష్యన్దిపదార్థములు, గురుత్వమునుగలిగించు ఆహారపదార్థములు, ఎండినదియు కుళ్ళినదియునగుమాంసము, వీనిని భుజించుటవలన కుక్షిగతకఫవాతములు యకృత్ప్లీహములను వెంటనే వృద్ధిబొందించి ఉరోగ్రహమను వ్యాధినిగలిగించుచున్నవి. ఈ వ్యాధియందు ఉరోగ్రహయందు స్తంభించినటులుండుట, జ్వరము, కుక్షి, హృదయము, కంఠము వీనియందు వాపుకలిగి తాకినను సహించలేకుండునటులను రూక్షముగను భారముగను ఉండుట, అపానవాతము, మలము, మూత్రము ఇవి వెడలకుండుట, కునికిపాటు, అరుచి, శూల ఈ లక్షణములు జనించును.

## ఉరోగ్రహచికిత్సా

మూ. అత్రాఽఽశు స్వేదనం యుక్త్యా వమనం రక్తమోక్షణమ్
తీక్ష్ణై ర్నిరూహణ శ్చైవకం క్రమాల్లఙ్ఘన మాచరేత్. ౪

తా:—ఉరోగ్రహవ్యాధి జనించినవెంటనే బలమునుసరించి యుక్తిగస్వేదనము, వమనము, రక్తమోక్షణము, తీక్ష్ణద్రవ్యములచే నిరూహవస్తి, లంఘనము అనునీచికిత్సలను చేయవలయును.

తా:—ఉరోగ్రహవ్యాధియందు పుత్రజీవి, మునగపట్ట, పొన్నిదుపాదుపుచెట్టు, బల వీనిలో నొక్కొక్కదాని రసమునుగాని రెండేసి ద్రవ్యముల రసములనుగాని కొంచెము వెచ్చజేసి సుఖోష్ణముగ నుండునపుడు పొంగించిన ఇంగువను కలిపి పానముచేయవలయును.

మూ. సహఞ్చలవణాః పేయా స్త్రివృద్గుడసుకల్కితాః
తన్నివృత్త్యై యథాలాభం మూత్రతైలసురాసవైః. ౬
చవ్యామ్లవేతసక్షార సరామఠ సచిత్రకాన్
పిబే త్తైలారనాలాభ్యా మురోగ్రహ నివృత్తయే. ౭

తా:—పంచలవణములు, తెగడచూర్ణము బెల్లము వీనిని కల్కముచేసి గోమూత్రము, నువ్వుల నూనె, మద్యము, ఆసవము వీనిలో దేనితోనైనను కలిపి పానము చేయవలయును. మఱియు చవ్యము, పుల్లప్రబ్బలి, యవక్షారము, పొంగించిన ఇంగువ, చిత్రమూలము వీనిచూర్ణమును తైలానుపానముతో గాని అరనాళానుపానముతో గాని పానముచేసినయెడల ఉరోగ్రహము నివర్తించును.

తా. యోవానరస్యాత్ర కృతస్య కర్మణో
విధి ర్విరుద్ధో నభవే న్మనాగపి
యథాబలం వీక్ష్యచ శుద్ధ నిగ్రహమ్
తథావిధిం పథ్యమపి ప్రయోజయేత్. ౮

తా:—పైవిధముగ శోధనశమన చికిత్సలచే ఉపచరింపబడిన రోగికి దేశకాలబలాదులకు విరుద్ధములుకాకుండు అన్నపానములను నొసంగవలయును.

---

## మూత్రకృచ్ఛ్రనిదానం

---

మూ. వ్యాయామ తీక్ష్ణౌషధ రూక్షమద్యప్రసఙ్గ నృత్యద్రుతపృష్ఠయానాత్
ఆనూపమత్స్యాధ్యశనా దజీర్ణాత్స్యు ర్మూత్రకృచ్ఛ్రాణినృణామిహాష్టౌ.

తా:—వ్యాయామము, తీక్ష్ణములగు ఔషధములను రూక్షగుణముగల పదార్థములను మద్యములను సేవించుట, నృత్యముచేయుట, ఎల్లపుడు గుఱ్ఱములు మొదలగువానిపైనెక్కి స్వారిచేయుట, అనూపజంతు మాంసభక్షణము, అతిభోజనము, అజీర్ణమునందు భుజించుట అనునీకారణములవలన యెనిమిదివిధములగు

## మూత్రకృచ్ఛ్ర సంప్రాప్తిమాహ

**మూ.** పృథఙ్మలాః స్వైః కుపితా నిదానైః సర్వేఽథవా కోపముపేత్య వస్తౌ
మూత్రస్య మార్గం పరిపీడయన్తి యదా తదా మూత్రయతీహ కృచ్ఛ్రాత్.

**తా:**—వాతాదిదోషములు ప్రత్యేకముగనైనను అన్నియుకలసియైనను తమతమ కారణములచే ప్రకోపించి మూత్రపుతిత్తియందుచేరి మూత్రమార్గమునందు బాధనుకలిగించుటచే మూత్రమతికష్టముగ వెడలుచుండును. దానిని మూత్రకృచ్ఛ్రమందురు.

## వాతజ పిత్తజ మూత్రకృచ్ఛ్రే

**మూ.** తీవ్రా హి రుగ్వంక్షణవస్తిమేఢ్రే
స్వల్పం ముహుర్మూత్రయతీహ వాతాత్
పీతం సరక్తం సరుజం సదాహమ్
కృచ్ఛ్రం ముహు ర్మూత్రయతీహ పిత్తాత్. 3

**తా:**—గజ్జలు, పొత్తిపొట్ట, శిశ్నము ఈ స్థలములందు తీవ్రమైనవేదన, మూత్రము కష్టముగా కొంచెముకొంచెము మాటిమాటికి వెడలుట ఈ లక్షణములుగలది వాతజమూత్రకృచ్ఛ్రమని యెఱుంగవలయును. పిత్తజమూత్రకృచ్ఛ్రమునందు రక్తము, నొప్పి, మంట వీనితోకూడి పచ్చగమూత్రము మాటిమాటికి వెడలుచుండును.

## శ్లైష్మికత్రిదోషజమూత్రకృచ్ఛ్రే

**మూ.** వస్తేః సలిఙ్గస్య గురుత్వశోథౌ మూత్రం సపిచ్ఛం కఫమూత్రకృచ్ఛ్రే
సర్వాణి రూపాణి చ సన్నిపాతా ద్భవన్తి తత్కృచ్ఛ్రతమం హి కృచ్ఛ్రం.

**తా:**—కఫజమూత్ర కృచ్ఛ్రమునందు వస్తి, మేఢ్రము వీనియందు గురుత్వము వాపు ఇవికలిగి చిక్కగ జిగటగనుండుమూత్రము కష్టముగ వెడలుచుండును. త్రిదోషజమూత్రకృచ్ఛ్రమునందు వాతజాది మూత్రకృచ్ఛ్రములకు ప్రత్యేకముగచెప్పబడిన లక్షణములన్నియు నుండును. ఇయ్యది మిక్కిల కష్టసాధ్యముగనుండును.

## శల్యజమూత్రకృచ్ఛ్రమాహ

**మూ.** మూత్రవాహిషు శల్యేన క్షతేష్వభిహతేషు చ
మూత్రకృచ్ఛ్రం తదాఘాతాజ్జాయతే భృశవేదనమ్

తా:—మూత్రమునువహించు స్రోతస్సులయందు శల్యాదులచే గాయముగలిగినను, అభిఘాతముగలిగినను మూత్రము నిరోధింపబడి మిక్కిలికష్టమైన మూత్రకృచ్ఛ్రవ్యాధి జనించును. ఇయ్యది వాతజమూత్రకృచ్ఛ్రలక్షణములు కలిగియుండును.

పురీషజమూత్రకృచ్ఛ్రమాహ

మూ. శకృతస్తు ప్రతీఘాతా ద్వాయు ర్విగుణతాంగతః
ఆధ్మానం వాతశూలఞ్చ మూత్రసఙ్గం కరోతిచ. ౬

తా:—పురీషవేగమును నిరోధించుటవలన వాతము ప్రకోపించి కడుపుబ్బరము, వాతశూల, మూత్రబంధము అను లక్షణములుగల పురీషజమూత్రకృచ్ఛ్రమును కలిగించును.

అశ్మరీజమూత్రకృచ్ఛ్రమాహ.

మూ. అశ్మరీషుతు తత్పూర్వం మూత్రకృచ్ఛ్ర ముదాహృతమ్. ౭

తా:—అశ్మరీవ్యాధివలనజనించిన మూత్రకృచ్ఛ్రము అశ్మరీ మూత్రకృచ్ఛ్రమనబడును.

శుక్రజమూత్రకృచ్ఛ్రమాహ

మూ. శుక్రే దోషైరుపహతే మూత్రమార్గే విధారితే
సశుక్రం మూత్రయేత్ కృచ్ఛ్రా ద్బస్తిమేహనశూలవాన్. ౮

తా:—వాతాదిదోషములచే దుష్టమైన శుక్రము మూత్రమార్గమునచేరెనేని మూత్రము శుక్రముతోగూడి అతికష్టముగవెడలును. మూత్రము వెడలునపుడు వస్తియందును మేఢ్రమునందును శూల జనించును. దీనిని శుక్రజమూత్ర కృచ్ఛ్రమనియెదరు.

వాతమూత్రకృచ్ఛ్రచికిత్సా

మూ. అభ్యఞ్జనస్నేహనిరూహవస్తి స్వేదోపనాహోత్తరవస్తిసేకాన్
స్థిరాదిభిర్వాతహరైశ్చసిద్ధాన్దద్యాద్రసాంశ్చానిలమూత్రకృచ్ఛ్రే. ౯

తా:—వాతజమూత్రకృచ్ఛ్రమునందు అభ్యంగము, స్నేహకర్మ, నిరూహవస్తి, ఉపనాహస్వేదము, ఉత్తరవస్తి, జలసేకము, వాతహరములగు శాలిపర్ణ్యాది (లఘుపంచమూలములు) కషాయముచే

నిష్క్వాథ్య పిబేత్క్వాథం మూత్రకృచ్ఛ్రే సమీరజే. ౧౦

తా:—తిప్పతీగ, శుంఠి, ఉశిరికపప్పు, పెన్నేరుగడ్డ. పల్లేరుకాయలు వీనిని సమభాగములుగ గ్రహించి కషాయముకాచి పానము చేయించినయెడల వాతజ మూత్రకృఛ్రము నశించును.

## పిత్తకృఛ్రచికిత్సా.

మూ. సేకావగాహాః శ్శిశిరప్రదేహాః గ్రైష్మోవిధి ర్వస్తిపయోవిరేకాః
ద్రాక్షావిదారీక్షురసైర్ఘృతఇశ్చ కృచ్ఛ్రేషు పిత్తప్రభవేషుకార్యాః.

తా:—పిత్తజమూత్రకృచ్ఛ్రమునందు జలసేచనము, అవగాహనస్నానము, శీతవీర్యద్రవ్యములచే అనులేపనము, గ్రీష్మఋతుచర్యయందు జెప్పబడిన శైత్యోపచారములు, వస్తికర్మ, క్షీరపానము, విరేచనము చేయించుట, ద్రాక్ష, నేలగుమ్మడు, చెఱుకురసము వీనిచే పరిభాషానుసారము సిద్ధముచేయబడిన ఘృతమునొసంగుట అనునీ యుపచారములను చేయవలయును.

## తృణపఞ్చమూలక్వాథపయసీ

మూ. కుశః కాశ శ్శరో దర్భ ఇక్షుశ్చేతి తృణోద్భవమ్
పిత్తకృచ్ఛ్రహరం పఞ్చమూలం వస్తివిశోధనమ్
ఏతత్సిద్ధం పయః పీతం మేఢ్రగం హన్తిశోణితమ్. ౧౨

తా:—కుశ. రెల్లు, కాకిరెల్లు, దర్భ, చెఱుకువేరు అను తృణపంచమూల కషాయము మూత్రకృచ్ఛ్రమును పోగొట్టి వస్తిని శోధనముచేయును. మఱియు ఈతృణపంచమూలములువైచి క్షీరపాకవిధిప్రకారము కాచబడిన పాలు మూత్రనాళమునుండి వెడలురక్తము నాపును.

## శతావర్యాదిక్వాథః

మూ. శతావరీ కాశ కుశ శ్వదంష్ట్రా విదారి శాలీక్షు కసేరుకాణామ్
క్వాథం సుశీతం మధుశర్కరాభ్యాంయుక్తంపిబే త్పైత్తికమూత్రకృచ్ఛ్రే.

తా:—పిల్లిగడ్డలు, రెల్లు, పల్లేరు, నేలగుమ్మడు, వరివేళ్ళు, చెఱుకువేరు, గిట్టిగడ్డలు, వీనిని నీటియందువైచి కషాయముకాచి

హారీతక్యాదిక్వాథః

మూ. హారీతకీ గోక్షుర రాజవృక్ష పాషాణభి ద్ధన్వయవాసకానామ్
క్వాథం పిబే న్మాక్షికసమ్ప్రయుక్తం కృచ్ఛ్రేసదా హేసరుజేవిబన్ధే. ౧౪

తా:—కరకవలుపు, పల్లేరు, రేలగిజరు, కొండపిండివేళ్ళు, దురదగొండివేళ్ళు వీని కషాయము నందు తేనెనుకలిపి పానముచేయించినయెడల మంట, నొప్పి, మూత్రబంధము వీనితోకూడిన పిత్తజమూత్ర కృచ్ఛ్రము నశించును.

ఉర్వారుకబీజయోగః

మూ. ఉర్వారుబీజం మధుకం సదార్వీ పిత్తే పిబే త్తణ్డులధావనేన
దార్వీం తథై వామలకీరసేనసమాక్షికాంపిత్తకృతేఽథకృచ్ఛ్రే.

తా:—దోసగింజలు, అతిమధురము, మానిపసుపు వీని చూర్ణముసు తండులోదకానుపానము తో పానముచేసినను, ఉశిరికపండ్లరసమునందు మ్రానిపసుపు చూర్ణమును తేనెనుకలిపి పానముచేసినను పిత్తజమూత్ర కృచ్ఛ్రము నశించును.

మన్థాదియోగః వృన్దాత్

మూ. మన్థం పిబేద్వా ససితం ససర్పిః శృతం పయోవాఽర్ధసితాప్రయుక్తమ్
ధాత్రీరసం చేక్షురసం పిబేద్వా కృచ్ఛ్రే సరక్తే మధునా వినిశ్రమ్. ౧౫

తా:—లాజాది మంథమునందు చక్కెరను నేతినికలిపి పానముచేసినను, కాచిన పాలొక భాగము చక్కెర అర్ధభాగమునుకలిపి పానముచేసినను, ఉశిరికపండ్లరసమునందుగాని చెఱకురసమునందు గాని తేనెనుకలిపి పానముచేసినను రక్తముతోవెడలు కృచ్ఛ్రమునశించును.

ద్రాక్షాదికల్కః

మూ. ద్రాక్షాసితోపలాకల్కం కృచ్ఛ్రఘ్నం మస్తునాయుతమ్
పిబేద్వాకామతఃక్షీర ముష్ణంగుడసమన్వితమ్. ౧౬

తా:—ద్రాక్ష, కలకండ వీనికల్కము పెరుగుతేట అనుపానముతో సేవించినను, కాచిన

## నారికేళజలాదిపానం

మూ. నారికేలజలంయోజ్యం గుడధాన్యసమన్వితమ్
సదాహం మూత్రకృచ్ఛ్రఞ్చ రక్తపిత్తం నిహన్తిచ. ౧౮

తా:—బెల్లమును ధనియాలను కల్కముజేసి టెంకాయనీటిలో కలిపి పానముజేసినయెడల రక్తపిత్తము, మంటతో కూడిన పిత్తజమూత్ర కృచ్ఛ్రము ఇవి నశించును.

## రక్తనారికేళజలాదిపానమ్

మూ. రక్తస్యనారికేలస్య జలం కతకసంయుతమ్
శర్కరైలాసమాయుక్తం మూత్రకృఛ్రహరం విదుః. ౧౯

తా:—ఎఱ్ఱటెంకాయలనీటిలో చిల్లగింజలగంధము, చక్కెర, ఏలకులపొడి వీనినికలిపి పానముజేసినయెడల పిత్తజమూత్ర కృచ్ఛ్రము నశించును.

## శతావర్యాదిసర్పిః

మూ. శతావరీకాశకుశశ్వదంష్ట్రావిదారికేక్ష్వామలకల్కసిద్ధమ్
సర్పిఃపయోవాసితయావిమిశ్రంకృచ్ఛ్రేషుపిత్తప్రభవేషుయోజ్యమ్. ౨౦

తా:—పిల్లిగడ్డలు, రెల్లు, కుశ, పల్లేరు, నేలగుమ్మడు, చెరుకువేళ్ళు, ఉశిరికవరుగు వీనిని కల్కముజేసి కల్కమునకు నాలుగింతలు ఘృతమును, ఘృతమునకు నాలుగింతలు జలమునుజేర్చి ఘృతపక్వముగకాచి వడియకట్టి అందుచక్కెరకలిపి పానముజేసినను, పై కల్కమునందు కల్కమునకు ఎనిమిదింతలుపాలును, పాలకునాలుగింతలు జలమును చేర్చి అన్నిటి నొకటిగకలిపి పాలుమాత్రము మిగులునటుల కాచి వడియగట్టి అందుచక్కెరనుకలిపి పానముజేసినను పిత్తజమూత్రకృచ్ఛ్రము నశించును.

## శ్లేష్మకృచ్ఛ్రచికిత్సా

మూ. క్షారోష్ణతీక్ష్ణౌషధమన్నపానంస్వేదోయవాన్నంవమనంనిరూహః
తక్రఞ్చ తిక్తౌషధసిద్ధతైలంవస్తిశ్చశస్తః కఫమూత్రకృచ్ఛ్రే. ౨౧

తా:—కఫజమూత్రకృచ్ఛ్రమునందు క్షారయుక్తములును, ఉష్ణవీర్యములును, తీక్ష్ణగుణముగల వియైనగు ఔషధాన్నపానముల నొసంగుట, స్వేదకర్మ, యవాన్నము, ...

మూత్రాదియోగః

మూ. మూత్రేణ సురయావాఽపి కదలీస్వరసేనవా
కఫకృచ్ఛ్రవినాశాయ సూక్ష్మైలాంపిష్ట్వా త్రుటిం పిబేత్. ౨౨

తా:—చిన్నయేలకుల చూర్ణమును గోమూత్రము, సారాయము, అరటిగడ్డలరసము వీనిలో దేనియందైనను కలిపి పానము చేయించినయెడల కఫజ మూత్రకృచ్ఛ్రము నశించును.

తక్రాదియోగో వృన్దాత్.

మూ. తక్రేణయుక్తం శితవారుకస్యబీజం పిబేత్కృచ్ఛ్రవిఘాతహేతోః
పిబేత్తథా తణ్డులధావనేన ప్రవాలచూర్ణం కఫమూత్రకృచ్ఛ్రే. ౨౩

తా:—శితవారుక (పిండిదొండ భేదము) బీజచూర్ణమును మజ్జిగలో కలిపి పానముచేసినను, ప్రవాళభస్మమును నేతిలో కలిపి తండులోదకానుపానముతో సేవించినను కఫజమూత్రకృచ్ఛ్రము నశించును.

మూ. సర్వంత్రిదోషప్రభవేతు కృచ్ఛ్రే యథాబలం కర్మసమీక్ష్యకార్యమ్
తత్రాధికే ప్రాగ్వమనంకఫే స్యాత్పిత్తేవిరేకః పవనేతువస్తిః. ౨౪

తా:—త్రిదోషజ మూత్రకృచ్ఛ్రమునందు వాతజాది మూత్రకృచ్ఛ్రములందు జెప్పబడిన చికిత్సాక్రమమునంతయు రోగి రోగముల బలము ననుసరించి చేయవలయును

త్రిదోషములలో కఫము ప్రధానముగనుండెనేని వమనమును. పిత్తము ప్రధానముగనుండెనేని విరేచనమును వాతము ప్రధానముగ నుండెనేని వస్తికర్మను చేయవలయును.

బృహత్యాదిక్వాథః.

మూ. బృహతీధావనీపాఠా యష్టీమధు కలిఙ్గకాః
పక్వాక్వాథం పిబేన్మర్త్యః కృచ్ఛ్రేదోషత్రయోద్భవే. ౨౫

తా:—ములక, పృశ్నిపర్ణి, విషబొద్ది, అతిమధురము, కొడిశపాలగింజలు వీనికషాయమును పానముచేసినయెడల త్రిదోషజ మూత్రకృచ్ఛ్రము నశించును.

శతావర్యాదిక్వాథః.

తా:—శీతోపరిక షాయమునందు చక్కెరను, తేనెను కలిపి పానముచేసినయెడల త్రిదోషజ మూత్రకృచ్ఛ్రము నశించును.

## గుడదుగ్ధయోగః.

మూ. గుడేనమిశ్రితందుగ్ధం కదుష్ణం కామతః పిబేత్
మూత్రకృచ్ఛ్రేషు సర్వేషు శర్కరావాతరోగనుత్. ౨౭

తా:—వెచ్చని ఆవుపాలలో బెల్లమునుకలిపి పానముచేసినయెడల సమస్త మూత్రకృచ్ఛ్రములు, శర్కరాశ్మరి, వాతరోగములు ఇవి నశించును.

## అభిఘాతమూత్రకృచ్ఛ్రచికిత్సా.

మూ. మూత్రకృచ్ఛ్రేఽభిఘాతోత్థే వాతకృచ్ఛ్రక్రియాహితా
పఞ్చవల్కలమృల్లేపః కవోష్ణోఽత్రప్రశస్యతే. ౨౮

తా:—అభిఘాతమువలన కలిగిన మూత్రకృచ్ఛ్రమునందు వాతజ మూత్రకృచ్ఛ్రమునందు జెప్పబడిన చికిత్సలను చేయవలయును. మఱియు మఱ్ఱి, రావి, అత్తి, జువ్వి, గంగరావి వీని పట్టలను బంకమట్టిని నూరి ఉడికించి సుఖోష్ణముగ కటి వస్తి ప్రదేశములయందు పట్టు వేయవలయును.

మఱియు ఈప్రకరణమునందు జెప్పబడిన మంథాది యోగమునుకూడ ఈవ్యాధియందుపయోగించవలయును.

## శుక్రవిబన్ధజకృచ్ఛ్రచికిత్సా

మూ. కృచ్ఛ్రే శుక్రవిబన్ధోత్థే శిలాజతుసమాక్షికమ్
సక్షీరం ససితంసర్పిర్మధ్వాపి ప్రపిబేన్నరః. ౨౯

శుక్రదోషవిశుద్ధ్యర్థం సమదాంప్రమదాం శ్రయేత్
తృణపఞ్చకమూలేన సిద్ధంసర్పిః పిబేదపి. ౩౦

తా:—శుక్రజమూత్ర కృచ్ఛ్రమునందు గోమూత్రశిలాజతును తేనె, పాలు, చక్కెర, నెయ్యి వీని అనుపానముతో సేవించవలయును.

* బలాహింగుయుతంక్షీరం సర్పిర్మిశ్రం పిబేన్నరః
మూత్రదోషవిశుద్ధ్యర్థం శుక్రదోషహరంపరమ్. ౩౧

తా:—శుక్రజమూత్రకృచ్ఛ్రమునందు శిలాజతును తేనెతో కలిపి సేవించినను, బలామూలము ను వైచి కాచినపాలలో ఇంగువ, నెయ్యి వీనిని కలిపి త్రాగినను మూత్రదోషము, శుక్రదోషము ఇవి నశించును.

శకృద్విఘాతకృచ్ఛ్రచికిత్సా

మూ. స్వేదచూర్ణక్రియాభ్యఙ్గవస్తయ స్స్యుః పురీషజే
కృచ్ఛ్రే తత్రవిధిః కార్య స్సర్వశ్మూత్రవిబన్ధజిత్. ౩౨

తా:—పురీషజమూత్రకృచ్ఛ్రమునందు స్వేదకర్మ, ఫలవర్తులను ప్రయోగించుట లేక విరేచన ద్రవ్యచూర్ణమును గొట్టమునందు వైచి గుదమార్గమున యెక్కించుట, అభ్యంగము, వస్తికర్మ అను చికిత్స లను, శుక్రజమూత్రకృచ్ఛ్రమునందు జెప్పబడిన చికిత్సలను చేయవలయును.

గోక్షురాదిక్వాథః

మూ. క్వాథో గోక్షురబీజానాం యవక్షారయుతస్సదా
మూత్రకృచ్ఛ్రం శకృజ్జాతం వీతశ్శీఘ్రం నివారయేత్ ౩౩

తా:—పల్లేరుకాయల కషాయమునందు యవక్షారమును కలిపి పానము చేయించిన రొండల పురీషజ మూత్రకృచ్ఛ్రము నశించును.

అశ్మరీజకృచ్ఛ్రచికిత్సా

మూ. అశ్మరీజే మూత్రకృచ్ఛ్రే స్వేదాద్యా వాతజిత్క్రియా
పాషాణభేదక్వాథస్తు కృచ్ఛ్రమశ్మరిజం జయేత్. ౩౪

తా:—అశ్మరివలన జనించిన మూత్రకృచ్ఛ్రమునందు స్వేదనము మొదలగు వాతహార చికిత్స లన్నిటిని చేయవలయును. మఱియు కొండపిండివేళ్ళ కషాయమును త్రాగించవలయును.

ఏలాదిశ్శృతం.

మూ. ఏలోపకుల్యామధుకాశ్మభేద కౌన్తీశ్వదంష్ట్రా వృషకోరుబూకైః
శృతం పిబే దశ్మజతుప్రగాఢం సశర్కరే సాశ్మరిమూత్రకృచ్ఛ్రే. ౩౫

తా:—ఏలకులు, పిప్పళ్ళు, అతిమధురము, కొండపిండివేళ్ళు, రేణుకలు, పల్లేరుకాయలు, అడ్డసరపాకు, ఆముదపువేళ్ళు వీని కషాయమునందు గోమూత్ర శిలాజతుకులిపి పానము చేసినయెడల శర్కర అశ్మరి వీనితోఁగూడిన మూత్రకృచ్ఛ్రము నశించును.

## త్రికణ్టకాదిక్వాథో—గదనిగ్రహాత్.

మూ. త్రికణ్టకారగ్వధదర్భకాశ దురాలభా పర్వటభేదపథ్యాః
నిఘ్నన్తి పీతామధునాఽశ్మరీకాస్సంప్రాప్తమృత్యోరపిమూత్రకృచ్ఛ్రమ్.

తా:—పల్లేరుకాయలు, రేలగిజిరు, దర్భవేళ్ళు, రెల్లువేళ్ళు, గురదగొండివేళ్ళు, పర్పాటకము, కొండపిండివేళ్ళు, కరకవలుపు వీని కషాయమునందు తేనెను చేర్చి పానముచేసినయెడల అశ్మరివ్యాధి, భయంకరమైన మూత్రకృచ్ఛ్రము ఇవి నశించును.

## పాషాణభేదాదిః.

మూ. పాషాణభేద స్త్రివృతాచ పథ్యాదురాలభా పుష్కరగోక్షురశ్చ
పలాశశృఙ్గాటక కర్కటీజబీజం కషాయస్సునిరుద్ధమూత్రే. 38

తా:—కొండపిండివేళ్ళు, తెగడవేళ్ళు, కరకవలుపు, దురదగొండివేళ్ళు, పుష్కరమూలము, పల్లేరుకాయలు, మోదుగవేరు, పక్కారగడ్డలు, దోసగింజలు వీనికషాయము మూత్రబంధమును పోగొట్టును.

## సమూలగోక్షురాదిః

మూ. సమూలగోక్షురక్వాథ స్సితామాక్షికసంయుతః
నాశయే న్మూత్రకృచ్ఛ్రాణి తథాచోష్ణసమీరణమ్. 35

తా:—పల్లేరుచెట్టును సమూలముగ గ్రహించి కషాయముగాచి అందు తేనె, చక్కెర వీనిని కలిపి త్రాగినయెడల మూత్రవాతము, ఉష్ణవాతము ఇవినశించును.

## యవాదిక్వాథఃవృన్దాత్

మూ. యవోరుబూక స్తృణపఞ్చమూలీ పాషాణభేదై స్సశతావరీభిః
కృచ్ఛ్రేషుగుల్మేష్వభయావిమిశ్రైః కృతఃకషాయోగుడసమ్ప్రయుక్తః.

తా:—యవలు, ఆముదపువేళ్ళు, తృణపంచమూలములు, కొండపిండివేళ్ళు, పిల్లిగడ్డలు, కరక

## ఏలాదియోగః

మూ. ఏలాశ్మభేదక శిలాజతుపిప్పలీనాం—
చూర్ణాని తణ్డులజలై ర్లులితాని పీత్వా
యద్వా గుడేనసహితాన్యవలిహ్యధీమా—
నాసన్నమృత్యురపి జీవతి మూత్రకృచ్ఛ్రీ, ౪౦

తా:—ఏలకులు, కొండపిండిచెట్టు, శిలాజతు, పిప్పళ్ళు, వీనిచూర్ణమును తండులోదకమునందు కలిపి త్రాగినను, బెల్లమునందుకలిపి లేహరూపముగ సేవించినను మూత్రకృచ్ఛ్రరోగి మరణావస్థ యందున్నను జీవించును.

## క్షారాంపయోగః

మూ. అజ్కోలతిలకాష్ఠానాం క్షారఃక్షౌద్రేణసంయుతః
దధివార్యనుపానేన మూత్రరోధం నియచ్ఛతి. ౪౧

తా:—ఊడుగపట్ట, నువ్వుకట్టెలు వీనినుండితీయబడిన క్షారమును తేనెలో కలిపిసేవించి వెంటనే పెరుగువడియకట్టిన తేటనీటిని అనుపానముగ త్రాగినయెడల మూత్రబంధమునశించును.

మూ. సితాతుల్యోయవక్షార స్సర్వకృచ్ఛ్రనివారణః
నిదిగ్ధికారసోవాఽపి సక్షౌద్రః కృచ్ఛ్రనాశనః. ౪౨

తా:—చక్కెర, యవక్షారము వీనిని సమభాగములుగ కలిపి సేవించినను, వాకుడుచెట్టును దంచితీసిన స్వరసమునందు తేనెనుకలిపి త్రాగినను మూత్రకృచ్ఛ్రము నశించును.

మూ. యవక్షారసమాయుక్తం పిబే త్తక్రమిచ్ఛకామతః
మూత్రకృచ్ఛ్రవినాశాయ తథై వాశ్మరినాశనమ్. ౪౩

తా:—మజ్జిగలో యవక్షారమునుకలిపి యథేష్టముగ త్రాగినయెడల మూత్రకృచ్ఛ్రము, అశ్మరి ఇవి నశించును.

మూ. మాషమేకం యవక్షారం కూష్మాణ్డస్వరసం పలమ్
శర్కరాకర్షసంయుక్తం మూత్రకృచ్ఛ్రనివారణమ్. ౪౪

### దాడిమాదియోగః వృన్దాత్

మూ. దాడిమామ్లయుతాం హృద్యాం శుణ్ఠీజీరకసంయుతామ్
పీత్వా సురాం సలవణాం మూత్రకృచ్ఛ్రాత్ప్రముచ్యతే. ౪౫

టా:—సురయను మద్యమునందు పుల్లదానిమ్మ రసమును శుంఠి జిలకర సైంధవలవణము వీని చూర్ణమును కలిపి పానము చేసిన రోగి మూత్రకృచ్ఛ్రమునుండి వియుక్తుడగును.

### ఉర్వారుబీజకల్కం వృన్దాత్

మూ. ఉర్వారుబీజకల్కఞ్చ శ్లక్ష్ణం పిష్ట్వాఽక్షసమ్మితమ్
ధాన్యామ్లలవణైః పేయం మూత్రకృచ్ఛ్రవినాశనమ్. ౪౬

టా:—కర్షమెత్తు దోసగింజలలోని పప్పును మెత్తగనూరి చేసిన కల్కము, సైంధవలవణము వీనిని ధాన్యామ్లము నందు కలిపి పానముచేసినయెడల మూత్రకృచ్ఛ్రము నశించును.

### త్రిఫలాదికల్కః

మూ. త్రిఫలాయాస్సుపిష్టాయాః కల్కం కోలసమన్వితమ్
వారిణాలవణీకృత్య పిబేన్మూత్రరుజాపహమ్. ౪౭

టా:—త్రిఫలములను నీటితోనూరి చేసిన కల్కము అర్ధకర్షమును గ్రహించి అందు సైంధవలవణమును కలిపి సేవించినయెడల మూత్రకృచ్ఛ్రము నశించును.

### ఏలాదిః

మూ, పిబేన్మద్యేనసూక్ష్మైలాం ధాత్రీఫలరసేనవా
శితివారకబీజంవా తక్రేణ శ్లక్ష్ణఞ్చచూర్ణితమ్. ౪౮

టా:—చిన్నయేలకుల చూర్ణమును మద్యమునందుగాని ఉశిరికపండ్లరసమునందుగాని కలిపి సేవించినను, శితివారకబీజ (పెద్దకొండపిండి) చూర్ణమును మజ్జిగలోకలిపి పానముచేసినను మూత్రకృచ్ఛ్రము నశించును.

### హరిద్రాదిః

మూ. హరిద్రాగుడకరే\ కం చారనాలేనవా పిబేత్

తా:—పసుపు బెల్లమును సమముగ కలిపి నూరినముద్దను ఒకకర్షమును ఆరనాళములో కలిపి పానము చేసినను, ఆగాకరదుంపచూర్ణమును చక్కెర, తేనె వీనితో కలిపి సేవించినను అశ్మరీరోగము నశించును. శివోక్తమును, పరమగోప్యమునునగు నీ చూర్ణము అశ్మరిని పోగొట్టుటయందు ఆశ్చర్య మేమియు లేదు.

## ఏలాదిర్గియోగసారాత్

మూ. ఏలా గోక్షురయోశ్చూర్ణం శిశోర్దేయం మధుప్లుతమ్
మూత్రకృచ్ఛ్రాపహః క్వాథః పేయస్తన్మూలవారిణా. ౫౦

తా:—ఏలకులు, పల్లేరుకాయలు వీని చూర్ణము తేనెతో నొసంగి పల్లేరువేళ్ళకషాయమును అనుపానముగ త్రాగించినయెడల శిశువులకు జనించుమూత్రకృచ్ఛ్రము నశించును.

మూ. గోక్షురజ స్తథాక్వాథో యవక్షారయుతశ్శుభః
సర్వకృచ్ఛ్రవినాశాయ శిలాజతుయుతోఽథవా. ౫౧

తా:—పల్లేరు సమూలముగ గ్రహించి కషాయము బెట్టి అందు యవక్షారమును గాని, శిలాజతును గాని కలిపి సేవించినయెడల సమస్తమూత్రకృచ్ఛ్రములు నశించును.

## ఖర్జూరాదిచూర్ణమ్

మూ. ఖర్జూరామలబీజాని పిప్పలీచ శిలాజతు
ఏలామధుకపాషాణం చన్దనోర్వారుబీజకమ్. ౫౨
ధాన్యకం శర్కరాయుక్తం పాతవ్యం జ్యేష్ఠవారిణా
అఙ్గదాహం లిఙ్గదాహం గుదవఙ్క్షణశుక్రజమ్
శర్కరాశ్మరిశూలఘ్నం బల్యం వృష్యకరంపరమ్. ౫౩

తా:—ఖర్జూరపుకాయలు, ఉశిరికకాయలలోని గింజలు, పిప్పళ్ళు, శిలాజతు, ఏలకులు, అతిమధురము, కొండపిండివేళ్ళు, చందనము, దోసగింజలు, ధనియాలు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ చక్కెరను గలిపి తండులోదకానుపానముతో సేవించినయెడల శరీరమునందు మంట, లింగదాహము, గుదము, గజ్జలు, శుక్రము వీనియందలిమంట, శర్కర, అశ్మరి, శూల వీనిని పోగొట్టును. బలమును, వీర్యమును వృద్ధిచేయును.

ఇక్షురసాదియోగః.

యెడల మూత్రకృచ్ఛ్రము తక్షణమే నశించును.

### కుటజయోగము.

మూ. పిష్ట్వాగోపయసా శ్లక్ష్ణం కుటజస్యత్వచం పిబేత్
తేనోపశామ్యతేక్షిప్రం మూత్రకృచ్ఛ్రం సుదారుణమ్. ౪౪

తా:—కొడిశపాలపట్టను నీటితో నూరి కల్కముచేసి నులివెచ్చని ఆవుపాలలో కలిపి పానము చేసినయెడల తీవ్రమైన మూత్రకృచ్ఛ్రము నశించును.

### త్రికంటకాద్యంఘృతమ్.

మూ. త్రికంటకైరండకుశాద్యభీరు కర్కారుకేక్షుస్వరసేన సిద్ధమ్
సర్పిర్గుడార్ధాంశయుతంప్రపేయంకృచ్ఛ్రాశ్మరీమూత్రవిఘాతహారి.

తా:—పల్లేరు, ఆముదపువేళ్ళు, తృణపంచమూలములు, వీనిని కల్కముచేసి పిల్లిగడ్డలరసము, బూడిదగుమ్మడికాయ రసము, ఘృతము, చెఱకురసము వీనిని కల్కమునకు నాలుగింతలు ప్రత్యేకముగ గ్రహించి అన్నిటిని ఒకటిగకలిపి ఘృతపక్వముగకాచి వడియకట్టి ఘృతమునకు అర్ధభాగముపాతబెల్లమును కలిపి బలానుసారముగ సేవించినయెడల మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, మూత్రాఘాతము ఇవి నశించును. కర్కారు శబ్దమునకు బూడిదగుమ్మడి, దోస అనికూడ అర్థమున్నందున-

ప్రకారాంతరము:—పైయోగమును పల్లేరు స్వరసము, ఆముదపువేళ్ళ కషాయము, తృణపంచమూలముల కషాయము, శతావరీస్వరసము, దోసగింజల కషాయము, చెఱకురసము, ఘృతము వీనినన్నిటిని సమభాగములుగ గ్రహించి అన్నిటి నొకటిగకలిపి ఘృతపక్వముగ కాచి వడియగట్టి గుడమును కలిపి సేవించు సంప్రదాయముకూడ కలదు.

### శతావరీఘృతమ్.

మూ. ఘృతప్రస్థం శతావర్యా రసస్యార్ధాఢకం పచేత్
అజాక్షీరేణసంయుక్తం చతుఃప్రస్థాన్వితేనతు. ౪౫

తా:—ఘృతము ఒకప్రస్థము, శతావరీరసము రెండుప్రస్థములు, మేకపాలు నాలుగుప్రస్థములు వీని నన్నింటి నొకటిగకలిపి ఘృతపక్వముగకాచి వడియగట్టి సేవించినయెడల మూత్రకృచ్ఛ్రము నశించును.

శ్వదంష్ట్రా ఫలినీ దుగ్ధా శిలాజత్వశ్మభేదకై ః
త్రిసుగన్ధాన్వితై రర్ధపలాంశై స్సఘృతంపునః ౫౯
శర్కరాద్విపలోపేతం షాద్రిపాదసమన్వితమ్
హన్తికృచ్ఛ్రాణిసర్వాణి మూత్రదోషాశ్మశర్కరాః ౬౦

తా:—సన్నపల్లేరు, ఏనుగపల్లేరు, తిప్పతీగ, పెద్దనుగంధిపాల, రెల్లు, వాకుడు వీనిస్వరసములు రెండేసిపలములు. అతిమధురము, త్రికటుకములు, పల్లేరుకాయలు, పేరింకణము, దుగ్ధా (పాలచెట్టువేరు) శిలాజతు, కొండపిండివేరు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి వీనిని ప్రత్యేకముగ అర్ధపలమువంతున గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఘృతము, ఘృతమునకు నాలుగింతలు జలము వీని నన్నిటినొకటిగకలిపి ఘృతపక్వముగకాచి వడియగట్టి అందు చక్కెర రెండుపలములును, తేనె ఘృతమునకు నాల్గవవంతును కలిపి బలానుసారముగ సేవించినయెడల సమస్త మూత్రకృచ్ఛ్రములు, మూత్రదోషములు, అశ్మరి, శర్కర ఈవ్యాధులు నశించును.

## త్రికణ్టకాది గుగ్గులుః.

మూ. త్రికణ్టకానాం క్వథితేఽష్టనిఘ్నే పురంపచేత్ పాకవిధానయుక్త్యా
ఫలత్రికవ్యోషపయోధరాణాంచూర్ణంపురేణప్రమితంప్రదద్యాత్. ౬౧
వటీ ప్రమేహంప్రదరఞ్చ మూత్రాఘాతఞ్చకృచ్ఛ్రఞ్చ తథాశ్మరీఞ్చ
శుక్రస్యదోషా న్సకలాంశ్చవాతాన్నిహన్తి మేఘానివ వాయువేగః. ౬౨

తా:—పల్లేరును సమూలముగగ్రహించి, ఎనిమిదింతల నీటియందువైచి అష్టభాగావశేషముగ కాచినకషాయము నాలుగుభాగములు గ్రహించిఅందు శుద్ధగుగ్గులునొకభాగమువైచి పాకముచేయుచు పాక సమయమున త్రికటుకములు, త్రిఫలములు, తుంగముస్తలు, వీనిసముదాయచూర్ణమునుగుగ్గులుకు సమముగ చేర్చి చల్లారినపిమ్మట కొంచెము నేతినికలిపి మర్దించి వటికలుచేసి బలానుసారముగ సేవించినయెడల ప్రమేహము, ప్రదరము, మూత్రాఘాతము, మూత్రకృచ్ఛ్రము, అశ్మరి, శుక్రదోషములు, వాతరోగములు వీనిని వాయువు మేఘమును ఎగురగొట్టినటుల పోగొట్టును.

## మూత్రబంధే సేకలేపౌ

మూ. పిష్ట్వాశ్వదంష్ట్రాఫలమూలికాభిర్ద్వై రుర్వారుబీజాని సకాఞ్జికాని
ఆలిప్యమానాని సమాని వస్తౌ మూత్రస్యనిష్యన్దకరాణి సద్యః. ౬౩

స్విన్నపుష్పైస్స్వేదసేకం మూత్రకృచ్ఛ్రోపశాన్తయే. ౬౪

తా:—మూత్రకృచ్ఛ్రమునందు పొత్తిపొట్టపై ఆముదమునుపూసి మోదుగపుష్పములను ఆవిరిపై వుడికించి గుడ్డలో మూటగట్టి అందుండి వెడలు ద్రవముచే తడుపుచు స్వేదనముచేసినయెడల మూత్రకృఛ్రము నశించును.

మూ. కోష్ణాఖువిట్కల్కలేపో వస్త్రేరుపరికృఛ్రిణః
త్రిపుసీబీజలేపోవా ధారావా కింశుకామ్భసః. ౬౫

ధ్వజచ్ఛిద్రేచేన్దుదానం దానంవా చటకావిశః
మేఘనాదశిఫాలేపః స్వేదోవా కర్కటామ్భసా. ౬౬

పాతోవా కోష్ణతైలస్య ధారావా కోష్ణవారిణః
నవైతే పాదికాయోగా మూత్రకృఛ్రహరామతాః. ౬౭

తా:—ఎలుకపెంటికలను నీటితోనూరి ఉడికించి కదుష్ణముగ పొత్తిపొట్టపై పట్టువేయుట, దోసగింజల కల్కమును పొత్తిపొట్టపై పట్టువేయుట, మోదుగపుష్పములను నీటిలోవైచికాచి ఆనీటిని పొత్తిపొట్టపై ధారగపోయుచుండుట, శిశ్నరంధ్రమునందు పచ్చకర్పూరమునుగాని పిచ్చుకల మలమునుగాని ఉంచుట, చిత్తివేళ్ళను నీటితోనూరి పొత్తిపొట్టపై పట్టువేయుట, దోసగింజలకషాయముతో పొత్తిపొట్టపై స్వేదముచేయుట, కర్కట, (చిన్నఉశిరిక లేక రాచ ఉశిరిక) కషాయముచే పొత్తిపొట్టపై స్వేదముచేయుట, కదుష్ణముగనుండు తైలమునుగాని, నీటినిగాని పొత్తిపొట్టపై ధారగాపోయుచుండుట అను నీ తొమ్మిది ప్రయోగములలో దేనిని చేసినను మూత్రకృఛ్రము నశించును.

చన్ద్రకలారసః, సఙ్గ్రహాత్-

మూ. ప్రత్యేకంకర్షమాత్రంస్యాత్సూతం తామ్రం తథాఽభ్రకమ్
ద్విగుణంగన్ధకఞ్చైవ కృత్వా కజ్జలికాం శుభామ్. ౬౮

ముస్తాదాడిమదూర్వోత్థైః కేతకీస్తనజద్రవైః
సహదేవ్యాః కుమార్యాశ్చ పర్పటస్యచ వారిణా. ౬౯

రామశీతలికాతోయై శ్శతావర్యారసేనచ
భావయిత్వా ప్రయత్నేన దివసేదివసేపృథక్. ౭౦

ద్రాక్షాఫలకషాయేణ సప్తధా పరిభావయేత్
తతోధాన్యాశ్రయంకృత్వా వట్యఃకార్యాశ్చణోపమాః. ౨౨

అయంచన్ద్రకలానామ్నా రసేన్ద్రఃపరికీర్తితః
సర్వపిత్తగదధ్వంసీ వాతపిత్తగదాపహః. ౨౩

అన్తర్బాహ్యమహాదాహవిధ్వంసనమహాఘనః
గ్రీష్మకాలే శరత్కాలే విశేషేణ ప్రశస్యతే. ౨౪

కురుతేనాగ్నిమాన్ద్యఞ్చ మహాతాపం జ్వరంహరేత్
భ్రమమూర్ఛాహరశ్చాశు స్త్రీణాంరక్తంమహాస్రవమ్. ౨౫

ఊర్ధ్వాధోరక్తపిత్తఞ్చ రక్తవాన్తింవిశేషతః
మూత్రకృచ్ఛ్రాణిసర్వాణి నాశయేన్నాత్రసంశయః. ౨౬

తా:—శుద్ధరసము, తామ్రభస్మము, అభ్రకభస్మము ఇవి ఒక్కొక్కకర్షము, శుద్ధగంధకము రెండుకర్షములు గ్రహించి మొదట రసగంధకములను కజ్జలిచేసి పిమ్మట భస్మములనుకలిపి తుంగముస్తలు, దానిమ్మపండు, గలిజేర్లు, మొగలిఊడలు, సహదేవి, కలబంద, పర్పాటకము, రామశీతలికా, పిల్లిగడ్డలు వీనిరసములతో ప్రత్యేకమొక్కొకదినము భావనచేసి కటుకరోహిణి, తిప్పసత్తు, పర్పాటకము, వట్టివేరు, మాధవీ (బండిగురువెందవేరు), శ్రీగంధము, సుగంధిపాల వీనినిసమభాగములుగగ్రహించి చేసినచూర్ణమును పైయౌషధమునకు సమానముగనుండునటుల గ్రహించి పైయౌషధమునందుకలిపి మరలద్రాక్షాకషాయముతో యేడుభావనలుచేసి ధాన్యరాశియందుంచి పిమ్మట బాగుగమర్దించి శనగగింజలంతమాత్రలను చేయవలయును. దీనిని చంద్రకలారసమనియెదరు. ఈయౌషధము సమస్తపిత్తవ్యాధులు, వాతపిత్తవ్యాధులు, అంతర్దాహము. బహిర్దాహము, అగ్నిమాంద్యము, తాపజ్వరము, భ్రమ, మూర్ఛ, స్త్రీలకుగలుగు రక్తప్రదరము, ఊర్ధ్వగతరక్తపిత్తము, అధోగతరక్తపిత్తము, రక్తవమనము, సమస్తమూత్రకృచ్ఛ్రములు వీనిని నిస్సంశయముగ పోగొట్టును. ఈయౌషధము అగ్నిమాంద్యమును కలిగించును. శరద్గ్రీష్మఋతువులయందు నీయౌషధమును ముఖ్యముగ సేవించవలయును.

లఘులోకేశ్వరోరసగ రసరత్నప్రదీపాత్.

మూ. రసభస్మచభాగైకం చత్వారశ్శుద్ధగన్ధకమ్
పిష్ట్వా వరాటకాన్పూర్య రసపాదఞ్చటఙ్కణమ్. ౨౭
క్షీరేణపిష్ట్వా రుద్ధ్వాఽథ తస్యం భాణ్డేరుద్ధ్వా పుటే పచేత్.

చతుర్గుణ్ఘ్రృతైర్దయో మరిచైశ్చనపంశతిః
జాతీమూలపలఞ్చైక మజాక్షీరేణ పాచయేత్
శర్కరాభావితంచానుపీతంకృఛ్రిహరంపరమ్. ౯

తా:—రసభస్మము ఒకభాగము, శుద్ధగంధకము నాలుగుభాగములు, వీనిని నూరికజ్జలిచేసి గవ్వలలోనింపి రసమునకు నాలవభాగము వెలిగారముతు మేకపాలతోనూరి గవ్వల ముఖములనుమూసి ఆరనిచ్చి శరావసంపుటమునందిడి సంధిబంధము గావించి గజపుటమిడి స్వాంగశీతలమున అందలి ఔషధము ను గ్రహించవలయును. దీనిని లఘులోకేశ్వరరసమందురు. దీనిని నాలుగుసురిగింజల ప్రమాణము గ్రహించి నెయ్యి, పందొమ్మిది మిరియాలచూర్ణము వీనితోకలిపి సేవించి ఒక పలము జాజిచెట్టువేళ్లను మేక పాలలోవైచి కాచివడియగట్టి అందు చక్కెరనుకలిపి పై యౌషధమునకు అనుపానముగ త్రాగినయెడల మూత్రకృఛ్రము నశించును.

## వైక్రాన్తగర్భనామారసః

మూ. సూతంస్వర్ణఞ్చవైక్రాన్తం మృతం తుల్యఞ్చ మర్దయేత్
చాణ్డాలీరాక్షసీద్రావైర్ద్వియామాన్తేచగోలకమ్. ౧౦
శుష్కంరుద్ధ్వాపుటేపాచ్యం కరీషాగ్నౌ మహాపుటే
మాషైకంమధునాలేహ్యం మూత్రకృఛ్రప్రశాన్తయే. ౧౧
వైక్రాన్తగర్భనామాఽయం సర్వకృఛ్రామయాఞ్జయేత్
అపామార్గస్యమూలాన్తు తక్రే పిష్ట్వాఽనుపాయయేత్. ౧౨

తా:—రసభస్మము, స్వర్ణభస్మము, వైక్రాంతభస్మము వీనిని సమభాగములుగ గ్రహించి లింగదొండరసము, రాక్షసి (మురామాంసియను గంధద్రవ్యము) వీనిచే రెండేసి యామములు మర్దించి గోళకముచేసి యెండించి శరావసంపుటమునందుంచి సంధిబంధనము గావించి ఏరుపిడకలపొడితో మహాపుట మిడి స్వాంగశీతలమునగ్రహించి మాషప్రమాణము ఔషధమును తేనెతోకలిపి సేవించి ఉత్తరేణువేరును మజ్జిగతోనూరి కల్కముచేసి అనుపానముగ త్రాగినయెడల సమస్త మూత్రకృఛ్రములు నశించును దీనిని వైక్రాంతగర్భరసమనియెదరు.

## లోహభస్మయోగః

మూ. అయోభస్మశ్లక్ష్ణపిష్టం మధునాసహ యోజితమ్
మూత్రకృఛ్రం నిహన్త్యాశు త్రిభిర్లేహై ర్నసంశయః. ౧౩

మూ. రసవల్లం యవక్షారం సితాత్రయయుతం పిబేత్
మూత్రకృచ్ఛ్రాణ్య శేషాణి హన్య త్తేహనతోజవాత్ ౮౪

తా:—వల్లప్రమాణము రససిందూరము, యవక్షారము, చక్కెరవీనిని ఒకటిగకలిపి నోటియందువైచికొని వెంటనే మజ్జిగనుత్రాగినయెడల సమస్తమూత్రకృఛ్రములు నశించును.

పథ్యాపథ్యమ్

మూ. పురాతనాలోహితశాలయశ్చ ధన్వామిషం ముద్గరసస్సితాచ
తక్రిం పయో గోశ్చ దధి ప్రభూతం పురాణకూష్మాణ్డఫలంపటోలమ్.
ఉర్వారు ఖర్జూరక నారికేలం తణ్డూలియశ్చామలకశ్చసర్పిః
ప్రతీరనీరం హిమవాలుకాచ మిత్రిం నృణాంస్యా త్సతిమూత్రకృచ్ఛే.

తా:—పాతవియగు యెర్రవడ్లు, జాంగలజంతుమాంసము, పెసలకట్టు, చక్కెర, మజ్జిగ, ఆవుపాలు, ఆవుపెరుగు, బాగుగపండిన బూడిదగుమ్మడిపండు, పొట్లకాయలు, దోసకాయలు, ఖర్జూరపుకాయలు, లేతటెంకాయలు, చిర్రికూర, ఉశిరికకాయలు, నెయ్యి, నదీజలము, పచ్చకర్పూరము, ఇవి మూత్రకృచ్ఛ్రరోగులకు హితకరములుగనుండును.

మూ. మద్యం శ్రమం నిధువనం గజవాజియానం
సర్వం విరుద్ధమశనం విషమాశనఞ్చ
తామ్బూలమత్స్యలవణార్ద్రక తైలభ్రష్టమ్
పిణ్యాకహిఙ్గుతిలసర్షపమూత్రవేగాన్
మాషాన్కరీరమతితీక్ష్ణవిదాహిరూక్ష
మమ్లంప్రముఞ్చతు జన స్సతిమూత్రకృచ్ఛే. ౮౫

తా:—మద్యము, శ్రమ, మైథునము, గుఱ్ఱములమీదను, ఏనుగులమీదను యెక్కిస్వారి చేయుట, పరస్పరవిరుద్ధములగు నన్నపానములు, విషమాశనము, తాంబూలము, చేపలు, ఉప్పులు, అల్లము, నూనెలోపక్వము చేయబడిన పదార్థములు, గానుగపిండి, ఇంగువ, నువ్వులు, ఆవాలు, మూత్రవేగమును నిరోధించుట, మినుములు, వెదురుమొలువులు, తీక్ష్ణగుణముగలవియు, విదాహకరములునునగు పదార్థములు, రూక్షపదార్థములు, అమ్లరసముగల పదార్థములు వీనిని మూత్రకృచ్ఛ్రరోగులు వర్జించవలెను.

మూ. జాయన్తే కుపితైర్దోషై ర్మూత్రాఘాతా స్త్రయోదశ
ప్రాయోమూత్రవిఘాతాద్యై ర్వాతకుణ్డలికాదయః. ౧

తా:—మలమూత్రాదివేగములను నిరోధించుటచే ప్రకుపితములైన వాతాదిదోషములవలన వాతకుండలిక మొదలగు పదమూడువిధములగు మూత్రాఘాతములు జనించును. మూత్రకృచ్ఛ్రమునందు మూత్రబంధము స్వల్పముగను బాధ అధికముగనుండుననియు, మూత్రాఘాతమున బాధ అల్పముగను మూత్రబంధము అధికముగనుండుననియు నెఱుంగునది.

వాతకుణ్డలికామాహ

మూ. రౌక్ష్యా ద్వేగవిఘాతాద్వా వాయుర్వస్తౌసవేదనః
మూత్రమావిశ్య చరతి విగుణః కుణ్డలీకృతః. ౨
మూత్రమల్పాల్ప మథవా సరుజం సమ్ప్రవర్తతే
వాతకుణ్డలికాం తాం తు వ్యాధింవిద్యా త్సుదారుణమ్: ౩

తా:—రూక్షములగు ఆహారపదార్థములను సేవించుటవలనను, మలమూత్రాది వేగములను నిరోధించుటవలనను వస్తిగతమైన వాతము ప్రకోపించి వేదనతోగూడి మూత్రాశయమున మండలాకారముగ తిరుగుచుండును. అందువలన మూత్రము మిక్కిలిస్వల్పముగ బాధతోగూడి వెడలుచుండును. దీనిని భయంకరమైన వాతకుండలికయను మూత్రాఘాతమని యెఱుంగవలయును.

అష్ఠీలామాహ

మూ. ఆధ్మాపయన్వస్తిగుదంరుద్ధ్వా వాయుశ్చలోన్నతామ్
కుర్యాత్తీవ్రార్తి మష్ఠీలాం మూత్రమార్గనిరోధినీమ్. ౪

తా:—వాతము వస్తినిపూరించి గుదస్థానమునడ్డగించి చంచలమును, ఉన్నతమును, తీవ్రమైన వేదనతోకూడినదియు, గుదమార్గము మూత్రమార్గము వీనిని నడ్డగించునదియునగు అష్ఠీలయను మూత్రాఘాతమునుకలిగించును.

వాతవస్తిమాహ.

మూ. వేగంవిధారయేద్యస్తు మూత్రస్యాకుశలో నరః

మూత్రసజ్ఞే భవేత్తేన వస్తికుక్షిరుజాకరః
వాతవస్తిస్సవిజ్ఞేయో వ్యాధిఃకృఛ్రప్రసాధనః. ౬

తా:—మూత్రవేగమును నిరోధించుమనుజునియొక్క వస్తిముఖమును వస్తిగతమైనవాతము అడ్డగించును. అందువలన మూత్రబంధము, వస్తి కుక్షి అను వీనియందు బాధజనించును. ఈవ్యాధిని వాతవస్తియను మూత్రాఘాతమనియెదరు. ఇయ్యది కష్టసాధ్యము.

## మూత్రాతీతమాహ.

మూ. చిరంధారయతో మూత్రం త్వరయా నప్రవర్తతే
మేహమానస్యమన్దంవా మూత్రాతీతస్సఉచ్యతే. ౭

తా:—మూత్రమును చిరకాలము విసర్జించక నిరోధించినను మూత్రమును కొంత విసర్జించి నిలిపి నిలిపి విసర్జించినను మూత్రము శీఘ్రముగావెడలక మెల్లమెల్లగవెడలుచుండును. దీనిని మూత్రాతీతమనియెదరు.

## మూత్రజఠరమాహ.

మూ. మూత్రస్యవేగేఽభిహతే తదుదావర్తహేతుకః
అపానః కురుతేవాయు రుదరంపూరయేద్భృశమ్, ౮
నాభేరధస్తాదాధ్మానంజనయే త్తీవ్రవేదనమ్
తన్మూత్రజఠరంవిద్యా ద్గుదవస్తినిరోధనమ్. ౯

తా:—మూత్రవేగమును నిరోధించుటచే జనించిన ఉదావర్తమువలన అపానవాతము ప్రకోపించి ఉదరమునుపూరించి నాభిక్రింద తీవ్రమైనవేదనగల ఉదరమునుకలిగించును. అందువలన గుదమార్గము, వస్తిమార్గము నిరోధింపబడును. దీనిని మూత్రజఠరమని వచించెదరు.

## మూత్రోత్సఙ్గమాహ.

మూ. వస్తావాఽప్యథవా నాలే మణౌవా యస్యదేహినః
మూత్రం ప్రవృత్తం సజ్జేత సరక్తంవా ప్రవాహతః. ౧౦
స్రవేచ్ఛనైశ్శనై రల్పం సరుజంవాఽథనీరుజమ్
విగుణానిలజోవ్యాధి స్సమూత్రోత్సఙ్గసంజ్ఞితః. ౧౧

తా:—అపానవాతముయొక్క విగుణముచే మూత్రము బాగుగవెడలక వస్తియందుగాని,

గవ్యాధియని వచించెదరు.

### మూత్రక్షయమాహ

**మూ.** రూక్షస్య క్లాన్తదేహస్య వస్తిస్థౌ పిత్తమారుతౌ
మూత్రక్షయం సరుగ్దాహం జనయేతాం తదాహ్వయమ్. ౧౨

తా:—రూక్షశరీరముగలిగినట్టియు, శ్రమజెందియున్నట్టియు, మనుజునికి వస్తిగతమైన వాతపిత్తములు ప్రకోపించి నొప్పి మంట యీలక్షణములుగల మూత్రక్షయమను వ్యాధినికలిగించు చున్నవి.

### మూత్రగ్రన్థిమాహ

**మూ.** అన్తర్వస్తిముఖేవృత్తః స్థిరోఽల్పస్సహసా భవేత్
అశ్మరీతుల్యరుగ్గ్రన్థి ర్మూత్రగ్రన్థి స్స ఉచ్యతే. ౧౩

తా:—వస్తిముఖముయొక్క లోపలిభాగమున వర్తులమును, కఠినమును, స్వల్పమును, అశ్మరితో సమానమైనవేదననుగలిగించునదియైనగు గ్రంథిజనించును. దీనిని మూత్రగ్రంథియనివచించెదరు.

### మూత్రగ్రంథిః తన్త్రాన్తరే

**మూ.** మూత్రంవాతకఫాద్దుష్టం వస్తిద్వారేషు దారుణమ్
గ్రన్థింకుర్యాత్సకృచ్ఛ్రేణ సృజేన్మూత్రంతదావృతమ్. ౧౪

తా:—వాతకఫములచే దుష్టమైనమూత్రము వస్తిద్వారమునజేరి మిగుల భయంకరమైన గ్రంథినికలిగించును, అందువలన మూత్రము అతికష్టముచే వెడలుచుండును. దీనిని మూత్రగ్రంథియని తంత్రాంతరమున వచించిరి.

### మూత్రశుక్రమాహ

**మూ.** మూత్రితస్య స్త్రియంయాతో వాయునా శుక్రముద్ధతమ్
స్థానాచ్చ్యుతం మూత్రయతః ప్రాక్పశ్చాద్వాప్రవర్తతే
భస్మోదకప్రతీకాశం మూత్రశుక్రం తదుచ్యతే. ౧౫

తా:—మూత్రవేగము కలిగియుండినపుడు మూత్రమువిసర్జించక స్త్రీసంభోగముచేసిన యెడల వాతముచే

మూ. వ్యాయామాధ్వాతపైః పిత్తం వస్తింప్రాప్యానిలావృతమ్
వస్తిం మేఢ్రం గుదఞ్చైవ ప్రదహేత్స్రావయేదధః. ౧౬
మూత్రం హారిద్రమథవా సరక్తం రక్తమేవవా
కృచ్ఛ్రాత్పునఃపునర్జన్తో రుష్ణవాతం వదన్తి తమ్. ౧౭

తా:—అధికముగ దేహపరిశ్రమచేయుట, దారినడచుట, ఎండలోసంచరించుట అనుకారణములవలన పిత్తము ప్రకోపించి వస్తియందుజేరి వాతముతోకూడి వస్తియందును మేఢ్రమునందును, గుదమునందును మంటనుపుట్టించి పసుపురంగుగల మూత్రమునుగాని, ఎఱ్ఱనిమూత్రమునుగాని లేక రక్తమునుగాని అతికష్టముచే మాటిమాటికి వెడలునటులచేయును. దీనిని ఉష్ణవాతమని వచించెదరు.

## మూత్రసాదమాహ.

మూ. పిత్తం కఫో ద్వావపివా సంహన్యేతేఽనిలేనచేత్
కృచ్ఛ్రాన్మూత్రం తదారక్తం పీతం శ్వేతం ఘనం సృజేత్ః ౧౮
సదాహం రోచనా శఙ్ఖచూర్ణవర్ణం భవేచ్చతత్
శుష్కం సమస్తవర్ణంవా మూత్రసాదం వదన్తి తమ్. ౧౯

తా:—పిత్తముగాని, కఫముగాని, కఫపిత్తములు రెండునుగాని వాతముచే వస్తియందు ఘనీభావమునుపొందినయెడల పీతవర్ణమునైనను, శ్వేతవర్ణమునైనను, రక్తవర్ణమునైనను కలిగి చిక్కగను మిగులకష్టముగను మంటతోగూడి వెడలును. ఈవ్యాధిగలవానిమూత్రము భూమిమీదపడి ఆరినపుడు పిత్తమువలన గోరోచనవర్ణముగను, కఫమువలన శంఖచూర్ణవర్ణముగను, త్రిదోషములవలన నానావర్ణములు గలదిగనుఉండును. దీనిని మూత్రసాదమని వచించెదరు.

## విడ్విఘాతమాహ.

మూ. రూక్షదుర్బలయోర్వాతా దుదావృత్తం శకృద్యదా
మూత్రస్రోతోఽనుపద్యేత విడ్విసృష్టం తదానరః
విడ్గన్ధంమూత్రయేత్కృచ్ఛ్రా ద్విడ్విఘాతంతమాదిశేత్. ౨౦

తా:—రూక్షమైనట్టియు, దుర్బలమైనట్టియు శరీరముగల మనుజునకు వాతము ప్రకోపించుట

మూ. దుశ్రితాధ్వలఙ్ఘనాయాసై రభిఘాతా త్ప్రపీడనాత్
స్వస్థానా ద్వస్తిరుద్వృత్తః స్థూలస్తిష్ఠతిగర్భవత్. ౨౧
శూలస్పన్దనదాహార్తో బిన్దుంబిన్దుం స్రవత్యపి
పీడితస్తుసృజేద్ధారాం సంస్తమ్భోద్వేష్టనార్తిమాన్. ౨౨
వస్తికుణ్డలమాహుస్తం ఘోరం శస్త్రవిషోపమమ్
పవనప్రబలంప్రాయో దుర్నివారమబుద్ధిభిః. ౨౩
తస్మిన్పిత్తావృతేదాహ శ్శూలం మూత్రవివర్ణతా
శ్లేష్మణాగౌరవంశోఫః స్నిగ్ధంమూత్రం ఘనం సితమ్. ౨౪

తా:—అతివేగముగ త్రోవనడచుట, ఎగిరిదుముకుట, శ్రమనొందుట, అభిఘాతముకలుగుట ఒత్తిడికలుగుట అను నీ కారణములవలన మూత్రపుతిత్తి స్వస్థానమునుండి పైకి వ్యాపించి గర్భమువలె స్థూలముగనగును. అందువలననొప్పి, స్పందనము, మంట అను బాధలుకలిగి మూత్రము బొట్లుబొట్లుగా వెడలుట, మూత్రాశయమును ఒత్తినయెడల మూత్రము ధారగా వెడలుట, వస్తియందు పట్టుకొనినటు లుండుట, వస్తిచుట్టుకొని పొరలినటులుండుట అను లక్షణములు కలుగును. దీనిని వస్తికుండలియని వచిం చెదరు. ఇయ్యది శస్త్రమును విషమునుబోలి కూరమగనుండును. ఈ వ్యాధియందు వాతము ప్రధానముగనుండినయెడల సూక్ష్మబుద్ధిలేనివైద్యులకు దుశ్చికిత్స్యముగనుండును. పిత్తముప్రధానముగనుండె నేని మంట, నొప్పి, మూత్రమువివర్ణముగనుండుట ఈ లక్షణములుకలుగును. కఫము ప్రధానముగ నుండెనేని గురుత్వము, వాపు, మూత్రము జిడ్డుగను చిక్కగను తెల్లగను ఉండుట అను లక్షణములు గలుగును.

మూ. శ్లేష్మరుద్ధబిలోవస్తిః పిత్తోదీర్ణో నసిధ్యతి
అవిభ్రాన్తబిలస్సాధ్యో నచయఃకుణ్డలీకృతః
స్యాద్వస్తౌకుణ్డలీభూతే తృణ్మోహ శ్శ్వాసఏవచ. ౨౫

తా:—వస్తిముఖము కఫముచే మూయబడి పిత్తము ప్రకోపించియుండినయెడల అసాధ్యమని యు, వస్తిముఖము మూయబడకను, వస్తి కుండలాకారము నొందకను ఉండినయెడల సాధ్యమనియు తెలియంగవలయును, మఱియు వస్తికుండలాకారముగనుండినపుడు, దప్పి, మూర్ఛ, శ్వాసము ఈ లక్షణ ములు కలుగును. ఇయ్యది అసాధ్యము.

మూత్రాఘాతచికిత్సా

మూ. [illegible]

తా:—వేదనతోగూడిన మూత్రాఘాతమునందురోగికి మొదట స్నేహస్వేదములను చేయించి పిమ్మట స్నేహయుక్తమైన విరేచనౌషధమునొసంగుట, ఉత్తరబస్తి వీనిని చేయవలయును.

నలాదిక్వాథః

మూ. నలకుశకాశేక్షుశిఫాక్వథితం ప్రాతస్సుశీతలం ససితమ్
పిబతఃప్రయాతి నియతం మూత్రాఘాతస్సవేదనఃపుంసః. ౨౭

తా:—కిక్కిసగడ్డి, కుశవేరు, రెల్లువేళ్ళు, చెఱకువేళ్ళు వీనిని సమభాగములుగగ్రహించి కషాయముకాచి వడియగట్టి చల్లారినపిమ్మట అందు కొంచెము చక్కెరనుకలిపి ప్రాతఃకాలముననే పానము చేసినయెడల బాధతోగూడిన మూత్రాఘాతము నశించును.

గోధావత్యాదిః

మూ. గోధావత్యామూలక్వథితం ఘృతతైలగోరసోన్మిశ్రమ్
పీతంనిరుద్ధమచిరా ద్భినత్తి మూత్రస్యసఙ్ఘాతమ్. ౨౮

తా:—గోధావతి (వటపత్రియను నొకవిధమగు కొండపిండిచెట్టు) వేళ్ళకషాయమునందు నేతిని, నూనెను, ఆవుపాలనుకలిపి పానముచేసినయెడల మూత్రబంధమును, మూత్రాఘాతమును పోగొట్టును.

వీరతర్వాదిః శార్ఙ్గధరాత్

మూ. వీరతరుర్వృక్షవృన్దా వాసా సహచరత్రయమ్
కుశద్వయం నలోగున్ద్రా బకపుష్పోఽగ్నిమన్థకః. ౨౯
మూర్వాపాషాణభేదశ్చ స్యోనాకో గోక్షుర స్తథా
అపామార్గశ్చ కమలం బ్రాహ్మీచేతిగణో వరః. ౩౦
వీరతర్వాదిరిత్యేష శర్కరాశ్మరికృచ్ఛ్రహా
మూత్రాఘాతం వాతరోగాన్నాశయేదఖిలానపి. ౩౧
పిబేచ్ఛిలాజతు క్వాథే గణే వీరద్రుమాదికే
రసందురాలభాయావా కషాయం వాసకస్యచ. ౩౨

తా:—మద్దిపట్ట, బదనిక, అడ్డసరము, పచ్చపువ్వులగోరింట, తెల్లపువ్వులగోరింట, నల్లపువ్వులగోరింట, కుశవేళ్ళు, ముంజదర్భవేళ్ళు, కిక్కిసగడ్డి, తుంగగడ్డలు, అవిశవేరు, తక్కిలివేరు, చాగ,

శిలాజతునుగలిపి గాని, దురదగొండికషాయమును గాని, అడ్డసరపుకషాయమును గాని పానము చేసినయెడల శర్కరాశ్మరి, అశ్మరి, మూత్రకృచ్ఛ్రము, మూత్రాఘాతము, సమస్తవాతరోగములు ఇవి నశించును.

## దశమూలాదిక్వాథః

మూ. దశమూలీశృతంపీత్వా సశిలాజతుశర్కరమ్
వాతకుణ్డలికాష్ఠీలా వాతవస్తౌ ప్రముచ్యతే. 33

తా:—దశమూలకషాయమునందు శిలాజతును చక్కెరనుకలిపి పానముచేసినయెడల వాతకుండలి అష్ఠీల వాతవస్తి అనువ్యాధులు నశించును.

## గోక్షురాదిక్వాథః

మూ. పీతో గోకణ్టకక్వాథః సశిలాజతుకౌశికః
మూత్రకృచ్ఛ్రాన్మూత్రశుక్రాన్మూత్రోత్సఙ్గాద్విముచ్యతే. 3౪

తా:—పల్లేరుకషాయమునందు శుద్ధశిలాజతును, శుద్ధగుగ్గులును చేర్చి పానముచేసినయెడల మూత్రకృచ్ఛ్రము, మూత్రశుక్రము, మూత్రోత్సంగము యీ రోగములు నశించును.

## శిలాజతుయోగః

మూ. సశర్కరఞ్చనసితం లీఢం సిద్ధం శిలాజతు
నిహన్తిమూత్రజఠరం మూత్రాతీతఞ్చదేహినః. 3౫

తా:—శుద్ధశిలాజతునందు చక్కెరను, కలకండనుకలిపి సేవించినయెడల మూత్రజఠరము మూత్రాతీతము ఇవి నశించును.

## త్రికణ్టకాదియోగః

మూ. త్రికణ్టకైరణ్డశతావరీభి స్సిద్ధంపయోవా తృణపఞ్చమూలే
గుడప్రగాఢం పఘృతంపయోవా రోగేషుకృచ్ఛ్రాదిషుశస్తమేతత్. 3౬

తా:—పల్లేరు, ఆముదపువేళ్ళు, పిల్లిగడ్డలు వీనిని చేర్చి కాచినపాలలోగాని, తృణపంచమూల మూలను చేర్చి కాచినపాలలో...

మూ. నిదిగ్ధికాయాస్స్వరసం పిబేద్వా తక్రసంయుతమ్
జలేకుష్మాణ్డకల్కంవా సక్షౌద్రముషితంనిశి. ౩౭
శృతశీతపయోన్నాశీ చన్దనం తణ్డులామ్బునా
పిబే త్సశర్కరం శ్రేష్ఠ ముష్ణవాతే సశోణితే. ౩౮

తా:—వాకుడుస్వరసమునందు మజ్జిగను కలిపి త్రాగినను, కుంకుమపువ్వును నీటితో నూరి ద్రవముగ కల్కము చేసి రాత్రి అంతయు అట్లనే ఉంచి ఉదయము అందుకొంచెము తేనెను చేర్చి త్రాగినను, తండులోదకమునందు చందనమును, చక్కెరను కలిపి పానము చేసినను రక్తముతో కూడిన ఉష్ణవాతము నశించును. ఈ యౌషధములను సేవించునపుడు కాగిచల్లారిన పాలతో మాత్రమే అన్నమును భుజించుచుండవలయును.

శతావర్యాదియోగః

మూ. వరీగోక్షురభూధాత్రీమూలానాంస్వరసంపలమ్
మాషమేకంయవక్షారం సౌరంమాషద్వయంతథా. ౩౯
ద్విగుఞ్జంటఙ్కణం క్షారం సర్వమేకత్ర మేలయేత్
పిబే త్తత్తు వినాశాయ మూత్రాఘాతే సుదారుణే. ౪౦

తా:—శతావరి, పల్లేరు, నేలఉసిరిక వీనివేళ్ళ స్వరసము ఒకపలము, యవక్షారము ఒక మాషము, సురాకారము రెండుమాషములు, టంకణక్షారము రెండుగురిగింజలయెత్తు వీనినన్నిటిని ఒకటిగ కలిపి పానముచేసినయెడల మూత్రాఘాతము నశించును.

మూత్రశోణితచికిత్సా

మూ. స్త్రీణామతిప్రసఙ్గేన శోణితంయస్యసిచ్యతే
మైథునోపరమశ్చాస్య బృంహణీయోవిధిర్మతః
తామ్రచూడవసాతైలం హితంచోత్తరవస్తిషు. ౪౧

అతిసంభోగమువలన మూత్రద్వారమునుండి రక్తము స్రవించుచుండినయెడల బ్రహ్మచర్యముగనుండునట్లుచేసి బృంహణచికిత్సలను చేయవలయును. మరియు కోడిమాంసమునుండి తీసిన వసను తైలమునందు కలిపి ఉత్తరవస్తిని చేయవలయును.

తా:—దోసగింజలు, సైంధవలవణము, త్రిఫలములు వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి వేడినీటియనుపానములో సేవించినయెడల మూత్రరోధము నివర్తించును.

## స్వగుప్తాద్యంచూర్ణమ్.

మూ. స్వగుప్తాఫలమృద్వీకా కృష్ణేక్షుర సితారజః
సమాన మర్ధభాగాని క్షీరక్షౌద్రఘృతానిచ. ౮౩

సర్వంసమ్యగ్విమర్ద్యాక్షమాత్రాంలీఢ్వాపయఃపిబేత్
హన్తి శుక్రక్షయోత్థాంశ్చ దోషాన్వన్ధ్యాసుతప్రదమ్. ౮౪

తా:—దురదగొండిగింజలు, ద్రాక్ష, పిప్పళ్ళు, నీరుగొబ్బిగింజలు, చక్కెర వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి చూర్ణమునకు ప్రత్యేకము అర్ధభాగముండునటుల పాలు, తేనె, నెయ్యి వీనినిచేర్చి మర్దించి కర్షప్రమాణముసేవించి పాలుత్రాగినయెడల పురుషులకు శుక్రక్షయమువలనగలిగిన దోషములను పోగొట్టును. వంధ్యలగు స్త్రీలుసేవించిన పుత్రప్రదముగనుండును.

## క్షౌద్రార్ధభాగఘృతమ్.

మూ. క్షౌద్రార్ధభాగఃకర్తవ్యో భాగస్స్యాత్క్షీరసర్పిషోః
శర్కరాయాశ్చచూర్ణశ్చ ద్రాక్షాచూర్ణశ్చతత్సమమ్. ౮౫

స్వయంగుప్తాఫలశ్చైవ తథైవేక్షురకస్యచ
పిప్పలీనాంతథాచూర్ణం సమభాగం ప్రదాపయేత్. ౮౬

తదేకస్థంమేలయిత్వా ఖల్వేనోన్మథ్యచ క్షణమ్
తస్యపాణితలంచూర్ణం లిహేత్క్షీరం తతఃపిబేత్. ౮౭

ఏతత్సర్పిఃప్రయుఞ్జాన శ్శుద్ధదేహో నరస్సదా
శుక్రదోషాఞ్జయేత్సర్వానేవాపిభ్రశదుర్జయాన్
జయేచ్ఛోణితదోషాంశ్చ వన్ధ్యాస్త్రీగర్భమాప్నుయాత్. ౮౮

తా:—తేనె అర్ధభాగము, పాలు, నెయ్యి, చక్కెర, ద్రాక్ష, దురదగొండిగింజలు, నీరుగొబ్బిగింజలు, పిప్పళ్ళు ఇవిఒక్కొక్కభాగముగ్రహించివీనినన్నింటి నొకటిగచేర్చి ఖల్వమునందువైచి మర్దించి కర్షమెత్తు ఔషధమునుసేవించి వెంటనే ఆవుపాలుత్రాగవలయును. కోష్ఠమును శోధనముచేసికొని

## ధాన్యగోక్షురాద్యంఘృతమ్

మూ. ధాన్యగోక్షురకక్వాథ కల్కసిద్ధం ఘృతంహితమ్
మూత్రాఘాతేషుకృచ్ఛ్రేషు శుక్రదోషేచ దారుణే. ౪౯

తా:—ధనియాలు, పల్లేరు వీనికల్కము ఒకభాగము, ఈరెంటికషాయము పదునారుభాగములు, ఘృతము నాలుగుభాగములు, ఇటుల వీనినన్నిటి నొకటిగకలిపి ఘృతపక్వముగకాచి సేవించినయెడల మూత్రాఘాతములు, మూత్రకృచ్ఛ్రములు, భయంకర శుక్రదోషములు ఇవి నశించును.

## చిత్రకాద్యంఘృతమ్.

మూ. చిత్రకం సారివాచైవ బలా కాలాచసారివా
ద్రాక్షా విశాలా పిప్పల్య స్తథాచ త్రిఫలా భవేత్. ౫౦

తథైవ మధుకంద ద్యా ద్దద్యాదామలకానిచ
ఘృతాఢకంపచేదేతైః కల్కైరక్షసమన్వితైః. ౫౧

క్షీరద్రోణే జలద్రోణే తత్సిద్ధమవతారయేత్
శీతంపరిశ్రుతఞ్చైవ శర్కరాప్రస్థసంయుతమ్. ౫౨

తుగాక్షీర్యాచతత్సర్వం మతిమాన్పరిమిశ్రయేత్
తతోమితంపిబేత్కాలే యథాదోషం యథాబలమ్. ౫౩

మూత్రగ్రన్థిం మూత్రసాద ముష్ణవాత మసృగ్దరమ్
విడ్విఘాతం నిహన్త్యేత ద్వస్తికుణ్డలిమప్యలమ్. ౫౪

సర్పిరేతత్ప్రయుఞ్జానా స్త్రీగర్భంలభతేఽచిరాత్
అసృగ్దోషే యోనిదోషే మూత్రదోషే తథైవచ
ప్రయోక్తవ్యమిదంసర్పి శ్చిత్రకాద్యం సదాబుధైః. ౫౫

తా:—చిత్రమూలము, సుగంధిపాల, బలామూలము, నల్లసుగంధిపాల, ద్రాక్ష, వెట్టిపుచ్చవేరు, పిప్పళ్ళు, త్రిఫలములు, అతిమధురము, ఉశిరికవరుగు వీనిని ప్రత్యేక మొకకర్షముచొప్పున గ్రహించి కల్కముచేసి ఘృతము నాలుగుప్రస్థములు, పాలు ఒకద్రోణము, జలము ఒకద్రోణము, వీని నన్నిటి నొకటికజేర్చి ఘృతపక్వముగకాచి వడియకట్టి చల్లారినపిమ్మట అందు ఒక ప్రస్థము చక్కెరను, ఒక

రక్తదోషము, యోనిదోషము, మూత్రదోషము అను నీవ్యాధులయందు బుద్ధిమంతులగు వైద్యులు ఉపయోగించనగును.

## సదాభద్రాద్యంచూర్ణమ్.

మూ. సదాభద్రాశ్మభిన్మూలం శతావర్యాశ్చచిత్రకమ్
రోహిణీకోకిలాక్షౌచ క్రౌఞ్చస్థూలంత్రికణ్టకమ్
శ్లక్ష్ణపిష్టాస్సురాపీతా మూత్రాఘాతప్రణాశనాః. ౫౬

తా:—పెద్దమ్మడు, కొండపిండివేరు, పిల్లిగడ్డలు, చిత్రమూలము, కటుకరోహిణి, నీరుగొబ్బి గింజలు, తామరగింజలు, చెరుకువేర్లు, పల్లేరు వీనిని సమభాగములుగగ్రహించి సూక్ష్మచూర్ణముచేసి సురయను మద్యమునందుకలిపి పానముచేసినయెడల మూత్రాఘాతము నశించును.

## ఉశీరాదిచూర్ణమ్

మూ. ఉశీరం వాలకం పత్రం కుష్ఠం ధాత్రీచ మోసలీ
ఏలాహరేణుకం ద్రాక్షా కుఙ్కుమం నాగకేసరమ్. ౫౭
పద్మకేసరకన్దఞ్చ కర్పూరం చన్దనద్వయమ్
వ్యోషం మధుక లాజాశ్చ అశ్వగన్ధా శతావరీ. ౫౮
గోక్షురం కర్కటాఖ్యఞ్చ జాతీకఙ్కోలచోరకమ్
ఏతానిసమభాగాని ద్విగుణాఽమృతశర్కరా. ౫౯
మత్స్యణ్డికామధుభ్యాఞ్చ ప్రాతరేవబుభుక్షితః
క్షయఞ్చరక్తపిత్తఞ్చ పాదదాహమసృగ్దరమ్. ౬౦
మూత్రాఘాతం మూత్రకృచ్ఛ్రం రక్తస్రావఞ్చ నాశయేత్
అశీతిం వాతజాన్రోగా న్విశేషాన్మేహానుత్పరమ్. ౬౧

తా:—వట్టివేరు, కురువేరు, ఆకుపత్రి, చెంగల్వకోష్టు, ఉశిరికవరుగు, నేలతాడిగడ్డలు, ఏలకులు, రేణుకలు, ద్రాక్ష, కుంకుమపువ్వు, నాగకేసరాలు, తామరకేసరములు, తామరగడ్డలు, పచ్చకర్పూరము, చందనము, రక్తచందనము, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, అతిమధురము, వరిపేలాలు, పెన్నే

మునుకలిపియుంచికొని తేనెతోకలిపి ప్రాతఃకాలముననే సేవించినయెడల క్షయరోగము, రక్తపిత్తము, పాదదాహము, రక్తప్రదరము, మూత్రాఘాతము, మూత్రకృఛ్రము, రక్తస్రావములు, అశీతివాతములు, విశేషముగ ప్రమేహములు ఇవి నశించును.

## మూత్రాఘాతేషు సామాన్యక్రియా.

మూ. అశ్మరీమూత్రకృఛ్రేషు భేషజం యత్క్రియాచ యా
మూత్రాఘాతేషుసర్వేషు కుర్యా త్తత్సర్వమాదరాత్. ౬౨
రసశ్చన్ద్రకలాఖ్యశ్చ కృఛ్రఘ్నోయః పురేరిత:
మూత్రాఘాతేషుసర్వేషు సప్రయోజ్యో విజానతా. ౬౩

తా:—అశ్మరీమూత్రకృఛ్రములందు చెప్పబడిన చికిత్సలను ఉపచారములను మూత్రాఘాత వ్యాధులయందును చేయవలెను. మూత్రకృఛ్రమునందు చెప్పబడిన చంద్రకళారసమునుకూడ బుద్ధిమంతుడగు వైద్యుడు మూత్రాఘాతమునందును ఉపయోగించవలయును.

## మూత్రాఘాతేషుపథ్యమ్.

మూ. పురాతనాలోహితశాలయశ్చ మాంసానిధన్వప్రభవాణి మద్యమ్
తక్రంపయోదధ్యపిమాషయూషఃపురాణకూష్మాణ్డఫలంపటోలమ్. ౬౪
ఉర్వారు ఖర్జూరక నారికేల తాలద్రుమాణామపి మస్తకాని
యథామలం సర్వమిదంచమూత్రాఘాతాతురాణాంహితమాదిశన్తి.

తా:—ప్రాతవియగు ఎఱ్ఱవడ్లు, జాంగలజంతుమాంసము, మద్యము, మజ్జిగ, పాలు, పెరుగు, మినుములకట్టు, బాగుగపండిన బూడిదగుమ్మడిపండు, పొట్లకాయలు, దోసకాయలు, ఖర్జూరపుకాయలు, లేతటెంకాయలు, తాటిగుంజు అను నీపదార్థములను దోషానుసారముగ నిర్ణయించి మూత్రాఘాత రోగులకు ఒసంగినయెడల పథ్యకరములుగనుండును.

## మూత్రాఘాతేష్వపథ్యమ్.

మూ. విరుద్ధాశనసర్వాణి వ్యాయామం మార్గశీలనమ్
రూక్షంవిదాహివిష్టమ్భి వ్యవాయం వేగధారణమ్
కరీరం వమనఞ్చాపి మూత్రాఘాతీవివర్జయేత్. ౬౬

తా:—పరస్పర విరుద్ధమైన పదార్థములు, శరీరపరిశ్రమ, త్రోవనడచుట, రూక్షములును, విదాహకరములును, మలమూత్రబంధమును కలిగించునవియును నగు పదార్థములు, స్త్రీసంభోగము, వేగ

# అశ్మరీనిదానం.

మూ. ఆముఖాత్సలిలే న్యస్తః పార్శ్వేభ్యః పూర్యతే నవః
ఘటోయథా తథా విద్ధి వస్తిర్మూత్రేణపూర్యతే ౧
ఏవమేవ ప్రవేశేన వాతః పిత్తం కఫోపివా
మూత్రయుక్త ఉపస్నేహాత్ ప్రవిశ్యకురుతేఽశ్మరీమ్. ౨
అప్సుస్వచ్ఛాస్వపి తథా నిషిక్తాసు నవేఘటే
కాలాన్తరేణపఙ్కస్స్యాదశ్మరీసంభవ స్తథా. ౩

తా:—ఎప్పుడును శరీరశోధనము చేసికొనని వారికి సర్వదా ద్రవించుస్వభావముగల మూత్రవహ స్రోతస్సులనుండి వస్త్యాశయమునకు ఉపస్నేహన్యాయముగ ద్రవించి ద్రవమే కాలక్రమముగ వస్తిభాగమున ప్రకోపించు వాతపిత్తకఫములలో కఫధాతువువలన ఏర్పడు ద్రవాంశము పిత్తముచే పక్వమై చిక్కబడి వాతముచే శుష్కింపబడి గోవుయొక్క పిత్తకోశమున గోరోచనమువలె పొరలుపొరలుగ గట్టిపడుచు అశ్మరీరూపమును జెందును. అనగా ఒకక్రొత్త కుండను మునిగిపోకుండునటుల గొంతువరకు తేటనీటిలో పెట్టి కొంతకాలమువుంచినయెడల ఆకుండలోనికి నీళ్లు వెంటనే పోవున్నను కుండమట్టుతుఉండు నీటియొక్క ఉపస్నేహమువలన కుండలో కాలక్రమముగ బురదఏర్పడును. అటులనే వస్తియందేర్పడునట్టి బురదవంటి మలినమే క్రమముగ దోషప్రకోపముచే అశ్మరీరూపమును జెందును.

మూ. వాతపిత్తకఫైస్తిస్రశ్చతుర్థీ శుక్రజాఽపరా
ప్రాయశ్శ్లేష్మాశ్రయాస్సర్వాహ్యశ్మర్యస్స్యుర్యమోపమాః. ౪

తా:—అశ్మరీవ్యాధి వాతమువలనను, పిత్తమువలనను, కఫమువలనను, శుక్రమువలనను వేర్వేరుగ జనించుటచే నాలుగువిధములుగనుండును. అశ్మరీవ్యాధులన్నిటియందును ప్రాయికముగ కఫము ప్రధానముగనుండును. ఇయ్యది యమునిబోలె ప్రాణములను హింసించునదిగ నుండును.

## అశ్మరీసమ్ప్రాప్తిమాహ.

మూ. విశోషయేద్వస్తిగతంసశుక్రం మూత్రంసపిత్తంపవనఃకఫంవా
యదాతదాఽశ్మర్యుపజాయతేతు క్రమేణపిత్తేష్వివరోచనాగోః. ౫

తా:—

అశ్మర్యాః పూర్వరూపమాహ

మూ. నైకదోషాశ్రయాః సర్వాస్తథాఽఽసాంపూర్వలక్షణమ్
వస్త్యాధ్మానంతథాఽఽసన్న దేశేషుపరితోఽతిరుక్.
మూత్రేచ బస్తగంధత్వం మూత్రకృచ్ఛ్రంజ్వరోఽరుచిః. ౬

తా:—అశ్మరీవ్యాధులన్నియు అనేక దోషాశ్రయములుగనుండును.
పొత్తిపొట్టఉబ్బియుండుట, వస్తిప్రాంతములందు మిక్కిలి నొప్పికలుగుట, మూత్రము గొఱ్ఱె యలమూత్రమువలె దుర్గంధముగనుండుట, మూత్రకృచ్ఛ్రము, అరుచి ఈలక్షణములన్నియు అశ్మరీవ్యాధికి పూర్వరూపములని యెరుంగవలయును.

అశ్మరీసామాన్యలక్షణమాహ

మూ. సామాన్యలిఙ్గం రుఙ్నాభిసీవనీవస్తిమూర్ధసు
విశీర్ణధారం మూత్రంస్యాత్తయామార్గే నిరోధితే. ౭
తద్వ్యపాయాత్సుఖం మేహేదచ్ఛంగోమేదకోపమమ్
తత్సంక్షోభాత్క్షతే సాస్రమాయాసాచ్చాతిరుగ్భవేత్. ౮

తా:—నాభి, సీవని, వస్తి శిరస్సు ఈస్థలములయందు నొప్పికలుగుట, అశ్మరి మూత్రమార్గమును అడ్డగించినపుడు మూత్రధార చీలికలైవెడలుచుండుట, అశ్మరి మూత్రద్వారమును అడ్డగించనపుడు మూత్రము ధారగను గోమేదకమణివర్ణముగను నిర్మలముగను వెడలుట, అశ్మరివలనగలిగిన సంక్షోభముచే వస్తియందు గాయముఏర్పడి మూత్రము రక్తముతోకలసివెడలుట, రోగిబలాత్కారముగ మూత్రమును వెడలింపజేయుటకై ముక్కినపుడు మిక్కిలిబాధగలుగుట అనునివి అశ్మరీవ్యాధియందుజనించు సామాన్యలక్షణములని యెఱుంగవలయును.

వాతజాశ్మరీమాహ

మూ. తత్రవాతాద్భృశంచార్తో దన్తాన్ఖాదతి వేపతే
మృద్నాతిమేహనంనాభిం పీడయత్యనిశంక్వణన్. ౯
సానిలం ముఞ్చతి శకృన్ముహుర్మేహతి బిన్దుశః
శ్యావారుణాశ్మరీచాస్య స్యాచ్చితాకణ్టకైరివ. ౧౦

తా:—వాతజాశ్మరీరోగమునందు మూత్రము వెడలునపుడు మిక్కిలిబాధకలుగుట, పండ్లుకొరుకుట, వణకుట, మేహనమును నాభిని పిసికికొనుట, ఎల్లపుడు బాధచే అరచుచుండుట, మలము అపా

## పిత్తజాశ్మరీమాహ

మూ. పిత్తేనదహ్యతే వస్తిః పచ్యమాన ఇవోష్మవాౝ
భల్లాతకాస్థిసంస్థానా రక్తపీతా తథాశ్మరీ. ౧౦

తా:—పిత్తజాశ్మరీవ్యాధియందు వస్తియందుమంట, వస్తినితాకినపుడు ఉడుకుచున్నటుల వేడిగనుండుట, అశ్మరియెఱ్ఱగను పచ్చగను జీడిగింజలోనిపప్పువలెనుఉండుట అనులక్షణములు గలుగును.

## శ్లేష్మజాశ్మరీమాహ

మూ. వస్తిర్నిస్తుద్యతఇవ శ్లేష్మణా శీతలో గురుః
అశ్మరీ మహతీ శ్లక్ష్ణా మధువర్ణాఽథవా సితా. ౧౧

తా:—శ్లేష్మజాశ్మరియందు వస్తియందు సూదులతోగుచ్చినటుల పోటుగలిగియుండుట, వస్తి చల్లగను భారముగనుండుట, అశ్మరి మిక్కిలిగొప్పదియై నున్నగను, తేనెవర్ణముగాని తెల్లనివర్ణము గాని కలిగియుండుట ఈలక్షణములు జనించును.

మూ. ఏతా భవన్తి బాలానాం తేషామేవచ భూయసా
ఆశ్రయోపచయాల్పత్వా ద్గ్రహణాహరణే సుఖాః. ౧౨

తా:—పై చెప్పబడిన మూడువిధములగు అశ్మరీవ్యాధులు ప్రాయికముగ బాలురకు జనించును. మఱియు బాలురు స్వల్పశరీరము కలిగియుండుట గనుక అశ్మరికి ఆశ్రయభూతమగు వస్తియును అశ్మరియు అల్పముగనేఉండును అందుచేత సులభముగ గ్రహించి బయటతీయుటకు తగియుండును.

## శుక్రాశ్మరీమాహ.

మూ. శుక్రాశ్మరీతు మహతాం జాయతే శుక్రధారణాత్
స్థానాచ్చ్యుత మముక్తంహి ముష్కయోరన్తరేఽనిలః
శోషయత్యుపసఙ్గృహ్య శుక్రం తచ్ఛుక్రజాశ్మరీ. ౧౩
వస్తిరుజాకృచ్ఛ్రమూత్రత్వ ముష్కశ్వయథుకారిణీ
తస్యాముత్పన్నమాత్రాయాం శుక్రమేతి విలీయతే
పీడితే త్వవకాశేఽస్మి న్నశ్మర్యేవచ శర్కరా. ౧౪

దీనిని శుక్రాశ్మరియని వచించెదరు. ఈశుక్రాశ్మరియందు నొప్పి, మూత్రము కష్టముగ వెడలుట, వృషణ మూలందు వాపుజనించుట, శుక్రాశ్మరి జనించినవెంటనే వస్తిముఖమును చేతితో మర్దనముచేసినయెడల శుక్రముకరగిపోవుట అనులక్షణములు కలుగును. ఈశుక్రాశ్మరియే శర్కరయని వ్యవహరింపబడుచున్నది.

## శర్కరాలక్షణమ్.

మూ. అశ్మరీ శర్కరాచైవ తుల్యసమ్భవలక్షణే
శర్కరాయా విశేషన్తు శృణు కీర్తయతో మమ. ౧౫

పచ్యమానాఽశ్మరీ పిత్తాచ్ఛోష్యమాణాచవాయునా
విముక్తకఫసన్ధానా క్షరన్తీ శర్కరా మతా. ౧౬

హృత్పీడా వేపథుశ్శూలంకుక్షావహ్నిశ్చ దుర్బలః
తథా భవతి మూర్ఛాచ మూత్రకృఛ్రశ్చదారుణమ్. ౧౭

తా:—అశ్మరీవ్యాధియు, శర్కరావ్యాధియు ఈరెండును సమానము ఉత్పత్తియు లక్షణములును కలిగియుండును. అయినను అశ్మరిపిత్తముచే పచింపబడి వాతముచేశుష్కించి కఫసంబంధము లేకనే స్రవించుచుండినయెడల శర్కరయనబడును. ఈశర్కరావ్యాధియందు రొమ్మునొప్పి, వణకు, కడుపునొప్పి, అగ్నిమాంద్యము, మూర్ఛ, దారుణమైన మూత్రకృఛ్రము ఈలక్షణములుకలుగును. మూత్రవేగముచే శర్కర బైలువెడలినయెడల మరల శర్కరమూత్రద్వారము నడ్డగించువరకు బాధలు తగ్గియుండును.

మూ. అణుశో వాయునా భిన్నా సా తస్మిన్ననులోమగే
నిరేతి సహ మూత్రేణ ప్రతిలోమే విబధ్యతే
మూత్రస్రోతశ్శ్రితా సాతు సక్తా కుర్యాదుపద్రవాన్. ౧౮

దౌర్బల్యం సదనం కార్శ్యం కుక్షిశూలమథారుచిః
పాణ్డుత్వ ముష్ణవాతశ్చ తృష్ణా హృత్పీడనం వమిః ౧౯

తా:—శుక్రాశ్మరివాతముచే ఖండములుగ భేదింపబడినదై వాతము అనులోమముగ సంచరించునపుడు మూత్రముతో కూడి బయలువెడలును. వాతము ప్రతిలోమముగ సంచరించునపుడు బయలువెడలక లోపలనే నిలిచియుండును.

మరియు వాని కణములు మూత్రమార్గమున చేరియున్నపుడు దుర్బలత్వము, బడలిక,

మూ. ప్రశూననాభివృషణం బద్ధమూత్రిం రుజార్దితమ్
అశ్మరీ క్షపయత్యాశు సికతా శర్కరాన్వితా. ౨౦

తా:—శుక్రాశ్మరీయందు నాభి వృషణములు వీనియందు వాపుజనించుట, మూత్రబంధము, మిక్కిలి బాధగలుగుట ఈలక్షణములుజనించి సికతాశర్కరలతో కూడి యుండెనేని అట్టి అశ్మరీరోగము ప్రాణములను హరించును.

అశ్మరీ చికిత్సా

మూ. అదౌ శూలః కుక్షిదేశే కటౌ స్యా
త్పశ్చా ద్రోధో జాయతే మూత్రిముష్ణమ్
ఏ తై ర్లిఙ్గై రశ్మరీరోగచిహ్నమ్
జ్ఞాత్వాకుర్యాద్భేషజాద్యైశ్చికిత్సామ్. ౨౧

తా:—మొదట కుక్షియందును కటిప్రదేశమునందును తీవ్రమైన శూలగలుగుట, పిమ్మట మూత్రబంధము, మూత్రము వెడలినను ఉష్ణముగ విడలుట అను లక్షణములచే అశ్మరీరోగమని తెలిసి ఆని ఔషధాదులచే చికిత్సించవలయును.

వాతాశ్మరీచికిత్సా.

మూ. వాతాశ్మరీపూర్వరూపే స్నేహపానం ప్రశస్యతే. ౨౨

తా:—వాతాశ్మరియందు పూర్వరూపములు గాన్పించినవెంటనే స్నేహపానమును చేయించవలయును.

శుణ్ఠ్యాదిక్వాథః.

మూ. శుణ్ఠ్యగ్నిమన్థ పాషాణభిచ్ఛిగ్రు వరుణ క్షురైః
అభయారగ్వధఫలైః క్వాథం కృత్వా విచక్షణః. ౨౩
రామఠ క్షార లవణచూర్ణం దత్త్వా పిబేన్నరః

తా:—శుంఠి, తెక్కలి, ...
శేలగిజారు వీనిని సమభాగములుగ గ్రహించి కషాయముకాచి వడియకట్టి అందుపొంగించిన ఇంగువ, యవ క్షారము, సైంధవలవణము వీని చూర్ణమును కలిపి పానము చేసినయెడల వాతాశ్మరి, మూత్రకృచ్ఛ్రము, అగ్నిమాంద్యము, అశ్మరివలనగలుగు ఇతరబాధలు, నడుము, తొడలు, గుదము, మేఢ్రము, గెజ్జలు ఈ ప్రదేశములందలి వాతము అనునీరోగములన్నియు నశించును.

వరుణక్వాథః

మూ. వరుణస్యత్వచం శ్రేష్ఠాం శుణ్ఠీగోక్షురసంయుతామ్
క్వాథయిత్వా శృతం తస్య యవక్షారగుడాన్వితమ్
పీత్వా వాతాశ్మరీం హన్తి చిరకాలానుబన్ధినీమ్. ౧౫

తా:—ఉలిమిరిపట్ట, శుంఠి, పల్లేరు, వీని కషాయమునందు యవక్షారమును బెల్లమును కలిపి పానముచేసినయెడల చిరకాలానుబంధియగు వాతాశ్మరి నశించును.

వీరతర్వాదిః

మూ. వీరతర్వాదికః క్వాథః పూర్వోక్తో వాతజాశ్మరీమ్
సద్యోహన్తి యవక్షారగుడయుక్తో నసంశయః. ౧౬

తా:—మూత్రాఘాతచికిత్సయందు చెప్పబడిన వీరతర్వాదిక్వాథమునందు యవక్షారమును బెల్లమును కలిపి పానముచేసినయెడల వాతాశ్మరి వెంటనే నశించును.

మూ. క్షారాన్యవాగూన్పేయాశ్చ కషాయాణి పయాంసి చ
భోజనార్థం ప్రయోజ్యాని వాతాశ్మరిజుషాం నృణామ్. ౧౭

తా:—వాతాశ్మరిచే పీడింపబడు రోగికి క్షారములతో కలసిన యవాగువులు, పేయలు, కషాయములు, పాలు మొదలగునవి ఆహారముగ నుపయోగించుట హితకరముగనుండును.

పిత్తాశ్మరీచికిత్సా

మూ. పీత్వా పాషాణభిత్క్వాథం సశిలాజతుశర్కరమ్
పిత్తాశ్మరీం నిహన్త్యాశు వృక్షమిన్ద్రాశనిర్యథా. ౧౮

మూ. క్వాథో నిపీత స్తుషార శ్శిగ్రుత్వగ్వరుణత్వచో:
కఫజామశ్మరీం హన్తి శర్కరానిరివదుర్గిమమ్. ౨౯

తా:—మునగపట్ట, ఉలిమిరిపట్ట వీనికషాయమునందు యవక్షారమును కలిపి పానముచేసిన యెడల కఫజాశ్మరి నశించును.

## శుక్రాశ్మరీచికిత్సా

మూ. శుక్రాశ్మర్యాన్తు సామాన్యో విధిరశ్మరినాశనః
యవక్షారగుడోన్మిశ్రం పిబేత్పుష్పఫలోద్భవమ్
రసం మూత్రవిబన్ధఘ్నం శుక్రాశ్మరివినాశనమ్. ౩౦

తా:—శుక్రాశ్మరియందు అశ్మరినిహరించు సామాన్యోపచారముల నన్నిటిని చేయవలయును. మఱియు బూడిదగుమ్మడికాయరసమునందు యవక్షారమును బెల్లమును కలిపి త్రాగినయెడల మూత్రబంధము, శుక్రాశ్మరి ఇవినశించును.

## శతావర్యాదిః

మూ. శతావరీమూలరసో గవ్యేన పయసా సమః
పీతో నిపాతయత్యాశు హ్యశ్మరీం చిరజామపి. ౩౧

తా:—పిల్లిగడ్డలరసమును, ఆవుపాలను సమముగకలిపి పానముచేసినయెడల చిరకాలముగ బాధించు అశ్మరి కరిగి మూత్రమార్గమునుండి పడిపోవును.

## కుటజాదియోగః

మూ. పిబతః కుటజం దధ్నా పథ్యమన్నఞ్చ ఖాదతః
నిపతత్యచిరాదస్య నిశ్చితం మేఢ్రశర్కరా. ౩౨

తా:—కొడిశపాలచెట్టచూర్ణమును పెరుగునందుకలిపి సేవించుచు పథ్యములగు ఆహారములను భుజించుచుండినయెడల శర్కరారోగము నశించును.

## కుటజకల్కః

తా:—కొండిశపాలవేరును ఆవుపెరుగు లేటతో నూరి కల్కముచేసి ఒక కర్షప్రమాణమును సేవించినయెడల అశ్మరీరోగము నశించును.

ఏరణ్డాదికల్కః

మూ. గన్ధర్వహస్త బృహతీ వ్యాఘ్రీ గోక్షురకేక్షురాత్
మూలకల్కం పిబేద్దధ్నా మధురేణాశ్మభేదనః. ౩౪

తా:—ఆముదపువేళ్ళు, ములకవేళ్ళు, వాకుడువేళ్ళు, పల్లేరువేళ్ళు, నీరుగొబ్బివేళ్ళు, వీని కల్కమును తియ్యనిపెరుగుతో కలిపి పానముచేసినయెడల అశ్మరీరోగము నశించును.

పాషాణభేదాదిక్వాథః

మూ. పాషాణభిద్వరుణ గోక్షురకోరుబూక
క్షుద్రాద్వయక్షురకమూలకృతఃకషాయః
దధ్నాయుతో జయతి మూత్రవిబన్ధశుక్ర
ముగ్రాశ్మరీమపిచ శర్కరయా సమేతామ్. ౩౫

తా:—కొండపిండవేళ్ళు, ఉలిమిరివేరు, పల్లేరువేళ్ళు, ఆముదపువేళ్ళు, ములకవేరు, వాకుడువేరు, నీరుగొబ్బివేళ్ళు వీని కషాయమునందు తియ్యనిపెరుగును కలిపి పానముచేసినయెడల మూత్రబంధము, భయంకరమగు శుక్రాశ్మరి, శర్కర అను రోగములు నశించును. మరియు మూత్రకృఛ్రచికిత్సయందు చెప్పబడిన ఏలాదిక్వాథమునుకూడ శుక్రాశ్మరియందుపయోగించవలయును.

శిగ్రుమూలాదిః

మూ. క్వాథశ్చ శిగ్రుమూలోత్థః కదుష్ణోఽశ్మరిపాతనః
క్షీరాన్నభుగ్బర్హిశిఖామూలంవా తణ్డులామ్బునా. ౩౬

తా:—మునగవేళ్ళ కషాయమును సుఖోష్ణముగ పానముచేసినను, మయూరశిఖివేళ్ళను కల్కముచేసి బియ్యపుకడుగునీటితో కలిపి పానముచేసినను అశ్మరి కరిగిపడిపోవును. ఈయౌషధములను సేవించునపుడు పాలుఅన్నమును భుజించుచుండవలయును.

శిలాజత్వాది

తా:—అశ్మరీవ్యాధియందును, అశ్మరిచేజనించిన మూత్రకృఛ్రమునందును గోమూత్రశిలాజతును తేనెతో కలిపి సేవించవలయును. మఱియు యవక్షారమును, పల్లేరుకాయల చూర్ణమును సమముగ గలిపి తేనెతో సేవించినయెడల అశ్మరీరోగము నశించును.

త్రపుసీబీజాది

మూ. త్రపుసీబీజం పయసా పీత్వా వా నారికేరజం కుసుమమ్
దృఢమూత్రశర్కరావాన్భవతి సుఖీ కతిపయై ర్దివసైః. ౩౮

తా:—దోసగింజలకల్కమును గాని, టెంకాయపువ్వుల కల్కమును గాని పాలయందుగలిపి కొన్నిదినములు పానముచేయుచుండినయెడల ఎంతకఠినమైన అశ్మరియైనను హరించిపోవును.

గోపాలకర్కట్యాదిః రాజమార్తాణ్డాత్

మూ. గోపాలకర్కటీమూలం పిష్టం పర్యుషితామ్భసా
పీయమానం త్రిరాత్రేణ పాతయత్యశ్మరీం హఠాత్. ౩౯

తా:—గోపాలకర్కటి (బుడమదోస) మూలమును కల్కము చేసిగాని చూర్ణముచేసిగాని పర్యుషితజలమునందు కలిపి మూడుదినములు పానముచేసినయెడల బలాత్కారముగ తీసివైచినటుల అశ్మరి పడిపోవును.

శృఙ్గబేరాదియోగః వృన్దాత్.

మూ. శృఙ్గబేర యవక్షార పథ్యాకాలీయకాన్వితమ్
ఆజం దధి భినత్త్యుగ్రామశ్మరీమాశుపాతయేత్. ౪౦

తా:—సుంఠి, యవక్షారము, కరకనలుపు, కృష్ణాగరు వీనిచూర్ణమును మేకపెరుగులో కలిపి పానముచేసినయెడల భయంకరమైన అశ్మరి భిన్నమై పడిపోవును.

అర్కపుష్పీకల్కః

మూ. గవ్యేనపిష్టా పయసాఽర్కపుష్పీ నిపీయమానాఽనుదినం ప్రభాతే
విదార్య పీర్యేణ నిజేన తీవ్రా మప్యశ్మరీం యా కురుతే సదాహమ్.

తా:—పొన్నపాదుపుచెట్టు వేరును గాని పువ్వును గాని నూరి కల్కము చేసి ఆవుపాలతో కలిపి

త్రికణ్టకాదిచూర్ణము

మూ. త్రికణ్టకస్యబీజానాంచూర్ణం మాక్షికసంయుతమ్
అవిక్షీరేణ సప్తాహం పిబే దశ్మరిభేదనమ్. ౪౨

తా:—పల్లేరుకాయలచూర్ణమును తేనెతోకలిపి సేవించి గొఱ్ఱెపాలను అనుపానముగ త్రాగ వలయును. ఇటుల యేడుదినములు సేవించినయెడల అశ్మరిభిన్నమై నశించును.

హరిద్రాదియోగః

మూ. యః పిబేద్రజనీం సమ్యక్సగుడాం తుషవారిణా
తస్యాశు చిరరూఢాపి యాత్యస్తం మేఢ్రశర్కరా, ౪౩

తా:—పసుపుపొడి, బెల్లము వీనిని తుషోదకానుపానముతో సేవించినయెడల చిరకాలము గ జనించి నాటుకొనియుండినదైనను శర్కరాశ్మరి నశించును.

తిలాదిక్షారయోగః

మూ. తిలాపామార్గ కదలీ పలాశ యవసమ్భవః
క్షారః పేయోఽవిమూత్రేణ శర్కరాస్వశ్మరీషుచ. ౪౪

తా:—నువ్వుకట్టె, ఉత్తరేణు, అరటి, మోదుగ వీని క్షారములును, యవక్షారమును గొఱ్ఱె మూత్రమునందుకలిపి పానము చేసినయెడల శర్కరా, అశ్మరి ఈ రోగములు నశించును.

తిలక్షారయోగః

మూ. క్షారో నిపీత స్తిలనాలజాతః సమాక్షికః క్షీరయుత స్త్రిరాత్రమ్
హన్త్యశ్మరీం సిన్ధువిమిశ్రితం వా నిపీయమానం రుచకం ప్రయత్నాత్.

తా:—తిలక్షారమును తేనె పాలు వీనియందుకలిపి మూడుదినములు పానము చేసినను, సైంధవ లవణమును, సౌవర్చలవణమును తేనె పాలు వీనియందుకలిపి పానముచేసినను అశ్మరీరోగము నశించును.

వరుణాదిఘృతమ్.

మూ. వరుణస్యతులాం క్షుణ్ణాంజలద్రోణేవిపాచయేత్

వారుణకదలబల్వం తృణజంపఞ్చమూలకమ్
అమృతాత్వశ్మజం దేయం బీజఞ్చ త్రిప్రసస్యచ. ౪౭

శతపర్వాతిలక్షారః పలాశక్షారఏవచ
యూథికాయాశ్చమూలాని కార్షికాణి సమావపేత్. ౪౮

యస్యమాత్రాం పిబేజ్జన్తుర్దేశకాలాద్యపేక్షయా
జీర్ణేతస్మిన్పిబేత్పూర్వం గుడంజీర్ణన్తుమస్తునా
అశ్మరీం శర్కరాఞ్చైవ మూత్రకృచ్ఛ్రఞ్చనాశయేత్. ౪౯

తా:—నూరుపలముల ఉలిమిరిపట్టను ఒకద్రోణము జలమునందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియకట్టి అందు ఒకప్రస్థము నేతిని, వెట్టివుచ్చవేరు, అరటిగడ్డ, మారేడువేరు, తృణపంచమూలములు, తిప్పతీగ, శిలాజతు, దోసగింజలు, వెదురుచేళ్ళు, తిలక్షారము, పలాశక్షారము, యూథికామూలము (అడవిమొల్లవేరు) వీనిని ప్రత్యేకమొక కర్షముచొప్పున గ్రహించి చేయబడిన కల్కమునుకలిపి ఘృతపక్వముగకాచి వడియకట్టి దేశకాల బలాదుల ననుసరించి భోజనము చేయకమునుపే ఈఘృతమును పానముచేసి పానముచేయబడిన ఈఘృతము జీర్ణమైనవెంటనే పెరుగుతేటయందు పాతబెల్లమునుకలిపి పానముచేయవలయును. ఈవరుణాదిఘృతము అశ్మరి, శర్కర, మూత్రకృచ్ఛ్రము వీనిని పోగొట్టును.

పాషాణభేదపాకః.

మూ. అశ్మభేదాత్ప్రస్థమేకం చూర్ణితం వస్త్రగాలితమ్
గవ్యేదుగ్ధాఢకేక్షిప్త్వాపాచయేన్మృదువహ్నినా. ౫౦
దర్వ్యాసమ్మర్దయేత్తావద్యావద్ఘనతరంభవేత్
ఏలాలవఙ్గ మగధాయష్టి మధ్వమృతాఽభయా. ౫౧
కాస్తీశ్వదంష్ట్రా వృషకం శరపుఙ్ఖాపునర్నవా
యావశూకోనిలన్యాచ మాంసీసప్తాఙ్గులాత్పలమ్. ౫౨
వఙ్గంలోహంతథాభ్రఞ్చకర్పూరం పర్పటంసటీ
పత్రేభకేసరంత్వక్చ సంశుద్ధఞ్చ శిలాజతు. ౫౩
పృథగర్ధపలం చూర్ణం చూర్ణితాసితశర్కరా
సార్ధప్రస్థమితాగ్రాహ్యాదుగ్ధే వై లేహ్యతాం నయేత్. ౫౪
సర్వంతన్నిక్షిపేత్తత్ర స్వాఙ్గశీతలతాం నయేత్

కర్షార్ధం భక్షయేత్ప్రాతస్తీక్ష్ణం తైలాదికంత్యజేత్
పఞ్చాశ్మరీర్భేదనస్స్యన్మూత్రకృచ్ఛ్రంఖుడంతథా. ౫౬

మూత్రాఘాతాన్ప్రమేహాంశ్చ నాశయేన్మధుమేహతామ్
అధోగం రక్తపిత్తఞ్చ వస్తికుక్షిగదంతథా. ౫౭

స్త్రీవాశ్మరీపరీతానాం విశేషేణహితంహితత్
ప్రథమాత్రిణా విరచితం చ్యవనాయ నివేదితమ్. ౫౮

తా:—ఒక ప్రస్థము కొండపిండివేళ్ళనుగ్రహించి చూర్ణించి వస్త్రగాళితముచేసి నాలుగు ప్రస్థముల గోక్షీరమునందువైచి మందాగ్నిచే గట్టిపడువరకు గరిటెతో కలియబెట్టుచు పక్వముచేసి అందు ఒకటిన్నర ప్రస్థము చక్కెరనువైచి పాకముచేయుము లేహ్యపాకమువచ్చినపిమ్మట అందువిలకులు, లవంగాలు, పిప్పళ్ళు. అతిమధురము, తిప్పతీగ, కరకవఱుపు, రేణుకలు, పల్లేరుకాయలు, అడ్డసరపాకు, తెల్లవెంపలి, గలిజేరు, యవక్షారము, వెట్టిపుచ్చవేరు, జటామాంసి, సప్తాంగులము (చిన్నబూరుగవేరు), వీని చూర్ణములను ఒక్కొక్కపలముచొప్పునను పచ్చకర్పూరము, పర్పాటకము, కచోరాలు, ఆకుపత్రి, నాగకేసరాలు, లవంగపట్ట, శుద్ధజలాజతు వీనిని ప్రత్యేకము అర్ధపలముచొప్పునను చేర్చి బాగుగకలియ బెట్టి చల్లారినపిమ్మట ఒక ప్రస్థము తేనెనుచేర్చి లేహ్యరూపముగచేసి నేతితోమాగిన కుండయందుంచ వలయును. ఈ యౌషధమును ప్రాతఃకాలముననే అర్ధకర్షము సేవించుచుండినయెడల అయిదువిధములగు అశ్మరులు, మూత్రకృచ్ఛ్రములు, ఖుడము అను వాతవ్యాధి వాతరక్తము, మూత్రాఘాతములు, ప్రమేహములు, మధుమేహము, అధోగతరక్తపిత్తము, వస్తిరోగములు, కుక్షిరోగములు ఇవి నశించును. ఈ యౌషధము అశ్మరీవ్యాధియందు విశేషగుణకారిగనుండును. ఇయ్యది ప్రథముడగు అత్రిమహర్షిచే నిర్మింపబడి చ్యవనునకుపదేశింపబడినది. ఈ యౌషధమును సేవించునపుడు తైలము మొదలగు తీక్ష్ణ ద్రవ్యములను వర్జించవలయును.

## పాషాణవజ్రకరసః

మూ. శుద్ధసూతంత్రిభాగస్థం దార్ఢ్యైః శ్వేతపునర్నవైః
మర్దయిత్వాదినం ఖల్వేరుద్ధ్వాతద్భూధరేపచేత్. ౫౯

పాషాణభేదచూర్ణన్తు సమయుక్తం ద్విమాషకమ్
భక్షయే దశ్మరీం హన్తిరసః పాషాణవజ్రకః
గోపాలకర్కటీమూలక్వాథం తదనుపాయయేత్. ౬౦

తా:—శుద్ధరసము ఒకభాగము, శుద్ధగంధకము మూడుభాగములు వీనిని కజ్జలిచేసి తెల్లగలి

కొండపిండివేళ్ళచూర్ణమునుకలిపి రెండుమాషములయెత్తు ఔషధము గోపాలకర్కటి (బుడమకోస) వేళ్ళ కషాయానుపానముతో సేవించినయెడల అశ్మరీరోగమును హరించును. దీనిని. పాషాణవజ్రి కరస మనియెదరు.

## త్రివిక్రమరసః

మూ. తామ్రభస్మత్వజాక్షీరేపాచ్యం తుల్యే ఘృతేపచేత్
తత్తామ్రం శుద్ధసూతఞ్చ గన్ధకఞ్చ సమంసమమ్. ౬౧

నిర్గుణ్యుత్థ ద్రవైర్మర్ద్యం దినంతద్గోలమాహరేత్
యామైకం వాలుకాయన్త్రే పాచ్యం యోజ్యంద్విగుఞ్జకమ్. ౬౨

బీజపూరస్య మూలన్తు సజలఞ్చాను పాయయేత్
రసస్త్రివిక్రమో నామ్నాసికతాంచాశ్మరింజయేత్. ౬౩

తా:—మేకపాలు, మేకనెయ్యి, తామ్రభస్మము, వీనిని సమభాగములుగగ్రహించి ఒకటిగ కలిపి పొయ్యిమీదబెట్టి పక్వముచేయవలయును. ఇట్లు పక్వముచేయబడిన తామ్రభస్మము ఒక భాగము, శుద్ధరసమొకభాగము, శుద్ధగంధకము ఒకభాగము, గ్రహించి వీనిలోముందు రసగంధకములను కజ్జలిచేసి ఈ కజ్జలియందు పై తామ్రభస్మమునుకలిపి వావిలియాసరసముతో నొకదినము మర్దించి ఎండించిమూస యందుంచిసంధిబంధనముచేసి వాలుకాయంత్రమున ఒక యామము వండవలయును. పిమ్మట స్వాంగ శీతలమునగ్రహించి రెండుగురిగింజలపరిమాణము ఔషధమును మాదీఫలపు చెట్టువేళ్ళను నీటితోనూరి పిండిన రసమును అనుపానముగ త్రాగవలయును. ఈ త్రివిక్రమరసము ఔషధము శర్కరా అశ్మరీరోగములను హరించును.

## పథ్యమ్

మూ. కులిత్థాముద్గ గోధూమజీర్ణశాలియవాహితాః
ధన్వామిషం తణ్డులీయం జీర్ణకూష్మాణ్డకంఫలమ్
ఆర్ద్రకం యావశూకశ్చపథ్య మశ్మరిరోగిణామ్. ౬౪

తా:—ఉలవలు, పెసలు, గోధుమలు, పాతబియ్యము, యవలు, జాంగలమాంసము, చిత్తికూర, బాగుగపండిన బూడిదగుమ్మడికాయ, అల్లము, యవక్షారము అనునివి అశ్మరీరోగులకు హితకరములుగ నుండును.

# ప్రమేహ నిదానం

మూ. ఆస్యాసుఖం స్వప్నసుఖందధీని గ్రామ్యౌదకానూపరసాఃపయాంసి
నవాన్నపానంగుడవైకృతఞ్చ ప్రమేహహేతుఃకఫకృచ్చసర్వమ్. ౧
మూత్రాఘాతాః ప్రమేహాశ్చ శుక్రదోషాస్తథైవచ
మూత్రదోషాశ్చయేవాఽపి వస్తావేవభవన్తిహి. ౨

తా:—పనులుచేయక ఎప్పుడును సుఖముగకూర్చుండుట, ఎల్లప్పుడును నిద్రించుచుండుట, అధికముగ పెరుగుద్రాగుట, గ్రామములందును, నీటియందును, జలప్రాంతములందును నివసించు జంతువులమాంసరసములను సేవించుట, అధికముగపాలుద్రాగుట, క్రొత్తబియ్యపు అన్నముభుజించుట, బెల్లమునుండి ఉత్పత్తియగు చక్కెర మొదలగు పదార్థములను అధికముగ భుజించుట అనుకారణములవలన ప్రమేహవ్యాధిజనించును.

మూత్రాఘాతములు, ప్రమేహములు, శుక్రదోషములు, మూత్రదోషములు అనునివి వస్తియందు జనించుచున్నవి.

ప్రమేహ సమ్ప్రాప్తిమాహ

మూ. మేదశ్చమాంసఞ్చ శరీరజఞ్చక్లేదం కఫోవస్తిగతః ప్రదూష్య
కరోతిమేహాన్సముదీర్ణముష్ణై స్తాన్యేవపిత్తంపరిదూష్యచాపి
క్షీణేషుదోషేష్వవకృష్యవస్తౌధాతూన్ప్రమేహాన్కురుతేఽనిలశ్చ. ౩

తా:—వస్తిగతమైన కఫము ప్రకోపించి మేదస్సు, మాంసము, క్లేదము (శరీరమునందలి జిడ్డుతోకూడిన నీరు) వీనన్నిటిని దూషింపజేసి పదివిధములగు కఫజ మేహవ్యాధులను కలిగించుచున్నది. వస్తిగతమైన పిత్తము ప్రకోపించి పై జెప్పినవానిని దూషింపజేసి ఆరువిధములగు పిత్తజ మేహవ్యాధులను కలిగించుచున్నది. కఫపిత్తములు క్షీణించినపుడు వాతము వస్తిగతమై ప్రకోపించి వసా మజ్జా, ఓజస్సు వీనినిచెఱచి నాలుగువిధములగు వాతజ ప్రమేహములను జనింపజేయుచున్నది.

ప్రమేహసాధ్యాసాధ్యత్వమాహ

మూ. సాధ్యాః కఫోత్థాదశ పిత్తజాషడ్యాప్యానసాధ్యాఃపవనాచ్చతుష్కాః
సమక్రియత్వాద్విషమక్రియత్వాన్మహాత్యయత్వాచ్చయథాక్రమంతే. ౪

తా:—పూర్వోక్త ప్రమేహములందు కఫదోషమునకు దూష్యములగు మేదోమాంసాదులకును

పిత్తమునకును దూష్యములగు మేదోమాంసాదులకును మధురాదిపదార్థసేవనము పరస్పర విరుద్ధములగుటవలన అనగా పిత్తమును పశమింపజేయు మధురాదిపదార్థములు మేదస్సును వృద్ధిచేయునదిగను, మేదోహరములైన కటుకాదిరసములుగలపదార్థములు పిత్తవర్ధకములుగను ఉండుటవలన పిత్తజ ప్రమేహములారును యాప్యములుగనుండును.

వాతజప్రమేహములగు నాలుగును గంభీరములైన మజ్జాదిధాతువులను నాశమునొందించునదిగ నుండుటవలన అసాధ్యములుగ నుండును.

ప్రమేహసాధ్యాసాధ్యత్వం తన్త్రాన్తరే

మూ. జ్వరేతుల్యర్తు దోషత్వం ప్రమేహేతుల్యదూష్యతా
రక్తగుల్మే పురాణత్వం సుఖసాధ్యస్యలక్షణమ్. ౫

తా:—జ్వరమునందు వసంతాదిఋతువులును దోషములును సమానగుణములు గలిగియుండుట ప్రమేహమునందు దోషదూష్యములు రెండును సమానగుణములు కలిగియుండుట, రక్తగుల్మమునందు కాలముగడచుటయు సుఖసాధ్యములుగ నుండును.

ప్రమేహదోషదూష్యవర్గమాహ

మూ. కఫస్సపిత్తః పవనశ్చదోషో మేదోఽస్రశుక్రామ్బువసాలసీకాః
మజ్జారసౌజః పిశితఞ్చదూష్యమ్ ప్రమేహిణాం వింశతిరేవమేహాః. ౬

తా:—ప్రమేహవ్యాధియందు కఫము, పిత్తము, వాతము అనునివి దోషములుగను, మేదస్సు, రక్తము, శుక్రము, ద్రవధాతువు, వస, లసీక (మాంసముచర్మము వీనికి మధ్యనుండునీరు,) మజ్జ, రసము, ఓజస్సు, మాంసము అనునివి దూష్యములుగను ఉండును ఈదోషదూష్యములచే జనించుమేహములు ఇరువదియని యెఱుంగవలయును.

ప్రమేహపూర్వరూపమాహ

మూ. దన్తాదీనాం మలాఢ్యత్వం ప్రాగ్రూపం పాణిపాదయోః
దాహశ్చిక్కణతా దేహేతృట్స్వాద్వాస్యఞ్చజాయతే. ౭

తా:—దంతములు నేత్రములు మొదలగు మలాయనములందు మలము అధికముగ చేరుట, అరకాలు అరచేతులు వీనియందుమంట, శరీరము బంకగనుండుట, దప్పి, నోరుతియ్యగనుండుట

### ప్రమేహ సామాన్యలక్షణమాహ

మూ. సామాన్యం లక్షణం తేషాం ప్రభూతావిలమూత్రతా
దోషదూష్యావిశేషేఽపి తత్సంయోగవిశేషతః. ౮
మూత్రవర్ణాదిభేదేన భేదో మేహేషు కల్ప్యతే
సమ్యగ్భేదం పరీక్ష్యాఽఽదౌ క్రియా కార్యా భిషగ్వరైః ౯

తా:—మూత్రము కలకబారి అధికముగవచ్చుట ప్రమేహవ్యాధికి సామాన్యలక్షణము; ప్రమేహవ్యాధియందు దోషదూష్యభేదము లేకుండినను దోషదూష్యములొకటొకటి కలియుటవలనను మూత్రమునందుండు వర్ణాదిభేదములవలనను మేహములయందు భేదములు కల్పించబడుచున్నవి. పై భేదములను చక్కగ పరీక్షించి పిమ్మట చికిత్సను చేయవలయును.

### ప్రమేహాణాంనామాన్యాహ

మూ. ఉదమేహస్తథా చేక్షుస్సాన్ద్రమేహస్సురాభిధః
పిష్టప్రమేహశ్శుక్రాఖ్యస్సికతాశీతకశ్శనైః ౧౦
లాలామేహస్తథాక్షారో నీలమేహోఽథకాలకః
హారిద్రమేహమాఞ్జిష్ఠౌ రక్తమేహస్తథాఽపరః. ౧౧
షోడశోఽథవసామేహో మజ్జామేహశ్చకీర్తితః
క్షౌద్రమేహస్తథా హస్తీ మేహానాం వింశతిః క్రమాత్. ౧౨

తా:—ఉదకమేహము, ఇక్షుమేహము, సాంద్రమేహము, సురామేహము, పిష్టమేహము, శుక్రమేహము, సికతామేహము, శీతమేహము, శనైర్మేహము, లాలామేహము, క్షారమేహము, నీలమేహము, కాలమేహము, హారిద్రమేహము, మంజిష్ఠామేహము, రక్తమేహము, వసామేహము, మజ్జామేహము, క్షౌద్రమేహము, హస్తిమేహము అని మేహములు ఇరువదివిధములుగ నుండును.

### ఉదకమేహమాహ

మూ. అచ్ఛంబహుసితం శీతం నిర్గన్ధముదకోపమమ్
మేహత్యుదకమేహేన కిఞ్చిదావిల పిచ్ఛిలమ్. ౧౩

తా: మూత్రము స్వచ్ఛముగను, అధికముగను, తెల్లగను, చల్లగను, గంధరహితముగను,

మూ. ఇక్షోరసమివాత్యర్థం మధురంచేక్షుమేహతః. ౧౪

తా:—చెఱకురసమువలె మిక్కిలిమధురముగ మూత్రమువెడలుచుండె నేని ఇక్షుమేహమని యెఱుంగవలయును.

సాన్ద్రమేహమాహ

మూ. సాన్ద్రీభవేత్పర్యుషితం సాన్ద్రమేహేనమేహతి. ౧౫

తా:—ముందుదినము సాయంకాలము మూత్రమునువిసర్జించి నొకపాత్రమునందుంచి ప్రాతఃకాలమున చూచినయెడల చిక్కబడియుండెనేని సాంద్రమేహమని యెఱుంగవలయును.

సురామేహమాహ

మూ. సురామేహీసురాతుల్యముపర్యచ్ఛమధోఘనమ్. ౧౬

తా:—మూత్రము కల్లువలె అడుగునమడ్డిగలదిగ నుండెనేని సురామేహమని యెఱుంగవలయును.

పిష్టమేహమాహ.

మూ. సంహృష్టరోమా పిష్టేన పిష్టవద్బహులంసితమ్. ౧౭

తా:—పిష్టమేహముగల మనుజుడు గగుర్పాటుగలవాడై పిండికలసినటుల తెల్లగనుండు మూత్రమును అధికముగ విసర్జించుచుండును.

శుక్రమేహమాహ

మూ. శుక్రాభం శుక్రమిశ్రంవా శుక్రమేహీ ప్రమేహతి. ౧౮

తా:—శుక్రమేహముగలరోగి శుక్రమువంటి మూత్రమునైనను శుక్రముతోగలసిన మూత్రమునైనను విసర్జించుచుండును.

సికతామేహమాహ

మూ. మూర్తాణూన్సికతామేహీసికతారూపిణోమలాన్. ౧౯

## శీతమేహమాహ

మూ. శీతమేహీ సుబహుశో మధురం భృశశీతలమ్. ౨౦

తా:—శీతమేహముగల రోగి మిక్కిలి అధికముగను, మధురముగను, మిక్కిలి చల్లగనుండుమూత్రమును విసర్జించుచుండును.

## శనైర్మేహమాహ

మూ. శనైశ్శనైశ్శనైర్మేహీ మన్దంమన్దం ప్రమేహతి. ౨౧

తా:—శనైర్మేహమునందు మెల్లమెల్లగను కొంచెము కొంచెముగను మూత్రము వెడలుచుండును.

## లాలామేహమాహ

మూ. లాలాతన్తుయుతం మూత్రం లాలామేహేన పిచ్ఛిలమ్. ౨౨

"ఏవందశశ్లేష్మజాః"

తా:—లాలామేహమునందు నోటిజొల్లువలె తీగెగను, జిగటగనుఉండుమూత్రము వెడలుచుండును, ఇటుల కఫమేహములు పదియును చెప్పబడినవి.

## క్షారమేహమాహ

మూ. గన్ధవర్ణరసస్పర్శైః క్షారేణక్షారతోయవత్. ౨౩

తా:—మూత్రమునందు గంధము, వర్ణము, రసము, స్పర్శము అనునివి క్షారోదకముతో సమానముగనుండినయెడల క్షారమేహమని యెరుంగవలయు.

## నీలకాలమేహావాహ

మూ. నీలమేహేన నీలాభం కాలమేహీమషీనిభమ్. ౨౪

తా:—నీలవర్ణముగ మూత్రము వెడలుచుండె నేని నీలమేహమనియు, మూత్రము బొగ్గునీటివలె నల్లగ వెడలుచుండె నేని కాలమేహమనియు ఎఱుంగవలయును.

## హారిద్రమేహమాహ

హారిద్రిమేహమని యెరుంగవలయును.

మాఞ్జిష్ఠమేహమాహ

మూ. విస్రంమాఞ్జిష్ఠమేహేన మఞ్జిష్ఠాసలిలోపమమ్. ౨౬

తా:—మూత్రము మంజిష్ఠకషాయమువలె నెఱ్ఱగను, దుర్గంధముగను వెడలుచుండెనేని మాంజిష్ఠమేహమని యెఱుంగవలయును.

రక్తమేహమాహ

మూ. విస్రముష్ణం సలవణం రక్తాభం రక్తమేహతః. ౨౭

"ఏవంషట్పైత్తికాః"

తా:—దుర్గంధముగను, వెచ్చగను, ఉప్పగను, ఎఱ్ఱగనునుండు మూత్రము వెడలుచుండెనేని రక్తమేహమని యెఱుంగవలయును. ఇటుల పైత్తికమేహములారును చెప్పబడినవి.

వసామేహమాహ

మూ. వసామేహీవసామిశ్రం వసాభం మూత్రయేన్ముహుః. ౨౮

తా:—వసామేహముగలరోగి వస (మాంసపుక్రొవ్వు) తోకలిసినటుల గాని, వసతోసమానముగ నుండునదిగ గాని మూత్రమును విసర్జించుచుండును.

మజ్జామేహమాహ

మూ. మజ్జాభం మజ్జమిశ్రంవా మజ్జమేహీముహుర్ముహుః. ౨౯

తా:—మజ్జామేహముగల మనుజుడు మజ్జతోగూడినదియు మజ్జతో సమానమైనదియునగు మూత్రమును మాటిమాటికి విసర్జించుచుండును.

క్షౌద్రమేహమాహ

మూ. కషాయం మధురం రూక్షం క్షౌద్రమేహేనమేహతి. 30

తా:—

హస్తిమేహమాహ

మూ. హస్తీమత్త ఇవాజస్రం మూత్రంవేగవివర్జితమ్
సలసీకంవిబద్ధఞ్చ హస్తిమేహీప్రమేహతి. ౩౦

" ఏవంచతుర్వాతజానాహ "

తా:—హస్తిమేహముగల మనుజుడు మూత్రమును లసీకతోకూడివదిగను నిలిచి నిలిచియు మదగజమునకు స్రవించుచందమున విసర్జించుచుండును. ఇటులవాతజమేహములు నాలుగును చెప్పబడినవి.

కఫమేహోపద్రవానాహ

మూ. అవిపాకోఽరుచిశ్ఛర్ది ర్నిద్రాకాసస్సపీనసః
ఉపద్రవాఃప్రజాయన్తే మేహానాంకఫజన్మనామ్. ౩౨

తా:—కఫజప్రమేహములయందు అజీర్ణము, అరుచి, వాంతి, అతినిద్ర, దగ్గు, పీనస అను నీ యుపద్రవములు జనించును.

పిత్తమేహోపద్రవానాహ

మూ. వస్తిమేహనయోస్తోదో ముష్కావదరణంజ్వరః
దాహస్తృష్ణామ్లికా మూర్చా విడ్భేదః పిత్తజన్మనామ్. ౩౩

తా:—పిత్తజ ప్రమేహములయందు వస్తియందును. శిశ్నమునందును సూదులతోపొడిచినటులపోటు, వృషణములమీది చర్మముపగులుట, జ్వరము, మంట, దప్పి, ఆమ్లపాకమునుజెంది పులితేపులువచ్చుట, మూర్ఛ, మలము ఉండలుగట్టుట అను నీ యుపద్రవములు కలుగును.

వాతమేహోపద్రవానాహ

మూ. వాతజానాముదావర్తః కణ్ఠహృద్గ్రహలోలతాః
శూలమున్నిద్రతాశోషః కాసశ్శ్వాసశ్చ జాయతే. ౩౪

తా:—వాతజప్రమేహములయందు ఉదావర్తము, కంఠమునందును హృదయమునందును పట్టుకొనినట్లుండుట, అన్ని రసములయందును ఇచ్ఛగలుగుట. శూల, నిదుర బట్టకుండుట. శోష, కాస, శ్వాస అనునీయుపద్రవములు కలుగును.

ప్రమేహేఅసాధ్యతామాహ

మూ. యస్సోపద్రవావిష్ట మతిప్రస్రుతమేవచ

తా:—ప్రమేహములందు చెప్పబడిన ఉపద్రవములన్నియు కలిగియుండుట, మూత్రమధిక ముగ వెడలుచుండుట, ప్రమేహ పిటికలుజనించుట అను లక్షణములు ప్రమేహవ్యాధియందు జనించె నేని రోగి మృతినొందును.

మూ. మూర్ఛాఛర్ది జ్వర శ్వాస కాస వీసర్పగౌరవైః
ఉపద్రవై రుపేతో యః ప్రమేహీదుష్ప్రతిక్రియః. ౩౬

తా:—మతియు మూర్ఛ, జ్వరము. శ్వాస, కాస, విసర్పము, శరీరగురుత్వము అను నీయుప ద్రవములతోకూడిన ప్రమేహము దుస్సాధ్యముగనుండును.

మూ. రజఃప్రవర్తతేయస్మా న్మాసిమాసివిశోధయత్
సర్వాన్ధాతూంశ్చ దోషాంశ్చ నప్రమేహన్త్యతఃస్త్రియః. ౩౭
నరాణాందృశ్యతేమేహః స్త్రీణాంకిన్తు నదృశ్యతే
అన్నపానవిశేషేణ దోషదూష్యక్రమేణచ. ౩౮

తా:—స్త్రీలకు ప్రతిమాసమునందును వెడలు బుహురక్తము సమస్తధాతువులను దోషములను పరిశుద్ధముచేయుచుండుటచేత ఆహారవిహారములును, దోషదూష్యములు పురుషులకు స్త్రీలకు సమాన ముగనుండినను ప్రమేహవ్యాధిపురుషులకేజనించుచున్నది. స్త్రీలకుమాత్రముప్రాయికముగజనించుటలేదు.

మూ. జాతఃప్రమేహీమధుమేహినోవాసాధ్యోనరోగసహిబీజదోషాత్
యేచాపికేచిత్కులజావికారా భవన్తితాంశ్చ ప్రవదన్త్యసాధ్యాన్. ౩౯

తా:—మధుమేహముగలవాని వీర్యమునకు జనించినవానికి ప్రమేహవ్యాధిజనించినయెడల నయ్యది బీజదోషముచే జనించినదికావున నసాధ్యముగనుండును. మఱియు వంశపరంపరగా వచ్చుచున్న ప్రమేహములు, కుష్ఠములు మొదలగువ్యాధులు అసాధ్యములని వైద్యులు వచించెదరు.

మేహానాంమధుమేహత్వమాహ

మూ. సర్వఏవప్రమేహాస్తు కాలేనాప్రతికారిణః
మధుమేహత్వమాయాన్తి తదాఽసాధ్యాభవన్తిహి. ౪౦

తా:—ప్రమేహవ్యాధులను ఉచితకాలమున చికిత్సచేయక ఉపేక్షించినయెడల కాలక్రమ మననయ్యవి మధుమేహములుగ పరిణమించి అసాధ్యములగును.

మూ. గుల్మీచ మధుమేహీచ రాజయక్ష్మీచ యోనరః

ల చికిత్సకు అనర్హులగుదురు. అని తంత్రాంతరములందు చెప్పబడినది.

ధాతుక్షయావరణాభ్యాంకుపితవాతేనమధుసమ్భవమాహ

మూ. మధుమేహే మధుసమంజాయతే సకిలద్వివిధా
క్రుద్ధేధాతుక్షయాద్వాయా దోషావృతపథేఽథవా. ౪౨
ఆవృతేదోషలిఙ్గాని సోఽనిమిత్తంప్రదర్శయన్
క్షీణఃక్షణాత్క్షణాత్పూర్ణో భజతేకృచ్ఛ్రసాధ్యతామ్. ౪౩

తా:—మధుమేహమునందు మూత్రము తేనెతో సమమైనవర్ణముగలదిగనుండును. ధాతుక్షయముచే ప్రకోపించిన వాతమువలనను, కఫాదిదోషములు వాతసంచారమార్గము నడ్డగించుటవలనను జనించుటంజేసి మధుమేహవ్యాధి రెండువిధములుగనుండును. వాతమార్గనిరోధమువలనగలిగిన మధుమేహమునందు యేదోషముచే వాతమార్గము అడ్డగింపబడినదో ఆ దోషలక్షణములు కాన్పించును. మఱియు వాతము క్షణకాలమున క్షీణించియు క్షణకాలమున పరిపూర్ణముగను ఉండుటవలన నీవ్యాధి కష్టసాధ్యముగనుండును.

మధుమేహశబ్దప్రవృత్తౌనిమిత్తమాహ

మూ. మధురంయచ్చమేహేషు ప్రాయోమధ్వివమేహతి
సర్వేపిమధుమేహాఖ్యా మాధుర్యాచ్చతనోరతః. ౪౪

తా:—సమస్తప్రమేహములయందును మూత్రము మధురముగను తేనెవర్ణముగలదిగనునుండె నేని అవి యన్నియు మధుమేహములనబడును. ఈ మధుమేహము శరీరమునందు మాధుర్యమధికమగుటచేజనించునని తెలియవలయును.

మూ. ప్రమేహిణోయదామూత్ర మనావిలమపిచ్ఛిలమ్
విశదంతిక్తకటుకం తదాఽఽరోగ్యం ప్రచక్షతే. ౪౫

తా:—ప్రమేహరోగముగల వానికిమూత్రము కలకబారక, జిగటగనుండక, తేటగను, తిక్తకటురసములుగలిగినదియునై వెడలుచున్నయెడల ప్రమేహవ్యాధినశించి ఆరోగ్యముగలిగినదని నుడవవలయును.

ప్రమేహపిటికాః

విద్రధి శ్చేతిపిటికాః ప్రమేహోపేక్షయా దశ
సన్ధిమర్మసు జాయన్తే మాంసలేషుచధామసు. ౪౮

తా:—ప్రమేహవ్యాధులను ఉచితకాలమున చికిత్సచేయక ఉపేక్షించుటచే శరీరసంధుల యందును, మర్మములయందును, మాంసలప్రదేశములందును, శరావిక, కచ్ఛపిక, జాలిని, వినత, అలజి, మసూరిక, సర్షపిక, పుత్రిణి, విదారిక, విద్రధి అను నీపదివిధములగు పిటికలు జనించుచున్నవి. ఈప్రమేహపిటికలనే రాచపుండ్లని లోకమున వ్యవహరించుచున్నారు.

శరావికాదిదశవిధపిటికాలక్షణమాహ

మూ. 1 అన్తోన్నతాచతద్రూపా నిమ్నమధ్యాశరావికా
2 గౌరసర్షపసంస్థానా తత్ప్రమాణాచసర్షపీ. ౪౯
3 సదాహా కూర్మసంస్థానా జ్ఞేయా కచ్ఛపికా బుధైః
4 జాలినీ తీవ్రదాహాతు మాంసజాలసమావృతా
5 { అవగాఢరుజాక్లేదా పృష్ఠేవాఽప్యుదరేఽపివా.
మహతీపిటికానీలా సా బుధైర్వినతాస్మృతా ౪౯
6 మహత్యల్పచితాజ్ఞేయా పిటికాసాఽపి పుత్రిణీ. ౫౦
7 మసూరదలసంస్థానా విజ్ఞేయాతుమసూరికా
8 రక్తాసితాస్ఫోటవతీ విజ్ఞేయాత్వలజీ బుధైః. ౫౧
9 విదారీకన్దవద్వృత్తా కఠినాచ విదారికా
10 విద్రధేర్లక్షణైర్యుక్తా జ్ఞేయావిద్రధికాతుసా. ౫౨

తా:—చుట్టును ఉన్నతముగను, మధ్యపల్లముగను ఉండి మూకుడువలెనుండుపిటిక 1 శరావిక యనబడును. తెల్లావాలగింజలఆకారమును పరిమాణమునుగలపిటిక 2 సర్షపికయనబడును. మంటతోగూడి తాబేటిచిప్పవలె మధ్యభాగమునయెత్తుగనుండునది 3 కచ్ఛపికయనబడును. తీవ్రమైనమంట, దుర్మాంసముచే నావరింపబడియుండుట, రంధ్రములుగలిగియుండుట ఈలక్షణములుగల పిటిక 4 జాలినియనబడును. వీపునందుగాని ఉదరమునందుగాని జనించి మిక్కిలిలోపలిభాగమున పోటుగలిగి ఆర్ద్రమైనీలవర్ణముగలిగిమిక్కిలిపెద్దదిగనుండుపిటిక 5 వినతయనబడును. చిన్నచిన్న బొబ్బలతోగూడి పెద్దదిగనుండు పిటిక 6 పుత్రిణి యనబడును. చిఱుశనగలబద్దవంటి యాకారమును పరిమాణమునుగలపిటిక 7 మసూరికయనబడును రక్తవర్ణమును శ్వేతవర్ణమును గలిగియుండుబొబ్బలతోగూడిజనించి భయంకరముగనుండునది. 8 అలజియన బడును.

పిటికానామారమ్భకారణమాహ

మూ. యేయన్మయాస్మృతామేహా స్తేషామేతాస్తుతన్మయాః
వినాప్రమేహమప్యేతా జాయన్తే దుష్టమేదసః
తావచ్చైతానలక్ష్యన్తే యావద్వాస్తు పరిగ్రహాః. ౫౩

తా:—ఇంతకుముందు జెప్పబడిన వాతజాది ప్రమేహములు యేయేదోషములచే జనించుచున్నవో ఆ దోషములే శరావికాది పిటికలకును కారణముగనుండును. ఈ పిటికలు ప్రమేహములేకున్నను దుష్టమైన మేదస్సుగలవానికి జనించుచుండును. ఇవ్వి అవయవములయందు బాగుగవ్యాపించువరకును ఆయాలక్షణములు స్పష్టముగ గన్పట్టుచుండును.

పిటికానామసాధ్యత్వమ్

మూ. గుదే హృది శిరస్యంసే పృష్ఠే మర్మసు చోత్థితాః
సోపద్రవా దుర్బలాగ్నేః పిటికాః పరివర్జయేత్. ౫౪

తా:—పిటికావ్యాధి గుదము, హృదయము, శిరస్సు, భుజశిరస్సు, వీపు, మర్మలు, ఈ స్థానములయందుజనించి ఉపద్రవయుక్తములై అగ్నిమాంద్యముగలిగియుండినయెడల అసాధ్యముగనుండును.

పిటికానాముపద్రవా ఉక్తాః చరకేణ

మూ. తృట్కాసమాంససఙ్కోచ మోహహిక్కామదజ్వరాః
విసర్పమర్మసంరోధః పిటికానాముపద్రవాః. ౫౫

తా:—దప్పి, కాస, మాంససంకోచము, మేహము, ఎక్కిళ్ళు, మదము, జ్వరము, విసర్పము, మర్మసంరోధము అనునీయుపద్రవములన్నియు పిటికావ్యాధియందు జనించునని చరకాచార్యుడు వచించెను.

మేహరక్తపిత్తయోర్భేదః

మూ. హారిద్రవర్ణం రుధిరఞ్చమూత్రం వినాప్రమేహస్యతు పూర్వరూపైః
యోమేహయేత్తంనవదేత్ప్రమేహం రక్తస్యపిత్తస్యసహిప్రకోపః-

తా:—ప్రమేహవ్యాధికి చెప్పబడిన పూర్వరూపములులేకుండ పచ్చగగాని యెఱ్ఱగగాని

మూ. హరీతకీకట్ఫలముస్తలోధ్రాః పాఠావిడఙ్గార్జునధన్వయాసాః
ఉభేహరిద్రే తగరం విడఙ్గమ్ కదమ్బశాలార్జున దీప్యకాశ్చ. ౫౭
దార్వీవిడఙ్గం ఖదిరోధవశ్చ సురాహ్వకుష్ఠార్జున చన్దనాని
దార్వ్యగ్నిమన్థౌ త్రిఫలా సపాఠాపాఠాచమూర్వాచతథాశ్వదంష్ట్రా.
యవాన్యుశీరాణ్యభయాగుడూచీజమ్బ్వాశివా చిత్రక సప్తపర్ణాః
పాదైఃకషాయాః కఫమేహినాంతే దశోపదిష్టా మధుసమ్ప్రయుక్తాః ౫౮
జలప్రమేహేక్షురసప్రమేహేసాన్ద్రప్రమేహేచ సురాప్రమేహే
పిష్టప్రమేహేఽపిచ శుక్రమేహే క్రమాదమీస్యు స్సికతాప్రమేహే
శీతప్రమేహేచ శనైఃప్రమేహే లాలాప్రమేహేఽపి సుఖాయతేషామ్.

తా:—ఉదకమేహమునకు కరకవలుపు, కాయఫలము, తుంగగడ్డలు, లొద్దుగపట్ట వీనికషాయమునందును, ఇక్షుమేహమునకు విషబొద్ది, వాయువిడంగములు, మద్దిపట్ట, దురదగొండివేళ్ళు వీనికషాయమునందును, సాంద్రమేహమునకు పసుపు. మ్రానిపసుపు, గ్రంథితగరము, వాయువిడంగములు వీనికషాయమునందును, సురామేహమునకు కడిమిచెట్టువేళ్ళు, ఎఱ్ఱమద్దిపట్ట, తెల్లమద్దిపట్ట, ఓమము అను వీనికషాయమునందును, పిష్టమేహమునకు మ్రానిపసుపు, వాయువిడంగములు, చంద్రచేవ, ధవ (నందివర్ధనము) వీనికషాయమునందును, శుక్రమేహమునకు దేవదారు, చెంగల్వకోష్టు, మద్దిపట్ట, చందనము వీనికషాయమునందును, సికతామేహమునకు మ్రానిపసుపు, తక్కిలి, త్రిఫలములు, విషబొద్ది వీనికషాయమునందును, శీతమేహమునకు విషబొద్ది, చాగవేరు, పల్లేరు వీనికషాయమునందును. శనైర్మేహమునకు కురాసానివాము, వట్టివేళ్ళు, కరకవలుపు, తిప్పతీగ వీనికషాయమునందును, లాలామేహమునకు నేరేడుపట్ట లేక నేరేడుగింజలు, కరకవలుపు, చిత్రమూలము, ఏడాకులపొన్న వీని కషాయమునందును తేనెనుకలిపి సేవించినయెడల ఈపదివిధములగు కషాయములు క్రమముగ ఉదకమేహము, ఇక్షుమేహము, సాంద్రమేహము, సురామేహము, పిష్టమేహము, శుక్రమేహము, సికతామేహము, శీతమేహము, శనైర్మేహము, లాలామేహము అను పదివిధములగు కఫప్రమేహములను హరించును-

సుశ్రుతాత్

మూ. తత్రోదకమేహినాం పారిజాతకషాయం పాయయేత్,
ఇక్షుమేహినాం నిమ్బకషాయమ్,
సాన్ద్రమేహినాం సప్తపర్ణకషాయమ్,
సురామేహినాం [illegible]

కకుభ చన్దనకషాయంవా, సికతామేహినాం నిమ్బకషాయమ్,
శీతమేహినాం పాఠాగోక్షురకషాయమ్,
శనైర్మేహినాం త్రిఫలాగుడూచీకషాయమ్,
లాలామేహినాం త్రిఫలారగ్వధకషాయం పాయయేత్- ౬౧

తా:—ఉదక మేహముగల రోగికి పారిజాతకషాయమును, ఇక్షుమేహముగలవానికి వేపపట్ట కషాయమును, సాంద్రమేహముగలవానికి సప్తపర్ణకషాయమును, సురామేహముగలవానికి బూరుగవేళ్ళ కషాయమును, పిష్టమేహముగలవానికి పసుపు, మ్రానిపసుపు వీని కషాయమును, శుక్రమేహముగలవానికి గరిక, నీటిమీదనుండునాచు, జువ్విపట్ట, కానుగపట్ట, గిట్టిగడ్డలు వీనికషాయమును గాని, మద్దిపట్ట, చందనము వీని కషాయమును గాని, సికతామేహముగలవానికి వేపపట్టకషాయమును, శీతమేహముగలవానికి విషబొద్ది, పల్లేరు వీని కషాయమును, శనైర్మేహముగలవానికి త్రిఫలములు తిప్పతీగ వీని కషాయమును, లాలామేహముగలవానికి త్రిఫలములు రేలగిజురు వీని కషాయమును పానముచేయించవలయును.

## పిత్తమేహ చికిత్సా

మూ. ఉశీరలోధ్రా సురచన్దనానాముశీరముస్తామలకాభయానామ్
పటోలనిమ్బామలకామృతానాం ముస్తాభయా ముష్కకవృక్షకాణామ్.
లోధ్రామ్బుకాలీయక ధాతకీనాంవిశ్వార్జునానాంమిశిసోత్పలానామ్
మఞ్జిష్ఠహారిద్రకనీలక్షార ఉష్ణాఖ్యరక్తే క్రమశః కషాయాః. ౬౩

తా:—మాంజిష్ఠమేహముగలవానికి వట్టివేళ్ళు, లొద్దుగపట్ట, దేవదారు, చందనము వీనికషాయమును, హారిద్రమేహమునందు వట్టివేళ్ళు, తుంగముస్తలు, ఉశిరికవరుగు, కరకవలుపు వీనికషాయమును, నీలమేహమునందు చేదుపొట్ల, వేపపట్ట, ఉశిరికవరుగు, తిప్పతీగ వీనికషాయమును, క్షారమేహమునందు తుంగముస్తలు, కరకవలుపు, మొక్కపుచెట్టువేరు, తెల్లకొడిశపాలపట్ట వీనికషాయమును, ఉష్ణమేహమునందు లొద్దుగపట్ట, కురువేరు, కృష్ణాగరు, ధాతకీపుష్పము వీనికషాయమును, రక్తమేహమునందు శుంఠి, మద్దిపట్ట, సదాపాకు, కలువపూలు వీనికషాయమును పానముచేయించవలయును.

మూ. మాఞ్జిష్ఠమేహినాం మఞ్జిష్ఠాచన్దనకషాయం పాయయేత్
హారిద్రమేహినాం రాజవృక్షకషాయమ్
నీలమేహినాం సాలసారాదికషాయ మశ్వత్థకషాయంవా,
క్షారమేహినాం త్రిఫలాకషాయమ్,

శోణితమేహినాం గుడూచీతిన్దుకాస్థికాశ్మర్య
ఖర్జూరకషాయం మధుమిశ్రం పాయయేత్. ౬౪

"ఇతిసుశ్రుతాత్"

తా:—మాంజిష్ఠమేహముగలవానికి మంజిష్ఠ, చందనము వీని కషాయమును, హారిద్రమేహము గలవానికి రేలగుజ్జుకషాయమును, నీలమేహముగలవానికి 1 సాలసారాది గణక్వాథమును గాని, రావిపట్ట కషాయమును గాని, క్షారమేహముగలవానికి 2 న్యగ్రోధాదిగణకషాయమును పానము చేయించవలయును. శోణితమేహముగలవారికి తిప్పతీగ, విషముష్టి, పెద్దగుమ్ముడు, ఖర్జూరపుకాయలు వీని కషాయమునందు తేనెనుకలిపి పానము చేయించవలయును.

## వాతమేహచికిత్సా

మూ. అగ్నిమన్థకషాయన్తు వసామేహే ప్రయోజయేత్
పాఠాశిరీషదుస్స్పర్శ మూర్వాకింశుక తిన్దుకైః. ౬౫
కపిత్థేనభిషక్కుర్యా త్క్వాథం హస్తిప్రమేహకే
పూగారిమేదయోః క్వాథ స్సక్షౌద్రః క్షౌద్రమేహినామ్. ౬౬
ఛిన్నావహ్నికషాయేణ పాఠా కుటజ రామఠమ్
తిక్తాకుష్ఠఞ్చ సఞ్చూర్ణ్య సర్పిర్మేహేపిబేన్నరః. ౬౭

---

1. సాలసారాదిగణము:—

'సాలసారాజకర్ణ ఖదిర కదర కాలస్కన్ధ క్రముకభూర్జమేషశృఙ్గీ తినిశచన్దన శింశపా శిరీషాసన ధవార్జున తాలశాకనక్తమాల పూతీకాశ్వకర్ణాగురూణి కాలీయక శ్చేతి.'

"సాలసారాదిరిత్యేషగణః కుష్ఠవినాశనః
మేహపాణ్డ్వామయహరః కఫమేదోవిశోషణః."

2. న్యగ్రోధాదిగణము:—

'న్యగ్రోధోదుమ్బరాశ్వత్థ ప్లక్షమధూక కపీతన కకుభామ్ర కోశామ్రచోరక పత్రజమ్బూద్వయప్రియాల మధుకరోహిణీ వఞ్జులకదమ్బబదరీ తిన్దుకీశల్లకీరోధ్ర సావర రోధ్ర భల్లాతక పలాశానన్దీవృక్షశ్చేతి.'

"న్యగ్రోధాదిర్గణోవర్ణ్య స్సన్ధానీయో భగ్నసాధకః

తా:—వసామేహమునందు తక్కాలికషాయమును, హస్తిమేహమునందు విషబొద్ది, ...
పట్ట, దురదగొండివేరు, చాగవేరు, మోదుగపూలు, విషముష్టి వెలగవేరు వీనికషాయమును పానముచేయించ వలయును. క్షౌద్రమేహముగలరోగికి వక్కాలు, తెల్లతుమ్మపట్ట వీనికషాయమునందు తేనెనుకలిపి పానముచేయించవలయును. సర్పిర్మేహముగలరోగికి తిప్పతీగ, చిత్రమూలము వీనికషాయమునందు విషబొద్ది, కొడిశపాలగింజలు, పొంగించిన ఇంగువ, కటుకరోహిణి, చెంగల్వకోష్టు వీని చూర్ణమునుకలిపి పానము చేయించవలయును.

మూ. అతఊర్ధ్వ మసాధ్యేష్వపి యోగా న్యాపనార్థం వక్ష్యామః
తద్యథా:-వసామేహినా మగ్నిమన్థకషాయం శింశపాకషాయంవా,
సర్పిర్మేహినాం కుష్ఠకుటజపాఠా హింగుకటురోహిణీ
కల్కం గుడూచీ చిత్రకకషాయేణ పాయయేత్,
క్షౌద్రమేహినాం ఖదిరకదరకక్రముకకషాయమ్,
హస్తిమేహినాం తిన్దుకకపిత్థశిరీషపలాశ
పాఠామూర్వా దుఃస్పర్శకషాయం మధుమిశ్రమ్,
హస్త్యశ్వశూకరఖరోష్ట్రాస్థి క్షారంచేతి. ౯౮

" ఇతిసుశ్రుతాత్ "

తా:—ఇకమీద అసాధ్యములగు ప్రమేహములంగు తాత్కాలికోపశమనములగు కొన్నియోగములను వివరించెదను. వసామేహముగలవారికి తక్కాలి కషాయమునుగాని, శింశపావృక్ష కషాయమునుగాని పానము చేయించవలయును. సర్పిర్మేహముగలవారికి చెంగల్వకోష్టు, కుటజ, విషబొద్ది, పొంగించినఇంగువ, కటుకరోహిణి వీని చూర్ణమును తిప్పతీగ, చిత్రమూలము వీనికషాయమునందుకలిపి పానము చేయించవలయును క్షౌద్రమేహముగలవారికి చంద్రచేవ, తెల్లచంద్ర, వక్కాలు వీనికషాయమును పానముచేయించవలయును. హస్తిమేహముగలవారికి, విషముష్టి, వెలగ, దిరిశిన, మోదుగ, విషబొద్ది, చాగ, దురదగొండి, వీనికషాయమునందు తేనెనుకలిపి పానముచేయించవలయును. మరియు యేనుగ, గుఱ్ఱము, పంది, గాడిద, ఒంటె వీనియెముకలనుండి తీయబడిన క్షారమునుకూడ తేనెతోకలిపి ఒసంగవలయును.

## ద్వన్ద్వజప్రమేహచికిత్సా

మూ. కమ్పిల్ల సప్తచ్ఛద శాలజాని విభీత రోహీతక కౌటజాని
పుష్పాణి దగ్ధశ్చ విచూర్ణితాని క్షౌద్రేణలిహ్యాత్కఫపిత్తమేహే. ౯౯

మూలచూర్ణమును తేనెతో కలిపి సేవించవలయును. ఈయౌషధమును ఉశీరికపండ్లరసముతో కూడ సేవించ వలయునని చరకమునందు చెప్పబడియున్నది.

మూ. హారీతకీ కట్ఫల ముస్త లోధ్రకుచన్దనోశీరకృతః కషాయః
క్షౌద్రేణయుక్తః కఫవాతమేహం నిహన్తి పీతానిశయాచపీతః. ౨౦

తా:—కరకవలుపు, కాయఫలము, తుంగముస్తలు, లొద్దుగ, చందనము, వట్టివేరు వీని కషాయమునందు పసుపుపొడిని తేనెకలిపి పానముచేసినయెడల కఫవాతమేహము నశించును.

మూ. విడఙ్గరజనీద్వన్ద్వ ఖదిరోశీర పూగజః
క్వాథఃపీతః ప్రమేహన్తి మేహం పిత్తానిలోద్భవమ్. ౨౧

తా:—వాయువిడంగములు, పసుపు, మానిపసుపు, చండ్రచేవ, వట్టివేరు, పోకలు వీని కషాయమును ప్రాతఃకాలముననే పానముచేసినయెడల పిత్తవాతప్రమేహము నశించును.

మూ. క్వాథః ఖర్జూరకాశ్మర్యతిన్దుకాస్థ్యమృతాకృతః
సుహిమః పీతమాత్రస్తు సక్షౌద్రో రక్తమేహహా. ౨౨

తా:—ఖర్జూరపుపండ్లు, పెగ్గుమ్మడు, తుమ్మికింజలు, తిప్పతీగ వీని కషాయమునుకాచి బాగుగ చల్లారినపిమ్మట అందు తేనెనుచేర్చి పానముచేసినయెడల రక్తమేహము నశించును.

సామాన్యప్రమేహచికిత్సా ఫలత్రికాదిక్వాథః

మూ. ఫలత్రికం దారునిశా విశాలా ముస్తఞ్చ నిష్క్వాథ్యనిశాంశకల్కమ్
పిబేత్కషాయంమధుసమ్ప్రయుక్తంసర్వప్రమేహేషుదిరోత్థితేషు. ౨౩

తా:—చిరకాలమునుండి బాధించు సర్వప్రమేహములందును త్రిఫలములు, మానిపసుపు, పాపరవేరు, తుంగముస్తలు వీనికషాయమునందు పసుపుకల్కమును తేనెనుకలిపి పానముచేయవలయును.

విడఙ్గాదిక్వాథః

మూ. విడఙ్గరజనీయష్టీ నాగరాగోక్షురైః కృతః
కషాయోమధునాహన్తి ప్రమేహానుసగానపి. ౨౪

### పలాశపుష్పాణాంక్వాథః

మూ. పలాశతరుపుష్పాణాం క్వాథ శ్శర్కరయాయుతః
నిషేవితః ప్రమేహాణి హన్తి నానావిధాన్యపి. ౭౫

తా:—మోదుగపూల కషాయమునందు చక్కెరనుగలిపి పానముచేసినయెడల నానావిధములైన ప్రమేహములు నశించును.

### త్రిఫలాదిక్వాథః వృన్దాత్

మూ. త్రిఫలాదారుదార్వ్యబ్దక్వాథః క్షౌద్రేణమేహహా
కుటజాసనదార్వ్యబ్ద ఫలత్రయభవోఽథవా. ౭౬

తా:—త్రిఫలములు, దేవదారు, మ్రానిపసుపు, తుంగముస్తలు వీనికషాయమునందుగాని, కొడిశపాలగింజలు, వేగిసపట్ట, మానిపసుపు, తుంగగడ్డలు, త్రిఫలములు వీనికషాయమునందుగాని తేనెను కలిపి పానముచేసినయెడల ప్రమేహములు నశించును.

### గుడూచ్యాదిః వృన్దాత్

మూ, గుడూచ్యా స్స్వరసః పేయో మధునా సర్వమేహజిత్
నిశాకల్కయుతోధాత్రీరసో వామాక్షికాన్వితః. ౭౭

తా:—తిప్పతీగ స్వరసమునందు తేనెనుకలిపి త్రాగినను, ఉశిరికపండ్లరసమునందు పసుపు కల్కమును తేనెనుగలిపి పానముచేసినను సమస్తమేహములు నశించును.

### భూధాత్ర్యాదిః

మూ. భూధాత్రీచ త్రిగద్యాణం మరీచానాఞ్చ వింశతిః
అసాధ్యాన్నాథయేన్మేహా న్సప్తరాత్రాన్న సంశయః. ౭౮

తా:—నేలఉశిరిక మూడుగద్యాణములు (అరుమాషములు), ఇరువదిమిరియములు వీనినొకటిగనూరి యేడుదినములు సేవించినయెడల అసాధ్యప్రమేహములుకూడ నశించును.

### కతకబీజయోగః

తా:—మజ్జిగలో నానవేసి మజ్జిగతో నూరిన బిల్లగంజల కల్కమును ఒకకర్షప్రమాణము గ్ర హించి అందు తేనెనుకలిపి పానముచేసినయెడల శ్రీరాముడు రావణునిసంహరించినటుల మేహములన్నిటిని నశింపజేయును.

ఆకుల్యాదియోగః

మూ. ఆకులీముకులంధాత్రీ హారిద్రామధునాలిహేత్
వింశతించప్రమేహాణాం హన్తి సత్యంనసంశయః. ౮౦

తా:—తంగేడుమొగ్గలు, ఉశిరికపట్టు, పసుపు వీని చూర్ణమును తేనెతోకలిపి సేవించిన యెడల ఇరువది మేహములను నిస్సంశయముగ నశింపజేయును.

నిశాత్రిఫలాయోగః

మూ. ద్వినిశాత్రిఫలాయుక్తం రాత్రౌపర్యుషితంజలమ్
ప్రభాతే మధునాపీతం మేహశూలం నికృన్తతి. ౮౧

తా:—పసుపు, మానిపసుపు, త్రిఫలములు వీనిని నీటిలోవైచి ఒకరాత్రియంతయు నునిచి మరునాడు ఉదయముననే వడియగట్టి పానముచేసినయెడల మేహశూలను పోగొట్టును.

త్రిఫలాకల్కః

మూ. సజలంత్రిఫలాకల్కమాతపే ధారయేత్త్రిహమ్
తద్భావితేషు శోలికాయస్త్రీ చణకాన్ముష్టిమాత్రకాన్. ౮౨
అహోరాత్రోషితాన్ఖాదే ద్వర్ధమానందినేదినే
అసాధ్యంసాధయేన్మేహం సిద్ధయోగఉదాహృతః. ౮౩

తా:—త్రిఫలాకల్కమును భాండమునందుంచి అందుజలమునుపోసి మూడుదినములు ఎండలోపెట్టి ఆకల్కమునందు ఒకపలము శనగలను మూటగట్టి వ్రేలాడునటులజేసి ఒకరాత్రి పగలునునుంచి పిమ్మట ఆశనగలను భుజించవలయును. ఇటుల క్రమముగ దినదినము శనగలను వృద్ధిచేయుచుండవలయును. ఇటుల సేవించినయెడల అసాధ్యములగు ప్రమేహములు నశించును.

పాలముస్తయోగః

మూ. పాలముస్త ...

తా:—మద్దిపట్ట, తుంగగడ్డలు, కంపిల్లము వీని కల్కమును కర్షపరిమాణము గ్రహించి అందు ఉశిరికపండ్లరసము, తేనె వీనినికలిపి పానము చేసినయెడల సమస్త ప్రమేహములును నశించును.

## త్రిఫలాదిచూర్ణమ్

మూ. మధునాత్రిఫలాచూర్ణ మథవాఽశ్మజతూద్భవమ్
లోహజంవాఽభయోత్థంవా లిహ్యాన్మేహనివృత్తయే. ౫౪

తా:—త్రిఫలాచూర్ణమును గాని, శిలాజతును గాని, లోహభస్మమును గాని, కరకవలుపుచూర్ణమును గాని తేనెతో సేవించినయెడల సర్వమేహములు నశించును.

## న్యగ్రోధాదిచూర్ణమ్

మూ. న్యగ్రోధోదుమ్బరాశ్వత్థ స్యోనా కారగ్వధాసనమ్
ఆమ్రం కపిత్థం జమ్బూశ్చ ప్రియాలం కకుభత్వచమ్. ౫౬

మధూకం మధుకం లోధ్రం వరుణం పారిభద్రకమ్
పటోలం మేషశృఙ్గీచ దన్తీ చిత్రక పాటలీ. ౫౭

కరఞ్జం త్రిఫలా శక్ర భల్లాతకఫలానిచ
ఏతానిసమభాగాని సూక్ష్మచూర్ణాని కారయేత్. ౫౮

న్యగ్రోధాద్యమిదంచూర్ణం మధునాసహ లేహయేత్
ఫలత్రయరసఞ్చాను పిబేన్మూత్రంవిశుధ్యతి. ౫౯

ఏతేనవింశతిర్మేహా మూత్రకృఛ్రాణియానిచ
వేగేనప్రశమంయాన్తి పిటికానచజాయతే. ౬౦

తా:—మఱ్ఱి, అత్తి, రావి, వీనిపట్టలు, దుందిలము వేరు, రేలగుజ్జు, వేగిసపట్ట, మామిడిజీడి, వెలగగుజ్జు, నేరేడుగింజలు, చారపప్పు, మద్దిపట్ట, ఇప్పచేవ, అతిమధురము, లొద్దుగపట్ట, ఉలిమిరిపట్ట, వేపపట్ట, చేదుపొట్ల, పద్దిచెట్టువేరు, దంతీమూలము, చిత్రమూలము, పాటలీమూలము, కానుగపట్ట, త్రిఫలములు, కొడిశపాలగింజలు, జీడిగింజలు వీనిని సమభాగములుగ గ్రహించి సూక్ష్మచూర్ణము చేసి తేనెతో కలిపి సేవించి త్రిఫలకషాయమును అనుపానముగ త్రాగినయెడల మూత్రమునందుండుదోషములు

మూ. త్రికటుత్రిఫలాతుల్యం గుగ్గులుఞ్చ సమాంశకమ్
గోక్షురక్వాథసంయుక్తాం గుటికాం కారయేద్బుధః. ౬౧

దేశకాలబలాపేక్షీ భక్షయేచ్చానులోమికామ్
నచాత్రపరిహారోఽస్తి కర్మకుర్యాద్యథేప్సితమ్. ౬

ప్రమేహాన్వాతరోగాంశ్చ వాతశోణితమేవచ
మూత్రాఘాతం మూత్రకృచ్ఛ్రం ప్రదరఞ్చాపినాశయేత్. ౬౩

తా:—త్రికటుకములు, త్రిఫలములు వీనిని చూర్ణించి చూర్ణమునకు సమముగ శుద్ధగుగ్గులును గ్రహించి పల్లేరుకషాయమునందు గుగ్గులును వైచి పాకముపట్టి పాకసమయమున చూర్ణమును వైచి కలియ బెట్టి చల్లారినపిమ్మట మర్దించి కొంచెము ఘృతమును చేర్చి గుటికలను చేసి దేశకాలబలాదుల నెఱింగి సేవింపవలయును. ఇయ్యది వాతమునకు అనులోమగతిని గలిగించును. మఱియు ప్రమేహము, వాతరోగములు, వాతరక్తము, మూత్రాఘాతము, మూత్రకృచ్ఛ్రము ప్రదరము వీనిని పోగొట్టును. ఈ యౌషధమును ఆహారవిహార నియమములేకనే సేవించతగును.

చన్ద్రప్రభావటీ యోగరత్నావల్యాః

మూ. వేల్లవ్యోషఫలత్రికం త్రిలవణం ద్విక్షారచవ్యానల
శ్యామాపిప్పలిమూల ముస్తక సటీ మాక్షీకధాతుత్వచః
షడ్గ్రన్థామరదారు వారణకణాభూనిమ్బ దన్తీనిశా
పత్రైలాతివిషాః పిచుప్రతిమితా లోహస్యకర్షాష్టకమ్. ౬౪

త్వక్క్షీరీ పలికా పురాద్దశపలాన్యష్టౌ శిలాజన్మనో
మానాత్కర్షసమాకృతేతిగుటికా సంయోజ్య సర్వంభిషక్
తత్రైవప్రతివాసరం సహఘృతక్షౌద్రేణ లిహ్యాదిమామ్
తక్రంమస్తుచగోఘృతం మధురసం పశ్చాత్పిబేన్మాత్రయా. ౬౫

అర్శాంసి ప్రదరం జ్వరఞ్చ విషమం నాడీవ్రణానశ్మరీ
కృచ్ఛ్రంవిద్రధిమగ్నిమాన్ద్యముదరం పాణ్డ్వామయంకామలామ్
యక్ష్మాణం సభగన్దరం సపిటికాం గుల్మంప్రమేహారుచీ

మూ. వృద్ధంసఙ్జ్ఞనయేద్యూనమసమోజస్కం బలంవర్ధయే
దేతస్యాంననిషిద్ధమన్నమసకృన్నాథ్వాగమో మైథునమ్
విఖ్యాతాగుటికేయమశ్చితతరాచన్ద్రప్రభానామతః
సాన్ద్రాన్ననద్ధకరీతనోతిచ రుచించన్ద్రేణతుల్యాంతనో. ౯౭

తా:—వాయువిడంగములు, త్రికటుకములు, త్రిఫలములు, సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, సర్జక్షారము, యవక్షారము. చవ్యము, చిత్రమూలము, తెగడవేరు, మోడి, తుంగగడ్డలు, కచోరాలు, స్వర్ణమాక్షికభస్మము, లవంగపట్ట, వస, దేవదారు. గజపిప్పళ్ళు, నేలవేము, దంతీమూలము, పసుపు, ఆకుపత్రి, ఏలకులు, అతివస వీని చూర్ణము ప్రత్యేకమొకకర్షము, లోహభస్మము యెనిమిది కర్షములు, వెదురుప్పుచూర్ణము ఒక పలము, శుద్ధగుగ్గులు పదిపలములు, శుద్ధశిలాజతు యెనిమిదిపలములు, వీనినన్నిటినొకటిగ చేర్చి నెయ్యి తేనె వీంతో మర్దించి వటికలుచేసి ప్రతిదినమును కర్షప్రమాణము సేవించి మజ్జిగ, పెరుగు పై తేట, ఆవునెయ్యి, తేనె, మాంసరసము వీనిలో దేనినైనను అనుపానముగ త్రాగవలయును. ఈ యౌషధము మూలవ్యాధి, ప్రదరము, విషమజ్వరము, నాడీవ్రణము. అశ్మరి, మూత్రకృఛ్రము, విద్రధి, అగ్నిమాంద్యము, ఉదరము, పాండురోగము, కామల, క్షయ, భగందరము, ప్రమేహపిటికలు, గుల్మము, ప్రమేహములు, అరుచి, శుక్రదోషము, ఉరఃక్షతము, వాతరోగము, పిత్తరోగములు, కఫరోగములు వీనిని పోగొట్టును. దీనిని సేవించినయెడల వృద్ధులు సైతము ఓజోవృద్ధిగలిగి యౌవనవంతులగుదురు. ఈ యౌషధము ఆహారవిహారములందు నియమములేకనే సేవించదగును. ఇయ్యది శరీరమునకు చంద్రకాంతినంటి కాంతిని మిక్కిలి ఆనందమును కలిగించునదగుటచేతనే చంద్రప్రభావటియని ప్రసిద్ధిపడసినది.

పూగపాకః (యోగరత్నావల్యాః)

మూ. హేమామ్బుధరచన్దనం త్రికటుకం ధాత్రీ ప్రియాలాఃకటుః
లజ్జాలు త్రిసుగన్ధ జీరకయుగం శృఙ్గాటకం వంశజమ్
జాతీకోశ లవఙ్గ ధాన్య బహులాః ప్రత్యేకమక్షోన్మితాః
పూగస్యాష్టపలం విచూర్ణ్యచ పయఃప్రస్థత్రయే సమ్పచేత్. ౯౮

గోసర్పిః కుడవం సితార్ధకతులా ధాత్రీవరీద్వ్యఙ్జలీ
మన్దాగ్నౌవిపచే ద్విమన్చుభదినే సుస్నిగ్ధభాణ్డే క్షిపేత్
తంఖాదేత్తు యథాగ్ని వాసరముఖే మేహాంశ్చజీర్ణజ్వరమ్
పిత్తం సామ్ల మసృక్సుతిఞ్చ గుదజా న్వక్త్రాక్షినాసాసుచ. ౯౯

తా:—నాగకేసరాలు, తుంగముస్తలు, చందనము, త్రికటుకములు, ఉశీరికవరుగు, చారపప్పు అత్తిపత్తిచెట్టు (లజ్జాళు), లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, జిలకర, నల్లజిలకర, పక్కెరగడ్డలు, వెదురుప్పు జాజికాయ, జాపత్రి, లవంగాలు, ధనియాలు, చిన్నయేలకులు ఇవి ప్రత్యేకమొక కర్షముచొప్పునను, వక్కలు యెనిమిదిపలములును గ్రహించి అన్నిటిని మార్ణించి మూడుప్రస్థముల ఆవుపాలలోవైచి మృద్వగ్నిచే గట్టిపడువరకు పక్వముచేసి ముద్దచేసియుంచుకొని ఏబదిపలముల కలకండయందు యెనిమిదిపలముల ఉశీరికపండ్లరసమును యెనిమిదిపలముల శతావరీరసమునుపోసి పాకముచేయుచు పాకమునకువచ్చినపుడు నాలుగుపలముల ఆవునేతిని, పాలయందుడికించి యుంచుకొనిన పైయౌషధము ముద్దనువైచి కలియబెట్టి లేహ్యపాకముగజేసి స్నిగ్ధభాండమునందుంచి అగ్నిబలానుసారముగ ప్రాతఃకాలమునసే సేవించినయెడల మేహములు, జీర్ణజ్వరము, అమ్లపిత్తము, రక్తస్రావము, మూలవ్యాధి, ముఖరోగములు, నేత్రరోగములు, నాసారోగములు, అగ్నిమాంద్యము వీనిని పోగొట్టును. మతియు పుష్టిని, వీర్యవృద్ధిని కలిగించును. స్త్రీలకుగలుగు శోణితదోషములను హరించి గర్భధారణమును కలుగజేయును.

## అశ్వగన్ధాపాకః

మూ. పలాన్యష్టావశ్వగన్ధాం విపాచ్య గోదుగ్ధే షట్కేరకే మన్దవహ్నా
దర్వీలేపో యావదాస్తే సుపక్వశ్చాతుర్జాతం క్షిప్య కర్షప్రమాణమ్.
జాతీజాతం కేసరం వంశసత్త్వం మోచం మాంసీచన్దనంకృష్ణసారమ్
పత్రీ కృష్ణా పిప్పలీమూల దేవపుష్పం కఙ్కోలాలికాఙ్కోటసారమ్.
భల్లీబీజం శృఙ్గటం గోక్షురాఖ్యం సిన్దూరాభ్రం నాగవఙ్గశ్చలోహమ్
కర్షార్ధార్ధం సర్వచూర్ణం ప్రకల్ప్య సంశోష్యాథో శర్కరాపక్వపాకే.
పక్త్వా శీతంకారయేదశ్వగన్ధాపాకోఽయంవై హన్తిమేహానశేషాన్
జ్వరం జీర్ణం శోషగుల్మాన్వికారాన్పైత్తాన్వాతాన్మూత్రకృచ్ఛ్రంకరోతి
పుష్టిందద్యాదగ్నిసన్దీపనోఽయంకాన్తింకుర్యాత్సేమనస్యంనరాణామ్.

తా:—ఆరుశేర్ల ఆవుపాలయందు యెనిమిదిపలముల పెన్నేరుగడ్డలచూర్ణమునువైచి మృద్వగ్నిచే గట్టిపడువరకు పక్వముచేసియుంచుకొని లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు వీనిచూర్ణము ఒక్కొకకర్షము, జాజికాయలు, నాగకేసరాలు, వెదురుప్పు, బూరుగబంక జటామాంసి, చందనము, నల్లకాచు, జాపత్రి, పిప్పళ్ళు, మోడి, లవంగాలు, తక్కోలాలు, పాదిరిపూలు, అక్రోటుపప్పు, జీడిగింజలు, పక్కెరగడ్డలు, పల్లేరుకాయలు వీనిచూర్ణములను ప్రత్యేకము పాతికకర్షమువంతునను, రససిందూరము, అభ్రకభస్మము, నాగభస్మము, వంగభస్మము, లోహభస్మము వీనిని ప్రత్యేకమొకపాతికకర్షము వంతునను, గ్రహించి వీనినన్నిటిని కలియనూరుకొని పైయౌషధమునకు నాలుగింతలు కలకండము పాకము పట్టి ఆపాకమునందు పైయౌషధమును వేసి

పాకమనియెదరు. ఇత్యాది మేహములు, పురాణజ్వరము, క్షయ, గుల్మము, పైత్తికవ్యాధులు, వాతవ్యాధులు వీనిని పోగొట్టి శుక్రవృద్ధి, దేహపుష్టి, అగ్నిదీప్తి, కాంతి, మనఃప్రసన్నత వీనిని కలుగజేయును.

## సాలమపాకః

మూ. క్షీరే ద్రోణయుతే ససాలకుడవం మన్దాగ్నినా పాచితమ్
యావత్పాక ముపావ్రజే త్పరహితం ప్రస్థం గుడం నిక్షిపేత్
చాతుర్జాత లవఙ్గ జాతిఫలకై ర్ముస్తా తుగా ధాన్యకైః
శుణ్ఠీ మాగధికోషణాశ్వేమభయాలాహైశ్చమిశ్రీకృతమ్. ౧౦౫
హృద్రోగక్షయశోషమారుత గదాన్హిక్కాసృక్స్రావణే
వింశన్మేహ శిరోవికారశమనో రోగాన శేషాఞ్జయేత్. ౧౦౬

తా:—ఒక ద్రోణము ఆవుపాలలో నాలుగుపలముల సాలామిశ్రిచూర్ణమును వైచి మృద్వగ్నిచే గట్టిపడువరకు పక్వము చేయుము అందు ఒక ప్రస్థము బెల్లమును వైచి పాకము చేయుము పాకసమయమున లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, లవంగములు, జాజికాయలు, తుంగముస్తలు, వెదురుప్పు, ధనియాలు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, పెన్నేరుగడ్డలు, కరకవలుపు, లోహభస్మము వీనిచూర్ణములను ప్రత్యేక మొకకర్షముచొప్పున గ్రహించి పైపాకమునందు వైచి కలియునటుల జేసి చల్లారినపిమ్మట అగ్నిబలానుసారముగ సేవించవలయును. ఈసాలమపాకము హృద్రోగము, క్షయ, శోష, వాతవ్యాధులు, ఎక్కిళ్లు, రక్తక్షీణము, ఇరువదిమేహములు, శిరోరోగములు మొదలగు సమస్తవ్యాధులను పోగొట్టును.

## ద్రాక్షాపాకః

మూ. ద్రాక్షాదుగ్ధసితా పృథక్పరిమితా ప్రస్థేన సమ్పాచితా
యుక్త్వా వైద్యవరేణ చూర్ణమధునా దేయం పలార్ధం పృథక్
చాతుర్జాత కటుత్రియం మృగమదం లోహాభ్రకం కేశరమ్
పత్రీ జాతిఫలం మృగాఙ్కరజతం కస్తుమ్బురీ చన్దనమ్. ౧౦౭

సమ్యగ్జాతరసం ప్రభాతసమయే సేవ్యం ద్వికర్షోన్మితమ్
స్నిగ్ధం శుక్రకరం ప్రమేహశమనం పిత్తామయధ్వంసనమ్
మూత్రాఘాతవిబన్ధ కృచ్ఛ్రశమనం రక్తార్తి నేత్రార్తి హృ-
త్పాదే పాణితలే విదాహశమనం సౌఖ్యప్రదం ప్రాణినామ్. ౧౦౮

...లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు, త్రికటుకములు, కస్తూరి, లోహభస్మము, అభ్రకభస్మము, కుంకుమపువ్వు, జాపత్రి, జాజికాయలు, పచ్చకర్పూరము, రజతభస్మము, ధనియాలు, చందనము వీని చూర్ణములను ప్రత్యేకము అర్ధపలముచొప్పునవైచి కలియునటులచేసి యుంచుకొనవలయును. ఈ ద్రాక్షాపాకమును ప్రాతఃకాలముననే రెండుకర్షములప్రమాణము సేవించినయెడల స్నిగ్ధముగను, శుక్రవర్ధకముగను ఉండును. మఱియు ప్రమేహములు, పిత్తరోగములు, మూత్రాఘాతము, మూత్రబంధము, మూత్రకృచ్ఛ్రము, రక్తకోపములు, నేత్రవ్యాధులు, కరపాదదాహము వీనిని పోగొట్టి సౌఖ్యమును కలిగించును.

## లోధ్రాసవః

మూ. లోధ్రం శటీం పుష్కరమూలమేలాం
మూర్వాం విడఙ్గం త్రిఫలాం యవానీమ్
చవ్యం ప్రియఙ్గుం క్రిముకం విశాలామ్
కిరాతతిక్తం కటురోహిణీఞ్చ. ౧౦౯

భార్గీం నతం చిత్రకపిప్పలీనాం మూలం సకుష్ఠాతివిషాం సపాఠామ్
కలిఙ్గకా న్కేసరమిన్ద్రసాహ్వం నఖం సపత్రం మరిచం ప్లవఞ్చ. ౧౧౦

ద్రోణేఽమ్భసః కర్షసమాని పక్త్వాపూతే చతుర్భాగజలావశేషే
రసేఽర్ధభాగం మధునః ప్రదాయ పక్షం విధేయో ఘృతభాజనస్థః.౧౧౧

లోధ్రాసవోఽయం కఫపిత్తమేహాన్
క్షిప్రం నిహన్యాద్ధి పలప్రయోగాత్
పాణ్డ్వామయార్శాంస్యరుచిం గ్రహణ్యా
దోషం కిలాసం వివిధఞ్చ కుష్ఠమ్. ౧౧౨

తా:—లొద్దుగపట్ట, కచోరాలు, పుష్కరమూలము, ఏలకులు, చాగవేరు, వాయువిడంగములు, త్రిఫలములు, ఓమము, చవ్యము, ప్రేంకణము, వక్కలు, వెఱ్ఱిపుచ్చవేరు, నేలవేము, కటుకరోహిణి, భారంగి, గ్రంథితగరము, చిత్రమూలము, మోడి, చెంగల్వకోష్టు, అతివస, విషబొద్ది, కొడిశపాలపట్ట, నాగకేసరములు, కొడిశపాలగింజలు, నఖపుచిప్పలు, ఆకుపత్రి, మిరియాలు, జువ్విపట్ట వీనిని ప్రత్యేకము కర్షప్రమాణము గ్రహించి ద్రోణము జలమునందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి నేతితోమాగినకుండలోనికి వడియగట్టి చల్లారినపిమ్మట కషాయమునకు సగము తేనెను పోసి కుండకు సంధిబంధనము గావించి పక్షముదినములు గాలిలేని ప్రదేశమునందుంచి పిమ్మట వడియగట్టి పలప్రమాణము ఔషధమును సేవించినయెడల

మూ. కణ్టకార్యా గుడూచ్యాశ్చ సంహరేచ్చశతంశతమ్
సఙ్కుట్యోలూఖలే విద్వాంశ్చతుర్ద్రోణేఽమ్భసఃపచేత్. ౧౧౩

తేన పాదావశేషేణ ఘృతప్రస్థం విపాచయేత్
త్రికటు త్రిఫలారాస్నావిడఙ్గాన్యథచిత్రకమ్. ౧౧౪

కాశ్మర్యాణాఞ్చమూలానిపూతికస్యత్వచస్యచ
కటమ్మేదితి సర్వాణిశ్లక్ష్ణపిష్టానికారయేత్. ౧౧౫

అస్యమాత్రాంపిబేత్ప్రాతశ్శాలిభిః పయసాహితైః
ప్రమేహంమధుమేహఞ్చ మూత్రకృచ్ఛ్రం భగన్దరమ్. ౧౧౬

ఆలస్యంచాన్త్రవృద్ధించ కుష్ఠరోగం విశేషతః
క్షయంచాపి నిహన్త్యేతన్నామసింహామృతంఘృతమ్. ౧౧౭

తా:—వాకుడు, తిప్పతీగ వీనిని సమూలముగ నూరేసిపలములు గ్రహించి రోటియందువైచి దంచి నాలుగుద్రోణముల జలమునందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందు ఆవునెయ్యి ఒకప్రస్థము, త్రికటుకములు, రాస్న, వాయువిడంగములు, చిత్రమూలము, పెద్దమ్మదువేరు, కానుగపట్ట, లవంగపట్ట వీనికల్కము ఘృతమునకు నాల్గవపాలుండునటులను చేర్చి ఘృతపక్వముగకాచి వడియగట్టి అగ్నిబలానుసారముగ ప్రాతఃకాలమునందే పానముచేయుచు శాల్యన్నము, పాలు మొదలగు హితకరములగు ఆహారములను భుజించుచుండినయెడల ప్రమేహములు, మధుమేహము, మూత్రకృచ్ఛ్రము, భగందరము, ఆలస్యము, అంత్రవృద్ధి కుష్ఠము, క్షయ వీనిని పోగొట్టును. దీనిని సింహామృత ఘృతమనియెదరు.

## హారిద్రాదితైలమ్

మూ. నిశారసం చతుఃప్రస్థం ద్విప్రస్థక్షీరసంయుతమ్
కుష్ఠాశ్వగన్ధాలశుననిశాపిప్పలికల్కితమ్
విపక్వంతిలజప్రస్థం మేహానాం వింశతింజయేత్. ౧౧౮

తా.—పచ్చిపసుపునుదంచితీసిన రసము లేక పసుపు కషాయము నాలుగుప్రస్థములు. ఆవు పాలు రెండుప్రస్థములు, నువ్వులనూనె ఒకప్రస్థము, చెంగల్వకోష్టు, పెన్నేరుగడ్డలు, వెల్లుల్లి, పసుపు,

పిటకా లేపనము.

మూ. క్షీరమాదుమ్బరం యత్నాద్వాకుచీంచ ప్రియోజయేత్
పిటికాసు సమస్తాసు లేపనం స్యమ్ప్రశాన్తయే. ౧౧౯

తా:—బావంచిగింజలచూర్ణమును అత్తిపాలతో నూరి ప్రమేహపిటికలకు లేపనము చేసినయెడల పిటికలునశించును.

హరిశఙ్కరరసః.

మూ. సూతాభ్రిమామలజలై స్సప్తవారం విభావయేత్
హరిశంకరసంజ్ఞస్స్యాద్రస స్సర్వప్రమేహనుత్. ౧౨౦

తా:—రససిందూరము, అభ్రకభస్మము, వీనిని ఉశిరికపండ్లరసముచే ఏడుభావనలు చేసి యుక్తానుపానముతో సేవించినయెడల ప్రమేహములు నశించును.

మేఘనాదరసః

మూ. సూతం కాన్తం గన్ధతీక్ష్ణం తాప్యం వ్యోషం ఫలత్రికమ్
శిలాజతు శిలాజ్యోలబీజం రాత్రి కపిత్థకమ్. ౧౨౧
త్రిస్సప్తకృత్వో భృఙ్గాద్భి ర్భావయే న్నిష్కమానకః
మధునా మేఘనాదోఽయం సర్వమేహాన్వినాశయేత్. ౧౨౨

తా:—శుద్ధరసము, కాంతభస్మము, శుద్ధగంధకము, లోహభస్మము, స్వర్ణమాక్షికభస్మము, త్రికటుకములు, త్రిఫలములు, శిలాజతు, మనశ్శిల, ఊడుగగింజలు, పసుపు, వెలగగుజ్జు వీనిని సమభాగములుగ్రహించి ముందుగ రసగంధకములకు కజ్జలిచేసి అందు భస్మములను త్రికటుకాదిద్రవ్యముల చూర్ణములనుకలిపి గుంటగలగరాకురసముచే ఇరువదియొక్కసార్లు భావనలు చేసిమర్దించి నిష్కప్రమాణము ఔషధమును తేనెతో కలిపి సేవించినయెడల సమస్తమేహములు నశించును.

మూ. మహానిమ్బస్యబీజాని పేషయే త్తణ్డులామ్బునా
సఘృతాన్యచిరాద్ధన్యుః పానాన్మేహాంశ్చిరోత్థితాన్. ౧౨౩

తా:— మహానింబ...

మూ. రసగన్ధాయసాభ్రాణి నాగవఙ్గౌ సువర్ణకమ్
వజ్రకం మౌక్తికం సర్వమేకీకృత్య విచూర్ణయేత్. ౧౨౪
శతావరీరసేనైవ గోలకం శుష్కమాతపే
బధ్వా శుష్కం తముద్ధృత్య శరావే సుదృఢే క్షిపేత్. ౧౨౫
సన్ధిలేపం మృదాకుర్యాద్గర్తే గోమయవహ్నినా
పుటే ద్యామచతుష్కఞ్చ ముద్ధృత్య స్వాఙ్గశీతలమ్. ౧౨౬
శ్లక్ష్ణఖల్వే వినిక్షిప్య గోలం తం మర్దయేద్దృఢమ్
దేవబ్రాహ్మణపూజాంచ కృత్వా ధృత్వాఽథకూపికే. ౧౨౭
ఖాదేద్వల్లద్వయం ప్రాత శ్శీతంచానుపిబేజ్జలమ్
అష్టాదశ ప్రమేహాంశ్చ జయేన్మాసోపయోగతః. ౧౨౮
తుష్టిం తేజో బలం వర్ణ శుక్ర వృద్ధిఞ్చదారుణమ్
అగ్నేర్బలం వితనుతే మేహకుఞ్జరకేసరీ
దివ్యం రసాయనం శ్రేష్ఠం నాత్రకార్యా విచారణా. ౧౨౯

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, లోహభస్మము, అభ్రకభస్మము, నాగభస్మము. వంగభస్మము, స్వర్ణభస్మము, వజ్రభస్మము, మౌక్తికభస్మము వీనిని సమభాగములుగ గ్రహించి మొదట రసగంధకములను కజ్జలిచేసి పిమ్మట భస్మముల నన్నిటిని అందుకలిపి పిల్లిగడ్డల రసముతో మర్దించి గోళకముచేసి యెండించి ఆగోళకమును శరావసంపుటమునందిడి సంధిబంధముగావించి ఒకగుంటలో సగమువరకు వాలెరువు (ఆవుపేడతోడి)ను పఱచి దానిమీద శరావసంపుటమునునిచి దానిపైమరల వాలెరువునుపోసి గజపుటమువేయవలయును. ఇటుల నాలుగు యామములు పుటమునందు పక్వమై స్వాంగశీతలమైన పిమ్మట అందలి ఔషధమును గ్రహించి నున్నని ఖల్వమునందువైచి బాగుగమర్దించి దేవబ్రాహ్మణులను పూజించి ఔషధమునుసీసాయందు భద్రపరచి రెండువల్లములమెత్తు ఔషధమును శీతలోదకానుపానముతో నెలదినములు, సేవించినయెడల ఇరువది ప్రమేహములు నశించును. మఱియు నీయౌషధము దేహపుష్టి, తేజస్సు, బలము, వర్ణము, శుక్రవృద్ధి, అగ్నిదీప్తి వీనిని కలిగించును. మేహకుంజరకేసరియను నీయౌషధము దివ్యమైన రసాయనమని యెరుంగునది.

మేహాన్తకోరసః.

తలపోటేన వారాహ్యే శతావర్యా హిమామ్బునా
భావనాఽత్రి ప్రకర్తవ్యా యామం యామం పృథక్పృథక్. ౧౩౧
చణమాత్రాం వటీంకృత్వా నవనీతేన సేవయేత్
ప్రాతరుత్థాయ విధినా సర్వమేహకులాన్తకః. ౧౩౨
అర్శాంసి గ్రహణీదోష మూత్రకృఛ్రాశ్మరీఃప్రణుత్
కామలాపాణ్డుశోఫాంశ్చ అపస్మారక్షతక్షయాన్
రక్తకాసవినాశేస్యా త్పఞ్చలోహరసాయనమ్. ౧౩౩

తా:—అభ్రకభస్మము ఒకభాగము, కాంతభస్మము రెండుభాగములు, లోహభస్మము మూడు భాగములు, నాగభస్మము నాలుగుభాగములు, వంగభస్మము అయిదుభాగములు గ్రహించి వీనిని ఖల్వము నందు వైచి తంగేడు, నేలగుమ్మడు, పిల్లిగడ్డలు, వీని రసములచేతను, చందనోదకముతోడను ప్రత్యేక మొక్కొకయామము మర్దించి శనగగింజలంతమాత్రలుచేసి వెన్నతో కలిపి ప్రాతఃకాలమునసే సేవించిన యెడల సమస్తమేహములు, అర్శస్సు, గ్రహణి, మూత్రకృఛ్రము, అశ్మరి, కామల, పాండురోగము, వాపు, అపస్మారము, ఉరఃక్షతము, క్షయ, రక్తకాస అను రోగములు నశించును. ఈ యౌషధమునకు పంచలోహరసాయమని నామాంతరముకలదు.

## మేహారిరసః

మూ. వఙ్గభస్మ మృతంసూతం తుల్యంక్షౌద్రే విమర్దయేత్
ద్విగుఞ్జాలేహయేన్నిత్యం హన్తి మేహాంశ్చిరన్తనాన్. ౧౩౪

తా:—వంగభస్మము, రససిందూరము వీనిని సమభాగములుగ గ్రహించి తేనెతో మర్దించి రెండు గురిగింజలప్రమాణముగ సేవించినయెడల చాలకాలమునుండి బాధించుచున్న మేహములు నశించును.

## చన్ద్రకలావటీ

మూ. ఏలాసకర్పూర సితాసధాత్రీ జాతీఫలం కేసరశాల్మలీచ
సూతేన్ద్రవఙ్గాయసభస్మసర్వమేతత్సమానం పరిభావయేచ్చ. ౧౩౫
గుడూచికా శాల్మలికా కషాయై ర్నిష్కార్ధమానం మధునాతతశ్చ
బధ్వావటీం చన్ద్రికలేతిసంజ్ఞామ్ సర్వప్రమేహేషు నియోజయేత్తామ్.

సమభాగములుగ గ్రహించి ఖల్వమునందు వైచి తిప్పతీగ బూరుగవేళ్ళు వీనికషాయములచే ఒక్కొక్క దినము భావనచేసి తేనెతో మర్దించి అర్ధనిష్క ప్రమాణము వటికలను చేసి యుక్తానుపానముతో సమస్త ప్రమేహములందును ఒసంగవలయును. దీనిని చంద్రికలావటి అనియెదరు.

### వజ్రేశ్వరగి

మూ. రసమేకం త్రిధావజ్రం వజ్రసామ్యన్తు గన్ధకమ్
మర్దయే ద్దినమేకన్తు కుమార్యాస్స్వరసేబుధః. ౧౩౭
సంస్థాప్య గోలకం భాణ్డే రోధయేత్సుదృఢంముఖమ్
పాచయే ద్వాలుకాయన్త్రే దినమేకందృఢాగ్నినా. ౧౩౮
స్వాఙ్గశీతలమాదాయసమ్పూజ్యద్విజదేవతాః
పిప్పలీమధునాయుక్తం సర్వమేహేషు యోజయేత్. ౧౩౯
క్షీరాన్నంయోజయేత్పథ్య మమ్లలవణవర్జితమ్
రసో వజ్రేశ్వరోనామసర్వమేహనికృన్తనః. ౧౪౦

తా:—శుద్ధరసమొకభాగము, శుద్ధవంగము మూడుభాగములు, శుద్ధగంధకము మూడుభాగములు వీనిలో మొదటవంగమును కరగించి రసమునందుపోసి కలియబెట్టి పిమ్మట గంధకమునుచేర్చి కలబందరసముతో నొకదినమంతయు బాగుగమర్దించి గోలకముచేసి యెండించి చూర్ణించి కుప్పెయందు గాని మృత్పాత్రమునందు గాని పోసి సంధిబంధముచేసి వాలుకాయంత్రమునందు ఒకదినమువండి స్వాంగశీతలమునందలి ఔషధమునుగ్రహించి దేవబ్రాహ్మణులనుబూజించి పిప్పలిచూర్ణము తేనె వీని అనుపానముతో సమస్త మేహములయందును ఒసంగవలయును. ఈ ఔషధమును సేవించునపుడు ఉప్పు పులుసు వీనిని వర్జించి పాలతో అన్నమును భుజించుచుండవలయును. ఈ వంగేశ్వరరసము సర్వమేహములను హరించును.

### మహావజ్రేశ్వరగి

మూ. వజ్రం కాన్తఞ్చ గగనం హేమపుష్పం సమంసమమ్
కుమారీరసతో భావ్యం సప్తవారం భిషగ్వరైః. ౧౪౧
ఏష వజ్రేశ్వరో నామ ప్రమేహాన్వింశతిఞ్జయేత్
మూత్రకృచ్ఛ్రం సోమరోగం పాణ్డురోగం మహాశ్మరీమ్
రసాయనమిదం శ్రేష్ఠం నాగార్జునవినిర్మితమ్. ౧౪౨

తా:— వజ్రభస్మము, కాంతభస్మము, అభ్రకభస్మము. తంగేడుపూల చూర్ణము వీనిని సమ

నుపానముతో సేవించినయెడల ఇరువది మేహములు, మూత్రకృఛ్రము, సోమరోగము, పాండురోగము, అశ్మరి వీనిని పోగొట్టును. ఈ మహావంగేశ్వరమను రసాయనము నాగార్జునిచే నిర్మించబడినది.

### మేహ వజ్రభస్మప్రయోగః

మూ. వజ్రం శిలాజతుయుతన్తు మతంప్రమేహే
ధాతుక్షయేదుర్బలనష్టశుక్రయోః
అభ్రేణయుక్తన్తు సుతప్రదంస్యా
జ్జాతీఫలార్కకరహాటలవజ్గయుక్తమ్. ౧౪౩
శాల్మలీత్వగ్రిసోపేతం సక్షౌద్రిరజనీరజః
వజ్గభస్మహరేన్మేహాన్వృక్షాననఇవద్విపాః. ౧౪౪
గుడూచీసారమధునా వజ్గభస్మప్రమేహనుత్
నాగభస్మతథైవాపి సర్వమేహవినాశనమ్. ౧౪౫
పయో గవాం సఖణ్డకం త్రికణ్టవజ్గవల్లకమ్
ప్రమేహభల్లకం పరం బుధా వదన్తిసాదరమ్. ౧౪౬

తా:—వంగభస్మమును శిలాజతుతో కలిపి సేవించినయెడల ప్రమేహము, ధాతుక్షయము, దౌర్బల్యము, శుక్రనష్టము ఇవినశించును. వంగభస్మమును అభ్రకభస్మము, జాజికాయచూర్ణము, తామ్రభస్మము, స్వర్ణభస్మము, లవంగచూర్ణము వీనియనుపానముతో సేవించినయెడల పుత్రోత్పత్తిని కలిగించును. వంగభస్మమును బూరుగపట్టరసము, పసుపుపొడి, తేనె వీనియనుపానముతో సేవించినయెడల సింహము యేనుగులనుచంపుచందమున మేహములను నశింపజేయును. వంగభస్మమునుగాని నాగభస్మమునుగాని తిప్పసత్తు, తేనె వీని అనుపానముతో సేవించినయెడల సర్వ మేహములు నశించును. వంగభస్మ మొకవల్లము, పల్లేరుకాయలచూర్ణము ఒకవల్లము వీనిని కలకండపొడిచేర్చిన ఆవుపాలయనుపానముతో సేవించినయెడల ప్రమేహములు నశించును.

### మేహ అభ్రికభస్మయోగః

మూ. నిశ్చన్ద్రిమభ్రికంభస్మ సవరారజనీరసః
మధునాలీఢమచిరా త్ప్రమేహాన్వినివర్తయేత్. ౧౪౭

తా:—నిశ్చంద్రికమైన ...

మేహ నాగభస్మయోగః

మూ. శుద్ధస్యచమృతస్యాహే రజోవల్లమితంలిహేత్
సనిశామలకక్షౌద్రం సర్వమేహప్రశాన్తయే. ౧౪౮

తా:—బాగుగమృతమైన ఒకవల్లను నాగభస్మమునంతు పసుపుపొడిని ఉశిరికవరుగుచూర్ణమునుకలిపి తేనెతో సేవించినయెడల సర్వ మేహములు నశించును.

మేహేగన్ధకయోగః

మూ. గన్ధకంగుడసంయుక్తం కర్షంభుక్త్వాపయఃపిబేత్
వింశతిస్తేన నశ్యన్తి ప్రమేహాఃపిటికా అపి. ౧౪౯

తా:—కర్షమెత్తు శుద్ధగంధకచూర్ణమును బెల్లముతోకలిపి సేవించి వెంటనే పాలను అనుపానముగా త్రాగినయెడల వింశతి ప్రమేహములు, ప్రమేహపిటికలు నశించును.

మేహ శిలాజతుయోగః

మూ. శిలాజతురసంపీత్వా ప్రాతఃక్షీరసితాయుతమ్
ముచ్యతేసర్వమేహేభ్య స్త్రిసప్తదివసైర్నరః. ౧౫౦

తా:—శుద్ధశిలాజతు, పాలు, చక్కెర వీని నొకటిగకలిపి ప్రాతఃకాలముననే యిరువదియొక్క దినములు సేవించినయెడల సమస్తమేహములు నశించును.

మేహ స్వర్ణమాక్షికభస్మయోగః

మూ. మాక్షికంమధునాలీఢం మేహంహరతి సర్వథా
గుడూచీసత్వసంయుక్తం పిత్తమేహం వ్యపోహతి. ౧౫౧

తా:—స్వర్ణమాక్షికభస్మమును తేనెతోకలిపి సేవించినయెడల మేహములు నశించును. స్వర్ణమాక్షికభస్మమును తిప్పసత్తుతోకలిపి సేవించినయెడల పిత్తప్రమేహము నశించును.

వసన్తకుసుమాకరః

మూ. ప్రవర్గో హాటకం చన్ద్రం త్రిమో వజ్రాహికాన్తజమ్

భావనా గవ్యదుగ్ధేక్షువాసా(శ ద్రవైర్లల్పైశ్చ

మోచాకన్దరసై స్సప్త క్రమాద్భావ్యం పృథక్పృథక్. ౧౫౩

శతపత్రిరసేనైవ మాలత్యాఃకుసుమైస్తథా

పశ్చాన్మృగమదై ర్భావ్య స్సుసిద్ధో రసరాడ్భవేత్. ౧౫౪

కుసుమాకరవిఖ్యాతో వసన్తపదపూర్వకః

వల్లద్వయమితస్సేవ్య స్సితాజ్యమధుసంయుతః. ౧౫౫

వలీపలితహృన్మేధ్యః కామద స్సుఖద స్సదా

మేహఘ్నః పుష్టిద(శ్శ్రేష్ఠః పరం వృష్యో రసాయనమ్. ౧౫౬

ఆయుర్వృద్ధికరం పుంసాం ప్రజాజననముత్తమమ్

క్షయకాసతృషోన్మాదశ్వాసరక్తవిషార్తిజిత్. ౧౫౭

సితాచన్దనసంయుక్త మమ్లపిత్తాదిరోగజిత్

శుక్లపాణ్డ్వామయాన్మూలా న్మూత్రాఘాతాశ్మరీం హరేత్. ౧౫౮

యోగవాహీత్విదం సేవ్యం కాన్తిశ్రీబలవర్ధనమ్

సుసాత్మ్యమిష్టభోజీచ రమయేత్ప్రమదాశతమ్. ౧౫౯

మదనం మదయన్మదముజ్జ్వలయన్ప్రమదానవహానతివిహ్వలయన్

సురతై స్సుఖదై ర్గతివిచ్యవనై ర్భవసారజుషామయమేవసుహృత్.

తా:—స్వర్ణభస్మము రెండుభాగములు, రజతభస్మము రెండుభాగములు, వంగభస్మము, నాగభస్మము, కాంతభస్మము ఇవి మూడేసిభాగములు, రససిందూరము, అభ్రకభస్మము, ప్రవాళభస్మము, ముత్యపుభస్మము ఇవి నాలుగేసిభాగములు వీనినన్నింటిని ఖల్వమునందు వైచి ఆవుపాలు, చెఱుకురసము, అడ్డసరము, చందనము, రక్తచందనము, కురువేరు, పసుపు వీని కషాయములు, అరఁటిగడ్డరసము, తామరపూలరసము, మాలతీపుష్పములరసము వీనిచే ప్రత్యేకము యేడేసి భావనలుచేసి ఒకభాగము కస్తూరిని నీటియందు గాని పైనచెప్పబడిన ద్రవములలోనే నొక ద్రవమునందు గానికలిపి ఆద్రవముచేనొకసారి భావనచేసి మర్దించినయెడల ఔషధముసిద్ధమగును. దీనిని వసంతకుసుమాకర రసమని వ్యవహరించెదరు. రెండువల్లముల యెత్తు వసంతకుసుమాకరరసమును చక్కెర, నెయ్యి, తేనె వీనితోకలిపి సేవించినయెడల మేహములు వలీపలితములు నశింపజేసి మేధాశక్తి సంభోగశక్తి, సుఖము, దేహపుష్టి, వీర్యవృద్ధి, ఆయుర్వృద్ధి, సంతానము వీనినికలిగించును, మఱియు క్షయ, కాసము, దప్పి, పిచ్చి, శ్వాస, రక్తదోషము, విషదోషము వీనినిపోగొట్టును. ఈయౌషధమును చక్కెర, చందనచూర్ణము వీనితోకలిపి

మధముతో కలిపియొసంగిన ...
వీనినికలిగించునదిగను నుండును. హితకరములును బలకరములును నగు ఆహారములను భుజించుచు ఈయౌషధమును సేవించుచుండినయెడల నూరుగురు స్త్రీలతో రమించు శక్తి కలుగును.

## జలజామృతరసః.

మూ. తవక్షీరం శిలాధాతు ర్వఙ్గం కుణ్డలిసత్వకమ్
మేహారిబీజసంయుక్తం విదారీ జీవనీరసైః. ౧౬౧
భావయేత్త్రిర్వారన్తుసితోపలసమన్వితమ్
జలజామృతవిఖ్యాతో రసోఽయం మేహకృఛ్రనుత్. ౧౬౨

తా:—వెదురుప్పు, శిలాజతు, వంగభస్మ, తిప్పసత్తు, తంగేడుగింజలచూర్ణము వీనిని సమభాగములుగ గ్రహించి నేలగుమ్మడుగడ్డలరసము, మనుబాలవీనిరసములచే మూడేసిపర్యాయములు భావనలను చేసి కలకండపొడితోకలిపి సేవించినయెడల మేహములు, మూత్రకృఛ్రములు నశించును. దీనిని జలజామృతరసమనియెదరు.

## ప్రమేహపిటికానాం చికిత్సా.

మూ. ప్రమేహపిటికానాంతు ప్రాక్కార్యం రక్తమోక్షణమ్
పాటనన్తు విపక్వానాం తాసాం పానే ప్రశస్యతే. ౧౬౩
క్వాథో వ్రణఘ్నోఽత్ర వస్తి ర్మూలైస్తీక్ష్ణైర్విరేచనమ్
వ్రణప్రతిక్రియా సర్వా కార్యాతాసిభిషగ్వరైః. ౧౬౪

తా:—ప్రమేహపిటికలు జనించినపుడు మొదట రక్తమోక్షణమును చేయించవలయును. పిటికలు పక్వమైన పిమ్మట పాటనముచేసి వ్రణఘ్నమైన కషాయములను పానముచేయించుట, వస్తికర్మ, దంతీమూలము మొదలగు తీక్ష్ణద్రవ్యములచే విరేచనము చేయించుట అను చికిత్సలను చేయవలయును మఱియు వ్రణములయందు చేయదగిన ఉపచారముల నన్నిటిని చేయవలయును.

## మేహే పథ్యమ్

మూ. శాల్యన్నం సపటోలంచ తణ్డులీయకవాస్తుకమ్
మత్స్యాక్షీ ముద్గయూషంచ అపక్వకదలీఫలమ్. ౧౬౫

యవా స్తస్మా త్ప్రశస్యన్తే మేహేషుచ విశేషతః. ౧౬౭

తిక్త శాకంపటోలాని జాజ్గలామిషజా రసాః

సైన్ధవంమరిచంచైవమేహినామాహరేద్భిషక్. ౧౬౮

తా:—శాల్యన్నము, పొట్లకాయలు, చిర్రికూర, చక్రవర్తికూర, పొన్నగంటికూర, పెసరకట్టు, లేతఅరటికాయలు, చామలు, ఆరుకలు, అడవిఆరుకలు, గోధుమలు, శనగలు, కందులు, యవలు, ఉలవలు, చేదుగనుండుకూరలు, జాంగలజంతుమాంసరసము, సైంధవలవణము, మిరియాలు, ఇవి ప్రమేహరోగులకు హితకరములుగనుండును. మఱియు గోధుమలు మేదస్సును హరించుటవలనను మూత్రము నుతగ్గించునట్టి గుణముగలవియగుటవలనను ధాతుసామ్యమును కలిగించునవిగ నుండుటవలనను మేహరోగులకు మిక్కిలి హితకరముగనుండును,

## మేహే అపథ్యమ్

మూ. సదాఽఽసనం దివానిద్రా నవాన్నాని దధీనిచ

మూత్రవేగం ధూమపానం స్వేదం శోణితమోక్షణమ్. ౧౬౯

సౌవీరకం సురా సూక్తం తైలం క్షారం ఘృతం గుడమ్

అమ్లేక్షురసపిష్టాన్నానూపమాంసాని వర్జయేత్. ౧౭౦

తా:—ఎల్లప్పుడు పనులనుచేయక నూరక కూర్చొనియుండుట, పగటినిద్ర, క్రొత్తబియ్యపు అన్నము, పెరుగు వీనిని భుజించుట, మూత్రవేగము ను నిరోధించుట, ధూమపానము, స్వేదనముచేసికొనుట, రక్తమోక్షణము, సౌవీరము(కాంజికభేదము), సుర, (సారాయము) శుక్తములు, నూనె, క్షారపదార్థములు, నెయ్యి, బెల్లము, పులుసు, చెఱుకురసము, పిండితో చేయబడిన పదార్థములు, జలప్రాయ ప్రదేశమునందు నివసించు జంతువులమాంసములు వీనిని ప్రమేహరోగులు వర్జించవలయును.

---

## బహుమూత్రమేహనిదానం.

మూ. కార్శ్యంస్వేదోఽఙ్గగన్ధః కరపదరసనా నేత్రకర్ణోపదేహః

కాసశ్శైథిల్యమఙ్గేఽరుచిరపి పిటికాః కణ్ఠతాల్వోష్ఠశోషః. ౧

తా:—బహుమూత్రవ్యాధి వృద్ధిజెందినపుడు శరీరము కృశించుట, చెమటపట్టుట, శరీరమునం దు చెడువాసన, అరచేతులు, అరకాళ్ళు, నాలుక, నేత్రములు. చెవులు వీనియందు పట్టువేసినటులుండు ట. దప్పి, అవయవములు సడలినటులుండుట, అరుచి, పిటికలుజనించుట, కంఠము, దౌడలు, పెదవులు; ఇవి ఎండిపోయినటులుండుట. తాపము, శీతలోపచారములందును, చల్లనిపదార్థములయందును కోరిక గలుగుట, శరీరము తెల్లగనుండుట, బడలిక, మూత్రము పచ్చగవెడలుట, మూత్రమునందు ఈగలు చీమ లుచేరుట అను లక్షణములు కలుగును.

మూ. స్వేదోఙ్గగన్ధ శ్శిథిలత్వమఙ్గే శయ్యాసనస్వప్నసుఖాభిలాషః
హృన్నేత్రజిహ్వాశ్రవణోపదేహో ఘనాఙ్గతా కేశనఖాతివృద్ధిః. 3
శీతప్రియత్వం గలతాలుశోషో మాధుర్యమాస్యే కరపాదదాహః
భవిష్యతో మేహగణస్యలిఙ్గం మూత్రేఽభిధావన్తి పిపీలికాశ్చ. ४

" ఇతివాగ్భటః "

తా:—చెమటబట్టుట, శరీరమునందు చెడువాసన, అవయవములు సడలినటులుండుట, పరుం డుట, కూర్చుండుట, నిద్రించుచుండుట అను వీనియందు అభిలాషగలుగుట, హృదయము, నేత్రములు, నాలుక, చెవులు వీనియందు లేపనము చేసినటులుండుట, శరీరముబరువుగనుండుట, వెంట్రుకలు, గోళ్ళు, ఇవి అధికముగ పెరుగుట, శీతప్రియత్వము, కంఠము, దౌడలు ఇవి శుష్కించుట, నోరుతియ్యగనుండుట కరపాదదాహము, మూత్రమునందు చీమలుపట్టుట అనునివి ప్రమేహవ్యాధులకు పూర్వరూపములని యెరుంగవలయును.

మూ. దృష్ట్వాప్రమేహం మధురంసపిచ్ఛం మధూపమంస్యాద్ద్వివిధోవిచారః
సన్తర్పణాద్వా కఫసమ్భవస్స్యాత్క్షీణేషుదోషేష్వనిలాత్మకోవా. ఽ

తా:—ప్రమేహరోగి తేనెరంగుగలదిగను. మధురముగను, జిగటగనుండు మూత్రమును విసర్జించుచుండెనేని అయ్యది సంతర్పణజన్యమైన కఫప్రమేహమా లేకదోషక్షయమువలన జనించినవాత ప్రమేహమాయను సంశయముగలుగును. అట్టిసమయమున బుద్ధిమంతుడగు వైద్యుడు ఆయాదోషములకు ప్రత్యేకముగ జెప్పబడినలక్షణములనుబట్టి రోగమును నిర్ణయించవలయును.

మూ. సపూర్వరూపాః కఫపిత్తమేహాః క్రమేణయేవాతకృతాశ్చమేహాః
సాధ్యానతే పిత్తకృతాస్తు మేదో యది నాతిదుష్టమ్. ౬

తా:—సమస్త పూర్వరూపములతో గూడిన కఫప్రమేహములును, పిత్తప్రమేహములు

పూర్వరూపములు ... మేహ
ములును ఒకదానికంటె నొకటి అసాధ్యములుగ నుండునని భావము. సమస్త పూర్వరూపములు లేకుండ పిత్తప్రమేహములు యాప్యముగనుండును. మేదస్సు అధికముగ దుష్టము కాకున్నయెడల పిత్తజ ప్రమేహములు సాధ్యములుగనుండును.

### బహుమూత్రచికిత్సా.

మూ. త్రిఫలావేణు పత్రాబ్దపాఠామధుయుతైః కృతః
కుమ్భయోని రివామ్భోధిం బహుమూత్రన్తుశోషయేత్. ౭

తా:—త్రిఫలములు, వెదురాకు, తుంగగడ్డలు, విషబొద్ది వీనికషాయమునందు తేనెనుకలిపి పానముచేసినయెడల అగస్త్యుడు సముద్రమును శోషింపజేసినటుల బహుమూత్రమును శోషింపజేయును.

### తారకేశ్వరరసః

మూ. మృతం సూతం మృతంవజ్గం మృతంలోహాభ్రకంసమమ్
మర్దయే న్మధునాసార్ధం రసోఽయంతారకేశ్వరః. ౮

తా:—రససిందూరము, వంగభస్మము, లోహభస్మము, అభ్రకభస్మము ఈనాలుగుభస్మములను సమభాగములుగ గ్రహించి ఖల్వమునందుంచి తేనెతో మర్దించి మాషప్రమాణ వటికలనుచేసి తేనెతోకలిపి సేవించినయెడల బహుమూత్రవ్యాధి నశించును.

### ఆనన్దభైరవవటీ

మూ. విషోషణకణాటజ్కా హిఙ్గులైస్సమచూర్ణకైః
ఆనన్దభైరవస్యాస్య గుఞ్జాఽతీసారమేహనుత్. ౯

తా:—శుద్ధనాభి, మిరియాలు, పిప్పళ్లు, పొంగించినవెలిగారము. శుద్ధిచేసినఇంగిలీకము వీనిని సమభాగములుగ గ్రహించి నిమ్మపండ్లరసముతో మర్దించి గురిగింజలంత మాత్రలుచేసి యుక్తానుపానముతో సేవించినయెడల అతిసారములు, ప్రమేహములు నశించును.

మూ. అవ్యాయామ దివాస్వప్న శ్లేష్మలాహారసేవినః
మధురోఽన్నరసః ప్రాయః స్నేహాన్మేదో వివర్ధతే. ౧

మేదసాఽఽవృతమార్గత్వా త్పుష్యన్త్యన్యే న ధాతవః
మేదస్తు చీయతే తస్మా దశక్తః సర్వకర్మసు. ౨

తా:— దేహపరిశ్రమలేకుండుట, పగటినిద్ర, కఫకరములగు ఆహారపదార్థములను సేవించుట అను కారణములవలన భుజించిన ఆహారరసము పక్వముగాక అందలిస్నేహముచే మేదస్సును వృద్ధిపొందించును. అట్లువృద్ధినొందిన మేదస్సు రసవహాది స్రోతోమార్గముల నరికట్టుటచే రసాదిధాతువులు వృద్ధినొందక మేదస్సుమాత్రమే వృద్ధినొందును. అందువలన మనుజుడు సర్వకార్యములయందును అసమర్థుడుగ నుండును.

## మేదస్విలక్షణమ్

మూ. క్షుద్రశ్వాసతృషామోహ స్వప్నక్రథనసాదనైః
యుక్తః క్షుత్స్వేదదౌర్గన్ధ్యై రల్పప్రాణోఽల్పమైథునః. ౩

మేదసాఽఽవృతమార్గత్వా ద్వాయుః కోష్ఠే విశేషతః
చరన్సన్ధుక్షయత్యగ్నిమాహారం శోషయత్యపి, ౪

తస్మాత్స శీఘ్రం జరయత్యాహారం కాఙ్క్షయత్యపి
వికారాంశ్చాప్నుతే ఘోరాన్కాంశ్చిత్కాలవ్యతిక్రమాత్. ౫

ఏతావుపద్రవకరౌ విశేషాదగ్నిమారుతౌ
ఏతౌ హి దహతః స్థూలం వనం దావానలో యథా. ౬

తా:— మేదోవృద్ధిగలవానికి క్షుద్రశ్వాస, దప్పి, మోహము, నిద్రాసమయమునగొంతులో గొరగొరయను శబ్దముకలిగి శ్వాసము అడ్డగింపబడుట, అవయవదౌర్బల్యము, అధికమైన ఆకలి, చెమట, శరీరదౌర్గంధ్యము, ప్రాణశక్తియు సంభోగశక్తియు తగ్గుట అనులక్షణములుకలుగును. మఱియు మేదస్సు వాతసంచారమార్గముల నడ్డగించుటచే వాతము కోష్ఠమునందే అధికముగ సంచరించుచు జఠరాగ్నిని ప్రజ్వలింపజేసి ఆహారమును శోషింపజేయుచుండును. అందువలన భుజించిన యాహారము వేగముగ

కాలాతిక్రమణము చేసినయెడల భయంకరములైన ... జనించును. ఈ జఠరాగ్ని వాతములు కార్చిచ్చు అడవిని దహించునటుల స్థూలుని (మేదోరోగిని) నశింపజేయును.

## మేదస్థానాని

మూ. మేదస్తుసర్వభూతానా ముదరేష్వస్థిషుస్థితః
అతఏవోదరేవృద్ధిః ప్రాయోమేదస్వినోభవేత్. ౮

తా:—సమస్తప్రాణులకును మేదస్సు ఉదరమునందును ఎముకలయందును ఉండును. అందు వలన మేదోరోగముగలవానికి ఉదరమునందే వృద్ధిగలుగును (పొట్ట పెరుగును).

మూ. మేదస్యతీవ సంవృద్ధే సహసైవానిలాదయః
వికారాన్దారుణాన్కృత్వా నాశయన్త్యాశుజీవితమ్.

తా:—మేదస్సు మిక్కిలి వృద్ధియగుటవలన వెంటనే వాతాదిదోషములును వృద్ధిపొంది క్రూరములైన ప్రమేహము, ప్రమేహపిటికలు మొదలగు వ్యాధులను కలిగించి ప్రాణములను హింసించును.

## స్థూలలక్షణమ్

మూ. మేదోమాంసాతివృద్ధత్వా చ్చలస్ఫిగుదరస్తనః
అయథోపచయోత్సాహో నరోఽతిస్థూలఉచ్యతే. ౯
స్థూలేస్యుర్దుస్తరా రోగా విసర్పాస్సభగన్దరాః
జ్వరాతిసారమేహార్శః శ్లీపదాపచికామలాః. ౧౦

తా:—మేదోమాంసములధికముగ వృద్ధినొందుటవలన పిరుదులు, ఉదరము, స్తనములు ఇవి వృద్ధినొంది కదలుచుండుట, శరీరము వికృతముగ వృద్ధియగుట, ఉత్సాహములేకుండుట అను లక్షణములు గలవాడు స్థూలుడనబడును. స్థూలునికి దుస్తరములగు విసర్పము, భగందరము, జ్వరము, అతిసారము, మేహము, అర్శస్సు, శ్లీపదము, అపచి, కామల మొదలగు రోగములు జనించును.

## కృశలక్షణమ్.

మూ. శుష్కస్ఫిగుదరగ్రీవో ధమనీజాలసన్తతః
త్వగస్థిశేషోఽతికృశ స్థూలపర్వా నరస్స్మృతః. ౧౧

తా:—పిరుదులు, ఉదరము, కంఠము ఇవిశుష్కించుట, ధమనులు అధికముగ తెలుపలకనుపిం...

మూ. క్షౌద్రేణ త్రిఫలాక్వాథః పీతో మేదోహరస్స్మృతః
శీతీభూతం తథోష్ణామ్బు మేదోహృత్క్షౌద్రసంయుతమ్
ఉష్ణంభక్తస్యమణ్డంవా పిబేత్కృశతనుర్భవేత్. ౧౨

తా:—త్రిఫలాకషాయమునందు గాని కాగిచల్లారిన నీటియందు గాని తేనెను చేర్చి సేవించిన యెడల మేదస్సునశించును. బియ్యమునకు పదునాలుగురెట్లు నీళ్ళుపోసి మెతుకులు లేకుండగంజివలెచేసిన మండమును వేడిగనున్నపుడే పానము చేసినయెడలస్థౌల్యము నశించును.

మూ. సచవ్యజీరకవ్యోషహిఙ్గుసౌవర్చలానలాః
1 మధునాసక్తవః పీతా మేదోఘ్నా వహ్నిదీపనాః ౧౩

తా:—చవ్యము, జిలకర, త్రికటుకములు, పొంగించినఇంగువ, సౌవర్చలవణము, చిత్రమూలము వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించిచూర్ణమునకు పదునారురెట్లు పేలపిండినిచేర్చి తేనెతో కలిపి సేవించినయెడల మేదస్సు నశించి అగ్నిదీపనము కలుగును.

మూ. క్షారంవా తాలపుష్పస్య హిఙ్గుయుక్తం పిబేన్నరః
మేదోవృద్ధివినాశాయ భక్తమణ్డసమన్వితమ్. ౧౪

తా:—తాలపుష్పక్షారమును, పొంగించినఇంగువను భక్తమండమునందుచేర్చి పానముచేసిన యెడల మేదోరోగము నశించును.

అంగరాగః

మూ. హరీతకీ లోధ్ర మరిష్టపత్రి చూతత్వచో దాడిమవల్కలఞ్చ
ఏషోఽఙ్గరాగః కథితోఽఙ్గనానాం*జఙ్ఘాకషాయశ్చనరాధిపానామ్. ౧౫

తా:—మేదోరోగమునందు కరకవలుపు, లొద్దుగపట్ట, వేపఇగుళ్ళు, మామిడిపట్ట, దానిమ్మపట్ట వీనినినూరి శరీరమునకు లేపనము చేసికొనవలయును. ఈ యంగరాగమును స్త్రీలుకూడ శరీరమునకు లేపనముచేసికొనినయెడల మేదస్సు తగ్గుటయేగాక మంచివర్ణము శరీరమునకు గలుగును. మఱియు రాజులు గుఱ్ఱములు మొదలగువానిపై స్వారిచేసినపిమ్మట పిక్కలకుకూడ ఈ అంగరాగమును లేపముచేసిన

మూ. ఫలత్రికం త్రికటుకం సతైలలవణాన్వితమ్
షణ్మాసాదుపయోగేనకఫమేదోఽనిలాపహమ్. ౧౬

తా:—త్రిఫలములు, త్రికటుకములు, సైంధవలవణము వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి తైలమునందుగలిపి ఆరుమాసములు సేవించినయెడల కఫము, మేదస్సు, వాతము ఇవినశించును

మూ. గుడూచీభద్రముస్తానాంప్రయోగస్త్రైఫలస్తథా
తక్రారిష్టప్రయోగశ్చప్రయోగోమాక్షికస్యచ. ౧౭

తా:—తిప్పతీగ, భద్రముస్తలు (పెద్దతుంగగడ్డలు), వీని చూర్ణమునుగాని త్రిఫలాచూర్ణమునుగాని, తక్రారిష్టమునుగాని, తేనెనుచేర్చిన చల్లనినీటినిగాని సేవించినయెడల మేహోరోగము నశించును.

## త్ర్యూషణాద్యంలోహమ్.

మూ. త్ర్యూషణం త్రిఫలా చవ్యం చిత్రికం బిడమాద్భిదమ్
బాకుచీ సైన్ధవక్షైచ్ఛవ సౌవర్చల మయోరజః. ౧౮
మాషమాత్ర మతశ్చూర్ణం లిహే దాజ్యమధుప్లుతమ్
అతిస్థౌల్య మిదం చూర్ణం నిహ న్త్యగ్నివివర్ధనమ్. ౧౯
మేదోఘ్నం మేహకుష్ఠఘ్నం శ్లేష్మవ్యాధి నిబర్హణమ్
నాహారేనియమ శ్చాత్ర విహారేవా విధీయతే
త్ర్యూషణాద్య మిదం చూర్ణం రసాయనమనుత్తమమ్. ౨౦

తా:—త్రికటుకములు, త్రిఫలములు, చవ్యము, చిత్రమూలము, బిడాలవణము, చవిటిఉప్పు, బావంచాలు, సైంధవలవణము, సౌవర్చలవణము వీనిచూర్ణములు, లోహభస్మము వీనిని ప్రత్యేకము సమభాగములుగ గ్రహించి ఒకటిగకలిపి మాష మెత్తు చూర్ణమును తేనె, నెయ్యి వీనితోకలిపి సేవించినయెడల అతిస్థౌల్యము, మేదస్సు, మేహము, కుష్ఠము, కఫవ్యాధులు ఇవి నశించును. అగ్నిదీప్తికలుగును. ఈత్ర్యూషణాదిలోహచూర్ణము ఉత్తమమైన రసాయనముగ నుండును. దీని ఆహారవిహారనియమము లేకనే సేవించదగును.

## నవకగుగ్గులుః.

మూ. వ్యోషాగ్నిముస్తాత్రిఫలావిడఙ్గైరుగ్గులుంసమమ్

తా:—త్రికటుకములు, చిత్రమూలము, తుంగగడ్డలు, త్రిఫలములు, వాయువిడంగములు వీని చూర్ణము ప్రత్యేక మొక్కొక్కభాగము, శుద్ధగుగ్గులు తొమ్మిదిభాగములు, వీనినన్నిటి నొకటిగచేర్చి నూర్దించి బలానుసారముగ సేవించినయెడల మేదస్సు, కఫవ్యాధులు, ఆమవాతము ఇవి నశించును.

## లేపోద్వర్తనే

మూ. హితో మోచరసోయుక్తశ్చూర్ణై రుదధిఫేనజైః
ప్రలేపేన నిహన్త్యాశు దేహదౌర్గన్ధ్యముత్కటమ్. ౧౨

తా:—బూరుగబంక, సముద్రపునురుగు వీని చూర్ణమును శరీరముపై లేపము చేసినయెడల మేదోదోషమువలనగలిగిన శరీరదుర్గంధము నశించును.

మూ. వాసాదలరసాలేపాచ్ఛఙ్ఖచూర్ణావచూర్ణితాత్
బిల్వపత్రరసో వాఽపి గాత్రదౌర్గన్ధ్యనాశనః. ౧౩

తా:—శంఖచూర్ణమును అడ్డసరపాకురసమునందుకలిపి శరీరముపై లేపనము చేసినను, మారేడు ఆకులరసమును శరీరముపై లేపము చేసినను మేదస్సువలనగలిగిన శరీర దౌర్గంధ్యము నశించును.

మూ. హరీతకీంతు సంపిష్య గాత్రముద్వర్తయేన్నరః
పశ్చాత్స్నానం ప్రకుర్వీత దేహస్వేదప్రశాన్తయే. ౧౪

తా:—కరకవలుపు చూర్ణముతో శరీరముపై నలుగుపెట్టించుకొని స్నానము చేసినయెడల మేదోరోగమునందు వెడలు అధికమైన చెమట నశించును.

మూ. చన్దనం శీతలం లోధ్రం శిరీషోశీరకేసరైః
ఉద్వర్తనం భవేద్గ్రీష్మే స్వేదోద్గమనివారణమ్. ౧౫

తా:—గ్రీష్మకాలమునందు పచ్చకర్పూరము, చందనము, లొద్దుగపట్ట, దిరిశినపుపట్ట, వట్టివేళ్ళు, నాగకేసరాలు వీని చూర్ణముచే శరీరముపై నుద్వర్తనము చేసికొనినయెడల అతిస్వేదము నివర్తించును.

మూ. బబ్బూలస్యదలైః స్సమ్యగ్వారిణాపరిపేషితైః
గాత్రముద్వర్తయేత్పశ్చాద్ధరీతక్యా సుపిష్టయా. ౧౬

తా:—తుమ్మ ఆకును నీటితో నూరి శరీరముపై పూసికొని మరల కరకవలుపు చూర్ణముతో నలుగు పెట్టించుకొని స్నానము చేసినయెడల అధికముగ వెడలు చెమట నివర్తించును.

మూ. జమ్బూదలార్జున తరుప్రసవైస్సకుష్ఠై
రుద్వర్తనం ప్రకురుతే ప్రతివాసరం యః
ప్రస్వేదబిన్దుకణికానికరానుషఙ్గా
ద్దుర్గన్ధతా వపుషి తస్య పదం న ధత్తే. ౨౮

తా:—నేరేడు ఇగుళ్ళు, మద్దిపూలు, చెంగల్వకోష్టు వీని చూర్ణముతో ప్రతిదినము నలుగు పెట్టించుకొనుచుండినయెడల అధికముగ వెడలు చెమటవలనకలుగు దుర్గంధము నశించును.

మూ. శిరీషలామజ్జక హేమలోధ్రై స్త్వగ్దోషసంస్వేదహరః ప్రఘర్షః
ప్రియఙ్గులోధ్రాభయచన్దనానాం శరీరదౌర్గన్ధ్యహరః ప్రదిష్టః. ౨౯

తా:—దిరిశెనపుపట్ట, వట్టివేరు, నాగకేసరాలు, లొద్దుగపట్ట వీని చూర్ణముతో శరీరముపై ఉద్వర్తనము చేసికొనినయెడల చర్మదోషములు అతిస్వేదము ఇవి నశించును. ప్రేంకణము, లొద్దుగపట్ట, కరకవలుపు, చందనము వీని చూర్ణముతో నలుగు పెట్టుకొనినయెడల శరీరదుర్గంధము నశించును.

## త్రిఫలాద్యం తైలమ్ వృన్దాత్.

మూ. త్రిఫలాతివిషా మూర్వా త్రివృచ్చిత్రక వాసకైః
నిమ్బారగ్వధ షడ్గ్రన్థా సప్తపర్ణ నిశాద్వయైః. ౩౦
గుడూచీన్ద్రయవాకృష్ణా కుష్ఠసర్షపనాగరైః
తైలమేభిస్సమం పక్వం సురసాదిరసప్లుతమ్. ౩౧
పానాభ్యఙ్జనగణ్డూషనస్యవస్తిషుయోజితమ్
స్థూలతాలస్యకణ్డ్వాదీఞ్జయేత్కఫకృతాన్గదాన్. ౩౨

తా:—త్రిఫలములు, అతివస, చాగవేరు, తెగడ, చిత్రమూలము, అడ్డసరము, వేపపట్ట, రేలపట్ట, వస, ఏడాకులపొన్న, పసుపు, మానిపసుపు, తిప్పతీగ, కొడిశపాలగింజలు, పిప్పళ్ళు, చెంగల్వకోష్టు, ఆవాలు, శుంఠి వీనిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు తిలతైలమును, తైలమునకు నాలుగింతలు సురసాదిగణద్రవ్యకషాయమును చేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి పానము, అభ్యంజనము, గం

మరువము, ఎలుకచెవిఆకు, కట్ఫలము, కసివింద, తుమ్మి, చాతరాసి, గంటుభారంగి కాముక (బండి గురిగింజ) కాచిఆకు, బోడతరము, విషముష్టి, కామంచిగడ్డి, జటామాంసి ఇవి మరసాదిగణమనబడును.

## మహాసుగన్ధితైలమ్

మూ. చన్దనం కుఙ్కుమోశీరం ప్రియఙ్గు శటి రోచనమ్
తురుష్కాగురు కస్తూరీ కర్పూరో జాతిపత్రికా. ౩౩
జాతీ కక్కోల పూగానాం లవఙ్గస్య ఫలానిచ
నలికా నలదం కుష్ఠం హరేణుం తగరం ప్లవమ్. ౩౪
నఖం వ్యాఘ్రనఖం స్పృక్కా బాలో దమనకం తథా
ప్రపౌణ్డరీకం కర్పూరం సమాంశై శ్శాణమాత్రికై:. ౩౫
మహాసుగన్ధి ఇత్యేతత్తైలప్రస్థేన సాధయేత్
ప్రస్వేద మల దౌర్గన్ధ్య కణ్డూ కుష్ఠహరం పరమ్. ౩౬
అనేనాభ్యక్తగాత్రస్తు వృద్ధ స్సప్తతికోఽపివా
యువా భవతి శుక్రాఢ్య: స్త్రీణామత్యన్తవల్లభ:. ౩౭
సుభగో దర్శనీయశ్చ గచ్ఛేద్దైవ ప్రమదాశతమ్
వన్ధ్యాఽపి లభతేగర్భం షణ్డోఽపి పురుషాయతే
అపుత్ర: పుత్రమాప్నోతి జీవేచ్చ శరదాంశతమ్. ౩౮

తా:—చందనము, కుంకుమపువ్వు, వట్టివేరు, ప్రేంకణము, కచోరాలు, గోరోచనము, శిలారసము, అగరు, కస్తూరి, పచ్చకర్పూరము, జాపత్రి, జాజికాయలు, తక్కోలాలు, వక్కలు, లవంగాలు, కిక్కిసగడ్డి, పచ్చనివర్ణముగల వట్టివేరు, చెంగల్వకోష్టు, రేణుకలు, గ్రంధితగరము, తుంగగడ్డలు, నఖముచిప్పలు, వ్యాఘ్రనఖము, స్పృక్కయను సుగంధ ద్రవ్యము, కురువేరు, దమనము, మెట్టతామరదుంప, గంట్లకచోరాలు వీనిని ప్రత్యేకముకశాణమెత్తు గ్రహించి కల్కముచేసి ఒకప్రస్థము తిలతైలము, నాలుగు ప్రస్థముల నీరును చేర్చి తైలపక్వముగకాచి శరీరముపై లేపనముచేసికొనినయెడల అతిస్వేదము. శరీరదౌర్గంధ్యము, శరీరమాలిన్యము, దురద, కుష్ఠము ఇవినశించును. మఱియు నీమహాసుగంధి తైలముచే నభ్యంగముచేసికొనినయెడల డెబ్బదిసంవత్సరముల వృద్ధుడైనను యౌవనవంతుడుగను, శుక్రవృద్ధికలవాడుగ కామినీప్రియుడుగను, మనోజ్ఞరూపముగలవాడుగను, నూర్గురు స్త్రీలతో రమించు శక్తిగలవాడుగను అగును. మఱియు నీతైలాభ్యంగమువలన గొడ్రాలికసైతము గర్భముకలుగును. నపుంసకుడుసైతము

మూ. రసభస్మవల్లమాత్రం లీఢ్వా మధునా పిబేదనుక్షౌద్రమ్
కోష్ణామ్బునా సమేతం స్థౌల్యం మేదఃకృతం జయతి. ౩౯

తా:—వల్ల మెత్తు రసభస్మమునుగాని రససిందూరమునుగాని తేనెతో సేవించి వెంటనే నులి వెచ్చని నీటిలో తేనెనుకలిపి త్రాగినయెడల మేదోవృద్ధివలన కలిగిన స్థౌల్యము నశించును.

## త్రిమూర్తిరసః

మూ. సూతగన్ధ మయోభస్మ సమం సమ్మేల్య భావయేత్
నిర్గుణ్డీపత్రతోయేన ముసలీకన్దవారిణా. ౪౦
తత స్సిద్ధమముం మాషమాత్రం రసమనుత్తమమ్.
లోధ్రక్షౌద్రేణ చాశ్నీయాచ్చూర్ణమేషాం పిచూన్మితమ్. ౪౧
షట్కటు త్రిఫలా పఞ్చలవణావల్గుజస్యతత్
మేదశ్శోథాగ్నిమాన్ద్యామవాతశ్లేష్మగదప్రణుత్. ౪౨

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, లోహభస్మము వీనిని సమభాగములుగగ్రహించి ముందు రసగంధకములను కజ్జలిచేసి పిమ్మట లోహభస్మమునుకలిపి వావిలాకురసముతో నొకదినము నేలతాడి గడ్డలరసముతో నొకదినము భావనలుచేసి యొంమకొనవలయును. తరువాత లొద్దుగపట్ట, పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, మిరియాలు, త్రిఫలములు, పంచలవణములు, బావంచాలు వీనిని ప్రత్యేకము సమభాగములుగ్రహించి చూర్ణించి వస్త్రగాలితముచేసి ఈ చూర్ణము కర్షమెత్తు పైఔషధమును మాషప్రమాణమును గ్రహించి ఈ రెంటిని కలిపి తేనెతో సేవించినయెడల మేహోరోగము, వాపు, అగ్నిమాంద్యము, ఆమవాతము, కఫరోగములు ఇవి నశించును. మూలమునందుచెప్పబడిన మోదుతాయెక్కువగ కనబట్టుచున్నది. కాబట్టి ఔషధము రెండు గురిగింజలయెత్తును చూర్ణము మూడుమాషములయెత్తును గ్రహించుట యుక్తము.

## బడబాగ్నిరసః

మూ. శుద్ధసూతం మృతంతామ్రం తాలం బోలం సమంసమమ్
అర్కక్షీరై ర్దినం మర్ద్యం క్షౌద్రైర్లేహ్యాం ద్విగుఞ్జకమ్. ౪౩

ములుగ గ్రహించి జిల్లేడుపాలతో నొకదినము బాగుగమర్దించి రెండు గురిగింజల ప్రమాణము ఔషధమును తేనెతో సేవించి వెంటనే ఒకపలము చల్లనినీళ్ళను, ఒకపలము తేనెను ఒకటిగకలిపి అనుపానముగ త్రాగ వలయును. ఇది సర్వాంగస్థౌల్యమును, ఉదరవృద్ధిని పోగొట్టును. దీనిని బడబాగ్నిరసమనియెదరు.

## మేదోరోగేపథ్యాపథ్యమ్.

మూ. పురాణశాలయో ముద్గ కులత్థోద్దాలకోద్రవాః
లేఖనావస్తయశ్చైవ సేవ్యా మేదస్వినాసదా. ౮౫
శ్రమచిన్తావ్యవాయాధ్వ క్షౌద్రజాగరణప్రియః
హన్త్యవశ్యమతిస్థౌల్యం యవశ్యామాకభోజనః. ౮౬

తా:—ప్రాతబియ్యము, పెసలు, ఉలవలు, అడవిఆరుకలు, ఆరుకలు, లేఖనవస్తిప్రయోగము, దేహపరిశ్రమ, చింత, మైథునము, దారినడచుట, తేనె, జాగరణము, యవలు, చామలు ఇవి అతి స్థౌల్యమును తప్పక పోగొట్టును.

మూ. అస్వప్నంచ వ్యవాయంచ వ్యాయామం చిన్తనానిచ
స్థౌల్యమిచ్ఛన్పరిత్యక్తుం క్రమేణైవం ప్రవర్ధయేత్. ౮౭

తా:—స్థూలత్వమును పోగొట్టుకొనగోరు మనుజుడు నిదుర మేల్కొనియుండుట, మైథునము, దేహపరిశ్రమ, చింత వీనిని ఆచరించుచుండవలయును.

---

# ఉదరనిదానప్రారమ్భః

మూ. రోగాస్సర్వేపిమన్దేఽగ్నౌ సుతరాముదరాణిచ
అజీర్ణాన్మలినైశ్చాన్నైర్జాయన్తే మలసఞ్చయాత్. ౧

తా:—అగ్నిమాంద్యము, అజీర్ణము, మలినములగు అన్నపానములను సేవించుట, పురీషాదిమలములు వాతాదిదోషములు ఇవి వృద్ధిబొందుట అను కారణములవలన సమస్తవ్యాధులును, అందు ముఖ్యముగ ఉదరవ్యాధులును జనించుచున్నవి.

మూ. అతిసఞ్చితదోషాణాం పాపంకర్మచకుర్వతామ్

తా:—వాతాదిదోషములు వృద్ధిఁబొందిన వారికిని, పాపకార్యములు చేయువారికిని, ముఖ్యముగ అగ్నిమాంద్యము గలవారికిని ఉదరవ్యాధులు జనించుచున్నవి.

## ఉదరపూర్వరూపమ్ (సుశ్రుతాత్)

మూ. తత్పూర్వరూపం బలవర్ణకాంక్షా వలీవినాశో జఠరేపిరాజ్యః
జీర్ణాపరిజ్ఞాన విదాహవత్యో వస్తౌరుజః పాదగతశ్చశోఫః. 3

ఆహారకాంక్ష ఇవి నశించుట

తా:—శరీరమునకు బలము వర్ణము ~~కలుగవలయునని కోరికజనించుట~~, పొట్టపై ముడుతలు నశించుట, ఉదరముపై రేఖలేర్పడుట, ఆహారము జీర్ణమైనదని తెలియకుండుట, పొత్తిపొట్టయందుమంటతోకూడిన నొప్పికలుగుట, పాదములయందు వాపుజనించుట, ఈ లక్షణములు ఉదరవ్యాధికి పూర్వరూపములని యెఱుంగవలయును.

## ఉదరసంప్రాప్తిమాహ

మూ: రుద్ధ్వాస్వేదామ్బువాహీని దోషాస్స్రోతాంసిసంచితాః
ప్రాణాగ్న్యపానాన్సన్దూష్య జనయన్త్యుదరం నృణామ్. ౪

తా:—వృద్ధినొందిన వాతాదిదోషములు శరీరమునందలి చెమటను, జలమునువహించు స్రోతస్సులను అడ్డగించి ప్రాణవాతమును, అగ్నిని, అపానవాతమును చెరచి మానవులకు ఉదరవ్యాధిని కలిగించుచున్నవి.

## ఉదరస్యసామాన్యలక్షణమాహ

మూ. ఆధ్మానం గమనేఽశక్తి ర్దౌర్బల్యం దుర్బలాగ్నితా
శోఫస్సదన మఙ్గానాం సఙ్గోవాతపురీషయోః
దాహస్తన్ద్రాచ సర్వేషు జఠరేషు భవన్తిహి. ౫

తా:—కడుపుబ్బరము, నడుచుటకు శక్తిలేకుండుట, శరీరదౌర్బల్యము, అగ్నిదౌర్బల్యము, వాపు, శరీరావయవములు కృశించుట, అపానవాతము పురీషము ఇవి బంధింపబడుట, తాపము, కునికిపాటు ఈలక్షణములు ఉదర రోగములన్నిటియందును జనించును.

## ఉదరాణాంసఙ్ఖ్యా.

అను యెనిమిదింటిచే జనించుటంజేసి ఉదరరోగను లెనిమిది విధములుగనుండును. వానిలక్షణములను వివరించెదను.

వాతోదరలక్షణమాహ

మూ. తత్ర వాతోదరే శోఫః పాణిపన్నాభికుక్షిషు
కుక్షిపార్శ్వోదరకటీ పృష్ఠరుక్పర్వభేదనమ్. ౭
శుష్కకాసోఽఙ్గమర్దోఽధోగురుతామలసఙ్గ్రహః
శ్యావారుణత్వగాదిత్వ మకస్మాద్వృద్ధిహ్రాసవత్. ౮
సతోదభేద ముదరం తనుకృష్ణశిరాతతమ్
ఆధ్మాతదృతివచ్ఛబ్ద మాహతం ప్రకరోతిచ
వాయుశ్చాత్ర సరుక్ఛబ్దో విచరేత్సర్వతోగతిః. ౯

తా:—వాతోదరమునందు హస్తములు పాదములు నాభి కుక్షి వీనియందు వాపుకలుగుట, కుక్షి పార్శ్వములు, ఉదరము, నడుము, కటి, వీపు వీనియందునొప్పి, వ్రేళ్ళగణుపులయందు పగులగొట్టిన టులవేదన, పొడిదగ్గు, ఒడలునిరుపు, శరీరముయొక్క క్రిందిభాగము బరువుగనుండుట, మలబంధము, చర్మము, గోళ్ళు, నేత్రములు, మొదలగునవి నలుపు యెఱుపు కలిసినవర్ణము కలిగియుండుట, ఉదరము అకారణముగ వృద్ధినొంది వెంటనే తగ్గుచుండుట ఉదరమునందు సూదులతో పొడిచినటులను,గొడ్డలితో పగులగొట్టినటులను ఉండుట, సూక్ష్మములును నల్లనివియునగు సిరలచే ఉదరము ఆవరింపబడియుండుట, ఉదరముపై తట్టినయెడల నీటితోనిండినతిత్తివలె శబ్దముగలుగుట, వాతముశబ్దముతోడను నొప్పితోడను కూడిఉదరమునందంతటను వ్యాపించుచుండుట అనులక్షణములు కలుగును.

పిత్తోదరమాహ

మూ. పిత్తోదరే జ్వరో మూర్ఛా దాహస్తృట్కటుకాస్యతా
భ్రమోఽతిసారః పీతత్వం త్వగాదా వుదరంహరిత్. ౧౦
పీతతామ్రశిరానద్ధం సస్వేదంసోష్మదహ్యతే
ధూమాయతే మృదుస్పర్శం క్షిప్రపాకం ప్రదూయతే. ౧౧

తా:—పిత్తజోదరమునందు జ్వరము. మూర్ఛ, తాపము, దప్పి, నోరుచేదుగనుండుట, భ్రమ, అతిసారము, చర్మము, గోళ్ళుమొదలగునవి పచ్చగనుండుట, ఉదరము హరిత (ఆకుపచ్చ) వర్ణముగనుండుట, ఉదరముపై పచ్చనివియు, ఎఱ్ఱనివియునగు సిరలువ్యాపించియుండుట, ఉదరము చెమటతోకూడి

## శ్లేష్మోదరమాహ

మూ. శ్లేష్మోదరేఽఙ్గసదనం స్వాప శ్శ్వయథుగౌరవమ్
నిద్రోత్క్లేశోఽరుచి శ్శ్వాసః కాస శ్శుక్లత్వగాదితా. ౧౨
ఉదరంస్తిమితం స్నిగ్ధం శుక్లరాజీతతంమహత్
చిరాభివృద్ధి కఠినం శీతస్పర్శంగురుస్థిరమ్. ౧౩

తా:—శ్లేష్మోదరమునందు శరీరముకృశించుట, స్పర్శజ్ఞానమునశించుట, వాపు, శరీరముబరువుగ నుండుట, అతినిద్ర, వాంతివచ్చినటులుండుట, అరుచి, శ్వాస, కాస, చర్మము, గోళ్ళు, నేత్రములు మొదలగునవి తెల్లగనుండుట, ఉదరము నిశ్చలముగను, స్నిగ్ధముగను, తెల్లనిరేఖలుగలదిగను, గొప్పది గను ఉండుట, చిరకాలమునకు వృద్ధినొందుట, మిక్కిలి కఠినముగనుండుట, స్పృశించినపుడు చల్లగనుండు ట, బరువుగను, స్థిరముగను ఉండుట అనులక్షణములు కలుగును.

## సన్నిపాతోదరమాహ

మూ. స్త్రియోఽన్నపానంనఖరోమమూత్రవిడార్తవైర్యుక్తమసాధువృత్తాః
యస్మై ప్రయచ్ఛన్త్యరయో గరాంశ్చ దుష్టామ్బు దూషీవిషసేవనాద్వా.
తేనాశురక్తం కుపితాశ్చదోషాః కుర్యుస్సుఘోరంజఠరం త్రిలిఙ్గమ్
తచ్ఛీతవాతాతపదుర్దినేషు విశేషతః కుప్యతి దహ్యతేచ. ౧౫
సచాతురో మూర్ఛతి సప్రసక్తం పాణ్డుః కృశశ్శుష్యతి తృష్ణయాచ
దూష్యోదరం కీర్తిత మేతదేవ ప్లీహోదరం కీర్తయతోనిబోధ. ౧౬

తా:—దుష్టస్త్రీలచే నఖములు, వెంట్రుకలు, మూత్రము, మలము, బుతురక్తము వీనిని కలిపిపెట్టబడిన అన్నపానములను భుజించుట, శత్రువులుపెట్టిన కృత్రిమవిషమును భుజించుట, విషదుష్టమగు నీటినిత్రాగుట, దూషీవిషమును సేవించుట అనుకారణములవలన వాతాదిదోషములు ప్రకో పించి రక్తమును దుష్టముగజేసి మిక్కిలిభయంకరమగు దోషత్రయలక్షణములతోకూడిన ఉదరవ్యాధిని కలిగించుచున్నవి. ఈసన్నిపాతోదరము చలిగాలితగులునపుడును, ఎండకాలమునందును, మేఘాచ్ఛాదిత ముగనుండు దినములందును మిక్కిలిప్రకోపించి తాపమును కలిగించును. ఈరోగముగలమనుజుడు మూర్ఛ నొందుట, పాలిపోవుట, కృశించుట, దప్పిచేనోరెండుట అను లక్షణములు గలవాడుగ నుండును. దీనికే దూష్యోదరమనియు నామాంతరముగలదు.

ప్లీహాభివృద్ధిం కురుతః ప్రవృద్ధః ప్లీహేతి తమతిజ్ఞాః వదన్తి
తద్వామపార్శ్వే పరివృద్ధిమేతి విశేషత స్సీదతి చాతురోఽత్ర. ౧౮

మన్దజ్వరాగ్నిః కఫపిత్తలిఙ్గై రుపద్రుతః క్షీణబలోఽతిపాణ్డుః
సవ్యాన్యపార్శ్వే యకృతి ప్రదుష్టే జ్ఞేయం యకృద్దాల్యుదరం తదేవ. ౧౯

తా:—విదాహమును కలిగించు పదార్థములు, స్రోతోబంధమును కలిగించు జిడ్డుగల పదార్థములు వీని నధికముగ భుజించు మనుజునికి రక్తము, కఫము మిగులదుష్టములై వృద్ధినొంది ప్లీహమును వృద్ధినొందించును. దీనిని ప్లీహోదరమని వచించెదరు. ఈ వ్యాధియందు ఎడమప్రక్కన ఉదరము వృద్ధియగుట ఎడమప్రక్క తాకినను రోగి విశేషముగ బాధనొందుట, స్వల్పమైన జ్వరము, అగ్నిమాంద్యము, కఫపిత్తలక్షణములు కలిగియుండుట, బలము క్షీణించుట, పాండువు ఈ లక్షణములు కలుగును. ఈ లక్షణములనే కలిగియుండి కుడిప్రక్కన యకృత్తు వృద్ధినొందెనేని యకృద్దాల్యుదరమని యెరుంగునది.

కఫజప్లీహోదరము.

మూ. ప్లీహా నిర్వేదనః శ్వేతః కఠినః స్థూలపవచ
మహాపరిగ్రహశ్శీత శ్లేష్మసమ్భవ ఇష్యతే. ౨౦

తా:—ప్లీహము బాధలేనిదిగను, తెల్లగను, కఠినముగను, స్థూలముగను, మిక్కిలి వృద్ధినొందినదిగను నుండెనేని శీతమువలనను కఫమువలనను జనించినదని యెరుంగవలయును.

పిత్తజప్లీహోదరము.

మూ. సజ్వరస్సపిపాసశ్చ స్వేదన స్తీవ్రవేదనః
పీతగాత్రో విశేషేణ ప్లీహా పైత్తిక ఉచ్యతే. ౨౧

తా:—జ్వరము, దప్పి, చెమటబట్టుట, తీవ్రమైన వేదనజనించుట, ముఖ్యముగ శరీరము పచ్చగనుండుట ఈలక్షణములుగలది పిత్తజప్లీహారోగమని యెఱుంగునది.

వాతికప్లీహోదరము.

మూ. నిత్యమానద్ధకోష్ఠశ్చ నిత్యోదావర్త పీడితః
వేదనాభిఃపరీతశ్చ ప్లీహా వాతిక ఉచ్యతే. ౨౨

... ఎల్లప్పుడు ఉదావర్తము కలిగియుండుట,

మూ. క్లమోఽతిదాహస్సమ్మోహోవైవర్ణ్యం గాత్రగౌరవమ్
రక్తోదరం భ్రమో మూర్ఛా జ్ఞేయంరక్తజలక్షణమ్
త్రయాణామపిరూపాణి ప్లీహ్న్యసాధ్యే భవన్తిహి. ౧౩

తా:—బడలిక, మిక్కిలితాపము, ఇంద్రియజ్ఞానము నశించుట, శరీరవర్ణముమారుట, శరీరము బరువుగనుండుట, భ్రమ, మూర్ఛ ఈ లక్షణములుగలది రక్తజప్లీహరోగమని యెఱుంగునది. వాతాది దోషములకు ప్రత్యేకముగ జెప్పబడిన లక్షణములన్నియు నుండెనేని అట్టిప్లీహరోగము అసాధ్యమని తెలియవలయును.

ఉదరేదోషసమ్బన్ధమాహ

మూ. ఉదావర్తరుజానాహైః మోహతృడ్దహనజ్వరైః
గౌరవారుచికాఠిన్యై ర్విద్యాత్తత్రమలాన్క్రమాత్. ౧౪

తా:—ప్లీహోదరమునందు ఉదావర్తము, నొప్పి, కడుపుబ్బరము ఈ లక్షణములు జనించెనేని వాతికప్లీహోదరమనియు, మోహము, దప్పి, తాపము, జ్వరము ఈలక్షణములు జనించెనేని పిత్తజప్లీహోదరమనియు, గురుత్వము, అరుచి, కాఠిన్యము, ఈలక్షణములు జనించెనేని కఫజప్లీహోదరమనియు యెఱుంగవలయును.

బద్ధగుదోదరమాహ

మూ. యస్యాన్త్రమన్నైరుపలేపిభిర్వా వాలాశ్మభిర్వా పిహితంయథావత్
సఞ్చీయతేతస్యమలస్సదోషశ్శనైశ్శనై స్సఙ్కరవచ్చనాడ్యామ్. ౧౫
నిరుధ్యతే తస్యగుదేపురీషం నిరేతికృచ్ఛాదపి చాల్పమల్పమ్
హృన్నాభిమధ్యే పరివృద్ధిమేతి తస్యోదరం బద్ధగుదంవదన్తి. ౧౬
ఏతద్బద్ధోదరంతేన స్యుర్దాహజ్వరతృడ్భ్రమాః
కాసశ్వాసోరుసదనం రుగ్ఘృన్నాభిశిరస్సుచ. ౧౭
మలసఙ్గోఽరుచిశ్ఛర్ది రుదరంమూఢమారుతమ్
స్థిరంనీలారుణశిరా రోమరాజివిరాజితమ్
నాభేరుపరిచప్రాయో గోపుచ్ఛాకృతిజాయతే. ౧౮

మలములు నానాట వృద్ధినొంది మలవహ స్రోతస్సునందుజేరి పురీషమును వెడలనీయక అడ్డగించును. లేక కొంచెము కొంచెముగనైనను వెడలునటులజేయును. అందువలన హృదయమునకును నాభికిని మధ్యప్రదేశమునందు ఉదరము వృద్ధిపొందును. దీనిని బద్ధగుదోదరమని వచించెదరు. ఈవ్యాధియందు తాపము, జ్వరము, దప్పి, భ్రమ, కాస, శ్వాస, తొడలుకృశించుట, హృదయమునందును, నాభియందును, శిరస్సునందును నొప్పి, మలబంధము, అరుచి, వాంతి, వాతము ఉదరమునందే సంచరించుచుండుట, ఉదరము స్థిరముగను, నల్లనివియు, ఎఱ్ఱనివియునగు సిరలచేతను రోమరాజి చేతను వ్యాప్తమైయుండుట, నాభికి పై భాగమున గోపుచ్ఛాకృతిగనుండుట అను లక్షణములు కలుగును.

## క్షతోదరమాహ.

మూ. శల్యంతథాఽన్నోపహితం యదన్త్రంభుక్తం భినత్త్యాగత మన్యథావా
తస్మాత్స్రుతోన్త్రాత్సలిల ప్రకాశః స్రావస్స్రవేద్వై గుదతస్తుభూయః.
నాభేరధశ్చోదరమేతివృద్ధిం నిస్తుద్యతేఽతీవ విదాల్యతేచ
ఏతత్పరిస్రావ్యుదరంప్రదిష్టందకోదరంకీర్తయతో నిబోధ. ౩౦

తా:—ముండ్లు, రాళ్ళు మొదలగువానితోగూడిన అన్నమును భుజించుటచే ఆశల్యములు అంత్రమును భేదించును అంతట అట్లుభేదింపబడిన అంత్రమునుండి నీటితో సమానమైన స్రావము గుదద్వారమునుండి బయటకు వెడలుచుండును అందువలన నాభికిక్రింద ఉదరము వృద్ధినొంది సూదులచే పొడిచినటులను చీల్చినటులను మిక్కుటమైన బాధకలుగును. దీనిని క్షతోదరమనియు, పరిస్రావ్యుదరమనియు వచించెదరు.

## ఉదకోదరమాహ.

మూ. యః స్నేహపీతోఽప్యనువాసితోవా వాన్తో విరిక్తోప్యథవా నిరూఢః
పిబేజ్జలం శీతలమాశుతస్య స్రోతాంసిదుష్యన్తిహి తద్వహాని. ౩౧
స్నేహోపలిప్తేష్వథవాపితేషు దకోదరం పూర్వవదభ్యుపైతి
స్నిగ్ధంమహత్తత్పరివృత్తనాభి సమాతతం పూర్ణమివామ్బునాచ
యథాదృతిఃక్షుభ్యతి కమ్పతేచ శబ్దాయతే చాప్యుదకోదరంతత్. ౩౨

తా:—స్నేహపానము, అనువాసనవస్తి, వమనము, విరేచనము, నిరూహవస్తి అను చికిత్సలలో దేనినేనిచేసికొని వెంటనే చల్లనినీటిని ఎక్కువత్రాగినయెడల జలవహములగు స్రోతస్సులన్నియు దూషింపబడి ఉపస్నేహన్యాయమునను సరించి స్రవించు అన్నరసముతోకూడియుండుటచేక్షతోదరము నందువలె ఉదరము నానాటవృద్ధినొందును, దీని ఉదకోదరమనియెదరు. ఈవ్యాధియందు ఉదరము నూనెపూసినటుల నిగనిగలాడుట, పెద్దదిగను, నాభిచుట్టును ఆవరించి నీటిచేనిండినటులనుండుట, నీటి

**మూ.** జన్మనై వోదరంసర్వం ప్రాయః కృచ్ఛ్రతమంమతమ్
బలినస్తదజాతాంబు యత్నాత్సాధ్యం నవోత్థితమ్. 33

తా:—ప్రాయికముగ నుదరవ్యాధులన్నియు స్వభావముచేతనే మిక్కిలి కష్టసాధ్యములుగ నుండును. అందు బలముగలవానికి నూతనముగజనించి జలముచేరనుండకుండు ఉదరము ప్రయత్నముచే సాధింపతగియుండును.

**మూ.** అశోఫమరుణాభాసం సశబ్దం నాతిభారికమ్
సదాగుడగుడాయుక్తం శిరాజాలగవాక్షితమ్. 3౪

నాభింవిష్టభ్యవాయుస్తు వేగంకృత్వాప్రణశ్యతి
హృద్వంక్షణకటీనాభి గుదంప్రత్యేకశూలినః. 3౫

కర్కశంసృజతేవాతం నాతిమన్దేచపావకే
లాలయావిరసేచాస్యే మూత్రేఽల్పేసంహతేవిశి. 3౬

అజాతోదకమిత్యేతై ర్వ్యక్తైర్విజ్ఞాయలక్షణైః
ఉపక్రమేద్భిషగ్దోష బలకాలవిశేషవిత్. 3౭

తా:—వాపులేకుండుట, ఉదరము ఎఱ్ఱగనుండుట, శబ్దముతోకూడియుండుట, కొంచెము బరువుకలిగియుండుట, ఎల్లప్పుడు గుడగుడమను శబ్దముకలిగియుండుట, సిరాజాలముచే గవాక్షములు గన్పట్టుట, నాభిప్రదేశమున వాతము పట్టుపట్టినటులుండి మరల శమించుట, హృదయము, నాభి, గజ్జలు, కటి, గుదము వీనియందు శూలకలుగుట, అపానవాతము కర్కశముగ వెడలుట, కొంచెముగ అగ్నిమాంద్యము గలుగుట, జొల్లుచే నోటికి రుచితెలయకుండుట. మూత్రము అల్పముగ వెడలుట, మలము ఉండలుగట్టుట ఈలక్షణములచే జలముచేరని ఉదరము నెరింగి దోషము, బలము, కాలము మొదలగు వాని ననుసరించి బుద్ధిమంతుడగు వైద్యుడు చికిత్స జేయువలయును.

**మూ.** కుక్షేర్వృద్ధిశ్చాతిమాత్రం శిరాన్తర్ధానమేవచ
ఉదపూర్ణదృతిక్షోభస్పర్శః జాతోదకంభవేత్. 3౮

తా:—కుక్షి మిక్కిలి వృద్ధినొందుట, సిరలు కనబడకుండుట, చేతితో తాకినపుడు జలముచే

మూ. పక్షాద్బద్ధగుదంతూర్ధ్వం సర్వంజాతోదకంతథా
పాయోభవత్యభావాయ ఛిద్రాన్త్రముదరంనృణామ్. ౩౯

తా:—బద్ధగుదోదరము జనించినపిమ్మట చికిత్సచేయక పదునైదు దినములుగడచెనేని అసాధ్యమగును. మఱియు జలముచేరిన ఉదరములన్నియును, ఛిద్రాంత్రోదరమునుకూడ అసాధ్యములుగ నుండును.

మూ. శూనాక్షం కుటిలోపస్థ ముపక్లిన్నతనుత్వచమ్
బలశోణితమాంసాగ్నిపరిక్షీణఞ్చ వర్జయేత్. ౪౦
పార్శ్వభఙ్గాన్నవిద్వేష శోఫాతీసారపీడితమ్
విరిక్తఞ్చాప్యుదరిణం పూర్యమాణం వివర్జయేత్. ౪౧

తా:—కన్నులువాచియున్నను, శిశ్నమువంకరగనున్నను, చర్మముతడిసినటులున్నను, బలము, రక్తము, మాంసము, జఠరాగ్ని ఇవినశించియున్నను, ఇరుప్రక్కలయందు నొప్పి, అన్నద్వేషము, శోఫ, అతిసారము, విరేచనము చేయించినను ఉదరము మాటికి మాటికి జలముచే నిండుచుండుట ఈ లక్షణములుకలిగియున్నను ఉదరవ్యాధిగల మనుజుడు జీవించడు. కాబట్టి అట్టివానికి చికిత్సచేయక వదలిపెట్టవలయును.

మూ. తత్రపృథగ్దోషైర్వాతపిత్తకఫైస్సన్నిపాతేనైకం,
ప్లీహోదరం, బద్ధోదరం, క్షతోదరం, జలోదరమితి సంజ్ఞాభవన్తి,
తేష్వసాధ్యం బద్ధగుదం, పరిస్రావిచ, షడవశిష్టానికృచ్ఛ్రసాధ్యాని,
సర్వాణ్యేవచ ప్రత్యాఖ్యాయోపక్రమేత్,
తేషామాద్యశ్చతుర్వర్గో భేషజసాధ్యః,
ఉత్తరశ్శస్త్రసాధ్యః కాలప్రకర్షాత్సర్వాణ్యేవ
శస్త్రసాధ్యానిభవన్తి వర్జయితవ్యానివా. ౪౨

తా:—వాతోదరము. పిత్తోదరము, కఫోదరము, సన్నిపాతోదరము, ప్లీహోదరము, బద్ధగుదోదరము, క్షతోదరము, జలోదరము అను యెనిమిదివిధములగు ఉదరవ్యాధులలో బద్ధగుదోదరము, క్షతోదరము ఇవి అసాధ్యములుగనుండును. తక్కిన ఆరుఉదరములు కష్టసాధ్యములుగనుండును. కాబట్టి వైద్యుడు వీనినికూడ అచికిత్స్యములనిచెప్పి చికిత్సచేయుటకు పూనుకొనవలయును. ఉదరవ్యాధులలో మొదటినాలుగింటి వాత పిత్త కఫ సన్నిపాతోదరములు నాలుగును భేషజసాధ్యములుగనుండును.

మూ. స్థిరాదిసర్పిషఃపానం స్వేదం స్నేహవిరేచనమ్. ౪౩
వేష్టనంవాససాగ్లానౌ శాల్వణేనోపనాహనమ్
పేయాయూషరసాన్నఞ్చ మోజ్యంవాతోదరేక్రమాత్. ౪౪

తా:—వాతోదరమునందు * స్థిరాదిగణద్రవ్యసాధితమగు ఘృతమును పానముచేయించుట, స్నేహస్వేదములను, స్నేహవిరేచనములను చేయించుట, శోధనచికిత్సలచే మలములు బహిర్గతములై ఉదరమువాడినపిదప మరల వాతముచే పూరింపబడకుండుటకై వస్త్రముచేచుట్టియుంచుట, మహాశాల్వణప్రయోగముచే ఉపనాహస్వేదము చేయించుట, అనుచికిత్సలను క్రమముగజేసి పిమ్మట పేయ, ముద్గాదియూషములు, మాంసరసము వీనితోకూడిన అన్నమునొసంగవలయును.

ఏరణ్డతైలాదియోగః

మూ. ఏరణ్డతైలందశమూలమిశ్రంగోమూత్రయుక్తంత్రిఫలారజోవా
నిహన్తివాతోదరశోథశూలం క్వాథస్సమూత్రోదశమూలజశ్చ. ౪౫

తా:—దశమూలకషాయమునందు ఆముదమునుగాని, గోమూత్రమునుగాని కలిపి పానముచేసినను, గోమూత్రమునందు త్రిఫలచూర్ణమునుకలిపి పానముచేసినను వాతోదరము, వాపు, శూల ఇవినశించును.

దశమూలాదియోగః

మూ. దశమూలకషాయేణ క్షీరవృత్తిశ్శిలాజతు
సద్యోవాతోదరీ క్షీర మాష్ట్రిమాజఞ్చ కేవలమ్. ౪౬

తా:—దశమూలకషాయమునందు శుద్ధశిలాజతునుకలిపి పానముచేయుచు కేవలము క్షీరమునే ఆహారముగ సేవించుచుండినను, కేవలము ఒంటెపాలు, మేకపాలు వీనిని పానముచేయుచుండినను వాతోదరము నశించును.

కుష్ఠాదిచూర్ణమ్.

మూ. కుష్ఠందన్తియవక్షారం వ్యోషం త్రిలవణంవచామ్
అజాజీం దీప్యకం హింగుం స్వర్జికాం చవ్యచిత్రకే
శుంఠీంచోష్ణామ్బునా పీత్వా వాతోదరరుజాపహమ్. ౪౭

ర్చలవణము, బిడాలవణము, వస, జీలకర, ఓమము, పొంగించిన ఇంగువ, సర్జక్షారము, చవ్యము, చిత్రమూలము, శుంఠి వీనిచూర్ణమును ఉష్ణోదకముతో కలిపి సేవించినయెడల వాతోదరము, వాతోదరమునందు కలుగు ఇతర బాధలునశించును.

## సాముద్రాద్యంచూర్ణమ్ వృన్దాత్.

మూ. సాముద్రసౌవర్చలసైన్ధవాని క్షారోయవానామజమోదభాగః
సపిప్పలీచిత్రక శృఙ్గబేరంహిఙ్గుం విడఙ్గఞ్చ సమానికుర్యాత్. ౪౮
ఏతానిచూర్ణాని ఘృతప్లుతానిభుఞ్జీతపూర్వం కవలాన్ప్రశస్తాన్
వాతోదరం గుల్మ మజీర్ణభుక్తంవాతప్రకోపం గ్రహణీఞ్చదుష్టామ్
అర్శాంసిదుష్టానిచ పాణ్డురోగం భగన్దరఞ్చాపి నిహన్తిసద్యః. ౪౯

తా:—సముద్రలవణము, సౌవర్చలవణము, సైంధవలవణము, యవక్షారము, ఓమము, పిప్పళ్ళు, చిత్రమూలము, శుంఠి, పొంగించినఇంగువ, బిడాలవణమువీనిచూర్ణమును నేతితో అన్నమునందుకలపి ఒకటిరెండు కబళములను భోజనప్రారంభమున భుజించవలయును. ఈచూర్ణము వాతోదరము, గుల్మము, అజీర్ణము, వాతప్రకోపము, దుష్టగ్రహణి, అర్శస్సు, పాండురోగము, భగందరము వీనిని పోగొట్టును.

## దశమూలాద్యంఘృతమ్

మూ. దశమూలీకషాయేణ రాస్నానాగరదారుభిః
పునర్నవాభ్యాఞ్చఘృతం సిద్ధం వాతోదరాపహమ్. ౫౦

తా:—రాస్న, శుంఠి, దేవదారు, తెల్లగలిజేరు, ఎఱ్ఱగలిజేరు. వీనిని సమభాగములుగగ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఘృతమును, ఘృతమునకు నాలుగింతలు దశమూలకషాయమునుకలిపి ఘృతపక్వముగకాచి పానముచేసినయెడల వాతోదరము నశించును.

## పిత్తోదరచికిత్సా

మూ. పిత్తోదరేచబలినం పూర్వమేవవిరేచయేత్
పయసాత్రివృతాకల్కైనోరుబూకశృతేనవా. ౫౧
సాతలాత్రాయమాణాభ్యాం శృతేనారగ్వధేనవా
ఘృతంపిత్తోదరేపేయం మధురౌషధసాధితమ్. ౫౨

తా:—పిత్తోదర రోగిబలముగలవాడుగనుండెనేని మొదట త్రివృచ్చూర్ణమునైనను, త్రివృ

ఘృతమును పిత్తోదరమునందు ఒసంగవలయును.

మూ. స్యాత్త్రివృత్త్రిఫలాసిద్ధం సర్పిష్పానంవిశుద్ధయే
పృశ్నిపర్ణీబలావ్యాఘ్రీ లాక్షానాగరసాధితమ్.
క్షీరంపిత్తోదరంహన్తి జఠరంకతిభిర్దినైః. ౫౩

తా:—మరియు త్రివృన్మూలము, త్రిఫలములు వీని కల్కము. ఆవుపాలు వీనిచే సిద్ధము చేయబడిన ఘృతమును పిత్తోదరరోగికి విరేచనము చేయించుటకై పానము చేయించవలయును. కోలపొన్న, బలామూలము. వాకుడువేరు, లక్క, శుంఠి, వీనిని చేర్చి క్షీరపాకవిధివనుసరించి కాచబడినపాలను ఆహారముగ పానముజేయుచుండినయెడల పిత్తోదరము కొన్నిదినములలోనే నశించును.

శ్లేష్మోదరచికిత్స

మూ. శ్లేష్మోదరిణన్తు పిప్పల్యాదికషాయసిద్ధేన సర్పిషాఉపస్నేహ్య
స్నుహీక్షీర విపక్వేనానులోమ్య త్రికటుకమూత్రతైల
ప్రగాఢేనముష్కకక్వాథేనాఽఽస్థాపయే దనువాసయేచ్చ
శణాతసీధాతకీకిణ్వసర్షపమూలకబీజ కల్కైరుపనాహయేదుదరమ్.
భోజయేచ్చైనం త్రికటుకప్రగాఢేన కులిత్థ
యూషేణ పయసాస్వేదయేచ్చాభీక్ష్ణమ్,
గోమూత్రారిష్టపానైశ్చ చూర్ణాయస్కృతిభిస్తథా
సక్షీరతైలపానైశ్చ శమయే త్తత్కఫోదరమ్. ౫౫

తా:—శ్లేష్మోదరరోగికి పిప్పల్యాదిగణము (పిప్పళ్ళు, మోడి, మిరియాలు, గజపిప్పళ్ళు, శుంఠి, చిత్రమూలము, చవ్యము, రేణుకలు, రాష్న, ఓమము, ఆవాలు, ఇంగువ, గంటుభారంగి, వసబొద్ది, కొడిశపాలగింజలు, జీలకర, తుకకవేపగింజలు, మూర్వ, అతివస, కటుకరోహిణి, వాయువిడంగములు) యొక్క కల్కకషాయములచే పరిభాషానుసారముగ సిద్ధము చేయబడిన ఘృతమును పానము చేయించి స్నిగ్ధునిగజేసి, జెముడుపాలను చేర్చికాచిన ఘృతమును సేవింపజేసి వాతమునను అనులోమనగతిని కలిగించి త్రికటుకచూర్ణము, గోమూత్రము తైలము వీనినికలిపిన ముష్కకక్వాథముచేత ఆస్థాపనవస్తిని చేసి పిమ్మట అనువాసనవస్తినికూడ చేయవలయును. జనపగింజలు, అవిశెగింజలు, ధాతకీపుష్పము, కిణ్వము (పుల్లగంజియొక్క అడుగుమడ్డి) ఆవాలు ముల్లంగిగింజలు వీనియన్నిటి నొకటిగనూరి ఉదరముపై

కలిపిన ఉలవకట్టుగాని, పాలుగాని ఆహారమునందొసంగవలయును. స్వేదనము చేయుచుండవలెను.

మఱియు గోమూత్రము, అరిష్టములు, చూర్ణములు, ఆయస్కృతులు, క్షీరపానము, తైలపానము మొదలగువానిచే కఫోదరమును శమింపజేయవలయును.

## సన్నిపాతోదరచికిత్సా.

మూ. సన్నిపాతోదరేకార్య ఏషఏవ క్రియావిధిః
హారీతక్యభయాకల్క భావితం మూత్రమప్సువా. ౫౬
పీతం సర్వోదర ప్లీహమేహార్శః క్రిమిగుల్మనుత్
సప్తలాశఖినీ సిద్ధం ఘృతఘ్నాత్రవిశోధనమ్. ౫౭

తా:—సన్నిపాతోదరమునందు వాతజాద్యుదరములయందు చెప్పబడిన చికిత్సలనన్నిటిని తత్తల్లక్షణముల ననుసరించి చేయవలయును. కరకవలుపు చూర్ణముగాని, కరకవలుపుతు గోమూత్రమునందు నానవైచి అందలి కరకవలుపుకు పిండిపొరవైచి ఆగోమూత్రముగాని నీటిలోగలిపి పానముచేసినయెడల సన్నిపాతోదరము, ప్లీహోదరము, మేహము, అర్శస్సు, క్రిమి, గుల్మము ఇవి నశించును. నీరుసాంబ్రాణిఆకు, తెల్లగంటెన వీనికల్క కషాయములచేపరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన ఘృతమును విరేచనముకొరకు సన్నిపాతోదరమునందొసంగవలయును.

మూ. దన్తీద్రవన్తీఫలజం తైలం దూష్యోదరీపిబేత్ ౫౮

తా:—దంతీబీజము, ఎలుకచెవిమూసు, మంగకాయ గింజలు వీనినుండితీయబడిన తైలముసన్నిపాతోదరరోగికి విరేచనముకొరకు ఒసంగవలయును. మోతాదును మిక్కిలిస్వల్పముగ నొసంగవలయును.

మూ. నాగరత్రిఫలాప్రస్థం ఘృతంతైలం తథాఽఽఢకమ్
మస్తునాసాధయిత్వాతు పిబేత్సర్వోదరాపహమ్
కఫమారుత సమ్భూతం గుల్మంచైవప్రశామ్యతి. ౫౯

తా:—శుంఠి, త్రిఫలములు వీనికల్కము ఒకప్రస్థము, తైలము, ఘృతము ఇవిప్రత్యేకమొక్కొక్క ఆఢకము, పెరుగుపైతేట యెనిమిదిప్రస్థములు వీనినన్నిటి నొకటిగకలిపి ఘృతపక్వముగకాచి పానముచేసినయెడల సన్నిపాతోదరము కఫవాతములవలన గలిగిన గుల్మము ఇవినశించును.

## ప్లీహోదరయకృదుదరయోశ్చికిత్సా

మణిబన్ధేసముత్పన్న వామాఙ్గుష్ఠసమీరితామ్
దహేచ్ఛిరాం శరేణాఽఽశు వైద్యః ప్లీహప్రశాన్తయే. ౬౧

తా:—ప్లీహోదరరోగికి మొదట స్నేహస్వేదములను యథావిధిగ చేయించవలయును. పిమ్మట వామబాహువుయొక్క మోచేతి లోపలిభాగమునందు శిరనువ్యధనముచేసి రక్తమోక్షణము చేసిన యెడల ప్లీహోదరము, దక్షిణబాహువుయొక్క మోచేతి లోపలిభాగమునందు శిరనువ్యధనముచేసిన యెడల యకృద్దాల్యుదరము నశించును. మఱియు ప్లీహోదరరోగికి ఎడమచేతి మణికట్టున బొటనవ్రేలు మొదటనుండు శిరనుశరమను పేరుగల లోహయంత్రముచే దగ్ధ చేసినను ప్లీహరోగము నశించును.

## శాల్మలీపుష్పక్వాథః

మూ. సుస్విన్నం శాల్మలీపుష్పం నిశాపర్యుషితం నరః
రాజికాచూర్ణసంయుక్తం దద్యాత్ ప్లీహోపశాన్తయే. ౬౨

తా:—బూరుగపూవులను ఆవిరిమీదు ఉడికించి రాత్రియంతయు నీటిలో నానవైచి ప్రాతఃకాలముననే ఆనీటిని వడియకట్టి అందు ఆవాలచూర్ణమునుకలిపి పానముచేయించినయెడల ప్లీహోదరము నశించును.

## శరపుఙ్ఖమూలకల్కః

మూ. శరపుఙ్ఖామూలకల్కః పీతస్తక్రేణ నాశయత్యచిరాత్
బహుతరకాలసముత్థం ప్లీహానం రూఢమవగాఢమ్. ౬౩

తా:—తెల్లవెంపలివేరును కల్కముజేసి తక్రమునందుకలిపి పానముజేసినయెడల చిరకాలము క్రిందటజనించి గాఢముగ నాటుకొనియుండు ప్లీహోదరమైనను నశించును.

## లవణాదితక్రమ్

మూ. లవణం రజనీ రాజీ ప్రత్యేకం పలపఞ్చకమ్
చూర్ణితాని క్షిపేద్భాణ్డే శతతక్రపలాన్వితే. ౬౪
త్రిదినం ముద్రితం రక్షేత్ పశ్చాత్పఞ్చపలం తదా
ప్లీహానం నాశయేత్పీత్వా త్రిసప్తాహాన్న సంశయః. ౬౫

బంధముజేసి మూడుదినములుఉంచి పిమ్మట పూటకు అయిదుపలముల తక్రమును పానముజేయవలయును. ఇటుల ఇరువదియొక్క దినముజేసినయెడల ప్లీహోదరము నశించును.

### శఙ్ఖనాభిచూర్ణమ్

మూ. సుపక్వజమ్బీరరసేన శఙ్ఖనాభీరజః పీతమవశ్యమేవ
కర్షప్రమాణం శమయేదవశ్యం ప్లీహామయం కూర్మసమానమాశు.

తా:—ఒకకర్షము శంఖభస్మమును నిమ్మపండు రసమునందు కలిపి పానముచేసినయెడల తాబేటి వీపువలె పెద్దదిగనుండు ప్లీహోదరమైనను నశించును. దీనిని సేవించుటకుముందు నోటికి నేతినిపూసికొనవలెను.

### యవాన్యాదిచూర్ణమ్

మూ. యావానికాచిత్రకయావశూక షడ్గ్రన్థదన్తీమగధోద్భవానామ్
ప్లీహానమేత ద్వినిహన్తి చూర్ణ ముష్ణామ్బునామస్తుసురాసవైర్వా. ౬౭

తా:—ఓమము, చిత్రమూలము, యవక్షారము, వస, దంతీమూలము, పిప్పళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఉష్ణోదకము, పెరుగుపైతేట, సుర, ఆసవము వీనిలో దేని యనుపానముతో సేవించినను ప్లీహరోగము నశించును.

### కుష్ఠాదిచూర్ణమ్

మూ. కుష్ఠంవచాశృఙ్గబేరంచిత్రకం కౌటజంఫలమ్
హరాచైవాజమోదాచ పిప్పల్యస్సమచూర్ణితాః. ౬౮
తతోబిడాలపదకం పిబేదుష్ణేనవారిణా
ప్లీహోదరముదావర్తం సర్వమేతేనశామ్యతి. ౬౯

తా:—చెంగల్వకోష్టు, వస శుంఠి, చిత్రమూలము, కొడిశపాలగింజలు, విషబొద్ది, ఓమము, పిప్పళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి కర్షప్రమాణచూర్ణమును ఉష్ణోదకానుపానముతో సేవించినయెడల ప్లీహోదరము, ఉదావర్తము ఇవినశించును.

### లఘుహిఙ్గ్వాదిచూర్ణం

మూ. వాయుః ప్లీహానముద్ధృత్య కుపితో యస్యతిష్ఠతి

హిఙ్గుత్రికటుకంకుష్ఠం యవక్షారో౽థ సైన్ధవమ్
మాతులుఙ్గరసేనైవ ప్లీహశూలహరంపరమ్. ౨౧

తా:—ప్లీహరోగికి అహితాహారవిహారములవలన వాతము ప్రకోపించి ప్రక్కలయందు సూదులతోపొడిచినటుల నొప్పినికలిగించును. అందుచే ప్లీహమువృద్ధిబొందును. అటుల ప్లీహశూలజనించినసమయమునందు పొంగించినఇంగువ, త్రికటుకములు, చెంగల్వకోష్టు, యవక్షారము, సైంధవలవణము వీని చూర్ణమును మాదీఫలరసానుపానముతో సేవించినయెడల ప్లీహశూల నశించును.

## సిన్ధ్వాదిచూర్ణం

మూ. సిన్ధుమగధాగ్నిచూర్ణం శిగ్రుశిఫాజాజికాసమంపీతమ్
ప్రబలమపియోగరాజః ప్లీహానం నాశయత్యాశు. ౨౨

తా:—సైంధవలవణము, పిప్పళ్ళు, చిత్రమూలము, మునగవేరుపైపట్ట, జిలకర వీనిని సమభాగములుగ్రహించి చూర్ణముచేసి ఉష్ణోదకముతో పానముచేసినయెడల ప్రబలమైన ప్లీహోదరము వెంటనే నశించును.

## విడఙ్గాదిచూర్ణం

మూ. విడఙ్గానియవానీచ చిత్రకంచేతి తత్సమమ్
ద్విగుణం దేవదారుఞ్చ నాగరం సపునర్నవమ్. ౨౩
త్రివృద్భాగాశ్చచత్వార స్తత్సర్వం కల్కపేషితమ్
క్షీరేణోష్ణేనపాతవ్యం శ్రేష్ఠం ప్లీహవినాశనమ్. ౨౪
అథవైతానిచూర్ణాని గవాంమూత్రేణ పాయయేత్
ఉదరీభూతమప్యేవం ప్లీహానం సమ్ప్రణాశయేత్. ౨౫

తా:—వాయువిడంగములు, కురాసాని వాము, చిత్రమూలము ఇవి ఒక్కొకభాగము, దేవదారు, శుంఠి, తెల్లగలిజేరువేళ్ళు ఇవి రెండేసిభాగములు, తెగడవేరు నాలుగుభాగములు, ఇటుల వీనినన్నింటిని గ్రహించి కల్కముచేసి ఈకల్కమును నులివెచ్చని ఆవుపాలలోకలిపి పానముచేసినయెడల ప్లీహోదరము నశించును. లేక పూర్వోక్తములగు విడంగాది ద్రవ్యములను చూర్ణించి గోమూత్రమునందుకలిపి పానముజేసినయెడల ఉదరమునందంతటను వ్యాపించిన ప్లీహరోగమైనను నశించును.

ఊర్ధ్వాధస్సైక్రమాత్తస్య తత్తుల్యై రర్కపల్లవైః. ౪౪

భాణ్డే సంస్థాప్య మృల్లిప్తే రుద్ధ్వా గజపుటే పచేత్

స్వాఙ్గశీతన్తుసఙ్గృహ్య చూర్ణమేషాన్తు మేలయేత్. ౪౫

త్ర్యూషణఞ్చ విడఙ్గఞ్చ రాజికాం త్రిఫలామపి

చవ్యఞ్చ హిఙ్గుసంభృష్టం తక్రేణాద్వా యథాబలమ్. ౪౯

వజ్రక్షారాభిదంచూర్ణ ముదరాణి వినాశయేత్

శోథం గుల్మం తథాఽష్ఠీలాం మన్దాగ్నిమరుచింతథా

ప్లీహానం యకృద్దాల్యాఖ్య ముదరఞ్చ విశేషతః. ౫౦

తా:—సౌవర్చలలవణము, యవక్షారము, సముద్రలవణము, కాచలవణము, సైంధవలవణము, వెలిగారము, సర్జక్షారము వీనిని సమభాగములుగ గ్రహించి జిల్లేడుపాలు, బొంతజెముడుపాలు వీనిచే మాడుభావనలు చేసి యెండించి ఈ చూర్ణమునకు సమభాగముగ జిల్లేడు ఇగుళ్ళను గ్రహించి ఒక భాండమునందు ఒక వరుస పఱచి దానిపై చూర్ణమును కొంత పోసి మరల జిల్లేడు యాకులను దానిపై చూర్ణమును పోయుచు ఇట్లు పొరలుపొరలుగ పోసి పిమ్మట భాండమునకు సంధిబంధము చేసి గజపుటమిడి స్వాంగశీతలమున గ్రహించి చూర్ణించి ఈ చూర్ణమునకు సమముగ త్రికటుకములు, వాయువిడంగములు, ఆవాలు, త్రిఫలములు, చవ్యము, పొంగించిన ఇంగువ వీని చూర్ణమును కలిపి కలియనూరి తక్రానుపానముతో బలానుసారముగ సేవించవలయును. దీనిని వజ్రక్షారమందురు. ఇయ్యది ఉదరములు, వాపు, గుల్మము, అష్ఠీల, అగ్నిమాంద్యము, అరుచి, ప్లీహోదరము, యకృద్దాల్యుదరము వీనిని పోగొట్టును. ఇయ్యది ముఖ్యముగ ప్లీహోదర యకృద్దాల్యుదరములను పోగొట్టును.

## శుక్తిక్షారాదియోగః వృన్దాత్

మూ. పాతవ్యోయుక్తితఃక్షారః క్షీరేణోదధిశుక్తిజః

పయసావాపిబేయోక్తన్యాః పిప్పల్యఃప్లీహశాన్తయే. ౫౪

తా:—ప్లీహరోగమునందు సముద్రమునందుబుట్టిన ముత్యపుచిప్పల భస్మమును పాలలో కలిపి త్రాగవలయును. ఈ ఔషధమును సేవించుటకుముందు నోటికి నేతిని పూసికొనవలయును లేనిచో నోరు పొక్కును. పిప్పలిచూర్ణమును పాలలో కలిపి త్రాగినను ప్లీహోదరము నశించును.

## క్షారాదియోగః

మూ. క్షారం వా బిడకృష్ణాభ్యాం పూతికస్యామ్బునిశ్రుతమ్

వైచి ప్రాతఃకాలముననే బలానుసారముగ సేవించినయెడల యకృద్దాల్యుదరము, ప్లీహోదరము ఇవి నశించును.

## సౌభాఞ్జనాదియోగః

మూ. సౌభాఞ్జనక నిర్యూహం సైన్ధవాగ్నికణాన్వితమ్
పలాశక్షారయుక్తంవా యవక్షారం ప్రయోజయేత్. ౮౩

తా:—మునగవేళ్ళ కషాయమునందు సైంధవలవణము, చిత్రమూలము, పిప్పళ్ళు వీనిచూర్ణము నుగాని, పలాశక్షారము యవక్షారము వీనినిగానికలిపి పానముచేసినయెడల ప్లీహోదర యకృద్దాల్యుదరము లునశించును.

## లశునాదియోగః

మూ. లశునం పిప్పలీమూల మభయాంచైవ భక్షయేత్
పిబేద్గోమూత్రగణ్డూషం ప్లీహరోగవిముక్తయే. ౮౪

తా:—ప్లీహోదరమునందు వెల్లుల్లిపాయలు, మోడి, కరకవలుపు వీనికల్కమును సేవించి వెంట నే గుక్కెడు గోమూత్రమును పానముచేయవలయును.

## రోహీతకాదికల్కమ్

మూ. రోహీతకాభయాకల్కం భావితం మూత్రమమ్బునా
పీతంసర్వోదరప్లీహ మేహార్శః కృమిగుల్మనుత్. ౮౫

తా:—ములుమోదుగవేరును, కరకకాయవలుపును గోమూత్రమునందు నానవైచి బాగుగ నానినపిమ్మట పిసికి పిప్పిని పారవైచి గసమునుగ్రహించి అందు జలముతుకలిపి పానముచేసినయెడల సన్నిపాతోదరము, ప్లీహోదరము, అర్శస్సు, కృములు, గుల్మము ఇవి నశించును.

## ద్రవన్తీక్షారవటీ.

మూ. తిలైరణ్డద్రవన్తీనాం క్షారో భల్లాతకం కణా
ఏషాం భాగం సమం కృత్వా తత్తుల్యను గుడంమతమ్. ౮౬

తా:—తిలక్షారము, ఏరండక్షారము, ఎలుకచెవియాకునుండి తీయబడినక్షారము, శుద్ధిజేసిన జీడిగింజలు, పిప్పళ్ళు వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ ప్రాతబెల్లమును గలిపి వటికలుచేసి అగ్నిబలానుసారముగ సేవించినయెడల భయంకరమైన ప్లీహోదరమును, యకృద్దాల్యుదరమును గుల్మమునుపోగొట్టి అగ్నిదీప్తిని కలిగించును.

శిగ్రుక్వాథః.

మూ. శోఫం ప్లీహోదరం హన్తి పిప్పలీమరిచాన్వితః
అమ్లవేతససంయుక్త శ్శిగ్రుక్వాథ స్ససైన్ధవః. ౮౮

తా:—మునగపట్ట కసాయమునందు పిప్పళ్ళు, మిరియాలు, పుల్లప్రబ్బలి, సైంధవలవణము వీని చూర్ణమునుకలిపి పానముచేసినయెడల వాపు, ప్లీహోదరము ఇవినశించును.

క్షారభావితపిప్పలీ

మూ. పలాశక్షారతోయేన పిప్పలీపరిభావితా
గుల్మప్లీహార్తిశమనీ వహ్నిదీప్తికరీ మతా. ౮౯

తా:—పలాశక్షారోదకమునందు పిప్పళ్ళను భావనచేసి యెండించి చూర్ణముచేసి బలానుసారముగ సేవించినయెడల గుల్మము, ప్లీహోదరము ఇవినశించును. అగ్నిదీప్తియు కలుగును.

అగ్నిముఖంలవణమ్

మూ. చిత్రక త్రివృతా దన్తీ త్రిఫలా రుచకై స్సమైః
యావన్త్యేతాని చూర్ణాని తావన్మాత్రన్తుసైన్ధవమ్. ౯౦
భావయిత్వా స్నుహీక్షీరై స్స్నుక్కాణ్డేప్రక్షిపేత్తతః
మృత్పఙ్కేనానులిప్యాథ ప్రక్షిపేజ్జాతవేదసి. ౯౧
సుదగ్ధఞ్చ తతో జ్ఞాత్వా శనై ర్వైద్యస్సముద్ధరేత్
తక్రేణపీతం తచ్చూర్ణం యకృత్ప్లీహోదరాపహమ్
ఏతదగ్నిముఖం నామ్నా లవణం వహ్నివర్ధనమ్. ౯౨

తా.—చిత్రమూలము, తెగడ, దంతీమూలము, త్రిఫలములు, సౌవర్చలవణము వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి ఈ చూర్ణమునకు సమముగ సైంధవలవణచూర్ణమునుకలపి బొంతజెముడు

తగ్రగహించి తక్రానుపానముతో సేవించిన యెడల యకృద్దాల్యుదరము, ప్లీహోదరము ఇవి నశించును. అగ్నిదీప్తి కలుగును. దీనిని అగ్నిముఖలవణ మనియెదరు

## చిత్రకాద్యం ఘృతమ్

మూ. చిత్రికస్యతులాక్వాథే ఘృతప్రస్థం విపాచయేత్
ఆరనాలన్తు ద్విగుణం దధిమణ్డం చతుర్గుణమ్. ౯౩
పఞ్చకోలక తాలీసం క్షారౌచ పటుపఞ్చకమ్
యవాన్యౌ ద్వేచ జరణే మరీచఞ్చాక్షసమ్మితమ్. ౯౪
ఏతైః ర్యుక్త్వా ఘృతం సిద్ధం మాత్రయాచ పిబేత్ప్రగే
ప్లీహ శోఫోదరార్శోఘ్నం విశేషాదగ్నిదీపనమ్. ౯౫

తా:—చిత్రమూలకషాయము నూరుపలములు, ఆవునెయ్యి ఒకప్రస్థము, ఆరనాళము రెండుప్రస్థములు, పెరుగుమీది తేట నాలుగు ప్రస్థములు, పిప్పళ్ళు. మోడి, చవ్యము, చిత్రమూలము, శుంఠి, తాళిసపత్రి, యవక్షారము, సర్జక్షారము, పంచలవణములు, వాము, కురాసానివాము, జీలకర, నల్లజీలకర, మిరియాలు వీనిని ప్రత్యేకము ఒక్కొకకర్షముచొప్పునగ్రహించి చేయబడినకల్కము వీని నన్నింటి నొకటిగకలిపి ఘృతపక్వముగ కాచి అగ్నిబలానుసారముగ ప్రాతఃకాలములనే పానముచేసిన యెడల ప్లీహోదరము, శోఫ, ఉదరము, అర్శస్సు వీనిని పోగొట్టి అగ్నిదీప్తిని కలిగించును.

## మహారోహీతకంఘృతమ్.

మూ. రోహీతకాత్పలశతం సంక్షుద్య బదరాఢకమ్
సాధయిత్వా జలద్రోణే చతుర్భాగావశేషితే. ౯౬
ఘృతప్రస్థం సమావాప్య ఛాగక్షీరం చతుర్గుణమ్
తస్మిన్ద్రవ్యాణి సర్వాణి ప్రదద్యాత్కార్షికాణిచ. ౯౭
వ్యోషం ఫలత్రికం హిఙ్గుం యవానీం తుమ్బురుంబిడమ్
విడఙ్గం చిత్రకఞ్చైవ హపుషా చవికం వచా. ౯౮
అజాజీ కృష్ణలవణం దాడిమం దేవదారుచ
పునర్నవా విశాలాచ యవక్షారం సపౌష్కరమ్. ౯౯

యకృత్ప్లీహోదరం శూల మగ్నిమాన్ద్యఞ్చ నాశయేత్
కుక్షిశూలం పార్శ్వశూలం కటిశూల మరోచకమ్.	౧౧౧

విబన్ధశూలం శమయే త్పాణ్డురోగం సకామలమ్
ఛర్ద్యతీసారశమనం తన్ద్రాజ్వరనివారణమ్
మహారోహీతకంనామ్నా ప్లీహఘ్నన్తువిశేషతః.	౧౧౨

తా:—రులు మోదుగపట్ట నూరుపలములు, రేగుపట్ట అఱువదినాలుగుపలములు వీనినిదంచి ఒకద్రోణము జలమునందువేసి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందుఘృతము ఒకప్రస్థము, మేకపాలు నాలుగుప్రస్థములు, త్రికటుకములు, త్రిఫలములు, పొంగించినఇంగువ, ఓమము, ధనియాలు, బిడాలవణము, విడంగములు, చిత్రమూలము, బోడతరము, చవ్యము, వస, జిలకర, సౌవర్చ లవణము, దానిమ్మబెరడు, దేవదారు, తెల్లగలిజేరు, పాపరవేళ్ళు, యవక్షారము, పుష్కరమూలము వీనిని ప్రత్యేకము కర్షప్రమాణముగ్రహించి చేయబడినకల్కము, ఇటువీనినన్నిటిఁకలిపి ఘృతపక్వము గకాచి వడియకట్టి ఒకపలము ఈఘృతమును, మాంసరసము, యూషము, పాలు. వేడినీరు వీనిఅనుపాన ములతో పానముచేసినయెడల యకృద్దాల్యుదరము, ప్లీహోదరము, శూల, అగ్నిమాంద్యము, కుక్షిశూల, పార్శ్వశూల, కటిశూల, అరుచి, మలబంధమువలనగలిగినశూల, కామలతోగూడిన పాండురోగము, వాంతి, అతిసారము, కునికిపాటు, జ్వరము ఈరోగములు నశించును. మహారోహీతకఘృతమను నీయౌషధము ముఖ్యముగ ప్లీహరోగమును పోగొట్టును.

## యకృదుదరచికిత్సా

మూ. ప్లీహోద్దిష్టాః క్రియా స్సర్వా యకృత స్సమ్ప్రకల్పయేత్
కార్యఞ్చ దక్షిణే బాహౌ తత్రశోణితమోక్షణమ్.	౧౧౩

తా:—ప్లీహరోగమునందుచెప్పబడిన చికిత్సలనన్నింటిని యకృద్దాల్యుదరమునందును చేయ వలయును. మఱియు కుడిమోచేతి లోపలిభాగమునంటలి శిరనువ్యధనముచేసి రక్తమోక్షణమును చేయ వలయును.

మూ. పిప్పలీకల్కసంయుక్తం ఘృతం క్షీరం చతుర్గుణమ్
పక్త్వాపిబేద్యథావహ్ని యకృద్దాల్యుదరాపహమ్.	౧౧౪

తా:—పిప్పలికల్కము ఒకభాగము, ఘృతము నాలుగుభాగములు, పాలు పదునారుభాగము

మూ. స్విన్నే బద్ధోదరే యోజ్యో వస్తిస్తీక్ష్ణేస్తు భేషజైః
సతైలలవణైశ్చాపి నిరూహశ్చానువాసనమ్. ౧౦౨
ఉదావర్తహరం సర్వం ప్రకర్తవ్యం చికిత్సితమ్
వర్తయో వివిధాశ్చాత్ర పాయా శస్తాః ప్రకీర్తితాః. ౧౦౩
తీక్ష్ణైర్విరేచనం చాత్ర శస్యతేతు విశేషతః
వాతహన్తా విధిస్సర్వో విధాతవ్యో విజానతా. ౧౦౪

తా:—బద్ధగుదోదరముగలరోగికి మొదట స్వేదనము చేయించి తీక్ష్ణగుణద్రవ్యములు, తైలము, సైంధవలవణము వీనితోగూడిన నిరూహవస్తులను అనువాసనవస్తులను చేయించవలయును. మఱియు ఉదావర్తరోగమునందు జెప్పబడిన చికిత్సలను ఫలవర్తులను ప్రయోగించవలయును. ముఖ్యముగ నీ బద్ధగుదోదరవ్యాధియందు తీక్ష్ణములగు ద్రవ్యములచే విరేచనమును వాతహరమైన ఉపచారములను చేయించవలయును.

క్షతోదరబద్ధగుదోదరయోశ్చికిత్సా

మూ. ఛిద్రాన్త్రబద్ధసంజ్ఞేషు జఠరేషు ప్రయోగవిత్
లబ్ధానుజ్ఞో భిషక్కుర్యాత్పాటనా వ్యధనక్రియామ్. ౧౦౫

తా:—శస్త్రసాధ్యములగు ఛిద్రాన్త్రోదరమునందును, బద్ధగుదోదరమునందును శస్త్రప్రయోగ కుశలుండగు వైద్యుడు రాజాజ్ఞనుపొంది పాటన వ్యధనాది శస్త్రచికిత్సలను చేయవలయును. ఈవిషయమునే చరకసంహితయందు నాభికి నాలుగు అంగుళములక్రింద కుక్షికి యెడమభాగమును శస్త్రముచే పాటనముచేసి ఘృతాభ్యక్తముచేసి ప్రేవులయందుండు కేశపాషాణాదులను తీసివైచి మరల సరిచేసి కుట్టవలయును అనిచెప్పబడియున్నది.

జలోదరచికిత్సా

మూ. తథా జాతోదకం సర్వముదరం వ్యధయేద్భిషక్
జ్ఞాతీంశ్చ సుహృదో దారాన్బ్రాహ్మణాన్నృపతింగురుమ్. ౧౦౬

అఙ్గుల్యుదరమాత్రన్తు వ్రీహివక్త్రేణ భేదయేత్
నాడీముభయతోద్వారాం సంయోజ్యాపహరేజ్జలమ్. ౧౧౧

నచైకస్మిన్దినే సర్వం దోష స్త్వపహరేత్తథా
కాసశ్వాసౌ జ్వర స్తృష్ణా గాత్రభఙ్గశ్చ వేపథుః. ౧౧౨

అతిసారశ్చ సుతరాం పూర్యతే జఠరం తతః
తృతీయపఞ్చమాద్యేషు దివసేష్వల్పశఃపునః. ౧౧౩

స్రావయే దుదకం తైలలవణాభ్యాం దహేద్వ్రణమ్
సంవేష్టయే ద్గాఢతరం కౌశేయాదికచర్మణా
జలోదరేఽమ్బువిస్రావ్యం జాతం జాతం విరేచనైః. ౧౧౪

విరిక్త జఠరాధ్మానం స్నేహోద్వై ర్వస్తిభిర్జయేత్
నిస్సృతోలఙ్ఘితోపేయా మస్నేహలవణాం పిబేత్. ౧౧౫

అతఃపరన్తు షణ్మాసాన్క్షీరవర్తీ భవేన్నరః
త్రీన్మాసా న్పయసా పేయాం పిబేత్త్రీంశ్చాపి యోజయేత్. ౧౧౬

సకోరదూష శ్యామాకం పయసా లఘుభోజనః
నర స్సంవత్సరేణైవం జయేచ్ఛాశు జలోదరమ్. ౧౧౭

తా:—జలము చేరిన సర్వోదరములయందును రోగియొక్క జ్ఞాతులు, స్నేహితులు, భార్య, బ్రాహ్మణులు, గురువులు వీరి యనుమతిని, రాజాజ్ఞనుపొంది సకలుడగు వైద్యుడు రోగియొక్క నాభికి నాలుగు అంగుళములక్రింద యెడమప్రక్కన గుడ్డచే ~~ఉదరమును గట్టిగా చుట్టి~~ అంగుష్ఠమాత్ర ప్రమాణమును వ్రీహిముఖ శస్త్రముచే వ్యధనము చేసి రెండుప్రక్కల ద్వారముగల నాడిని ప్రవేశపెట్టి జలమును తీసివేయవలయును. ఉదరవ్యాధులలో జలమును తీయునపుడు జలమునంతయు నొక్కనాడే తీయరాదు. అట్లు చేయుటచే కాస, శ్వాస, జ్వరము, దప్పి, అవయవములు శిథిలములగుట, అతిసారము అను ఉపద్రవములుజనించి మరలవెంటనే ఉదరము జలపూరితమగును. కాబట్టి దినము విడచి దినము గాని ఆ యిదవదినమునగాని జలమును కొంచెముకొంచెముగా తీయుచుండవలయును. జలమునుతీసినపుడు తైలము, సైంధవలవణము ఈరెంటిని చేర్చి వ్రణముపైపూసి రక్షచేయవలయును. పిమ్మట పట్టువస్త్రము, చర్మము మొదలగువానిచేఉదరమును బాగుగచుట్టియుంచవలయును. జలోదరమునందు జలము చేరినపుడెల్ల విరేచన కర్మచే నీటినిబయల్వెడలించవలయును. విరేచనానంతరము కడుపుబ్బరముకలిగెనేని స్నేహయుక్తములగు

న్ను, ఇట్లు ఒక సంవత్సరము ఆహారనియమముగలవాడుగనున్న యెడల జలోదరము తప్పక నశించును,

సర్వోదరేషుసామాన్యవిధిః

మూ. ఉదరాణాంమలాఢ్యత్వాద్బహుశశ్శోధనంహితమ్

క్షీరేణైరణ్డజంతైలం పిబే న్మూత్రేణవాసకృత్. ౧౧౮

జ్యోతిష్మత్యాఃపిబేత్తైలం పయసావా దినేదినే

మూత్రాణ్యష్టావుదరిణాం సేకే పానేచ యోజయేత్. ౧౧౯

తా:—ఉదరవ్యాధులు మలసంచయమువలననే యేర్పడుచున్నవి గనుక ఏరండతైలమునుఆవు పాలయందుగాని ఆవుపంచితమునందుగాని కలిపి త్రాగించుట లేక జ్యోతిష్మతీతైలమును పాలలోకలిపి త్రాగించుట ఈచికిత్సలచే పర్యాయము విరేచనము చేయించుట హితకరముగనుండును. మఱియు ఉదర రోగులకు మూత్రాష్టకమును పరిషేకమునందును పానమునందును ఉపయోగించుచుండవలయును-

ఉదరేదేవదార్వాదిలేపః.

మూ. దేవదారుపలాశార్క- హస్తిపిప్పలిశిగ్రుభిః

సాశ్వగన్ధైస్సగోమూత్రైః ప్రదిహ్యాదుదరంశనైః ౧౨౦

తా:—దేవదారు, మోదుగవేరు, జిల్లేడువేర్లు. గజపిప్పళ్ళు, మునగపట్ట, పెన్నేరుగడ్డ వీనిని గోమూత్రముతోనూరి ఉదరరోగులకు ఉదరముపై పట్టువేయవలయును.

రోహీతకాదియోగః.

మూ. రోహీతకాభయాచూర్ణం పిబేన్మూత్రేణశక్తితః

సర్వోదరహరం ప్లీహమేహార్శఃకృమిగుల్మనుత్.

తా:—మూలుమోదుగపట్ట, కరకవలుపు, శుంఠి వీనిచూర్ణమును గోమూత్రముతో బలానుసారముగ సేవించినయెడల సర్వోదరములు ప్లీహవృద్ధి, మేహము, అర్శస్సు, గుల్మము ఇవి నశించును.

పిశాలాదిః

వాయువిడంగములు, కంపిల్లము వీనిచూర్ణమును ఉదరరోగి గోమూత్రమునందుకలిపి పానముచేయ వలయును.

చవ్యాదికల్కితంపయః

మూ. పయోవా చవ్యదన్త్యగ్ని విడఙ్గవ్యోషకల్కితమ్
పేయంవాశృఙ్గబేరామ్బుకషాయో దారువహ్నిజః
చవ్యవిశ్వసముత్థోవాపేయో జఠరశాన్తయే. ౧౨౩

తా:—చవ్యము, దన్తీమూలము, చిత్రమూలము, వాయువిడంగములు, త్రికటుకములు వీని కల్కమునుపాలలోకలిపి సేవించినను, అల్లపురసమును పాలలోకలిపి సేవించినను, దేవదారు, చిత్రమూలము వీని కషాయమును పానముచేసినను, చవ్యము, శుంఠి వీని కషాయమును త్రాగినను ఉదరరోగములు నశించును,

మూ. హరీతకీసహస్రంవా గోమూత్రేణ పయోఽనుపః
సహస్రం పిప్పలీనాం వా స్నుక్ క్షీరేణ సుభావితమ్. ౧౨౪

పిప్పలీవర్ధమానంవా క్షీరాశీ వా శిలాజతు
తద్వద్వా గుగ్గులుం క్షీరం తుల్యార్ద్రకరసం తథా
చిత్రకామరదారుభ్యాం కల్కం క్షీరేణవా పిబేత్. ౧౨౫

"ఇతిసుశ్రుతాత్"

తా:—వేయి కరక్కాయలను గోమూత్రమునందు భావనచేసి ప్రతిదినము బలానుసారముగ సేవించుచు పాలుమాత్రమే ఆహారముగ త్రాగుచుండినయెడల ఉదరమునశించును. మఱియు వేయి పిప్పళ్ళను జెముడుపాలతో భావనచేసి బలానుసారముగ సేవించుచు ఆహారమునకు క్షీరమునుమాత్రమే ఉపయోగించుచుండినను, వర్ధమాన పిప్పలిని సేవించినను, శిలాజతువు సేవించినను, పాలలోశుద్ధగుగ్గులునుకలిపి సేవించినను, పాలలో అల్లపురసమునుకలిపి సేవించినను, చిత్రమూలము దేవదారు వీనికల్కమును పాలలోకలిపి సేవించినను ఉదరరోగము నశించును. పై యోగములను సేవించునప్పుడు ఉదరరోగి క్షీరమును మాత్రమే ఆహారముగనుపయోగించుచుండవలయును. వర్ధమాన పిప్పలిని పరిభాషాప్రకరణమునందు చూచుకొనవలయును.

దేవద్రుమాది

తోనూరి కల్కముచేసి సేవించినయెడల మిక్కిలి వృద్ధిబొందిన ఉదరములు, వాపు, కృమిరోగము, దుష్యోదరము ఇవి నశించును.

## పటోలాద్యంచూర్ణమ్

మూ. పటోలా మిన్ద్రి రజనీ విడఙ్గ త్రిఫలా త్వచః
కమ్పిల్లకం నీలినీఞ్చ త్రివృతాఞ్చేతి చూర్ణయేత్. ౧౨౭

షడాద్యాన్కార్షికా నన్త్యాంస్త్రీంశ్చ ద్వితిచతుర్గుణాన్
కృత్వా చూర్ణం తతో ముష్టిం గవాంమూత్రేణవా పిబేత్. ౧౨౮

విరిక్తో మృదు భుఞ్జీత భోజనం జాఙ్గలైరసైః
మణ్డపేయాఞ్చ పీత్వావా సవ్యోషం షడహం పయః. ౧౨౯

శృతం పిబేత్తతశ్చూర్ణం పిబేదేవం పునఃపునః
హన్తి సర్వోదరాణ్యేతచ్చూర్ణం జాతోదకాన్యపి
కామలాం పాణ్డురోగఞ్చ శ్వయథుఞ్చాపకర్షతి. ౧౩౦

తా:—చేదుపొట్ల, కొడిశపాలగింజలు, పసుపు, వాయువిడంగములు, త్రిఫలములు, లవంగపట్ట ఇవి ప్రత్యేక మొక్కొకకర్షము, కంపిల్లకము రెండుకర్షములు, నీలివేర్లు మూడుకర్షములు, తెల్లతెగడవేర్లు నాలుగుకర్షములు ఇటుల గ్రహించి వీని నన్నింటిని చూర్ణముచేసి ఒకపలము చూర్ణమును గోమూత్రమునపానముతో సేవించి బాగుగ విరేచనములైనపిమ్మట జాంగలమాంస రసయుక్తమగుఅన్నమునుగాని, మండమునుగాని, పేయనుగాని, త్రికటుకములువైచికాచినపాలనుగాని ఆహారముగ నుపయోగించుచుండవలయును. ఆరుదినములు గడిచినపిమ్మట మరల పై చూర్ణమును గోమూత్రములోకలిపి పానముచేయవలయును. ఇట్లు ఆరేసిదినములకొకపర్యాయము పై చూర్ణమును సేవించుచు పైనచెప్పబడిన పథ్యము నాచరించుచున్నయెడల జలోదరము, కామల, పాండువు, వాపు ఈరోగములునశించును. ఈ చూర్ణమును ఒకపలము సేవించవలయునని మూలమునందు చెప్పబడియున్నను వైద్యుడు రోగి రోగబలాబలములనెఱింగి కర్షపరిమాణము మొదలుకొని ఉపయోగించుట యుక్తము.

## నారాయణచూర్ణమ్

మూ. యవానీ హపుషా ధాన్యం త్రిఫలా సోపకుఞ్చికా
కారవీ పిప్పలీమూల మజగన్ధా శటీ వచా. ౧౩౧

శతాహ్వా జీరకం

త్రివృద్విశాలే ద్విగుణే సాతలాస్స్యాచ్చతుర్గుణా. ౧౩౩

ఏష నారాయణోనామ చూర్ణో రోగగణాపహః
తక్రేణోదరిభిఃపేయో గుల్మిభి ర్బదరామ్బునా. ౧౩౪

ఆనద్ధవాతే సురయా వాతరోగే ప్రసన్నయా
దధిమణ్డేన విట్సఙ్గే దాడిమామ్బుభిరర్శసి. ౧౩౫

పరికర్తేచ వృక్షామ్లై రుష్ణామ్బుభిరజీర్ణకే
భగన్దరే పాణ్డురోగే కాసే శ్వాసే గలగ్రహే. ౧౩౬

హృద్రోగే గ్రహణీరోగే కుష్ఠే మన్దానలే జ్వరే
దంష్ట్రావిషే మూలవిషే సగరే కృత్రిమే విషే
యథార్హం స్నిగ్ధకోష్ఠేన పేయమేతద్విరేచనమ్. ౧౩౭

తా:—కురాసానిఓమము, బోడతరము, ధనియాలు, త్రిఫలములు, పెద్దజిలకర, నల్లజిలకర, మోడి, ఓమము, కచోరాలు, వస, సదాపాకు, జిలకర, త్రికటుకములు, కుసుమచెట్టువేరు, చిత్రమూలము, సర్జక్షారము, యవక్షారము, పుష్కరమూలము, చెంగల్వకోష్టు, పంచలవణములు, వాయువిడంగములు వీనిని సమభాగములుగను, దంతీమూలమును మూడుభాగములుగను, తెగడవేరునలుపు, వెఱ్ఱిపుచ్చవేరు వీనిని రెండేసిభాగములుగను, నీరుసాంబ్రాణిఆకు నాలుగుభాగములుగను గ్రహించి చూర్ణమును చేయించవలయును. ఇయ్యది సర్వరోగ హరమైన నారాయణచూర్ణమనబడును. దీనిని ఉదరరోగులు తక్రముతోడను, గుల్మరోగులు రేగుకషాయముతోడను, ఆనాహవాతరోగులు సురతోడను, వాతరోగులు ప్రసన్న (మద్యముపైతేట) తోడను, మలబంధముగలవారు పెరుగుపై తేటతోడను, అర్శోరోగులు దానిమ్మపండ్లరసము లేక దానిమ్మకషాయముతోడను, పరికర్తికారోగమునందు చింతపండు రసముతోడను, అజీర్ణమునందు ఉష్ణోదకముతోడను, భగందరము, పాండు, కాస, శ్వాస, కంఠగ్రహము, హృద్రోగము, గ్రహణి, కుష్ఠము, అగ్నిమాంద్యము, జ్వరము, జంగమవిషము, స్థావరవిషము, దూషీవిషము, కృత్రిమ విషము వీనియందు ఉచితానుపానములతోడను ముందుగ స్నిగ్ధకోష్ఠముగలవాడై ఈ యౌషధమును సేవించవలయును. ఇయ్యది శోధనముచేసి వ్యాధులను హరించును.

## హపుషాద్యాదిచూర్ణమ్

... పంచలవణము [illegible]
లు వీనిచూర్ణమును ఘృతానుపానముతో సేవించినయెడల సమస్తగుల్మములు, ప్రదరములు నశించును.

### శుక్తికాక్షారాదియోగో న్యగ్రోధాత్

మూ, సాముద్రశుక్తికాక్షారో యవక్షార స్ససైన్ధవః
గోదధ్నా సమ్ప్రియుజ్యేత సర్వోదరవినాశనః. ౧౩౯

తా:—సముద్రపు ముత్యపుచిప్పలభస్మము, యవక్షారము, సైంధవలవణము వీనిని ఆవు పెరుగు తోకలిపి సేవించినయెడల సర్వోదరములు నశించును.

### ఉదరే ఉష్ట్రీక్షీరపానమ్

మూ. ఉష్ట్రీక్షీరం పిబేజ్జీర్ణే నిరన్నో జఠరామయీ
పక్షం మాసం ఋతుంవాఽపి నచపానీయమాచరేత్. ౧౪౦

తా:—పూర్వదినమునందు భుజించినఆహారము చక్కగాజీర్ణమైనపిమ్మట ఉదరరోగులు పదునైదుదినములుగాని మాసముగాని రెండుమాసములుగాని ఒంటెపాలనుమాత్రము పానముచేయుచు ఇతరములగు అన్నపానములను వదలవలెను. ఇట్లాచరించినయెడల ఉదరవ్యాధులు నశించును.

### బిన్దుఘృతమ్

మూ, అర్కక్షీరం పలేద్వేతు స్నుహీక్షీరం పలానిషట్
పథ్యా కమ్పిల్లకం శ్యామా శమ్యాకం గిరికర్ణికా. ౧౪౧
నీలినీ త్రివృతా దన్తీ శఙ్ఖినీ చిత్రకం తథా
ఏతేషాం పలికైర్భాగైర్ఘృతప్రస్థం విపాచయేత్. ౧౪౨
అథాస్యమలినే కోష్ఠే బిన్దుమాత్రం ప్రదాపయేత్
యావదస్య పిబేద్బిన్దూ న్తావద్వేగా న్విరిచ్యతే. ౧౪౩
కుష్ఠం గుల్మ ముదావర్తం శ్వయథుం సభగన్దరమ్
శమయత్యుదరాణ్యష్టౌ వృక్షమిన్ద్రాశనిర్యథా ౧౪౪
ఏతద్బిన్దుఘృతం నామ యేనాభ్యక్తో విరిచ్యతే. ౧౪౫

... గ్రహించి కల్కముచేసి ఒకప్రస్థము ఆవునెయ్యి, నాలుగుప్రస్థములు జలము వీనినన్నింటినొకటికచేర్చి ఘృతపక్వముగకాచి మలినకోష్ఠముగల ఉదరరోగికి ఉష్ణోదకమానందు ఒక బిందువునువైచి పానముచేయించవలయును. ఈ బిందు ఘృతమును ఎన్నిబిందువు లొసంగిన అన్నిపర్యాయములు విరేచనములగును. ఇయ్యదికుష్ఠము, గుల్మము, ఉదావర్తము, వాపు, భగందరము, ఉదరములు వీనిని పిడుగువృక్షమును నశింపజేయునటుల నశింపజేయును. ఈ ఘృతమును మృదుకోష్ఠముగలవారికి పొట్టమీదరాచినను విరేచనమగును.

## నారాచఘృతమ్ యోగతరఙ్గిణ్యామ్.

మూ. త్రిఫలా చిత్రకో దన్తీ బృహతీ కణ్టకారికా
స్నుహీచార్కవిడఙ్గాని ఘృతస్య కుడవం పచేత్ ౧౪౬
తస్య మృద్వగ్నిసిద్ధస్య కర్షార్థం పాయయేన్నరమ్
శోథగుల్మోదరానాహప్లీహోదరజలోదరాన్
నాశయత్యుల్బణానేతా న్సర్పిర్నారాచసంజ్ఞితమ్. ౧౪౬

తా:—త్రిఫలములు, చిత్రమూలము, దంతీమూలము, ములక, వాకుడు, బొంతజెముడువేరు, జిల్లేడువేరు, వాయువిడంగములు వీనిని సమభాగములుగగ్రహించి చేయబడినకల్కము ఒకపలము, నెయ్యి నాలుగుపలములు, జలము పదునారుపలములు ఇటుల వీనినన్నిటి నొకటిగకలిపి మృద్వగ్నిచే ఘృతపక్వముగకాచి యుక్తానుపానముతో అర్ధకర్షప్రమాణము ఘృతమును పానము చేసినయెడల వాపు, గుల్మము, ఉదరము, ఆనాహము, ప్లీహోదరము, జలోదరము వీనిపోగొట్టును దీనిని నారాచఘృతమనియెదరు.

## త్రివృతాద్యంఘృతమ్

మూ. పయస్యష్టగుణే సర్పిః ప్రస్థం స్నుక్పయసః పలమ్
త్రివృతా పలకల్కేన సిద్ధం జఠర గుల్మనుత్. ౧౪౭

తా:—ఆవుపాలు యెనిమిదిప్రస్థములు, ఘృతము ఒకప్రస్థము, జెముడుపాలు ఒకపలము, తెగడవేరుకల్కము ఒకపలము, వీనినన్నిటినొకటిగకలిపి ఘృతపక్వముగకాచి సేవించినయెడల ఉదర రోగములు, గుల్మరోగములు నశించును.

## పఞ్చమూలాద్యంఘృతం

పృథక్సమాహృత్య పలం జలస్యద్రోణేపచేత్తచ్చతురంశశేషే
ఘృతంవిపక్వంతుకషాయయుక్తం నిహన్తి పీతం సకలోదరాణి. ౧౪౯

తా:—దశమూలములు, తెగడ, దంతీమూలము, నీరుసాంబ్రాణిఆకు, చిత్రమూలము, మునగ పట్ట, కానుగగింజలు, త్రిఫలములు, తిప్పతీగ, ఆముదపువేరు, గోరింటవేరు, విషబొద్ధి, భారంగి, నల్లజిలకర, కటుకరోహిణి, రోహిషతృణము, దురదగొండివేళ్ళు, బొద్దివేరు వీనిని ప్రత్యేకమొక్కొక పలమువంతున గ్రహించి ద్రోణము జలమునందు వైచి నాలవపాలుమిగులునటుల కషాయముకాచి ఈకషాయమునకు నాలవవంతు నేతినిచేర్చి ఘృతపక్వముగకాచి వడియగట్టి బలానుసారముగ సేవించినయెడల సర్వోదరములు నశించును.

## హింగ్వాదిఘృతమ్

మూ. హింగ్వారసోనార్ద్రకశిగ్రుపథ్యాషడ్గ్రన్థిదన్తీదశమూలతోయైః
ద్విక్షారవఖ్యోషణకల్కపాదైః సిద్ధంఘృతంతజ్జరరేపశస్తమ్. ౧౫౦

తా:—ఇంగువ, తెల్లగడ్డలు, అల్లము, మునగవేరు, కరకవలుపు, వస, దంతీమూలము, దశమూలములు వీని కషాయము నాలుగుభాగములు, నెయ్యి ఒకభాగము, సర్జక్షారము, యవక్షారము, పిప్పళ్ళు, మోడి, చవ్యము. చిత్రమూలము, శుంఠి వీని కల్కము పాతికభాగము ఇటుల వీనిన్నిటి నొకటిగచేర్చి ఘృతపక్వముగకాచి సేవించినయెడల ఉదరరోగములు నశించును.

## ఉదరే తక్రపానమ్

మూ. వాతోదరీ పిబేత్తక్రం పిప్పలీలవణాన్వితమ్
శర్కరామరిచోపేతం స్వాదు పిత్తోదరీ పిబేత్. ౧౫౧

యవానీ సైన్ధవాజాజీ వ్యోషయుక్తం కఫోదరీ
సన్నిపాతోదరీతక్రం త్రికటుక్షారసైన్ధవైః. ౧౫౨

బద్ధోదరీతు హపుషా దీప్యకాజాజిసైన్ధవైః
పిబేచ్ఛిద్రోదరీ తక్రం పిప్పలీక్షౌద్రసంయుతమ్
త్ర్యూషణక్షారలవణై ర్యుక్తన్తు సలిలోదరీ. ౧౫౩

సైంధవలవణము వీని చూర్ణమును కలిపిన తక్రమును, బద్ధగుదోదరరోగి బోడతరము, ఓమము, జీలకర
సైంధవలవణము వీని చూర్ణమునుకలిపిన తక్రమును, ఛిద్రోదరరోగి పిప్పలిచూర్ణము, తేనె వీనినికలిపిన తక్రమును, జలోదరరోగి త్రికటుకములు సర్జక్షారము, సైంధవలవణము, పిప్పలిచూర్ణము వీనిని గలిపిన తక్రమును పానముచేయవలయును.

### శోఫోదరచికిత్సా

**మూ.** హరీతకీ నాగరదేవదారు పునర్నవా ఛిన్నరుహా కషాయః
సగుగ్గులు ర్మూత్రయుతశ్చ పేయశ్శోఫోదరాణాంప్రవరఃప్రయోగః

**తా:**—కరకవలుపు, శుంఠి, దేవదారు, తెల్లగలిజేరు, తిప్పతీగ వీనికషాయమునందు శుద్ధిచేసిన గుగ్గులును, గోమూత్రమునుకలిపి పానముచేసినయెడల శోఫతోగూడిన ఉదరవ్యాధులు నశించును.

**మూ.** పునర్నవానిమ్బపటోలశుణ్ఠీతిక్తామృతాభయాదార్వ్యమృతాకషాయః
సర్వాఙ్గశోఫోదర కాస శూలశ్వాసాన్వితం పాణ్డుగదం నిహన్తి. ౧౫౫

**తా:**—గలిజేరువేళ్ళు, వేపపట్ట, చేదుపొట్ల, శుంఠి, కటుకరోహిణి, కరకవలుపు, మ్రానిపసుపు, తిప్పతీగ, వీనికషాయము సర్వాంగశోఫ, ఉదరము, కాస, శూల, శ్వాస వీనితోగూడిన పాండురోగమును నశింపజేయును.

**మూ.** పునర్నవాదార్వ్యభయాగుడూచీఃపిబేత్సమూత్రామహిషాక్షయుక్తాః
త్వగ్దోషశోఫోదరపాణ్డురోగస్థౌల్యప్రసేకోర్ధ్వ కఫామయేషు. ౧౫౬

**తా:**—తెల్లగలిజేరువేళ్ళు, మ్రానిపసుపు, కరకవలుపు, తిప్పతీగ వీనికషాయమునందు శుద్ధిచేసిన మహిషాక్షిగుగ్గులును, గోమూత్రమునుకలిపి పానముచేసినయెడల చర్మదోషము, శోఫ, ఉదరము, పాండు, స్థౌల్యము, నోటనీరూరుట, ఊర్ధ్వజత్రువికారములు, కఫవ్యాధులు ఇవి నశించును.

**మూ.** గోమూత్రయుక్తంమహిషీపయోవాత్క్షీరంగవాంవాత్రిఫలావిమిశ్రమ్
క్షీరాన్నభుక్కేవలమేవగవ్యంమూత్రంపిబేద్వాశ్వయథూదరేషు. ౧౫౭

**తా:**—గోమూత్రమునందు బఱ్ఱెపాలనుగలిపిగాని, ఆవుపాలయందు త్రిఫలచూర్ణమునుగలిపిగాని, కేవల గోమూత్రమునుగాని పానముచేయుచు పాలు అన్నము మాత్రము భుజించుచుండినయెడల శోఫ, ఉదరము ఇవి నశించును.

దినములు ఒం పెపాలను పానముచేసినను శోఫోదరములు నశించును. పై యోగములను సేవించునప్పుడు జలపానము చేయరాదు.

మూ. బిల్వాగ్నిచవ్యార్ద్రికశృఙ్గబేరక్వాథేనకల్కేనచసిద్ధమాజ్యమ్
సఛాగదుగ్ధం గ్రహణీగుదోత్థ శోఫాగ్నిసాదారుచిహృద్వరిష్టమ్. ౧౫౯

తా:—మారేడువేళ్ళు, చిత్రమూలము, చవ్యము, అల్లము, శుంఠి వీని కల్కకషాయములచే పరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన ఘృతమును కాచివడియగట్టి మేకపాలలోకలిపి బలానుసారముగ పానముచేసినయెడల గ్రహణి, అర్శస్సు, శోఫ, అగ్నిమాంద్యము, అరుచి ఇవి నశించును.

నారాచోరసః

మూ. భృష్ట టఙ్కణ తుల్యన్తు మరిచంచ రసం సమమ్
గన్ధకం పిప్పలీ శుణ్ఠీ ద్వౌ ద్వౌ భాగౌ విచూర్ణయేత్. ౧౬౦
సర్వతుల్యం క్షిపే ద్దన్తీబీజం సర్వమకల్మషమ్
ద్విగుఞ్జం రేచనం చైతదురాణి వ్యపోహతి. ౧౬౧

తా:—పొంగించిన వెలిగారము, మిరియాలు, శుద్ధరసము ఇవి ఒక్కొకభాగము, శుద్ధగంధకము, పిప్పళ్ళు, శుంఠి ఇవి రెండేసిభాగములు, శుద్ధిచేసిన నేపాళములు తొమ్మిది భాగములు, ఇటుల వీనినెల్ల గ్రహించి మొదట రసగంధకములను కజ్జలిచేసి అందు తక్కినవస్తువులను చూర్ణించి కలిపి బాగుగ కలియనూరి రెండు గురిగింజలప్రమాణము సేవించినయెడల సుఖముగ విరేచనములై ఉదరరోగములు నశించును. ఈ చూర్ణమును గురిగింజయెత్తు మొదలుకొని రెండుగురిగింజలయెత్తువరకు బెల్లమునందొసంగుట సంప్రదాయముగనున్నది.

ఇచ్ఛాభేదీరసః

మూ. శుణ్ఠీ మరిచ సంయుక్తా రస గన్ధక టఙ్కణాః
జేపాల స్త్రిగుణః ప్రోక్త స్సర్వమేకత్ర మర్దితమ్ ౧౬౨
ఇచ్ఛాభేదీరసో హ్యస్య ద్విగుఞ్జాం ససితాం పిబేత్
యావచ్చు చూలకాః పీతా స్తావద్వేగై ర్విరిచ్యతే
తక్రౌదనఞ్చ దాతవ్యం పథ్యం మత్ర విజానతా ౧౬౩

యావచ్చ చూలకాః పీతా స్తావద్వేగై ర్విరిచ్యతే
తక్రౌదనఞ్చ దాతవ్యం పథ్య మత్ర విజానతా. ౧౬౩

తా:—శుంఠి, మిరియాలు, శుద్ధరసము, శుద్ధగంధకము, పొంగించిన వెలిగారము; ఇవి ఒక్కొకభాగము, శుద్ధిచేసిన నేపాళములు మూడుభాగములు, ఇటుల వీని నన్నింటిని గ్రహించి ముందుగ రసగంధకములను కజ్జలిచేసి అందుతక్కిన వస్తువుల చూర్ణమునుకలిపి బాగుగ మర్దించి రెండు గురిగింజల ప్రమాణము ఔషధమును చక్కెరతో కలిపి సేవించి యెన్నిసార్లు విరేచనములు కావలయు ననుకొనెదరో అన్ని పుడిసిళ్ల నీటిని అనుపానముగ త్రాగవలయును. విరేచనములైన పిమ్మట మజ్జిగఅన్నమును భుజించవలయును. ఈయౌషధమును నిమ్మపండ్ల రసముతో నూరి మాత్రలుచేసి ఉపయోగించుట సంప్రదాయముగ నున్నది. దీనిని ఇచ్ఛాభేదిరసమనియెదరు.

జలోదరారిరసః.

మూ. పిప్పలీ మరిచం తామ్రం కాఞ్చనీచూర్ణసంయుతమ్
స్నుహీక్షీరై ర్దినం మర్ద్యం తుల్యం జేపాలబీజకమ్
నిష్కం భుక్తం విరేకేణ సత్యంహన్తి జలోదరం
"అత్రికక్రివ్యాదరసోహితః." ౧౬౪

తా:—పిప్పళ్ళు, మిరియాలు, తామ్రభస్మము, పసుపు, శుద్ధిచేసిన నేపాళములు ఇవి సమభాగములుగ గ్రహించి జెముడుపాలతో నూరి నిష్క్రప్రమాణ వటకములుచేసి సేవించినయెడల విరేచనములై జలోదరము నశించును. మూలమునందు ఈయౌషధమునకు జెప్పబడిన మోతాదు నిష్కప్రమాణముండినను రెండు గురిగింజల ప్రమాణమును మాత్రమే యొసంగుట సంప్రదాయముగనున్నది.

క్రివ్యాదరసమునుగూడ ఉదరవ్యాధులందుపయోగించుట హితకరముగ నుండును.

ఉదరేహితాని.

మూ. దోషైఃకుక్షౌహి సమ్పూర్ణే వహ్నిర్మన్దత్వ మృచ్ఛతి
తస్మా ద్భోజ్యాని యోజ్యాని దీపనాని లఘూనిచ. ౧౬౫

తా:—ఉదరవ్యాధులయందు దోషములచే కుక్షినిండియుండుటవలన అగ్నిమాంద్యము కలుగుచుండును. కాబట్టి ఉదరవ్యాధిగలవారు అగ్నిదీప్తికరములును లఘుగుణముగలవియునగు పదార్థములను భుజించుచుండవలయును.

తా:—శాలిధాన్యము, షష్టికధాన్యము, గోధుమలు, యవలు, సర్వధాన్యము వీని అన్నమును భుజించుట, విరేచనౌషధసేవనము, ఆస్థాపన వస్తికర్మ అనునివి సమస్తమైన ఉదరరోగములయందును హితకరములుగనుండును.

## ఉదరేపథ్యమ్ సంహితాయామ్

మూ. విరేచనంలఙ్ఘనమబ్దసమ్భవాః కులత్థముద్గారుణశాలయోయవాః
మృగాద్విజాజాఙ్గలసంజ్ఞయాఽన్వితాః పేయాసురామాక్షికసీధుసైన్ధవాః.
తక్రంరసోనోరుబుతైలమార్ద్రకం శాలించశాకం కులకం కరిల్లకమ్
పునర్నవాశిగ్రుఫలంహరీతకీ తామ్బూలమేలా యవశూక మాయసమ్.
అజాగవోష్ట్రీమహిషీపయోజలం లఘూని తీవ్రాణిచ దీపనాన్యపి
యథామలంపథ్యగణోఽయమాశ్రితఃసఖాన్నృణాంస్యాదుదరామయే సతి.

తా:—విరేచనౌషధసేవనము, ఉపవాసముచేయుట, ఒక సంవత్సరము నాటి ఉలవలు, పెసలు, ఎఱ్ఱబియ్యము, యవలు, జాంగలములగు మృగములు, పక్షులు, పేయ, సుర, తేనె, శీధు, సైంధవలవణము, మజ్జిగ, తెల్లగడ్డలు, ఆముదము, అల్లము, శాలించ శాకము, పొట్లకాయలు, కాకరకాయలు, గలిజేరుఆకు, మునగకాయలు, కరక్కాయలు, తాంబూలము, ఏలకులు, యవక్షారము, లోహభస్మము, మేక, ఆవు, ఒంటె, బఱ్ఱె వీని పాలును, మూత్రమును, తీక్ష్ణములును దీపనములునగు పదార్థములు అను వీనిని ఉదరరోగులకు దోషానుగుణముగ పథ్యమునందొసంగినయెడల హితకరములుగనుండును.

## ఉదరే అపథ్యమ్

మూ. అమ్బుపానం దివాస్వాపం గుర్వభిష్యన్దిభోజనమ్
వ్యాయామఞ్చాధ్వయానఞ్చ జఠరీ పరివర్జయేత్. ౧౭౦

తా:—నీరుత్రాగుట, పగటినిద్ర, గురుపదార్థములను, స్రోతోబంధమును గలిగించు పదార్థములను భుజించుట, శరీరపరిశ్రమ, త్రోవనడచుట వీని ఉదరరోగులు వర్జించవలయును.

---

# శోథనిదానం వ్యాఖ్యాస్యామః

మూ. రక్తపిత్తకఫా న్వాయు ర్దుష్టో దుష్టా న్బహిస్సిరాః

రలయందు వ్యాపింపజేసి వానిచేతనే అడ్డగింపబడి చర్మమును మాంసమును ఆశ్రయించి ఉబ్బుగ గట్టిగ నుండు శోధను గలిగించును.

మూ: సర్వం హేతువిశేషైస్తు రూపభేదాన్నవాత్మకమ్
దోషైః పృథ గ్ద్వయై స్సర్వై రభిఘాతా ద్విషాదపి. ౨

తా.—శోథరోగము కారణవిశేషములచే నేర్పడినలక్షణములనుబట్టి వాతజ, పిత్తజ, శ్లేష్మజ, వాతపిత్తజ, వాతకఫజ, పిత్తకఫజ, సన్నిపాతజ, అభిఘాతజ, విషజములను భేదములచే తొమ్మిదివిధములుగ జనించుచున్నది.

మూ. తత్పూర్వరూపం దవథుశ్శిరాయామో౽జ్గగౌరవమ్. 3

తా:—నాసాదిస్రోతో మార్గములనుండి పొగవెడలినటులుండుట, సిరలను ఈడ్చిపట్టినటులుండుట. శరీరము బరువుగనుండుట అనునివి శోథరోగమునకు పూర్వరూపములని యెరుంగవలయును.

మూ. శుద్ధ్యామయాభుక్తకృశాబలానాం క్షారామ్ల తీక్ష్ణోష్ణగురూపసేవా
దధ్యామమృచ్ఛాకవిరోధిదుష్ట గరోపసృష్టాన్ననిషేవణాచ్చ. ౪
అర్శాంస్యచేష్టానచదేహశుద్ధి ర్మర్మాభిఘాతో విషమాప్రసూతిః
మిథ్యోపచారఃప్రతికర్మణాంచనిజస్య హేతుఃశ్వయథోఃప్రదిష్టః. ౫

తా:—వమనవిరేచనాది శోధనచికిత్సలు. జ్వరాదివ్యాధులు, ఉపవాసము వీనిచే శరీరము కృశించి బలమునశించుట, క్షారము, పులుసు, తీక్ష్ణగుణము, ఉష్ణవీర్యము, అజీర్ణకరములగు పదార్థములను అధికముగ సేవించుట, పెరుగు, అపక్వపదార్థములు, మట్టి, ఆకుకూరలు, విరుద్ధపదార్థములు, చెడినపదార్థములు, విషయుక్తమగు పదార్థములు వీనిని తినుట, మూలవ్యాధి కలిగియుండుట, నిర్వ్యాపారముగనుండుట, ఉచితకాలమునందు వమనవిరేచనాదులచే దేహశోధనము చేసికొనకుండుట, మర్మస్థానములందభిఘాతము కలుగుట, అకాలప్రసవము, శోధనకర్మలను చేసికొనిఅపథ్యాహారవిహారములను ఆచరించుట అను కారణములవలన శోథరోగము జనించుచున్నది.

శోథసామాన్య లక్షణమ్.

మూ. సగౌరవంస్యాదనవస్థితత్వంసోత్సేధమూష్మా౽థశిరాతనుత్వమ్
సలోమహర్షశ్చ వివర్ణతాచసామాన్యలిఙ్గం శ్వయథోఃప్రదిష్టమ్. ౬

మారుట ఇవన్నియు శోఫయందు గలుగు సామాన్యలక్షణములని యెఱుంగవలయును.

## వాతశోథమాహ,

మూ. చల స్తనుత్వక్పరుషో౽రుణో౽సితఃప్రసుప్తి హర్షార్తియుతో౽నిమిత్తః
ప్రశామ్యతి ప్రోన్నమతిప్రపీడితోదివాబలీచశ్వయథుస్సమీరణాత్.

తా:—వాపుచంచలముగ (ఒకచోటనుండి మరియొకచోటికిమారుచు) నుండుట, చర్మముపల చగను, గరుకుగను, ఎఱుపుగను, నలుపుగను, స్పర్శజ్ఞానములేనిదిగను, తిమ్మిరిపట్టునటులను, నొప్పితో కూడినదిగను ఉండుట, కారణములేకనే వాపుతగ్గిపోవుట, వాపుగలచోట ఒత్తినయెడల పడినగుంట వెంటనే మిట్టుగనగుట, పగలు అధికముగనుండుట ఈలక్షణములుగలది వాతజశోఫయని యెఱుంగవలయును.

మూ. శూయన్తే యస్యగాత్రాణి స్వపన్నీవ రుజన్నివ
పీడితోత్త్యున్నమతిచ వాతశోఫం తమాదిశేత్. ౮
యశ్చాప్యరుణవర్ణాభశ్శోఫో నక్తం ప్రణశ్యతి
స్నేహోష్ణమర్దనాభ్యాఞ్చ ప్రణశ్యేత్సచవాతికః. ౯

"ఇతిగ్రంథాంతరాత్"

తా:—మఱియు వాతజశోఫయందు అవయవములు వాపుకోగూడి అవయవ నొప్పికలిగి యుండుట, వాపుగలప్రదేశమున ఒత్తినయెడల వెంటనే మరల ఉబ్బుట, వాపుయెఱ్ఱగనుండుట, రాత్రికాలమున తగ్గియుండుట, తైలములు, ఉష్ణోపచారములు, మర్దనము వీనిచే ఉపశమించుట అను నీలక్షణములుకూడ కలుగును అని గ్రంథాంతరమునందు చెప్పబడియున్నది.

## పైత్తికశోథమాహ

మూ. మృదుస్సగన్ధో౽సితపీతరాగవాన్భ్రమజ్వరభ్రమస్వేదతృషామదాన్వితః
యఉష్యతేస్పర్శరుగక్షిరాగకృత్సపిత్తశోఫోభృశదాహపాకవాన్.
యఃపీతస్సజ్వరార్తిస్స్యా ద్ధూయతేచ విదహ్యాతే
స్విద్యతే క్లిద్యతే గన్ధి స్సపైత్త శ్శ్వయథుఃస్మృతః. ౧౧
యఃపీతముఖవర్ణత్వక్స్వాద్వమధ్యాత్ప్రసూయతే
తనుత్వచాతిసారాచ సపైత్త శ్శ్వయథుఃస్మృతః. ౧౨

వాపుగలచోటు మెంటల ... పిత్తజశోథమని యెఱుంగవలయును. మఱియు పైన జెప్పినలక్షణములే గాక మొంటట మధ్యశరీరమునందుత్పత్తియై క్రిమముగ శరీరమునంతటను వ్యాపించుట, ముఖము, చర్మము ఇవి పచ్చగనుండుట, చర్మము పలుచనగుట, అతిసారముకలుగుట అను లక్షణములుగూడ కలుగును.

### కఫజశోథమాహ

మూ. గురుః స్థిరః పాణ్డురరోచ కాన్వితః ప్రసేకనిద్రావమివహ్నిమాన్ద్యకృత్
సకృచ్ఛ జన్మప్రశమోనిపీడితో నచోన్నమేద్రాత్రిబలీకఫాత్మకః. ౧౩

తా:—వాపుభారముగను, స్థిరముగను, పాండువర్ణముగను ఉండుట, అరోచకము, నోట నీరూరుట, నిదురవచ్చుట, వాంతి, అగ్నిమాంద్యము ఇవి జనించుట, వాపు ఆలస్యముగ జనించుటయు ఆలస్యముగశమించుటయు, వాపుగలచోట ఒత్తినయెడల పల్లముపడుట, రాత్రియందధికమగుట, ఈ లక్షణములుగలది కఫజశోథయని యెఱుంగవలయును.

### ద్విదోషజన్యశోథమాహ

మూ. నిదానాకృతిసంసర్గా చ్ఛ్వయథుస్స్యాద్ద్విదోషజః
సర్వాకృతిస్సన్నిపాతా చ్ఛోఫోవ్యామిశ్రహేతుజః. ౧౪

తా:—వాతజాది శోఫములలో రెండేసి దోషములయొక్క నిదానలక్షణములను కలిగియుండే నేని అయ్యాదిద్వంద్వజశోఫయనియు త్రిదోషములయొక్క నిదానలక్షణములు కలిగియుండెనేని సాన్నిపాతికశోఫయనియు చెప్పబడును.

### అభిఘాతజశోఫమాహ.

మూ. అభిఘాతేన శస్త్రాది ఛేద భేద క్షతాదిభిః
హిమానిలోదధ్యనిలై ర్భల్లాత కపికచ్ఛుజైః. ౧౫
రసై శ్శూకై శ్చసంస్పర్శాచ్ఛ్వయథుస్స్యాద్విసర్పవాన్
భృశోష్మాలోహితాభాసః ప్రాయశఃపిత్తలక్షణః. ౧౬

తా:—దండాదులచే దెబ్బతగులుట, శస్త్రాదులవలన గాయముకలుగుట, మంచుగాలి, సము ... పి ... శ్శూకము ... వీని సంబంధముకలుగుట, అను కారణముల

మూ. విషజ స్సవిషప్రాణి పరిసర్పణమూత్రిణాత్
దంష్ట్రాదన్తనఖాఘాతాదవిషప్రాణినామపి. ౧౬
విణ్మూత్రశుక్రోపహత మలవద్వస్త్రసఙ్కరాత్
విషవృక్షానిలస్పర్శా ద్గరయోగావచూర్ణనాత్
మృదుశ్చలోఽవలమ్బీచ శీఘ్రోదాహరుజాకరః. ౧౭

తా:—విషజంతువులు శరీరముపైప్రాకుట, వానిమూత్రము శరీరముపైపడుట, నిర్విషము లైనను జంతువులయొక్కగోళ్ళు, దంతములు వీనిచేగాయములగుట, విషజంతువులయొక్కమలము, మూత్రము, శుక్రము వీనిచేదుష్టములగు వస్త్రములను మలినవస్త్రములను ధరించుట, విషవృక్షములనుండి వెడలుగాలితగులుట, విషయుక్తమైన ఔషధాదులను శరీరముపైపూసికొనుట అను కారణములవలన జనించిన శోఫ విషజశోఫయని యెఱుంగునది. ఈ శోఫమృదువుగను, చంచలముగను, వ్రేలాడుచుండునదిగను, శీఘ్రముగ వ్యాపించునదిగను, మంట నొప్పి వీనితో కూడినదిగను ఉండును.

మూ. దోషాశ్శ్వయథుమూర్ధ్వంహికుర్వన్త్యామాశయస్థితాః. ౧౮
పక్వాశయస్థా మధ్యేతు వర్చస్థానగతా స్త్వధః
కృత్స్నదేహమనుప్రాప్తాః కుర్యు స్సర్వసరం తథా. ౧౯

తా:—వాతాదిదోషములు ఆమాశయగతములై యున్నయెడల రొమ్మునకు పై భాగమునందును, పక్వాశయమునందున్నయెడల రొమ్మునకును పక్వాశయము వీని మధ్యభాగమునందును, మలకోశమునందున్నయెడల పక్వాశయమునకు క్రిందిభాగమునను, సర్వశరీరమును వ్యాపించియుండినయెడల సర్వావయవములయందును శోఫను కలిగించును.

శోఫసాధ్యాసాధ్యమాహ

మూ. యో మధ్యదేశే శ్వయథు స్సకష్ట స్సర్వగశ్చ యః
* అర్ధాఙ్గేఽరిష్టభూతస్స్యా ద్యశ్చోర్ధ్వం పరిసర్పతి ౨౦

తా:—శరీరమధ్యభాగమునజనించిన శోఫయు, సర్వావయవములందు వ్యాపించిన శోఫయు కష్టసాధ్యములుగనుండును. అర్ధశరీరమునందు వ్యాపించినశోఫయు, అధోభాగమునజనించి పైకిపోవునట్టి శోఫయు అసాధ్యములుగనుండును.

ఉభయో ర్వస్తిసఞ్జాత శ్శోఫో హన్తి నసంశయః. ౨౧

తా:—పాదములయందుజనించి పైకి వ్యాపించుశోఫ పురుషులను, ముఖమునందు జనించి క్రిందికిదిగు శోఫస్త్రీలను, వస్తియందు జనించిన శోఫ ఉభయులను చంపును.

మూ. అనన్యోపద్రవకృతశ్శోథః పాదసముద్భవః
పురుషంహన్తి నారీన్తుముఖజో గుహ్యజోద్వయమ్. ౨౧

తా:—పాండువు మొదలగు రోగములంను ఉపద్రవరూపముగ గాక తనంతటనే పాదముల యందు జనించిన శోఫ పురుషులను, అట్లే ముఖమునందు జనించిన శోఫ స్త్రీలను, గుహ్యప్రదేశముల యందు జనించిన శోఫ స్త్రీలను పురుషులనుకూడ చంపును.

శోథోపద్రవానాహ

మూ. శ్వాసః పిపాసా దౌర్బల్యం జ్వరశ్ఛర్దిరరోచకః
హిక్కాతీసార కాసాశ్చ శోథినం క్షపయన్తిహి. ౨౩

తా:—శ్వాస, దప్పి, బలహీనము, జ్వరము, వాంతి, అరుచి, ఎక్కిళ్ళు, అతిసారము, కాస అను నీయుపద్రవములు శోథరోగినిచంపును.

మూ. నవోఽనుపద్రవశ్శోథస్సాధ్యోఽసాధ్యఃపురేరితః
వివర్జయేత్కుక్ష్యుదరాశ్రితఞ్చ తథాగలేమర్మణి సంశ్రితఞ్చ
స్థూలఃఖరశ్చాపిభవేద్వివర్జ్యో యశ్చాపిబాలస్థవిరాబలానామ్. ౨౪

తా:—మరియు నూతనముగ జనించి నిరుపద్రవముగనుండు శోఫ సాధ్యముగ నుండును. పూర్వోక్తములగు శ్వాసకాసాద్యుపద్రవములతోగూడిన శోఫయు, కుక్షి, ఉదరము, కంఠము, హృదయాది మర్మస్థానములు వీనియందు జనించినశోఫయు, స్థూలముగను కఠినముగనునుండుశోఫయు, బాలురకును వృద్ధులకును దుర్బలులకును జనించినశోఫయు నసాధ్యములుగ నుండునని యెరుంగవలయును.

శోథచికిత్సా.

విరేచనై రూర్ధ్వహరై స్తథోర్ధ్వమ్
ఉపాచరేత్స్నేహభవంవిరూక్షణై
స్నేహస్తురూక్షేణవిరూక్ష్య తేధ్రువమ్. ౧౬

విబద్ధవిట్కేఽనిలిజేనిరూహణంఘృతన్తు పిత్తానిలజేసతిక్తకమ్
పయశ్చమూర్ఛారతిదాహతర్షి తేవిశోధనీయేతుసమూత్రమిష్యతే:
కఫోత్థితంక్షారకటూష్ణసంయుతైస్సమూత్రతక్రాసవయుక్తిభిర్హరేత్.

తా:—శోఫరోగమునందు బలకాలదోషముల నెరింగిన వైద్యుడు నిదానము, దోషములు, ఋతువు వీనికి విపరీతమైన చికిత్సలను చేయవలయును. ఆమదోషమువలనజనించిన శోఫము లంఘనపాచనములచేతను, దోషములధికముగ వృద్ధిపొందియున్న యెడల శోధనచికిత్సలచేతను, శిరోగతమైనశోఫము శిరోవిరేచనముచేతను, శరీరముయొక్క అధోభాగమును పొందియుండుశోఫము విరేచనకర్మచేతను, ఊర్ధ్వగతమైనశోఫము వమనకర్మచేతను, స్నేహాతియోగమువలన జనించిన శోఫము రూక్ష ద్రవ్యములచేతను, రౌక్ష్యమువలనజనించిన శోఫము స్నేహ ప్రయోగముచేతను, మలబంధముగల వాతజశోఫము నిరూహవస్తిప్రయోగముచేతను, పిత్తవాతములవలనజనించిన శోఫము తిక్తకఘృతముచేతను, మూర్ఛ, అరతి, తాపము, దప్పి వీనితోగూడి శోధనముచేయదగిన శోఫము గోమూత్రయుక్తమగు ఆవుపాలచేతను, కఫజనితశోఫముక్షారయుక్తములును, కటురసముగలవియు, ఉష్ణవీర్యములునగు పదార్థములతో గూడిన గోమూత్రము, మజ్జిగ, ఆసవము మొదలగు ఉపచారములచేతను చికిత్సించవలయును.

వాతశోథచికిత్సా

మూ. శోథే వాతోత్థితే పూర్వం మాసార్ధం త్రివృతంపిబేత్
తైలమేరణ్డజంవాఽపి మలబద్ధేఽపితన్మతమ్. ౧౫

శాల్యన్నంపయసాయుక్తం రసైర్వాపిప్రయోజయేత్
స్వేదాభ్యఙ్గాంశ్చవాతఘ్నా న్సేకలేపాంశ్చకల్పితాన్. ౧౬

తా:—వాతజ శోఫరోగమునందు మలబంధమున్న యెడల మొదట పదునైదుదినములు బలానుసారముగ త్రివృచ్చూర్ణమును గాని ఆముదమును గాని సేవింపుము పాలు శాల్యన్నమును గాని మాంసరసము

మూ. శుణ్ఠీ పునర్నవైరణ్డ పఞ్చమూలశృతం జలమ్
వాతికే శ్వయథౌ శస్తం పానాహారపరిగ్రహే. ౩౦

తా:—శుంఠి, గలిజేరువేళ్ళు, ఆముదపువేళ్ళు. మారేడువేళ్ళు, తక్కిలివేళ్లు, దుండిలపువేళ్లు, పెద్దమ్మదువేళ్ళు, పాదిరిచెట్టువేళ్ళు వీనికషాయమును వాతశోథయందు పానముచేయవలయును. ఈ కషాయమునే ఆహారమును పచనముచేయుటకును త్రాగుటకునుకూడ ఉపయోగించుచుండవలయును.

బీజపూరాదిలేపః

మూ. బీజపూరజటాహింస్రా దేవదారుమహౌషధమ్
రాస్నాగ్నిమన్థలేపోఽయం వాతశోథవినాశనః. ౩౧

తా:—మాజీఫలపుచెట్టువేళ్ళు, వాకుడువేళ్ళు, దేవదారు, శుంఠి, రాస్న, తక్కిలి వీనికల్కమును శోథగల ప్రదేశమునందు లేపనుచేసినయెడల వాతికశోథ నశించును.

పిత్తశోథచికిత్సా

మూ. క్షీరాశినఃపిత్తకృతేఽతిశోథే త్రివృద్గుడూచీత్రిఫలాకషాయమ్
పిబేద్గవాంమూత్రవిమిశ్రితంవా ఫలత్రికాచూర్ణమథాక్షమాత్రమ్.

తా:—మిక్కిలి వృద్ధినొందిన పిత్తశోథగలరోగికి తెల్లతెగడ, తిప్పతీగ, త్రిఫలములు వీని కషాయమును గాని, కర్షమెత్తు త్రిఫలాచూర్ణమును గోమూత్రమునందు కలిపిగాని సేవించుచు ఇతర పదార్థములనన్నిటిని వర్జించి పాలనుమాత్రమే ఆహారముగ త్రాగుచుండినయెడల పిత్తశోఫనశించును.

పటోలాదిక్వాథః

మూ. పటోల త్రిఫలారిష్ట దార్వీక్వాథ స్సగుగ్గులుః
హన్తి పిత్తభవం శోథం తృష్ణాజ్వరసమన్వితమ్. ౩౩

తా:—చేదుపొట్ల, త్రిఫలములు, వేపపట్ట, మ్రానిపసుపు వీనికషాయమునందు శుద్ధగుగ్గులును చేర్చి సేవించినయెడల దప్పి, జ్వరము వీనితోకూడిన పిత్తశోఫనశించును.

కఫశోథచికిత్సా

తా:—తెల్లగలిజేరు, శుంఠి, తగడ, తిప్పతీగ, రేలగిజురు, కరకవుప్పు, దేవదారు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కర్షమెత్తు కల్కమును గోమూత్రమునందు కలిపి సేవించినను లేక పైద్రవ్యముల కషాయమును గోమూత్రమును సమముగ కలిపి పానముచేసినను కఫజశోఫ నశించును.

## పునర్నవావలేహః

మూ. పునర్నవామృతాదారు దశమూలరసాధకే

అర్ద్రికస్య రసప్రస్థే గుడస్యచ తులాం పచేత్. ౩౫

తత్సిద్ధం వ్యోష పత్రైలా త్వక్పత్రైః కార్షికై పృథక్

చూర్ణీకృతై ర్లిహేచ్ఛీతే మధునః కుడవం క్షిపేత్. ౩౬

లేహః పునర్నవో నామ శ్లేష్మశోఫ నిషూదనః

శ్వాసకాసారుచిహరో బలపుష్ట్యగ్నివర్ధనః. ౩౭

తా:—తెల్లగలిజేరువేళ్ళు, తిప్పతీగ, మ్రానిపసుపు, దశమూలములు అను వీని కషాయములు నాలుగుప్రస్థములు, అల్లపురసమొక ప్రస్థము, ఈ రెండుద్రవ్యములను ఒకటిగ కలిపి అందు నూరుపలముల ప్రాత బెల్లమును వైచి పాకముబట్టుచు పాకసమయమున త్రికటుకములు, ఏలకులు, లవంగపట్ట వీని చూర్ణము ప్రత్యేకమొక్కొకకర్షము, ఆకుపత్రిచూర్ణము రెండుకర్షములును చేర్చి లేహ్యపక్వముగ చేసి చల్లారిన పిమ్మట నాలుగుపలముల తేనెను చేర్చి బలానుసారముగ సేవించినయెడల శ్లేష్మశోఫ, శ్వాస, కాస, అరుచి వీనిని పోగొట్టి బలము, పుష్టి, జఠరాగ్ని వీనిని వృద్ధినొందించును.

## ఆరగ్వధాది తైలమ్

మూ. కఫోత్థేఽత్రి పిబేత్తైలం సిద్ధ మారగ్వధాదినా

మన్దేఽగ్నౌ స్తిమితే కోష్ఠే స్రోతోరోధేఽరుచావపి. ౩౮

క్షారమూత్రాసవారిష్టచూర్ణం తత్రై నియోజయేత్

మిశ్రే మిశ్రక్రమం కుర్యా త్సర్వజే సర్వమేవతు. ౩౯

తా:—ఆరగ్వధాదిగణ ద్రవ్యకల్కకషాయములచే సిద్ధముచేయబడిన తైలమును పానముచేసినయెడల శ్లేష్మశోఫ, అగ్నిమాంద్యము, కోష్ఠస్తైమిత్యము, స్రోతోరోధము, అరుచి ఇవినశించును. మఱియు క్షారములు, గోమూత్రము, ఆసవారిష్టములు, చూర్ణములు, తక్రము వీనిని కఫజశోఫయందు యథోచితముగ నుపయోగించవలయును. ద్విదోషజశోఫలందు మిశ్రచికిత్సలను, త్రిదోషజశోఫయందు త్రిదోషచికిత్సలను చేయువలయును. ఆరగ్వధాదిగణమనగా:- రేల, కొండిశపాలగింజలు, పాదిరి చెట్టువేరు,

## పిప్పల్యాదిచూర్ణము

మూ. పిప్పల్యజాజీ గజపిప్పలీచ నిదిగ్ధికా నాగరచిత్రకైశ్చ
రజన్యయఃపిప్పలిమూలపాఠాముస్తైశ్చచూర్ణంసుఖతోయపీతమ్. ౪౦

తా:—పిప్పళ్ళు, జీలకర, గజపిప్పళ్ళు, వాకుడు, శుంఠి, చిత్రమూలము, పసుపు, లోహభస్మము, మోడి, విషబొద్ది, తుంగగడ్డలు వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి ఉష్ణోదకానుపానముతో బలానుసారముగ సేవించినను నేలవేము, శుంఠి వీని కల్కమును ఉష్ణోదకముతో సేవించినను చిరకాలముగనుండు త్రిదోషజశోఫ నశించును

## ఆర్ద్రికరసాదియోగః

మూ: రస స్తథైవార్ద్రికనాగరస్యపేయోఽథజీర్ణేపయసాఽన్నమద్యాత్
శిలాహ్వాయంవాత్రిఫలారసేనహన్యాత్త్రిదోషంశ్వయథుంప్రసహ్య. ౪౧

తా:—త్రిదోషజశోఫమందు అల్లపురసమును గాని, త్రిఫలకషాయమునందు శుద్ధశిలాజతునుగాని కలిపిసేవించి ఔషధము జీర్ణమైనపిమ్మట పాలతో అన్నమును భుజించుచుండవలయును.

## ఆగన్తుజశోఫచికిత్సా

మూ. శోఫేచాఽఽగన్తుజేకుర్యా త్సేకలేపాదిశీతలమ్
భల్లాతకభవేశోఫే సతిలాకృష్ణమృత్తికా. ౪౨
నవనీతతిలాలేపా దథదుగ్ధం తిలాన్వితమ్
యష్టీదుగ్ధతిలై ర్లేపో నవనీతేన సంయుతః
శోఫమారుష్కరంహ న్తి చూర్ణంసాలదలస్యవా. ౪౩

తా:—ఆగంతుకశోఫను శీతలములగు సేకలేపాదులచే చికిత్సించవలయును. నువ్వులు, రేగటిమట్టి వీనినినూరి పైనపూసినను, నువ్వులకల్కమును వెన్నతోకలిపిపూసినను, నువ్వులను పాలతోనూరి పూసినను, అతిమధురము, నువ్వులు వీనిని పాలతోనూరి వెన్నతోకలిపిపూసినను, మద్దియాకులకల్కమును పైనపూసినను జీడిగింజలుపడుటవలనగలిగిన శోఫనశించును.

## శోథేసామాన్యవిధిః బిల్వపత్రరసః

మలబంధము, అర్శస్సు, విషూచి, కామల ఇవినశించును.

## భూనిమ్బాదికల్కః

మూ. భూనిమ్బ విశ్వకల్కం జగ్ధ్వా పీతః పునర్నవాక్వాథః
అపహరతి నియత మాశు శ్వయథుంసర్వాఙ్గజం నృణామ్. ౪౫

తా:—నేలవేము, శుంఠి వీనికల్కమును పునర్నవా కషాయానుపానముతో సేవించినయెడల సర్వాంగశోఫ తప్పకనశించును.

## పథ్యాక్వాథః

మూ. పథ్యామృతా భార్గిపునర్నవాగ్నిదార్వీనిశాదారుమహౌషధానామ్
క్వాథో నిపీతోదరపాణిపాద వక్త్రాశ్రితం హన్త్యచిరేణశోఫమ్. ౪౬

తా:—కరకవలుపు, తిప్పతీగ, గంటుభారంగి, గలిజేరు వేళ్ళు, చిత్రమూలము, మానిపసుపు, పసుపు, దేవదారు, శుంఠి వీనికషాయమును పానముచేసినయెడల ఉదరము, చేతులు, కాళ్ళు, ముఖము ఈప్రదేశములయందు వ్యాపించినవాపు వెంటనేనశించును.

## త్రిఫలాక్వాథః

మూ. త్రిఫలాక్వాథపానంహి మహిషీసర్పిషాసహ
హన్తిశోఫంప్రమేహాంశ్చ నాడీవ్రణభగన్దరమ్. ౪౭

తా:—త్రిఫలకషాయమునందు బఱ్ఱెనేతినికలిపి త్రాగినయెడల శోఫ. ప్రమేహము, నాడీవ్రణము, భగందరము ఇవి నశించును.

## సింహాస్యాదిక్వాథః

మూ. సింహాస్యామృతభణ్టాకీ క్వాథంపీత్వా సమాక్షికమ్
కృచ్ఛ్రశోథంజయేజ్జన్తుః కాసం శ్వాసం జ్వరం వమిమ్. ౪౮

మూ. కృష్ణాగ్నివిశ్వ ఘనజీరకకట్ఫలకారీ
పాఠానిశాకరికణా మగధాజటానామ్
చూర్ణంకవోష్ణసలిలేన విలోడ్యపీతమ్
నాతఃపరంశ్వయథురోగహరంనరాణామ్. ౪౯

తా:—పిప్పళ్ళు, చిత్రమూలము, శుంఠి, తుంగగడ్డలు, జీలకర, వాకుడువేళ్ళు, విషబొద్ది, పసుపు, గజపిప్పళ్ళు, మోడి వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణముచేసి చూర్ణమును నులివెచ్చని నీటిలోకలిపి సేవించినయెడల శోఫను పోగొట్టును. శోఫరోగమును హరించుటలో దీనికిమించినఔషధ ము వేరొండు లేదు.

## గుడాద్యంచూర్ణం

మూ. గుడపిప్పలిశుంఠీనాం చూర్ణం శ్వయథునాశనమ్
ఆమాజీర్ణప్రశమనం శూలఘ్నం వస్తిశోధనమ్. ౫౦

తా:—పిప్పళ్ళు, శుంఠి వీనిచూర్ణములను బెల్లమును సమభాగములుగకలిపి సేవించినయెడల శోఫ, ఆమాజీర్ణము, శూల వీనినిపోగొట్టి వస్తిశోధనము చేయును.

## గుడాద్యంచూర్ణం అన్యత్

మూ. గుడాత్పలత్రియంగ్రాహ్యం శృఙ్గబేరంపలత్రియమ్
శృంగబేరసమాకృష్ణా లోహకిట్టాయసోఃపలమ్
చూర్ణమేత త్సముద్దిష్టం సర్వశ్వయథునాశనమ్. ౫౧

తా:—శుంఠి, పిప్పళు వీనిచూర్ణములను ప్రత్యేకము మూడేసిపలములవంతునను, మండూర భస్మము, లోహభస్మము వీనిని ప్రత్యేక మొక్కొకపలమువంతునను గ్రహించి అన్నిటినొకటిగకలిపి అందు మూడుపలముల బెల్లమును చేర్చి చూర్ణముచేసి బలానుసారముగ సేవించినయెడల సమస్తశోఫలు నశించును.

## పునర్నవాద్యంచూర్ణం

మూ. పునర్నవామృతా దారు పాఠా విశ్వా శ్వదంష్ట్రికా

హన్తి చాఽఽశూదరాణ్యష్టౌ వ్రణాంశ్చైవోద్ధతానపి. ౫౩

తా:—తెల్లగలిజేరువేళ్ళు, తిప్పతీగ, దేవదారు, విషబొద్ది, శుంఠి, పల్లేరు, పసుపు, మాని పసుపు, మూలక, వాకుడు, పిప్పళ్ళు, చిత్రమూలము, అడ్డసరము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఈచూర్ణమును గోమూత్రమునందు కలిపి సేవించినయెడల నానావిధములును సర్వశరీరమునందు వ్యాపించినవియును నగు శోఫలు, అష్టోదరములు, భయంకరములగు వ్రణములు ఇవి నశించును.

## విడఙ్గాదిచూర్ణం

మూ. విడఙ్గ దన్తీ కటుకా త్రివృ చ్చిత్రక దారవః
వ్యోషం సకృష్ణా త్రిఫలా సమా దేయాహ్యయోరజః
ద్విగుణం తత్పిబేచ్చూర్ణం పయసా శోఫశాన్తయే: ౫౪

తా:—వాయువిడంగములు, దంతీమూలము, కటుకరోహిణి, తెగడవేరు, చిత్రమూలము దేవదారు, త్రికటుకములు, నీలపునర్నవ, లేక ఆటికమామిడి, త్రిఫలములు వీని సముదాయచూర్ణము ఒకభాగము, లోహభస్మము రెండుభాగములు ఈ రెంటిని బాగుగకలియనూరి క్షీరానుపానముతో సేవించినయెడల సమస్తశోఫలు నశించును. కొందరు ఈ యోగమునందు చెప్పబడిన చూర్ణద్రవ్యములు ఒక్కొకభాగము, లోహభస్మము రెండుభాగములు కలిపి ఉపయోగించుచున్నారు.

## గుడార్ద్రకాదియోగః

మూ. గుడార్ద్రకంవా గుడనాగరంవా గుడాభయంవా గుడపిప్పలీంవా
కర్షాభివృద్ధ్యా త్రిపలప్రమాణంఖాదేన్నరఃపక్షమథాపిమాసమ్. ౫౫

శోఫ ప్రతిశ్యాయ గలాస్యరోగాన్ సశ్వాసకాసారుచిపీనసాదీన్
జీర్ణజ్వరార్శోగ్రహణీవికారాన్ హన్యాత్తథాఽన్యానపి వాతరోగాన్.

తా:—అల్లమునందుగాని, శుంఠీచూర్ణమునందుగాని, కరకవలుపుచూర్ణమునందుగాని, పిప్పళ్ళచూర్ణమునందుగాని, బెల్లమును సమముగకలిపి దినమునకొకకర్షమువంతున వృద్ధిచేయుచు పదునైదుదినములుగాని నెలదినములుగాని సేవించవలయును. కర్షపరిమాణము మొదలుకొని మూడుపలములు

మూ. పునర్నవామూలకదేవదారు ఛిన్నోద్భవాచిత్రకమూలసిద్ధాః
రసాయవాగూశ్చపయాంసియూషాశ్శోఫేపిదేయాదశమూలగర్భాః ౫౭

తా:—గలిజేరువేళ్ళు, ముల్లంగిగింజలు, దేవదారు, తిప్పతీగె, చిత్రమూలము వీనికషాయము నందు దశమూలక్వాథమార్ణమును మూటగట్టివైచి ఈ కషాయముచే మాంసరసము, యవాగువు, పాలు, యూషములు వీనిని సిద్ధముచేయవలయును. ఇట్లు సిద్ధముచేయబడిన మాంసరసాదులు శోఫనుహరించును.

శోఫహారంక్షీరమ్

మూ. క్షీరంశోఫహరందారు వర్షాభూనాగరైశ్శృతమ్
పేయంవాచిత్రకవ్యోష త్రివృద్దారుప్రసాధితమ్. ౫౮

తా:—దేవదారు, గలిజేరు, శుంఠి వీనినిగాని, చిత్రమూలము, త్రికటుకములు, తెగడవేరు, దేవదారు వీనినిగాని పాలయందువైచికాచి వడియగట్టి ఆపాలను త్రాగినయెడల శోఫరోగమునశించును.

ఆర్ద్రకరసః

మూ. ఆర్ద్రకస్యరసఃపీతః పురాణగుడమిశ్రితః
అజాక్షీరాశిన శ్శీఘ్రం సర్వశోథహరోభవేత్. ౫౯

తా:—అల్లపురసమునందు పాతబెల్లమును చేర్చి పానముచేయుచు కట్వామ్లలవణరసములను వర్జించి మేకపాలనుమాత్రము ఆహారముగ నుపయోగించుచుండినయెడల సమస్తశోఫలు నశించును.

గోమూత్రమణ్డూరం

మూ. గోమూత్రసిద్ధమణ్డూరం సురభీరసభావితమ్
మాణకార్ద్రకకన్దానాం రసేష్వపిచభావయేత్. ౬౦

త్రిఫలాకటుచవ్యానాం చూర్ణంపాణితలద్వయమ్
క్షిపే త్తున్సిద్ధేపాకేతు మధునశ్చపలద్వయమ్
నిహన్తిసర్వజంశోఫం సర్వాఙ్గఙ్చవిశేషతః. ౬౧

నమందు ... వినిని
యెనిమిదింతల గోమూత్రమునందువైచి పక్వముచేసి చల్లారినపిమ్మట అందు రెండుపలముల తేనెనుచేర్చి మర్దించియుంచుకొని బలానుసారముగ సేవించినయెడల సన్నిపాతజశోఫ, సర్వాంగశోఫ ఇవినశించును.

కంసహారీతకీ

మూ. ద్విపఞ్చమూలస్య పచేత్కషాయే కంసేఽభయానాఞ్చ శతంగుడాచ్చ
లేహేసుసిద్ధేచ వినీయచూర్ణం వ్యోషత్రిసౌగన్ధ్య ముపస్థితేచ. ౬౩
ప్రస్థార్ధమాత్రం మధునస్సుశీతే కిఞ్చిచ్చచూర్ణాదపియావశూకాత్
ఏకాభయాంప్రాశ్యతతశ్చలేహాచ్ఛుక్తిర్నిహన్తిశ్వయథుంప్రవృద్ధమ్.
కాసజ్వరారోచక మేహగుల్మ ప్లీహత్రిదోషోదర పాణ్డుగుల్మాన్
కార్శ్యామవాతానసృగమ్లపిత్త వైవర్ణ్యమూత్రానిలశుక్రదోషాన్.
దశమూలంహారీతక్యా తుల్యంకంసహారీతకీ
మానం తేనాత్రతత్రస్థం చరకేప్రాహజేజ్జటః. ౬౪

తా:—ఒక ఆఢకము దశమూలకషాయమునందు నూరుకరక కాయలను నూరుపలముల బెల్లమును వైచి మృద్వగ్నిచే పక్వముచేయుచు పాకసమయమున త్రికటుకములు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి వీని చూర్ణమును నాలుగుపలములువైచి చల్లారినపిమ్మట తేనె యెనిమిదిపలములుచేర్చి కొంచెముగ యవక్షారము చూర్ణమునుగూడకలిపి ప్రతిదినమునను ఒక కరకకాయను భుజించి అందలిలేహ్యమును అర్ధపలప్రమాణమును సేవించుచుండినయెడల వృద్ధినొందిన వాపు, కాస, జ్వరము, అరుచి, ప్రమేహము గుల్మము, సన్నిపాతోదరము, పాండురోగము, కృశత్వము, ఆమవాతము, రక్తపిత్తము, అమ్లపిత్తము, వైవర్ణ్యము, మూత్రదోషము, వాతదోషము, శుక్రదోషము వీనిని పోగొట్టును. ఈ కంసహారీతకీ యోగమునందు గ్రహించతగిన దశమూలకషాయమునకు దశమూలములను కరకకాయలతూకమునకు సమముగ గ్రహించవలయునని చరకసంహితా వ్యాఖ్యాతయగు జేజ్జటుడు వచించెను.

దశమూలహారీతకీ

మూ. దశమూలీకషాయస్య కంసే పథ్యాశతంగుడాత్
తులాం పచే ద్ఘనే తత్ర వ్యోష క్షారచతుష్పలమ్. ౬౫
త్రిజాతస్తు సువర్ణాంశంప్రస్థార్ధం మధునో హిమే
దశమూలహారీతక్య శ్శోథాన్హన్తి సుదుస్తరాన్. ౬౬

వీనిని గ్రహించి చూర్ణించి పాకమునందువైచి చల్లారినపిమ్మట తేనె యెనిమిదిపలములుచేర్చి బలాను సారముగ సేవించినయెడల దుస్తరమైన శోఫలను నశింపజేయును.

## పునర్నవాసవః

మూ. పునర్నవే ద్వే చ బలే సపాఠే దన్తీం గుడూచీమథ చిత్రికఞ్చ
నిదిగ్ధికాఞ్చ త్రిఫలాని పక్త్వా ద్రోణావశేషే సలిలే తత స్తమ్. ౧౮
పూత్వా రసం ద్వేచగుడాత్తులేమధు ప్రస్థయుతంసుశీతమ్
మాసం నిదధ్యాద్ఘృతభాజనస్థం పల్లేయవానాం పరతస్తు హూసాత్. ౧౯
చూర్ణీకృతై రర్ధతులాంశకై స్తం పత్రత్వగేలామరిచామ్బులోహైః
గన్ధాన్వితం క్షౌద్రఘృతప్రదిగ్ధే జీర్ణే పిబేద్వ్యాధిబలం సమీక్ష్య. ౨౦
హృత్పాణ్డురోగం శ్వయథుం ప్రవృద్ధం ప్లీహభ్రమారోచకమేహగుల్మాన్
భగన్దరార్శోజఠరాణి కాసం శ్వాసం గ్రహణ్యామయకుష్ఠకణ్డూః. ౨౧
శాఖానిలం బద్ధపురీషతాఞ్చ హిక్కాం కిలాసఞ్చ హలీమకఞ్చ
క్షిప్రం జయే ద్వర్ణబలాయురోజస్తేజోఽన్వితో మాంసరసాన్నభోక్తా.

తా:— తెల్లగలిజేరు, ఎఱ్ఱగలిజేరు, బలామూలము, మహాబలామూలము ~~ఒక ద్రోణము మిగులు~~ నటులకాచి విషబొద్ది. దంతీమూలము, చిత్రమూలము, వాకుడువేళ్ళు వీనినిప్రత్యేకముగ మూడేసిపలము లు గ్రహించి నాలుగుద్రోణముల నీటియందువైచి నాలవపాలు మిగులునటులకాచి వడియకట్టి నేతితో మాగిన కుండలోపోసి అందు ఇన్నూరుపలముల బెల్లమును, పదునారుపలముల తేనెను, ఆకుపత్రి, లవంగ పట్ట, ఏలక్కాయలు, మిరియాలు, కురువేరు, లోహభస్మము వీనిని ప్రత్యేకము అర్ధపలమువంతునను వైచి సంధిబంధముగావించి యవలరాశియందొకమాసము ఉంచి పిమ్మట వడియకట్టి బలానుసారముగ సేవించిన యెడల హృద్రోగము పాండురోగము, వృద్ధినొందినవాపు, ప్లీహరోగము, భ్రమ, అరుచి, మేహము, గుల్మ ము, భగందరము, అర్శస్సు, ఉదరము, కాస, శ్వాస, గ్రహణి,కుష్ఠము, దురద, శాఖావాతము, మలబంధ ము, ఎక్కిళ్ళు, బొల్లి, హలీమకము ఈరోగములను పోగొట్టును.

## వాసకాసవః సర్వశోఫే

మూ. వాసకస్యతులేద్వేతు ద్విద్రోణేఽపాంవిపాచయేత్
ద్రోణార్ధశేషంతంజ్ఞాత్వా పూతేశీతేప్రదాపయేత్,

నిదధ్యాద్ఘృతభాణ్డేతు పక్షాదూర్ధ్వంతతఃపిబేత్
వాసకాసవఇత్యేష సర్వశ్వయథునాశనః. ౨౫

తా:—ఇన్నూరుపలముల అడ్డసరపాకును రెండుద్రోణముల జలమునందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియకట్టి చల్లారినపిమ్మట నేతితోమాగిన కుండలోపోసి అందు నూరు పలముల బెల్లమును, యెనిమిదిపలముల ధాతకీకుసుమమును, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరాలు,తక్కోలములు, త్రికటుకములు, కురువేరు వీనిని ప్రత్యేకమొక పలమువంతునను వైచి సంధిబంధము గావించి పదునైదు దినములు గడచినపిమ్మట ఆసవమును గ్రహించి బలానుసారముగ సేవించినయెడల సమస్తశోథరోగములను నశింపజేయును. ఇయ్యది కాసశ్వాసలనుకూడ పోగొట్టును.

దార్వాదియోగః

మూ. పిబేదుష్ణాంబునా దారు పథ్యా శుణ్ఠీ పునర్నవాః
విడఙ్గాతివిషా వాసా విశ్వదారూషణాని వా
వర్షాభూశృఙ్గబేరాభ్యాం కల్కంవా సర్వశోథనుత్. ౨౬

తా:—దేవదారు, కరకవలుపు, శుంఠి, గలిజేరువేళ్ళు వీనిచూర్ణమును గాని, వాయువిడంగములు, అతివస, అడ్డసరము, శుంఠి, దేవదారు, మిరియాలు వీనిచూర్ణమును గాని, తెల్లగలిజేరు, అల్లము వీని కల్కమును గాని ఉష్ణోదకానుపానముతో సేవించినయెడల సర్వశోథలను నశింపజేయును.

తక్రాదియోగః

మూ. తక్రం పిబేద్వా గురుభిన్నవర్చా వ్యోషసౌవర్చలమాక్షికాఢ్య
విబ్ధానిలస్త్వే పయసా రసైర్వా ప్రాగుష్ణమద్యాదురుబూకతైలమ్. ౨౭

తా:—శోథరోగమునందు మలము ఉండుఉండుగ వెడలుచుండినయెడల త్రికటుకచూర్ణము, సౌవర్చలవణము, తేనె వీనిని తక్రమునందుకలిపి పానము చేయవలయును. మలము, అపానవాతము బంధింపబడియుండునపుడు పాలలో గాని మాంసరసమునందుగాని ఆముదమును కలిపి కదుష్ణముగ పానము చేయవలయును.

పునర్నవాదిఘృతమ్

మూ. పునర్నవాపత్రరసాలమూలం

సంసేవితం వాతబలాసకోగాన్ సర్వాంశ్చశోఫానతిదుస్తరాంశ్చ
గుల్మోదరప్లీహగుదోద్భవాంశ్చనిహన్తి వహ్నింకురుతేఽపిపుంసామ్. ౭౯

తా:—గలిజేరుఆకు యెనిమిదిపలములు, మామిడివేరు ఎనిమిదిపలములు వీనిని నలగగొట్టి ఒక ద్రోణము జలమునందునుంచి ఒక ఆఢకము మిగులునటుల కషాయముకాచి వడియకట్టి అందొక ప్రస్థము ఘృతమును, గలిజేరుఆకు నాలుగుపలములు మామిడివేరు నాలుగుపలములు గ్రహించిచేయబడిన కల్కమును చేర్చి ఘృతపక్వముగకాచి వడియగట్టి బలానుసారముగ సేవించినయెడల వాతకఫవ్యాధులు, దుస్తరమైన సమస్తశోథలు, గుల్మము, ఉదరము, ప్లీహరోగము, అర్శోవ్యాధి వీనిని పోగొట్టును. అగ్ని దీప్తిని గలిగించును.

## పఞ్చమూలాద్యంతైలమ్

మూ. పఞ్చమూలం సలవణం సరలం దేవదారుచ
హస్తికర్ణీ పలాశస్యఫలాని నిచులస్యచ. ౮౦
పలాశం కాకనాసాచ గుడూచీ దేవపుష్పకమ్
అహింసాశ్రేయసీ హింస్రా బస్తగన్ధా పునర్నవా. ౮౧
కాయస్థాచ వయస్థాచ దారుకా జటిలా జటా
అలమ్బుషోరుబూకశ్చ ప్రపున్నాటం సనాగరమ్. ౮౨
శిగ్రుర్గోధా వరీ భార్జీతర్కారీ పౌష్కరీ జటా
ఏతైస్సిద్ధం యథాలాభం తైలమభ్యఞ్జనైస్త్రిభిః
నిహన్త్యుదీర్ణం శ్వయథుం జన్తోర్వాతకఫాత్మకమ్. ౮౩

తా:—పంచమూలములు, సైంధవలవణము, సరళదారు, దేవదారు, బలురక్కిసిగడ్డ, మోదుగగింజలు, పుల్లప్రబ్బలిపండ్లు, కచోరాలు, కాకిదొండవేరు, తిప్పతీగ, లవంగాలు, అహింస్రా (కంటకపాలివృక్షము) గజపిప్పళ్ళు, వాకుడు, ఓమము, గలిజేరు, కరకకాయవలుపు, తిప్పతీగ, యాగ్నిపసుపు, మోడి, బోడతరము, ఆముదపువేరు, తగిరిసగింజలు, శుంఠి, మునగవేరు, మయూరశిఖ, గంటుభారంగి, తక్కిలివేరు, పుష్కరమూలము వీనిని యథాలాభముగగ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు తైలమును, తైలమునకు నాలుగింతలు జలమును చేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి మూడు అభ్యంజనములుచేయించినయెడల వాతకఫములవలన జనించిన శోథరోగము నశించును.

## శుష్కమూలకాద్యంతైలమ్

మూ. శుష్కమూలక వరాభూ దారు రాస్నా మహౌషధైః

గ్రహించి కల్కముజేసి అందు కల్కమునకు నాలుగింతలు తైలమును తైలమునకు నాలుగింతలు జలమును చేర్చి తైలపక్వముగ కాచి వడియగట్టి అభ్యంజనము చేయించినయెడల నిశ్శేషముగ శోథరోగములు నశించును.

## పునర్నవాదిలేపః

మూ. పునర్నవా దారు శుంఠీ సిద్ధార్థం శిగ్రుమేవ చ
పిష్ట్వా చైవాఽఽరనాలేన ప్రలేప స్సర్వశోథజిత్. ౮౫

తా:—గలిజేరువేరు, దేవదారు, శుంఠి. తెల్లఆవాలు, మునగపట్ట వీనిని ఆరనాళముతో నూరి పైనపూసినయెడల సమస్తశోథరోగములను పోగొట్టును.

## కృష్ణాదిలేపః

మూ. కృష్ణా పురాణపిణ్యాక శిగ్రుత్వక్సికతాతసీ
ప్రలేపో మర్దనే యుఞ్జ్యాత్సుఖోష్ణో మూత్రకల్కితః. ౮౬

తా:—పిప్పళ్ళు, ప్రాతదియగు గానుగపిండి, మునగపట్ట, పులిచింతాకు, అవిశగింజలు వీనిని గోమూత్రముతో నూరి ఉడికించి సుఖోష్ణముగ వాపుగలప్రదేశమున లేపనము చేసినను మర్దనము చేసినను శోథరోగము నశించును.

## దార్వాదిః

మూ. దారు గుగ్గులు శుణ్ఠీనాం కల్కో మూత్రేణ శోథజిత్
గోమూత్రస్య చ యోగో వా క్షిప్రం శ్వయథునాశనః. ౮౭

తా:—దేవదారు, గుగ్గులు, శుంఠి వీనిని గోమూత్రముతో నూరి వాపుగలచోట పూసినను, గోమూత్రమును పానము చేసినను శోథరోగము నశించును.

## అర్కాదిః

మూ. సేక స్తథార్కవర్షాభూ నిమ్బక్వాథేన శోథజిత్
గోమూత్రేణాపి కర్తవ్యః సుఖోష్ణేనావసేచనమ్
సౌవర్చలసమం ఘృష్టం సర్షపైశ్చ ప్రలేపనమ్. ౮౮

తా:—జిల్లేడువేరు, గలిజేరువేరు, వేపపట్ట వీనికషాయముతో ...

మూ. న్యగ్రోధోదుమ్బరాశ్వత్థ ప్లక్ష వేతసవల్కలైః
సనర్పిష్కైః ప్రలేపస్స్యా చ్ఛోఫనిర్వాపణః పరః. ౮౯

తా:—మఱ్ఱి, అత్తి, రావి, జువ్వి, ప్రబ్బలి, వీని పట్టలనునూరి కల్కముచేసి నేతితోకలిపి వాపుగలప్రదేశమున పట్టువైచినయెడల శోథరోగము నశించును.

గోధూమపోలికా

మూ. గోధూమకణికాయుక్తా నిర్గుణ్డీపత్త్రచూర్ణికా
పోలికాతిలతైలేన యుక్తా శోథవినాశనీ. ౯౦

తా:—గోధుమపిండి, వావిలాకుచూర్ణము వీనినికలిపి పలుచని రొట్టెలవలెచేసి తిలతైలమును పూసి వాపుగల ప్రదేశమున కట్టినయెడల వాపునశించును.

పునర్నవాదిస్వేదః

మూ. పునర్నవాగ్నినిర్గుణ్డీ పత్త్రైరణ్డజైర్దలైః
సహాచరైర్జలంతప్తం తత్స్వేదశ్శోఫహా మతః. ౯౧

తా:—తెల్లగలిజేరు, చిత్రమూలము, నావిలిఆకు, ఆముదపుఆకులు, పచ్చ పువ్వులుగల గోరింటఆకు వీనిని జలమునందువైచి ఉడికించుచు అందుండి వెడలు ఆవిరిచే స్వేదనముచేసినయెడల శోఫ రోగములు నశించును.

కుటజాదిస్వేదః

మూ. కుటజార్కశిరీషాణాం బిదులైరణ్డనిమ్బజైః
పత్త్రైర్యుక్తం జలం తప్తం తత్స్వేదో దుష్టశోఫహృత్. ౯౨

తా:—కొడిశపాలఆకులు, జిల్లేడుఆకులు, దిరిశనపుఆకులు, నీటిప్రబ్బలిఆకులు, ఆముదపు ఆకులు, వేపాకు వీనిని జలమునందువైచి ఉడికించుచు అందుండివెడలు ఆవిరిచే స్వేదనముచేసినయెడల దుష్టమగుశోఫను హరించును.

విభీతకాదిలేపః

మూ. విభీతకానాంఫలమధ్యలేపః సర్వేషుదాహో రిహారః ప్రశస్తః

వీనితోగూడిన శోఫలు నశించును. అతిమధురము, తుంగముస్తలు, వెలగాకు, చందనము వీనినిసీటితో నూరి వాపుమీద జనించు పిటికలకు లేపనముచేయుట హితకరముగనుండును.

### శోఫారిరసః

మూ. హిఙ్గులం జయపాలశ్చ మరిచం టఙ్కణం కణామ్
సమ్మర్ద్య వల్ల స్సఘృత స్సర్వశోఫహరః పరః. ౯౪

తా.—శుద్ధిచేసిన ఇంగిలీకము, శుద్ధిచేసిన నేపాళాలు, మిరియాలు, పొంగించిన వెలిగారము పిప్పళ్ళు వీనిని సమభాగములుగ గ్రహించి బాగుగమర్దించి వల్లప్రమాణము ఔషధమును ఘృతానుపానముతో సేవించినయెడల సమస్త శోఫలు నశించును.

### శ్వయథుఘాతీరసః

మూ. రసగన్ధక లోహ కణాత్రివృతా మరిచామరదారునిశాత్రిఫలాత్
దలితం మృదుగోసలిలేన పిబే దనురూపమముంశ్వయథూదరహమ్.

తా:—శుద్ధరసము, శుద్ధగంధకము, లోహభస్మము, పిప్పళ్ళు, తెగడవేళ్ళు, మిరియాలు, దేవదారు, పసుపు, త్రిఫలములు వీనిని సమభాగములుగగ్రహించి ముందుగ రసగంధకములను కజ్జలిచేసి అందులోహభస్మమును పిప్పళ్ళు మొదలగు ద్రవ్యములచూర్ణములనుకలిపి మర్దించి గోమూత్రానుపానముతో బలానుసారముగ సేవించినయెడల వాపు, ఉదరరోగము ఇవి నశించును.

మూ. దేయోహ్యుదయమార్తాణ్డ స్త్రైలోక్యాడమ్బరోఽథవా
అగ్నికుమారకోవాఽత్ర దేయశ్శోథ వినాశనః. ౯౬

తా:—మతి కూ శోఫరోగమునందు ఉదయమార్తాండరసమునైనను, త్రైలోక్యాడమ్బరరసమునైనను, అగ్నికుమారరసమునైనను రోగానుగుణముగనుపయోగించవలెను.

### శోఫరోగేపథ్యమ్

మూ. పురాతనాశ్శాలియవాః కులత్థా ముద్గాశ్చ గోధాపిచ శల్లకోపి
భుజఙ్గభుక్తిత్తిర తామ్రచూడ లావాదయో జాఙ్గలవిష్కిరాశ్చ. ౯౭

పునర్నవం గృఞ్జనకం పటోలం వేతాగ్ర(గధాతీ)ఫల మూలకాని
యథామలం పథ్యమిదంప్రయుక్తం శోఫామయంసత్వరముచ్ఛినత్తి.

తా:—పాతవియగు శాలిధాన్యము, గోధుమలు, యవలు, ఉలవలు, పెసలు, ఉడుము, ముండ్లపంది, నెమలి, తీతువుపిట్ట, కోడి, లావుకపిట్ట మొదలగు జాంగలమృగపక్షులు, తాబేలు, శృంగియనుమత్స్యము వీని మాంసములును, పురాణఘృతము, సుర, మజ్జిగ, తేనె. ఆసవములు, అనుములు, కాకరకాయలు, ఎఱ్ఱముసగ, తెల్లగడ్డలు, దోసకాయలు, లేతముల్లంగిగుంపలు, గలిజేరాకు, గాజరగడ్డ, పొట్లకాయ, వేమచిగురు, ఉశిరికపండ్లు, ముల్లంగి వీనిని శోఫరోగమునందు దోషానుగుణముగ నొసంగినయెడల శోఫరోగమును శీఘ్రముగ పోగొట్టును.

శోఫరోగేఅపథ్యమ్

మూ. గ్రామ్యానూపం పిశితలవణం శుష్కశాకం నవాన్నమ్
గౌడం పిష్టం దధిసకృశరం నిర్జలం మద్యమమ్లమ్
ధానా వల్లూరమాంసంసమశన మథవా గుర్వసాత్మ్యంవిదాహి
స్వప్నంచాహ్నిశ్వయథుగదవాన్వర్జయేన్మైథునఞ్చ. ౧౦౦

తా:—గ్రామ్యజంతువులు, ఆనూపజంతువులు వీనిమాంసము, ఉప్పు, ఎండిపోయినకూరలు, క్రొత్తబియ్యపు అన్నము, బెల్లముతోచేసిన పిండివంటలు, పెరుగు, పులగము, నీళ్ళుకలియని మద్యము, పుల్లని పదార్థములు, వేపుడుగింజలు మొదలగునవి, ఎండినమాంసము, సమశనము (పథ్యములును అపథ్యములునునగు పదార్థములనొకటిగ జేర్చి భుజించుట), గురుపదార్థములు, విదాహిపదార్థములు, పగలునిదురించుట, మైథునము వీనిని శోఫరోగులు వర్జించవలయును.

శోఫేపథ్యాపథ్యంవృన్దాత్

మూ. పురాణ యవ శాల్యన్నం దశమూలోపసాధితమ్
అల్పమల్పకటుస్నేహం భోజనం శోఫినాంహితమ్. ౧౦౧
పిష్టాన్నముష్ణం లవణానిమద్యంమృదందివాస్వప్నమజాఙ్గలఞ్చ
పయోగుడంతైలమథోగురూణి శోఫంజిఘాంసుఃపరివర్జయేత. ౧౦౨

తా:—దశమూల కషాయముతో వండిన పాతవియగు శాలిధాన్యము, యవధాన్యము వీని యన్నమును, స్వల్పమైన అమ్లరసమును, కటురసమును, స్నేహమునుగల భోజనపదార్థములును శోఫరోగులకు హితకరముగనుండును.

పిండివంటలు, ఉష్ణకరములగు పదార్థములు, ఉప్పులు, మద్యము, మృద్భక్షణము, పగటినిద్ర, అనూపజంతువుల మాంసము, పాలు, బెల్లము, నూనె, గురుపదార్థములు వీనిని శోఫరోగులు